న్యూఢిల్లీ లేఖ

డా. జయ్ దుబాషి



కల్లోలాలని సృష్టించేది ఎవరు?

ఎటువంటి విత్తనాలు చల్లితే అటువంటి పంటే వస్తుంది. ఔరంగాబాద్‌లో ఈ మధ్యనే జరిగిన నెత్తుటి పంటకు అక్కడి కాంగ్రెస్‌వాదులే బాధ్యత వహించాలి. అక్కడ 26 మంది చచ్చిపోయారు. రెండు వందల మందికి పైగా గాయపడ్డారు. సరిగ్గా ఆ నగరంలోనే మూడు వందల సంవత్సరాల కింద ఔరంగజేబ్ చనిపోయాడు. కాంగ్రెస్ వాదులు ఈ దారుణకాండ కంతటికీ బాధ్యతను శివసేన మీదికి నెట్టేశారు. సరిగ్గా ఇది హిట్లర్ మారణకాండలన్నిటికీ యూదులదే బాధ్యత అన్నట్టుగా ఉన్నది. ఈ మధ్యనే జరిగిన మునిసిపల్ ఎన్నికలలో ఆ నగరం కాంగ్రెస్‌వాదులకుతగిన శాస్తి చేసింది. శ్రీమతి ఇందిరాగాంధీ హత్య తరువాత ఢిల్లీ నగరాన్ని శవాల కుప్పలతో నింపిన కాంగ్రెసు వాదులలాగానే ఔరంగాబాద్ కాంగ్రెస్‌వాదులు కూడా ఆ పట్టణంలోని పేద ప్రజలమీద తమ ప్రతాపం చూపారు. ఇటువంటి మతోన్మాద యుద్ధకాండ కాంగ్రెస్ వాదులకు చాలా సహజంగా అబ్బుతుంది. వాళ్ళు దాన్ని ఒక నాణ్యమైన బెదరించే రాజకీయ సాధనంగా ఇన్ని సంవత్సరాలుగా అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు సమస్య ఏమిటంటే సాధారణ పౌరులకు కూడా ఈ తతంగం అర్థం కావడం మొదలయింది.

వాస్తవాలు చాలా సాదా అయినవి. కొన్ని సంవత్సరాల కిందటి వరకూ ఔరంగాబాదులో శివసేన జాడ ఉండేది కాదు. ఈ మధ్య కాలం వరకూ బొంబాయిలో కూడా దాని పరిస్థితి అంతే. కొన్ని సంవత్సరాలుగా ఔరంగాబాద్‌లో ఒక ప్రత్యేక మతానికి చెందినవారు కాంగ్రెస్ (ఐ) వారి బహిరంగ మద్దతు కాకపోతే కనీసం లోపాయికారీ కుమ్మక్కుతోనైనా నగరం తమ స్వంత జాగీరు అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. ఆ మతం వాళ్ళు నగరం లోంచి శివాజీ ఊరేగింపులను వెళ్ళనిచ్చే వారు కారు. చివరికి శివసేన గట్టిగా నిలబడి ఊరేగింపు సాగక తప్పదనే వరకు అలాగే జరిగేది. హైందవేతరుల జనాభా ఈ నగరంలో గతంలోని 45 శాతం నుంచి 25 శాతానికి పడిపోయింది అంటే చెప్పుకోదగినంతగానే తగ్గిపోయింది. ఐనా అధికారం కోసం ఆకలిగొని ఉన్న కాంగ్రెస్ వాదుల దృష్టిని ఆకర్షించేంత హెచ్చు సంఖ్యలోనే హైందవేతరులు ఉన్నారు. నగర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిన ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌వాదులు ముస్లింలను బుజ్జగించడానికి అన్ని ప్రయత్నాలూ చేశారు. మేయర్ పదవి వాళ్ళకే ఇస్తామన్నారు. ఆకర్షణీయమయిన కమిటీలు ఎన్నిటిలోనో స్థానం కల్పిస్తామన్నారు. మరొకవైపు శివసేన ఏ వాగ్దానమూ చెయ్యలేదు

ఔరంగాబాదులోని విజ్ఞులు కాంగ్రెసు (ఐ)కి గుణపాఠం చెప్పదలచుకున్నారనడంలో ఏ సందేహంలేదు. నిజంగానే వాళ్ళు గుణపాఠం చెప్పారు కూడా మొత్తం 60 స్థానాలలో శివసేన 27 స్థానాలను గెలుచుకుంది. ఇవి కాంగ్రెసు (ఐ) గెలుచుకున్న వాటి కంటే 9 ఎక్కువ మిగిలిన స్థానాలను కొన్ని చిన్న చిన్న వర్గాలు గెలుచుకున్నాయి. దాదాపు ఆ వర్గాలన్నిటికీ కాంగ్రెసు మద్దతు ఉంది. పూర్తి ఆధిక్యత సాధించడానికి శివసేనకు నాలుగు స్థానాలు మాత్రమే తక్కువ వచ్చాయి. కాంగ్రెసువాదులు పన్నిన వ్యూహాలు లేకపోతే శివసేన ఆ గెలుపును కూడా సాధించి ఉండేదే ఏది ఏమైనా, కాంగ్రెస్ 60 సీట్లలో 18 మాత్రమే అంటే 30 శాతం మాత్రమే గెలుచుకున్నప్పటికీ మేయర్ పదవి కాంగ్రెస్‌కు దక్కింది. ఇక డిప్యూటీ మేయర్ పదవి ఎవరికో తెలుసా? ఊహించండి ఎవరికై ఉంటుందో – ఇంకెవరికి ఒక ముస్లిం లీగ్ అభ్యర్థికే ఆయన పార్టీ కేవలం మూడంటే మూడే స్థానాలు గెలుచుకోగలిగింది కాని ప్రతిష్ఠాత్మకమైన పదవిని సంపాదించుకుంది. శివసేన మున్సిపల్ కౌన్సిల్‌లో అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీ అయి కూడా ఒక్క పదవి అయినా లేకుండా మిగిలిపోయింది. ఇది అన్యాయం కాకపోతే మరి ఇక అన్యాయం అంటే ఏమిటో నాకు తెలియదు.

తర్వాత జరిగిన మత కల్లోలాలు కాంగ్రెస్ (ఐ) నుంచి, ఈ కుళ్ళు వ్యవహారంలో దాని పాత్ర నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి వేసిన ఎత్తుగడే, అంతేగాక తమకు వోట్లు వెయ్యని ప్రజలకు కాంగ్రెస్ వాళ్ళు గుణపాఠం నేర్పదలచుకున్నారు. మీ ఒంటికి ఏమీ కాకుండా చూసుకోగలిగినంత కాలం, ప్రపంచంలో అన్నిటి కంటే సులభమైన పని కల్లోలాల్ని రేపడమే. మేయర్ ఎన్నికలలో శివసేనకు గనుక సముచిత స్థానం లభించి ఉన్నప్పటికీ కల్లోలం జరిగేదే. ఎందువల్లనంటే కాంగ్రెస్ కేవలం శివసేనకు పదవి రాకుండా చూడాలని మాత్రమే అనుకోలేదు. తనకు వోట్లు వెయ్యకపోతే ఏ ఫలితం అనుభవించవలసి వస్తుందో ప్రజలకు తెలియజెప్పడం కూడా దాని లక్ష్యం. కాంగ్రెస్‌వాదుల పదవీ కాంక్ష ఎంతటిదంటే వాళ్ళు తమ అధికారాన్ని ఎవరికైనా సరే దత్తం చేయడానికి అంగీకరించరు.

తమకంటే ఒకటిన్నర రెట్లు ఎక్కువ స్థానాలు గెలుచుకున్న, అధికారం చేపట్టడానికి తమకంటే ఎక్కువ అర్హతలున్న శివసేనలాంటి పార్టీకైనా సరే వాళ్ళు అధికారాన్ని అప్పగించరు. బహుశా కాంగ్రెస్ తనకు అధికారం చలాయించడానికి ఏదో దైవ దత్తమైన హక్కు ఉన్నదని అనుకుంటున్నట్టున్నది. దాని దారిలో అడ్డు వచ్చిన వాళ్ళనందరినీ శిక్షించాలనుకుంటున్నట్టున్నది.

ఈ పదవీ కాంక్ష ఏదో కొత్తగా తలెత్తిన వ్యవహారం కాదు. ఇది జవహర్‌లాల్ నెహ్రూ రోజుల నుంచి కూడా ఉన్నదే. నెహ్రూకు అధికార కాంక్ష ఎంత ఉండేదంటే తనకు ప్రధానమంత్రి పదవి దక్కితే వాలునని, దేశాన్ని విభజించి, ఓ ముక్క జిన్నాకు ఇవ్వడానికి కూడా ఆయన సిద్ధపడ్డాడు. శ్రీమతి ఇందిరాగాంధి అధికార కాంక్ష కూడా తక్కువదేమీ కాదు. తనకు అధికారం లేని పదవిలో కొనసాగడానికి ఆమె వేలాదిమందిని జైళ్ళలోకి తోసి, అత్యవసర పరిస్థితి ప్రకటించడానికి సిద్ధపడ్డారు. తన పదవిని రక్షించుకొనేందుకు ఇందిరాగాంధీ ఇలా ప్రవర్తించినప్పుడు, ఒక మేయర్ పదవి కోసం ఒక మూరుమూల ప్రాంతంలో మత కల్లోలం జరగడం పెద్ద మూల్యమేమీ కాదు. దానిలో 26 మంది మాత్రమే మరణించారని కాంగ్రెస్‌వాదులు అంటారు. 1975లో ఇందిరాగాంధీ విషయంలో లాగ, తమకు ఆ అర్హత లేకపోయినా సరే, పదవిలో కొనసాగేందుకు కాంగ్రెస్‌వాదులు ఎంతకయినా తెగించగలరని మనం గుర్తుంచుకోవాలి. దేశంలో ఎటు చూసినా కనబడే హింసాకాండ, మత కల్లోలాలు అనబడేవి అన్నీ కూడా తమను అధికారం నుంచి తొలగించగల సాహసులకు కాంగ్రెస్‌వాదులు ఇచ్చే సమాధానాలే. సమయం గడిచిన కొద్దీ, పాలక పార్టీకి వ్యతిరేకంగా ఇంకా ఎక్కువగా ప్రజలు వోట్లు వేస్తున్న కొద్దీ మనం ఇంకా ఇంకా ఎక్కువ హింసాకాండను చూస్తాం. ఐతే ప్రజలు పాలక పార్టీకి వ్యతిరేకంగా అంతకంతకూ ఎక్కువగా వోట్లు వేస్తున్నారు. రాబోయే సంవత్సరాలలో వాళ్ళు నిస్సందేహంగా ఇంకా ఎక్కువగా ఈ పని చేస్తారు.

రానున్న సాధారణ ఎన్నికలలో ఔరంగాబాద్ విషాదం ఎన్నో రాష్ట్రాలలో పునరావృతం కావచ్చునని నాకు అనిపిస్తున్నది. బహుశా ఎన్నికల కంటే ముందే ఈ దమనకాండలు జరగవచ్చును. ఎందుకంటే, ఎన్నికల తర్వాత కల్లోలం సృష్టించ గలిగితే, ముందు కూడా సృష్టించవచ్చును గదా. ఔరంగాబాద్‌లో లాగనే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నో రాష్ట్రాలలో ఓడిపోనున్నది. మళ్ళీ ఔరంగాబాద్‌లో లాగనే అది అంత సులభంగా లొంగిపోదు కూడా. ఉదాహరణకు మహారాష్ట్రనే చూడండి. బొంబాయి, థానె, ఔరంగాబాద్ మునిసిపల్ ఎన్నికలు సూచిక అనుకుంటే మహారాష్ట్రలో శివసేన చాలా సులభంగా విజయం సాధిస్తుంది. లేదా కనీసం శాసనసభలో తగినన్ని స్థానాలు గెలుచుకుని రాష్ట్రంలో అత్యధిక స్థానాలు పొందిన పార్టీ అవుతుంది. కాంగ్రెస్‌వాదులు, వాళ్ళ స్వభావం వల్లనే అంత సులభంగా ఓటమిని అంగీకరించరు. ఔరంగాబాద్‌లో లాగనే అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండడానికి మత కల్లోలాలతో సహా ఏమయినా చేస్తారు. పెద్ద పెద్ద మాటలు చివరికి కాంగ్రెస్ వాదుల కుతంత్రాలలో పావులుగా పని చేసే రిపబ్లికన్, దళిత్‌పాంథర్ లాంటి చిన్న పార్టీలను కాంగ్రెస్ వాడుకుంటుంది. హాజీమస్తాన్ రౌడీలను, ఇతర గూండాలను కూడా వాడుకుంటుంది. రాష్ట్రమంతటా కల్లోలాలు రేగుతాయి. అటువంటి కల్లోలాలకు ఎప్పుడూ సిద్ధంగా ఉండే బొంబాయితో ప్రారంభించి రాష్ట్రమంతటా సాగే కల్లోలాలను ఎన్నికలను రద్దు చెయ్యడానికో, అత్యవసర పరిస్థితి విధించడానికో సాకుగా వాడుకుంటారు.

రాష్ట్రాలలో ఏమి జరుగుతుందో కేంద్రంలోనూ అదే జరగవచ్చు. రాజీవ్ అండ్ కంపెనీ అధికారాన్ని అంత సులభంగా వదులుకోరు. ఎన్నికలలో రిగ్గింగ్ నుంచి మతకల్లోలాల వరకూ తమ ఆయుధాగారంలోని అన్ని ఆయుధాలనూ ఉపయోగించి ప్రజల తీర్పును ఆపడానికి ప్రయత్నిస్తారు. □

వరిపైరు పిలకలు వేసే తరుణం నాగార్జున యూరియ కిదే సమయం

పైరు పచ్చగా పెరిగి, బాగా పిలకలు వేసి, అధిక దిగుబడులను ఇవ్వాలంటే కీలకమైన యూరియ ఎరువును సమర్థవంతంగా వినియోగించుకోవాలి. దమ్ములో వేసిన యూరియ మోతాదు మొక్కలు ఎదిగి, నిలదొక్కుకొనడానికి ఉపయోగపడుతుంది తర్వాత పైరు మీద యూరియ రెండు, మూడు దఫాలుగా చల్లాలి

ఇప్పుడు వరి పైరు పిలకలు వేసే సమయం సరియైన మోతాదులో యూరియ వేస్తే పిలకలు మెండుగా వచ్చి పంట దిగుబడులు బాగా వుంటాయి

పైరుకు యూరియ ఎంత వేసామని కాదు. ఎట్లా వేసామనేది ముఖ్యం.


- మొత్తం యూరియ ఒకేసారి వేయకండి.
- సిఫార్సు చేసిన మోతాదు మూడు సమపాళ్ళలో దమ్ములో మొదటి సారి, దుబ్బు చేసేటప్పుడు అంటే నాట్లిన 20-25 రోజులకు రెండవసారి, పైరు చిరుపొట్ట దశలో అంటే 45-50 రోజులకు మూడవ సారి వేయండి
- నీరు నిలవ లేకుండా బురదగా వున్న పొలంలో చల్లండి.
- చల్లిన 36-48 గంటల తర్వాత నీరు కట్టండి
- యూరియ వేసినప్పుడల్లా ప్రతి 5 కిలోలతో 1 కిలో వేప పిండి కలిపి చల్లండి

మంచి దిగుబడులకు ఎరువుల వాడకం ఎంత ముఖ్యమో పొలంలో ఎంత లోతు నీరు వుండాలి అనేది కూడా అంతే ముఖ్యం. పైరు పిలకలు వేసినప్పటి నుంచి కోతకు వచ్చే పది రోజుల ముందు వరకు పొలంలో 5 సెంటి మీటర్ల లోతు నీరు వుండాలి. ప్రత్యేక పరిస్థితులలో అవసరమైతేనే తప్ప పైరు కాలం లో పొలాన్ని పూర్తిగా ఆరకట్ట రాదు

పైరు కోతకు వచ్చే వరకు జాగ్రత్తగా పరిశీలిస్తూ చీడలు, తెగుళ్ళు ఏవైనా కనిపిస్తే వెంటనే సరియైన సస్య రక్షణ చర్యలను తీసుకొని పైరును కాపాడండి. లేకపోతే మీరు పడిన శ్రమకు తగిన ఫలితం వుండదు.



దండిగా యూరియ – మెండుగా పిలకలు



తగినంత నీరు – చక్కటి పైరు.

నాగార్జున యూరియ



సకాలంలో సస్య రక్షణ

జలజల రాలే గుళికలతో
ఖచ్చితమైన తూకంతో
చూడ ముచ్చటైన బస్తాలలో
అన్ని చోట్లా, అన్ని వేళలా
లభిస్తుంది నాగార్జున యూరియ.



నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్

నాగార్జున హిల్స్ హైదరాబాదు – 500 482.

పైరుకు పసిమి-రైతుకు కలిమి

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : (1938-1972)

9.9.88; 16.9.88

శ్రీ విభవ నామ సం. శ్రావణ బ. చతుర్దశి; భాద్రపద శు. పంచమి

సంపుటము 81 : సంచికలు 3; 4

ముఖ్య సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

సంపాదకుడు :

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు. 3.00
పోస్టులో 6 నెలల చందా	రు. 87.10
పోస్టులో 12 నెలల చందా	రు. 174.20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి : భానుప్రియ

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు

సీరియల్స్

ఖుష్బు ముఖ చిత్రంతో వెలువడిన మా అభిమాన 'పత్రిక' ఎంతో మధురాతి మధురంగా ఉంది. చల్లాగారి పవిత్రపాపి సీరియల్ ఈవారం వెరైటీగా ఉంది.

-పెయ్యేటి చండీప్రియ, చాముండేశ్వరి, శ్రీకాకుళం

★ ★ ★

'పవిత్రపాపి' సీరియల్ చాల బాగుంది. చల్లా సుబ్రహ్మణ్యంగారికి మా అభినందనలు. ముఖ్యంగా రాకా పాత్ర మమ్ములను ఎంతగానో ఆకట్టుకొన్నది.

-ఎల్. పద్మశ్రీ, పురుషోత్తపల్లి

★ ★ ★

చల్లా సుబ్రహ్మణ్యంగారు వ్రాసిన "పవిత్రపాపి" సీరియల్ హాయిగా సాగిపోతున్నది. మన హీరో "రాకా" అనుక్షణం ఏమి చేస్తాడో అని ఆసక్తిగా నున్నది. ప్రభుత్వ దృష్టిలో రాకా యముడు అయినా అతనియొక్క మంచితనాన్ని రచయిత బాగుగా తెల్పారు. ఇంకా ఈ కథ ఎన్ని మలుపులకు దారి తీస్తుందో అర్థం కావడంలేదు. రచయిత మమ్మల్ని ప్రతివారము 'సస్పెన్స్'తో ముంచేస్తున్నారు. రచయితకు మా అభినందనలు

-ఎన్. శ్రీనివాసులు, హిందూపురం

★ ★ ★

చల్లా సుబ్రమణ్యంగారి కలం నుంచి వెలువడుతున్న "పవిత్రపాపి" సీరియల్ ఆదినుంచి మమ్మల్ని ఆకర్షిస్తూ అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతోంది. చల్లా సుబ్రమణ్యంగార్కి ఇవే మా కృతజ్ఞతలు.

-ఎన్. వి. రమణ, జి. చక్రపాణి, సోంపేట

★ ★ ★

మీరు ప్రచురిస్తున్న వినాయకరావు పెళ్ళి సీరియల్ చాలా హాస్య భరితంగా ఉంది. కొందరు స్వలాభపరులు ఆడవారి సంరక్షణకు రూపొందించిన చట్టాలను తమ స్వలాభాలకు ఏవిధంగా ఉపయోగించుకొని నిర్దోషులను దోషులుగా చిత్రీకరించగల్గుతున్నారో సునిశితంగా వ్రాసారు. ఇటువంటి విషయాలను వ్రాయడానికి మల్లాదికి మల్లాదే సాటి.

-జి. ఎల్. నరసింహారావు, విజయవాడ

★ ★ ★

మల్లాదిగారి "వినాయకరావు పెళ్ళి" సీరియల్ సింప్లీ సూపర్బ్. హాస్యాన్ని చక్కగా రాస్తున్నారు రచయిత. వినాయకరావు, ఆదిలక్ష్మి (శృతి) పాత్రలను ఆద్యంతం చక్కగా తీర్చి దిద్దుతున్నారు. హాస్యంతో నే గాకుండా సందేశాత్మకంగా కూడా వుంది సీరియల్. -కూసంపూడి ప్రభాకర్‌రావు, సత్తుపల్లి

★ ★ ★

ఈవారం ఆంధ్ర సచిత్ర వార పత్రిక నటి కుష్బు ముఖ చిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా ఉంది. మల్లాదిగారి 'వినాయకరావు పెళ్లి' సీరియల్ సూపర్బ్. చల్లాగారి "పవిత్రపాపి" సీరియల్ మా ఇంటిల్లిపాదిని ఆకట్టుకుంది.

-ఎస్. మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ

★ ★ ★

'పవిత్రపాపి', 'వినాయకరావు పెళ్ళి' సీరియల్స్ చాలా బావున్నాయి. 'తమస్' సీరియల్ ప్రచురిస్తున్నందుకు ధన్యవాదాలు.

-పి. హెచ్. ఇంద్రాణి, కంచనపల్లి

★ ★ ★

ముఖచిత్రం ఖుష్బు సూపర్బ్‌గా వుంది. సీరియల్స్ పవిత్రపాపి, వినాయకరావు పెళ్ళి, తమస్, వేయి పడగలు, ఆడపిల్లలు-అనుభవాలు చాల ఇంటరెస్టింగ్‌గా సాగుతున్నాయి.

-ఎల్. వి. సుబ్బయ్య, వి. కళ, గూడూరు

కథలు

నటి ఖుష్బూ ముఖ చిత్రంతో వెలువడిన పత్రికలో అప్పారావుగారి 'గొడుగు నీడ' కథ చాలా బాగుంది. మితిమీరిన కట్నాల దాహంతో కోడళ్ళని అరడిపెట్టే అత్తలున్న ఈ రోజుల్లో ఏమీలేని ఒక అనాథను తన కోడలుగా చేసుకున్న 'సావిత్రమ్మ'లాంటి స్త్రీలుండటం చాలా అరుదు. కనీసం ఈ కథ చదివి కొందరైనా, కొంతైనా మారితే రచయితగారి కృషి ఫలించినట్టే.

-ఎమ్. స్వయంప్రభ, రాజమండ్రి

★ ★ ★

'కుక్క తోక వంకర' అనెడి విధంగా ఒక వ్యక్తి చెడు వ్యసనానికి బానిసైతే మారడం కల్ల అని 'నైజం' కథలో చాలా చక్కగా చెప్పారు రచయిత్రి.

-రావినూతల కామేశ్వరరావు, మార్కాపురం

★ ★ ★

"నైజం" విన్నకోట సుశీలాదేవిగారి కథ వాస్తవానికి చాలా దగ్గరగా ఉంది.

-శ్రీపాద నాగరాజు, ప్రియా అగ్రహారం

★ ★ ★

'మనసే ఒక శాపం' కథ చదువుతుంటే తల్లి, తండ్రులు లేని స్త్రీకి ఈ సమాజంలో ఎంత స్థానము ఉన్నదో, అది చదివినంతసేపు నా మనస్సుకు చాల విచారకరమైనది. కాని ఈలాంటి సమాజంలో స్త్రీ ఒంటరిగా ఉండటమే, ఒక శాపము అనుకుంటా? పైడిపాలగారికి నా హృదయ పూర్వక అభివందనములు.

-ఎం. వి. లక్ష్మీ ప్రసాద్, మానికొండ

ధర్మపథం

మంచివారిని చూడడంవల్ల, వారి మాటలు వినడంవల్ల చెడ్డ వారి మనస్సు మారుటకు అవకాశం ఉన్నది. శ్రీ బులుసు వేంకట రమణయ్య గారు తమ ధర్మపథం శీర్షికలో యీ సందేశాన్ని చక్కగా వివరించారు.

-జిట్టా రమణి మోహన్, కడప

కొత్త శీర్షిక ప్రారంభం!



సౌందర్యదీపం

చల్లా ఝాన్సీరాణి



శరీర భాగాలన్నిటిలోకి చర్మం అతి పెద్దది. చర్మంలోని కణాలు ఎప్పటికప్పుడు పుడుతూ చచ్చిపోతూ వుంటాయి గనుక ఈ యేడు ఉన్న చర్మం వచ్చే ఏడు ఉండదు. ఇలా ఎప్పటికప్పుడు మారిపోతూ - మీ రంగుమీద - లావణ్యంమీద

మీ చర్మం గురించి మీరు తెలుసుకోండి?



ప్రభావం చూపిస్తూ వుంటుంది.

చర్మం ఎన్నో పొరల సముదాయం. పైకి కనిపించే పొరని ఎపిడెర్మిస్ అంటారు. దానిలో పైన పరుచుకునివుండే కణాల్లో జీవం ఉండదు. లోపల ఉండే కణపు పొరకు ప్రాణం ఉంటుంది.

ఎపిడెర్మిస్ క్రింద ఉండే పొర డెర్మిస్. దీనికి సాగే గుణం ఉంటుంది. దాని క్రింద ఉండేది కొవ్వు పొర. సాధారణంగా ఆడవాళ్ళలో కొవ్వు శాతం అధికంగా ఉంటుంది గనుక చర్మం నున్నగా మెరుస్తూ ఉంటుంది. ఎపిడెర్మిస్ పొరలోనే ఐదు కణపు పొరలుంటాయి. ఈ పొరలన్నీ చర్మాన్ని బాక్టీరియా నుంచి కాపాడ్డంతోపాటు చనిపోయిన కణాల్ని బయటికి నెట్టి, చర్మాన్ని గాలి పీల్చుకునేలా చేస్తాయి.

చర్మంలో ఉండే నూనె గ్రంథులనుంచి వెలువడే సీబమ్ అనే పదార్థం చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. ఒక్కోసారి నూనె గ్రంథుల నుంచి 'సీబమ్' ఎక్కువగా తయారవుతూ చర్మాన్ని జిడ్డుగా మారుస్తుంది. అలాగే సీబమ్ తక్కువగా తయారయే వాళ్ళ చర్మం పొడిగా ఉంటుంది.

చర్మాన్ని ఆరోగ్యవంతంగా - అందంగా ఉంచుకోవాలంటే తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేటులు, చెక్కెర, వేపుడు పదార్థాలు, కేకులు, మత్తుపానీయాలు లేకుండా చూసుకోవాలి. ఇవి ఎక్కువగా తినడంవల్ల చర్మంమీద మచ్చులు, గుంటలు లాంటివి త్వరగా ఏర్పడే అవకాశముంది.

అవకాశమున్నంత వరకూ తాజాపళ్ళు - కూరగాయలూ తీసుకుంటూ - విటమిన్లన్నీ సమపాళ్ళలో ఉండేలా చూసుకోవాలి.

విటమిన్ 'ఎ' వల్ల రక్తప్రసరణ బాగా జరిగి చర్మం మృదువుగా ఉండడంతోపాటు చర్మం పై పొరని (ఎపిడెర్మిస్) ఆరోగ్యవంతంగా వుంచుతుంది. మంచి జుట్టు, మచ్చలులేని చర్మం కోసం విటమిన్ 'బి'ని తప్పకుండా రోజూ తీసుకోవాలి. రక్తాన్ని శుభ్రపరచడానికి విటమిన్ 'సి'; చర్మం యవ్వనవంతంగా తయారవడానికి విటమిన్ 'ఇ'; ఆహారంలో ఉండేలా చూసుకోవాలి.

రోజుకి ఎనిమిది గ్లాసుల నీళ్ళు తప్పకుండా తాగాలి. నీళ్ళు భోజనం మధ్యలో తాగకూడదు. నీళ్ళు ఎన్ని ఎక్కువ తాగితే అంత చక్కగా, మొటిమలు రాకుండా ఉంటుంది చర్మం.

అన్నిటికంటే ముఖ్యంగా గుర్తు పెట్టుకోవలసిన విషయం మరొకటి ఉంది.

ఎపిడెర్మిస్ పొరలోని జర్మినల్ లేయర్‌లో తయారయే కణాలు మెలనిన్ అనే పదార్థాన్ని తయారు చేస్తూ వుంటాయి. మెలనిన్ అనే ఈ పదార్థమే మన శరీర రంగుని నిర్ణయిస్తుంది. మెలనిన్ ఎక్కువగా తయారయేవారు నల్లగానూ - తక్కువగా తయారయేవారు తెల్లగానూ ఉంటారు. అంతేగానీ రాత్రికి రాత్రి చర్మాన్ని తెల్లగా చేసే క్రీము లేవీ లేవు.

అనారోగ్యం, ఎండ, చర్మాన్ని కొంత నల్ల బరచగలవేమోగానీ చర్మాన్ని తెల్లబరిచే క్రీములు మాత్రం లేవు.

మార్కెట్లో కొన్ని క్రీములవల్ల తాత్కాలికంగా చర్మం తెల్లబడుతుందేమోగానీ దానివల్ల లాంగ్ రన్‌లో చర్మం దెబ్బ తింటుంది. కారణం అందులో వాడే పవర్‌ఫుల్ కెమికల్స్!

కనుక అడ్వర్టయిజ్‌మెంట్స్ చూసి మోసపోకుండా సహజసిద్ధమైన వన మూలికలతో - వంట ఇంట్లో చవగ్గాదొరికే పళ్ళు - కూరగాయలు- పాలు. పెరుగు మీగడలాంటి పదార్థాలతో అందాన్ని పెంపొందించుకునే ప్రయత్నం చెయ్యాలి.

(వచ్చే వారం చర్మం - అందులోని రకాలు)


మీ పాపాయికి ఇవ్వండి కూరగాయలలోని మంచి పుష్టి
ముందుగానే వండిన
ఫారెక్స్®-వెజ్
6 నెలల నుంచి
క్రొత్త ఫారెక్స్-వెజ్ విటమిన్లు సమృద్ధిగా గల కాయగూరలు-క్యారట్లు, టమాటాలలోని మరియు పెసరపప్పులోని సహజమైన పోషణ గుణములతో కూడినది.
ముందుగానే వండినది, కనుక మీ పాపాయి యొక్క సున్నితమైన జీర్ణశక్తికి అనుకూలమైనది.
ఫారెక్స్-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.
Nutritious
Farex-veg
WITH CEREAL VEGETABLES, DAL AND MILK
ఫారెక్స్ పోషకాహారాల శ్రేణిలో ఇప్పుడు కలవు: 1. పాలతో కూడిన ఫారెక్స్-సిరియల్ 2. ఫారెక్స్-వెజ్ 3. ఫారెక్స్-ఎగ్
GX/31/244 TEL

సీరియల్

వినాయకరావు పెళ్ళి



మల్లాది వెంకటకృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

సుబ్బలక్ష్మి పెళ్ళికి హాజరయి వెళ్ళబోయేముందు వినాయకరావుతో చెప్పింది అతనితల్లి చాముండేశ్వరి.

"అబ్బాయ్ నీ వ్యవహారాలు పరిష్కారం చేసి త్వరలో నీ పెళ్ళి జరిగే ఏర్పాటుచూడు. ఆలస్యం అయితే మేమే మరో సంబంధం నిశ్చయం చేయాల్సివుంటుంది. సంబంధాలొస్తున్నా ఇంకా మీ అబ్బాయికి పెళ్ళిచేయలేదే అని ఇరుగు పొరుగు తెగఅడుగుతున్నారు. నాకు వాడకట్టులో తలతీసేసినట్లుగావుంటోంది."

"అలాగే అమ్మా!" చెప్పాడు వినాయకరావు.

"అలాగే అంటే సరిపోదు. మీ నాన్న ఏ సంబంధమో నిర్ణయించి నిన్ను ముహూర్తానికి పిలిస్తే, తర్వాత నన్నని ప్రయోజనంలేదు."

"నిజంగా అలా అన్నారటండి?" అడిగింది ఆదిలక్ష్మి. ఆ ఆదివారం సాయంత్రం వాళ్ళింట్లో ముందుగదిలో వినాయకరావు చెప్తే.

జరిగిన కథ–18 : కనక మహాలక్ష్మి, ఆదిలక్ష్మి ఇచ్చిన కాఫీ, ఫలహారాల వల్ల కామేశానికి వాంతులు, విరేచనాలు అవుతాయి. కామేశానికి ఎయిడ్స్ వ్యాధి ఉందని రమణమూర్తికి అనుమానం కలుగుతుంది. ఆదిలక్ష్మి నారదర్ని మనసులో కూడా అనుమానాన్ని ప్రవేశపెట్టి మొత్తానికి పెళ్ళి ప్రసక్తి రాకుండా చేస్తుంది. ఆదిలక్ష్మికి, వినాయకరావుకు పెళ్ళి చేసే ఆలోచన ససేమిరా లేదని రమణమూర్తి స్పష్టంగా చెప్పేస్తాడు. ముదునూరుకు కామేశం సినిమా కంపెనీ షూటింగుకు రావడం, కామేశం, సుబ్బలక్ష్మి మనసులు కలవడంతో పెళ్ళి సులభంగా జరిగిపోతుంది.

"అవును మీ నాన్నగారేమో పిల్లనిస్తాననకపోగా ఇల్లు ఖాళీచేయమంటున్నారు. నేను పోట్లాడలేదు, ఆ శాస్త్రే వెనకుండి పోట్లాడిచ్చాడంటే ఆయన చస్తే నమ్మడే" విచారంగా చెప్పాడు వినాయకరావు.

"మా నాన్నగారికి ఈ సంఖ్యా శాస్త్రం పిచ్చి బాగావుందండి. మన జాతకాలు ఆ శాస్త్రం ప్రకారం కుదరవట."

"అంతకుమించి వేరే అభ్యంతరాలేమీలేవా?" అడిగాడు శాస్త్రి బయటనించి.

ఇద్దరు వులిక్కిపడి బయటకివచ్చి చూస్తే శాస్త్రి స్తంభానికి ఆనుకుని నిలబడివున్నాడు.

"నువ్విక్కడేం చేస్తున్నావు?" అడిగాడు వినాయకరావు చిరాగ్గా.

"గాలికి నిలబడ్డాను. మీ మాటలేం వినలేదు. ఎలాగూ కాఫీ ఇస్తారుకాబట్టి ఆ వేళకి లోపలికి వద్దామనుకున్నాను" చెప్పాడు శాస్త్రి.

"ఇప్పుడేరండి. దానికేంభాగ్యం?" నవ్వింది ఆదిలక్ష్మి.

"మీ అమ్మగారు ఫిండి మరక్కు వెళ్ళినట్లున్నారు? మీ రిద్దరు ఏకాంతంగా మాట్లాడుకోవడం కుదరదేమో?" అడిగాడు శాస్త్రి అనుమానంగా.

"మేం ఏకాంతంగా మాట్లాడుకొనేవేంలేవుకాని లోపలికి రా" కోపాన్ని అణచుకుంటూ చెప్పాడు వినాయకరావు.

ఆదిలక్ష్మి వంటగదిలోకి వెళ్తూ చెప్పింది.

"మీరు కాఫీ అడిగారుకాని టీ ఇస్తున్నాను."

"మరీ మంచిది. ఓ ఏలక్కాయవుంటే చిదిమి డికాషన్‌లో వేయండి. మిమ్మల్ని ఇబ్బందిపెడుతున్నానా?" అడిగాడు శాస్త్రి.

"దానిదేం భాగ్యం. ఎలాంటి ఇబ్బందిలేదు" నవ్వింది ఆదిలక్ష్మి.

ఆమె లోపలికివెళ్ళగానే శాస్త్రిని గద్దించాడు వినాయకరావు.

"హొటల్‌కి పోలేవు?"

"రూపాయి ఖర్చెందుకని? ఎలాగూ నీ మామగారు లేరుగా?" నవ్వాడు శాస్త్రి.

ఆదిలక్ష్మి ఇద్దరికీ టీ గ్లాసులందించాక వినాయకరావుని అడిగింది -

"మీ షణ్ముగరావు మామయ్యని అంతా రైలుమామయ్య అని పిలుస్తున్నారేమిటి?"

చిన్నగా నవ్వి సమాధానం చెప్పాడు అతను.

"ఆయన పుట్టింది రైల్లోనే! విశాఖపట్నం నించి రాజమండ్రి వెళ్తుండగా పూర్ణ గర్భిణీ అయిన ఆయన తల్లి తుని దాటాక రైల్లో ప్రసవించింది. ఆయన మొదటిరాత్రి కూడా రైల్లో హనీమూన్‌కి వెళ్తూ జరిగిందట. దాంతో ఆయన్ని రైలు మామయ్య. రైలన్నయ్య. రైలు బాబాయ్ ఇలా పిలుస్తుంటారు మా బంధువులంతా."

టీ తాగాక శాస్త్రి లేచి నిలబడి 'చాలా థాంక్సండి' అని చెప్పి బయటకి వెళ్ళిపోయాడు.

"మీ శాస్త్రి బహు గడసరి" నవ్వింది ఆదిలక్ష్మి.

"దాన్నే అడ్డబుర్ర అంటారు సరయిన తెలుగులో."

పోన్లెండి. ఆయన బుర్రేగా మనకి అనేక విషయాల్లో సహాయం చేసేది."

ఇద్దరూ కాసేపు మౌనంగావుండిపోయారు.

"ఏమయినా మాట్లాడండి" చెప్పింది ఆదిలక్ష్మి.

కాసేపు మౌనంగా ఏం మాట్లాడాలా అని ఆలోచించాడు వినాయకరావు.

"రాజీవ్‌గాంధి మీద మీ అభిప్రాయం ఏమిటి?" అడిగాడు.

"నాకు రాజకీయాలు తెలీవండి" చెప్పింది.

"రవిశాస్త్రి....."

"క్రికెట్ ఎలా ఆడతారో కూడా తెలీదు."

"అన్నపూర్ణా స్టూడియోస్ నిర్మించే....."

"వంటి తప్ప తెలుగు సినిమాలు చూడనండి."

ఆ తర్వాత మళ్ళీ మౌనంగా వుండిపోయాడు.

"ఏదయినా మాట్లాడండి" చెప్పింది.

"మీరు నవ్వనంటేనే" వినాయకరావు కోరాడు.

"అలాగే. నవ్వనని హామీ ఇస్తున్నాను."

"ఆ గదమీద పెయింటింగ్ పాతబడ్డదికదా! దానిమీద కోసిన ఉల్లిపాయ నున్నని భాగంతో రుద్దిచూడండి. మళ్ళీ కొత్తదిగా కనిపిస్తుంది" చెప్పాడు.

"ఇంకా?" అడిగింది ఆదిలక్ష్మి.

"అల్యూమినియం పాత్ర లోపలివైపున నల్లబారితే, దాంట్లో వుల్లిపాయ కోసివేసి నీళ్ళు పోసి వుడికించండి. ఆ నలుపంతా నీళ్ళమీద తెట్టుకట్టి, పాత్ర లోపలిభాగం తెల్లగా వస్తుంది. అలాగే ఉల్లిపాయలు కోసేప్పుడు కళ్ళవెంట నీళ్ళురాకుండా వుండాలంటే, వాటిని అరగంటసేపు నీళ్ళల్లో నానబెట్టి ఆ తర్వాత తరిగితే రావు. ఇంకో ముఖ్యమయిన సంగతి. దోసకాయలు, బీరకాయలు కోసాక రుచిచూస్తే, అవి చేదుగా వున్నాయనుకోండి వాటిని పారేయకూడదు. కాసేపు వాటిని ఉప్పువేసి వుడకబెడితే ఆ చేదు మటుమాయం అవుతుంది. అలాగే బియ్యం కడిగిన నీటిలో వంకాయముక్కలువేస్తే అవి నల్లబడవు. పైగా కనరురావు...."

ఆదిలక్ష్మి పంటితో కిందిపెదవిని నొక్కిపెట్టి నవ్వుబయటికిరాకుండా వుండటానికి విశ్వప్రయత్నంచేసింది. కాని చివరికి నవ్వేగెలిచింది.

".... గోంగూరని వుడకబెట్టిన నీళ్ళను వృత్తినే ఎప్పుడూ పారపోయకూడదు. ఆ నీళ్ళతో ఇత్తడి, వెండి సామాను తోమామనుకోండి అవి తళతళలాడు......



అదుగో నవ్వనని నవ్వుతున్నారు" కోపంగా చెప్పడం ఆపేశాడు వినాయకరావు.

దాదాపు నిమిషంసేపు ఆదిలక్ష్మి నవ్వుతూనేవుంది. నవ్వుతగ్గాక చెప్పింది –

"ఈసారి నవ్వనులెండి. చెప్పండి."

"నేను చెప్పను."

"ఫర్వాలేదు. నవ్వనన్నాగా."

"ఊహూ నాకు ఇంకరావు."

చేతిలో పెండిగిన్నెతో బయటనించి లోపలకి వచ్చిన కనకమహాలక్ష్మి కూతురుతో బయటనించే చెపుతూ లోపలకివచ్చింది –

"ఏవిటే ఆ నవ్వులు? వీధంతా వినపడేలా?"

లోపలకివచ్చి వినాయకరావుని చూసి చెప్పింది

"అరె! మీ రున్నారా? పిచ్చిదానిలా ఒక్కతే ఏమిటా నవ్వు అనుకుంటున్నాను."

ఆవిడ పెండిగిన్నె లోపలపెట్టివచ్చి చెప్పింది –

"మొత్తానికి మీ సుబ్బలక్ష్మి, మా కామేశ్వరరావుల వివాహంతో మనకి బంధుత్వం కూడా కలిసింది."

"మా అమ్మ నేను వస్తుంటే చెప్పిందండి. నా పెళ్ళి విషయంలో తనకి తొందరగావుందని. రమణమూర్తిగారేమో అసలా విషయం ప్రస్తావన తేస్తేనే చిర్రెత్తిపోతున్నారు" చెప్పాడు వినాయకరావు.

"కామేశ్వరరావుకి ఎయిడ్స్ వ్యాధి వచ్చిందని అబద్ధంగా నమ్మించినందుకు ఆయనకి అందరిమీదా తిక్కగావుంది. కాకపోతే ముందనుకున్నట్టుగానే కామేశం ఈ ఇంటి అల్లుడయ్యేవాడుకదా అన్నది ఆయన బాధ."

"అయిందేలాగు అయిపోయింది కదండి. ఇప్పుడు ఆయన జరగాల్సిందాని గురించి ఆలోచించాలికదా."

"అది నిజమే. నేనూ చెప్పిచూసాను. నీ డేట్ ఆఫ్ బర్త్, మా అమ్మాయి డేట్ ఆఫ్ బర్త్ సంఖ్యాశాస్త్రప్రకారం కలవదంటున్నారు."

"సంఖ్యాశాస్త్రంలో నిజం వుంటుందంటారా?" అపనమ్మకంగా అడిగాడు వినాయకరావు.

"ఉన్నా. లేకపోయినా ఆయనకుందిగా" చిన్నగా నిట్టూర్చి చెప్పింది ఆదిలక్ష్మి.

"మీ శాస్త్రినే ఏదయినా వుపాయం చెప్పమని అడుగునాయినా" కనకమహాలక్ష్మి కోరింది.

వినాయకరావు కొద్దిసేపు ఆలోచించి అడిగాడు –

"నా డేట్ ఆఫ్ బర్త్ ఆయనకి ఎలా తెలిసింది?"

"మీ పుట్టిన రోజుకి నన్ను రమ్మని ఆహ్వానించారుకదా మీ వయసు చెప్పారు" చెప్పింది ఆదిలక్ష్మి.

"అంటే ఆ డేట్ ఆఫ్ బర్త్ మీ నాన్నగారికి మీరు చెప్పారా?" అడిగాడు వినాయకరావు.

"అవును. ఆయన అడిగితే చెప్పాను."

"చంపారుకదండి. మిమ్మల్ని పిలవడానికి ఓ మిషకోసం ఆ రోజు పుట్టినరోజన్నానుకాని నిజానికి నేను పుట్టింది ఆ రోజు కాదు."

"మీ అసలయిన పుట్టినతేదెప్పుడు?"

"మీ డేట్ ఆఫ్ బర్త్ ఇవ్వండి. సంఖ్యాశాస్త్రం ప్రకారం దానికి అన్నివిధాలా సరిపోయే డేట్ నా పుట్టినరోజు అవుతుంది."

"కాని ఆయన నమ్మకపోతే?" అడిగింది భర్తసంగతి తెల్సిన కనకమహాలక్ష్మి.

"మా అమ్మచేత అదే నా పుట్టినరోజు అన్న ఉత్తరం తెప్పిస్తాను. అప్పుడు నమ్ముతారుగా."

నాటి పెళ్ళి ముచ్చట్లు

"మామ్మగారి నిరాశ!

అవి 1971 మేనెల రోజులు.. ఆంధ్రాలో పెండిండ్ల రోజులు. మా పెద బావమరిది పెండ్లికై మా శ్రీమతి ఒక వారము రోజులు ముందుగానే విజయవాడ వెళ్ళింది.

నేను సెలవు లభించనందున కనీసము పెండ్లి రోజుకైనా, అందులో పెద బావమరిది పెండ్లికి వెళ్ళకపోతే బాగుండదని, పెండ్లి రోజుకు చేరేటట్లుగా నాలుగు రోజులు సెలవు పైఢిల్లీ నుండి వెళ్ళాను.

అది పెండ్లి రోజు. మా బావమరిదిని పెండ్లికొడుకును చేయటానికి చాలా హడావిడిగా సందడి చేస్తున్నారు. పెండ్లి వారితో, చుట్టాలతో యిల్లంతా కోలాహలంగా వున్నది. అప్పుడే నేను మా అత్తగారి యింటికి చేరి, నా అలవాటు ప్రకారం, అక్కడి పెండ్లి ఏర్పాట్లలో గూడా పెత్తనము చేస్తున్నాను. బ్యాండ్ వాళ్ళను, సన్నాయి వాళ్ళను పురమాయించటం, తోరణములు కట్టించుట మొదలగు పెండ్లి పనులన్నీ నేనే స్వయంగా చేస్తున్నాను.

నా యీ హడావిడి, పనుల పురమాయింపు చూసి, మా శ్రీమతికి చుట్టములావిడ (పెండ్లి కావలసిన యిద్దరు మనుమరాళ్ళు వున్నావిడ) మా శ్రీమతితో "అమ్మాయ్! యీ అబ్బాయి ఎవరే హుషారుగా అన్ని పనులు పురమాయిస్తున్నాడూ?" అన్నది. అందుకు జవాబుగా కొంటి చూపులతో మా ఆవిడ "ఏమో! నాయనమ్మా, నాకు తెలియదు" అని చెప్పింది. కాని ఆవిడ మనసులో ఏ ఏ ప్రయత్నములలో, వున్నదో గాని మాకు తెలియదు.

ఒక అరగంటసేపు తరువాత నేను ఏదో పనిమీద ఆడవారంతా కబుర్లతో గడుపుతున్న విడిదిలోనికి వెళ్ళి, మా శ్రీమతితో "సరోజా! నా స్నానపు టవలు కనిపించుటం లేదు. కొంచెం వెతికి తెచ్చిపెట్టు" అని అందరి ఎదురుగానే అడిగాను. ఇది ఆ మామ్మగారు చూసి, మా శ్రీమతితో "హోరి భడవా! నాతో



యింత నాటకం ఆడ్తావే! మీ ఆయన్ని పట్టుకొని, నాకు తెలియదంటావా?" అని చాలా గొడవపెట్టింది. ఆవిడ తన మనుమరాండ్ల పెళ్ళి ప్రయత్నంలో నిరాశ చెందింది!

ఈ సంఘటన మాకు యిప్పటికీ నవ్వు తెప్పిస్తుంది!

– య. సైదయ్య, న్యూఢిల్లీ

"ప్రస్తుతానికి ఇదే మంచి ఆలోచనలా వుంది" చెప్పింది ఆదిలక్ష్మి.

ఆదిలక్ష్మి డేట్ ఆఫ్ బర్త్‌తో బయటికి నడిచాడు వినాయకరావు.

అతను వెళ్ళాక కనకమహాలక్ష్మి కోపంగా కూతుర్ని తిట్టింది.

"అతనితో వంటరిగా ఆ నవ్వులేంటే? మీ నాన్నగారు ఆ సమయానికివస్తే? కొత్తవాళ్ళెవరయినా ఏంటే? పెళ్ళికావలసిన పిల్లవన్న సంగతి మర్చి పోతున్నావు."

"అతనేదో చెప్తే నవ్వొచ్చిందమ్మా. ఆపుకోలేకపోయాను. నవ్వినందుకు అతనికీ కోపం వచ్చింది."

"ఏమిటంత నవ్వొచ్చే జోకు?" అడిగింది కనకమహాలక్ష్మి.

వాళ్ళసంభాషణని వివరించాక కనకమహాలక్ష్మి కూడా నవ్వకుండా వుండలేక పోయింది.

"ఈ కాలం కుర్రాడుకాడే. బుద్ధిమంతుడు.....ఏవీ కొవ్వొత్తులు ఫ్రిజ్‌లో వుంచి అలాచేస్తే నిదానంగా ఎక్కువసేపు కాలుతాయేమోచూద్దాం" చెప్పింది ఆవిడ కూడా ఆసక్తిగా.

* * *

మర్నాడు సాయంత్రం రమణమూర్తి మొదటిసారిగా వినాయకరావు, శాస్త్రి అద్దెకుండే గదిలోకి వచ్చాడు.

"కూర్చోండి" మర్యాదగా చెప్పాడు శాస్త్రి.

"మీ రిద్దరు గదెప్పుడు ఖాళీ చేస్తున్నారు?" అడిగాడు కూర్చోకుండా.

"కూర్చోండి. మావాడు ఫేమిలీపోర్షన్‌కోసం వెదుకుతున్నాడు. వాడికి పెళ్ళయి మీ అమ్మాయితో వెళ్ళాక, నేను వాళ్ళమధ్య వుండటం బావుండదుకాబట్టి ఈ గదిలో ఇంకో రూమ్మేట్‌ని తెచ్చుకుని కంటిన్యూ అవుతాను" చెప్పాడు శాస్త్రి వినయంగా.

"వినాయకరావుకి మా అమ్మాయితో పెళ్ళి కల్ల. అలాగే మా ఆదికి అవబోయే చక్కటి పెళ్ళిని చెడకొట్టిన నీవు ఈ రూంలో కంటిన్యూ అవడం ఇంకా కల్ల. అసలా ఏ. జి. ఆఫీసులో పనిచేస్తూ డాక్టరుగా నటించిన కుర్రాడిమీద క్రిమినల్‌కేసు పెడదామనుకుని, మళ్ళీ ఎందుకులే అని వూరుకున్నాను."

మీరు పెద్దవారు. అలా ఆగ్రహించడం ఏం బాగాలేదు. చెప్పాడు వినాయకరావు.

"నిజానికి నాకు నిన్ను చూస్తుంటే చెయ్యెత్తి నాలుగు బాదాలని వుంది. కాని పెద్దవాణ్ణి కాబట్టి మన్నించి వూరుకుంటున్నాను. పళ్ళు పటపట కొరికి చెప్పాడు రమణమూర్తి.

"మనిషి ఎంత భాగ్యవంతుడిగా పుట్టినా పెళ్ళి విషయంలో అనుకున్న పిల్లతో కాకపోతే దురదృష్టవంతుడి కిందే లెక్కసార్" చెప్పాడు వినాయకరావు. వినయంగా.

"ఈ నెలాఖరుకి గది ఖాళీ చేయండి. లేదా సెల్ఫ్ ఆక్యుపేషన్ క్రింద నేనే ఖాళీ చేయిస్తాను." చెప్పాడు రమణమూర్తి.

"మీ కుటుంబం ఈ గదిలో ఎలా సర్దుకోగలరు?" అడిగాడు శాస్త్రి వెంటనే.

"పైన మేడ వేస్తున్నాను. సిమెంట్ బస్తాలు వుంచడానికి" చెప్పాడు రమణమూర్తి.

"వాన భూమిమీద పడకుండా ఆపడం ఎలా వీలు పడదో, నా హృదయం లోంచి పొంగి పొరలే ప్రేమను ఆపడం కూడా మీ కలాగే సాధ్యపడదు." చెప్పాడు వినాయకరావు బాధగా.

"అలాగా? ఎప్పట్నుంచి ఈ రోగం" వెటకారంగా అడిగాడు రమణమూర్తి.

"సరిగ్గా నెలా ఇరవైమూడు రోజుల ఏడు గంటల నాలుగు నిముషాల ఏభై నాలుగు సెకన్లనించి సర్" చెప్పాడు. వినాయకరావు అదే స్వరంతో.

"అసలు బ్రహ్మచారులకి గది అద్దెకివ్వడం నాదే బుద్ధి తక్కువ. మా హెడ్‌మాస్టారు మనవాడని, ఆయన చెప్తే శాస్త్రికి ఇవ్వక తప్పిందికాదు" చెప్పాడు రమణమూర్తి.

"ప్రేమ అనేది దేముడు పక్షులకి, జంతువులకి కాక ఒక్క మనిషికే ఇచ్చిన వరం సర్.... అవి ప్రేమించి పెళ్ళి చేసుకోవు. అలా చేసేది మనిషే. ప్రేమ వద్దంటే జంతువులతో సమాన మవుతాం" చెప్పాడు వినాయకరావు.

పరమ నికృష్టుడు నా అల్లుడవడం నేను సహించలేను." రౌద్రంగా చెప్పాడు రమణమూర్తి.

"ఈ లోకంలో పరమ నికృష్టుడెవరూ అంటే, ప్రేమించిన అమ్మాయిని పెళ్ళి చేసుకోనివాడు, పెళ్ళి చేసుకొన్న అమ్మాయిని ప్రేమించలేని వాడు. మీరు నన్నా నికృష్టుడిగా మార్చకండి సర్" చెప్పాడు వినాయకరావు ఆవేదనగా.

"ప్రేమ అనేది దెయ్యం లాంటిది. అంతా దాన్ని గురించి మాట్లాడుతాం కాని అదసలు ఎవరికీ కనబడదు, వుండదు" చెప్పాడు రమణమూర్తి.

"ఈ ప్రపంచాన్ని బ్రతికించేది ప్రేమే సర్" చెప్పాడు వినాయకరావు.

"మీరు మరోసారి ఆలోచించండి నాకు అది నిజమే అనిపిస్తోంది" చెప్పాడు శాస్త్రి

రమణమూర్తి ఇద్దరివంకా చూసి చెప్పాడు గట్టిగా.

"బోత్ ఆఫ్ యూ వెకేట్ మై హవుస్. అండర్‌స్టాండ్?"

"ఆయన బయటికి వెళ్ళిపోయాక వినాయకరావు శాస్త్రి వంక దీనంగా చూస్తూ అడిగాడు.

"ఇపుడేం చేస్తాం? మంచి సలహా ఇవ్వరా"

శాస్త్రి గట్టిగా నిట్టూర్చి చెప్పాడు.

"కొత్త గది కోసం వెదికి, బ్రహ్మచారులకి ఇవ్వమనిపించుకునేకంటే, నాకు ఎసరు వచ్చింది కాబట్టి, మీ ఇద్దరి వివాహం అయేలా చూస్తాను. ఆ తర్వాత ఈ గదిలో నాపెళ్ళయ్యేదాకా పర్మనెంట్‌గా వుండచ్చు."

"ఆ ఆలోచనేదో త్వరగా కానీ"

"ఈ రాత్రికే. ఆలోచనలకి నా మెదడు ఎప్పుడూ స్టార్టింగ్ ట్రబులే. అది పోవాలంటే ఏం చేయాలో నీకు తెలుసు" చెప్పాడు శాస్త్రి వినాయకరావు వంక వేలితో చూపించి

"ఈ రాత్రికే తేలు. సరే." వప్పుకున్నాడు వినాయకరావు వెంటనే.

"డబ్బు ఖర్చవుతుందని బాధ పడకు మిత్రమా ప్రేమనేది ఓ లగ్జరీ లాంటిది. అందుకు తగిన ఆర్థిక శక్తి నీకు లేకపోతే, దాన్ని పొందే హక్కు కూడా వుండదు అన్నది నా సిద్ధాంతం" చెప్పాడు శాస్త్రి.

* * * * * * * * * * * * * *

మర్నాడు సాయంత్రం రమణమూర్తి ఇంట్లో అద్దెకి వుండే గుడి పూజారి శతభిషం ఇంట్లో శాస్త్రి వినాయకరావు ఓ రహస్య సమావేశం ఏర్పాటు చేశారు. దానికి రమణమూర్తి ఇంట్లో అద్దెకుండే మిగతా రెండు పోర్షన్‌ల వాళ్ళేకాక, కనకమహాలక్ష్మి కూడా హాజరయింది. ఆ సమయంలో రమణమూర్తి పందికొక్కుల మందు తేవడానికి పాత ఎం. ఎల్. ఏ. క్వార్టర్స్ వైపు వెళ్ళాడు.

శాస్త్రి ఆ సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పాడు.

"తోటి అద్దెకున్న వాళ్ళలారా, మిత్రులారా మిమ్మల్నందర్నీ ఇక్కడ సమావేశ పరచడానికి ఓ ముఖ్య కారణం వుంది. అది ఈ ఇంటాయన రమణమూర్తితో వచ్చిన గొడవే. అయితే ఎప్పటిలా ఇది మన అద్దెకున్న వాళ్ళ హక్కులకి సంబంధించింది ఇంటి యజమానిగా ఆయన బాధ్యతకి సంబంధించింది కాదు పూర్తిగా మరొకటి. ఈ విషయంలో మీ అందరి సహకారం మాకు కావాలి" శాస్త్రి చెప్పడం ఆపాడు.

"ఏ విషయంలో మీకు మా సహకారం కావాలి?" అడిగింది భాగ్యలక్ష్మి.

"చెప్తాను. ముందస్తుగా ఇంత టీ కావాలి"

ఆదిలక్ష్మి కొన్ని క్షణాల్లో టీ గ్లాసులతో లోపలికి వచ్చింది. గ్లాసందుకుని అడిగాడు శాస్త్రి.

"ఏలక్కాయ మర్చిపోలేదు కదమ్మా?"

"లేదండి"

"గుడ్ శీఘ్రమే కళ్యాణ ప్రాప్తి రస్తు"

అంతా టీ తాగాక మళ్ళీ చెప్పసాగాడు శాస్త్రి, వినాయకరావు అతన్ని గిల్లితే.

"మరేంలేదు. మా వినాయకం, రమణమూర్తిగారి కూతురు ఆదిలక్ష్మి ప్రేమించుకున్నారు. పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నారు."

వెంటనే గుస గుసలు మొదలయ్యాయి. అంతా ఆదిలక్ష్మి వంక చూడటంతో ఆమె సిగ్గుతో తల దించుకుంది. అది గమనించి చెప్పసాగారు శాస్త్రి.

"ఇందులో సిగ్గు పడాల్సిన అవసరంలేదు. బైది బైనో గుస గుసలు ప్లీజ్. ఇందుకు ఆదిలక్ష్మి తల్లి, వినాయకం తల్లి తండ్రులు వప్పుకున్నారు. కాని రమణమూర్తిగారు మాత్రం 'ససేమిరా' అనటమే కాక మమ్మల్ని ఈ గది ఖాళీ చేసేయమని వత్తిడి చేస్తున్నారు. మేమెలాగూ ఖాళీ చేయం అనుకోండి. అది వేరే సంగతి. ఈ విషయంలో మాకు మీ అందరి కోఆపరేషన్ అవసరం అవుతుంది. సరే అనే వాళ్ళు చేతుల్ని పైకెత్తండి."

ఒకరిద్దరు వెంటనే చేతుల్ని పైకెత్తారు. "మా పార్టీయే. మీ రవసరంలేదు" కనకమహాలక్ష్మి, కూడా చెయ్యెత్తడంతో చెప్పాడు శాస్త్రి.

"ఎలాంటి సహాయం?" అడిగాడు చిట్‌ఫండ్ కంపెనీలో పని చేసే అతను.

"వాళ్ళిద్దరికీ వివాహం జరగడానికి దారి తీసే సహాయం"


"ఓ యస్."

అంతా చేతులెత్తాక చెప్పాడు శాస్త్రి.

"మీ అందరికీ థాంక్స్. పోతే, మరణ... ఐ మీన్ రమణమూర్తిగారు రేపు ఆదిలక్ష్మికి పెళ్ళి చూపులకి ఏర్పాటు చేసారు అన్నది తాజా వార్త."


"అలాగా? నువొప్పుకోకమ్మా" చెప్పాడు శతభిషం వెంటనే.

గడుసులోకం — బాపు



ధర్మపథం

పితృ పంచకం



తన్ను కని పెంచి, పెద్ద చేసేవాడు తండ్రి. కుమారునికి మంచి గుణాలలవడితే సంతోషించే వాడూ, చెడు గుణాలు అలవడితే బాధపడేవాడు, సదా తన శ్రేయస్సు కోరేవాడూ తండ్రి. తప్పు చేసినా క్షమించి సన్మార్గాన పెట్టేవాడూ, ఆపదనుండి తప్పించేవాడూ జనకుడే. ఆతడే కాక మరి నలుగురు తండ్రులు కూడా ఉన్నారని పెద్దలే నిర్ణయించారు. వారెవరో ఈ శ్లోకం వల్ల తెలుసుకో వచ్చును.

"జన్మదాతో పనేతాచ
యశ్చ విద్యాం ప్రయచ్ఛతి,
అన్న దాతా భయత్రాతా
పంచైతే పితరః స్మృతాః."

తన జననానికి కారణ మైన వాడూ, ఉపనయనం చేసిన వాడూ, విద్య నేర్పినవాడూ, అన్నం పెట్టిన వాడూ, తన భయాన్ని తొలగించినవాడూ– ఈ అయిదుగురూ తండ్రులని చెప్పబడుదు రని దీని అభిప్రాయం.

తన జన్మకు కారణ మైనవాడు తండ్రి కావచ్చునే కాని మిగిలిన వారు నలుగురూ తండ్రులెలా అవుతారు? అని సందేహం కలుగవచ్చును. తక్కిన వారు తండ్రులంటే తండ్రితో సమానులని అభిప్రాయం. తండ్రి పట్ల ఎలా గౌరవం చూపుతామో, వినయ విధేయతలు కలిగి ఉంటామో; మిగతా నలుగురి విషయంలోనూ అలాగే ఉండాలి. తన శ్రేయస్సు కోరి, బ్రహ్మోపదేశం చేసి, విద్యాసంపాదనకు ప్రోత్సహించి గురువు వద్దకు పంపుటయే ఉపనయనం. అది బాలుని భవిష్యత్తుకు మొదటి మెట్టు. ఆ మెట్టు ఎక్కించిన వాడు ఉపనయనం చేసినవాడు! అతడు పితృ సమానుడే కదా! ఇక పోతే, విద్య నేర్పి, విద్వాంసుని చేసి, ఉత్తమ శీలం బోధించిన గురువు తండ్రితో సమానుడగుటలో సందేహం లేదు. పస్తులుండి విద్య నేర్చుకోవడం అసాధ్య మైన పని. కడుపునిండా తిండి వుంటేనే గాని చదువు పైకి బుద్ధి పోదు. అందువల్ల అన్నదాత పితృ సమానుడవుతాడు. ఈరీతిగానే భయం పోగొట్టి ధైర్యం కలగజేసి ప్రోత్సహించే మహనీయుడున్నూ తండ్రితో సమానుడే! వీరందరి పట్ల వినయ విధేయతలు కలిగి కృతజ్ఞత చూపడం ఉత్తముని విధి.

–బులుసు వేంకట రమణయ్య

"ఆ పెళ్లి చూపులుకి ఆదిలక్ష్మి వప్పుకుంది. తల్లి తండ్రుల చాటు పిల్ల. తప్పదు."

"అయితే మనం ఏం చెయ్యాలి" అడిగాడు బట్టలకొట్టతను.

"ఆ విషయానికే వస్తున్నాను." చెప్పాడు శాస్త్రి. గట్టిగా వూపిరి పీల్చుకుని వదిలి తను అనుకున్న పథకాన్ని అక్కడ సమావేశం అయిన వారికి వివరించసాగాడు. ఆ సమయంలో విత్తనాలమ్మే ఓ దుకాణంలో పందికొక్కుల మందుని బేరం చేస్తున్న రమణమూర్తికి తన మీద జరిగే ఈ కుట్ర గురించి తెలీదు.

* * * * * * * * * * * * * * * *

మర్నాడు వుదయం పదకొండున్నరకి ఆదిలక్ష్మిని చూడటానికి వచ్చారు పెళ్లికొడుకు, అతని తల్లి తండ్రులు, ఇద్దరు అక్కయ్యలు. రమణమూర్తి వాళ్లని మర్యాదగా ఆహ్వానించి లోపలకి తీసుకెళ్లాడు.

శాస్త్రి వినాయకరావు ఆఫీసుకి వెళ్లకపోవడం ఆయనకి ఆశ్చర్యాన్ని కలిగించినా ఆ సమయంలో ఆ విషయం పెద్దగా పట్టించుకోలేదు.

పెళ్లి చూపులయ్యాయి. ఆదిలక్ష్మిని ప్రశ్నించారు పెళ్లికొడుకు అక్కయ్య లిద్దరు–

"బి. ఏ.లో ఏం సబ్జెక్ట్?"

చెప్పింది.

"వంటా, వార్పు వచ్చా??"

"ఆ"

"ప్రాక్టీస్ కోసం– రాత్రుళ్లు మా ఆదే వంట వండేది." చెప్పాడు రమణమూర్తి.

"సంగీతం అదీ ఏమయినా వచ్చా?" అడిగాడు పెళ్లికొడుకు తండ్రి.

"పెద్దగా రాదండి" చెప్పింది ఆదిలక్ష్మి.

"అమ్మాయి కృతులదాకా పాడుతుంది. ఏదీ ఓ కృతి పాడమ్మా" చెప్పాడు రమణమూర్తి.

"ఇప్పుడొద్దులెండి" చెప్పాడు పెళ్లి కొడుకు వెంటనే.

ఆదిలక్ష్మిని లోపలకి తీసుకెళ్లాక చెప్పాడు పెళ్లి కొడుకు తండ్రి.

"మీరు ఈ వారంలో ఓ సారి వీలున్నప్పుడు వచ్చి కలవండి. మిగతావి మాట్లాడదాం.

"ఎల్లుండి సాయంత్రం వస్తాను."

"రండి. ఆరున్నరకి ఆఫీసునుంచి అబ్బాయి కూడా వచ్చేస్తాడు."

పండు, తాంబూలం తీసుకుని బయటకి వచ్చారు వాళ్లు. వెనకే రమణమూర్తి, కనక మహాలక్ష్మి బయటకి వచ్చారు. పెళ్లి కొడుకు అతని తలి తండ్రులు, ఇద్దరు అక్కలు బయట దృశ్యాన్ని చూసి నిశ్చేష్టులయ్యారు.

ముందుగా తేరుకున్న రమణమూర్తి 'ఏమిటిది? ఏమిటీ అఘాయిత్యం' అని కోపంగా అరిచాడు.

(ఇంకా వుంది)

ప్రశ్నావళి — కె. రామలక్ష్మి

ఆర్. ఎఫ్. కాశీబుగ్గ

★ పిచ్చాసుపత్రిలో కాలం గడిపే డాక్టర్లు నిజ జీవితంలో సుఖంగా వుండ కలరా?

● పిచ్చివాళ్ళూ రోగులే- అది మరిచి పోకండి. డాక్టర్లకి రోగం కుదర్చడం ముఖ్యంగాని- రోగి కాదు కద!

★ టి. వి.లో వినోద కార్యక్రమాలకి బదులు విజ్ఞాన కార్యక్రమాలు ప్రచారం చేస్తే బాగుంటుం దనుకుంటా?

● ఇప్పుడు మహా వినోద కార్యక్రమా లక్కడ వెల్లి విరుస్తున్నట్టూ మీ ఊహ! టి. వి. అధికార పక్షగళం- అంచేత "వాళ్ళి" విజ్ఞాన దాయకమైన కార్యక్రమాలకేం కొదువ లేదే!

★ వరకట్న చావులు పెరుగుతున్న కొద్దీ జనాభా. తగ్గాలి. పెరుగుతోందేం?

● మీరు మరీను! ఇల్లంటుకుని ఏడుస్తున్న వాళ్ళని చుట్టంటించుకుంటాను నిప్పివ్వం డన్నట్టు! జనాభా తగ్గడానికి స్త్రీలు చస్తే చాలా?!

జి. వి. ఆర్. హైదరాబాదు

★ ఐశ్వర్యానికి హద్దు ఏమిటి?

● ఐశ్వర్యానికి అవసరమయ్యే హద్దు- (1) అవసరాలకి సరిపడ వుండడం. (2) కావలసినంత వుండడం. ఈ రెండూ ఏ ఇద్దరికీ ఒకలా వుండవని మీరీపాటికి గ్రహించే వుంటారు!

వి. ఎమ్. ఆర్. హైదరాబాదు

★ మన దేశంలో "ఇంపోర్టెడ్" అంటే కొంటారు. ఇంపోర్టెడు దుస్తులు మాత్రమే ధరిస్తారు. విదేశీ సాహిత్యాన్నే యిష్టపడతారు.... కాని విదేశీయులు మాత్రం మన సంస్కృతిని తెలుసుకోవాలని, మన గ్రంథాలు చదవాలని, మన కళలు అభ్యసించాలని ఇష్టపడతారు ఏమిటిదీ?

● జస్ట్- పొరుగింటి పుల్లకూర రుచి!

ఎన్. వి. ఎస్. నెల్లూరు

★ సున్నిత మైన మనస్సుకు ఎప్పుడూ దిగులే అనుకుంటా, మీరేమంటారు?

● మనస్సు ఎంత సున్నితంగా వుండకలదో- అవసరం అయితే- అంత కఠినంగా మారకలదు- అందుకే దిగులు- దీక్షా తేడాలు చెప్పలేం.

★ మానవజన్మలో పుట్టితే పుణ్యంగాని పుణ్యానికి అబద్ధాలు చెప్పకుండా పోతారేమో అనిపిస్తుంది. ఔ నా?

● అబద్ధం- ఆపద్ధర్మంగా ఆడాలి. అలవాటుగా కాదు. పుణ్యం కొద్దీ మానవ జన్మ రాదు- నాగరికతా నిచ్చెన పైపైకి పోను- ఇవన్నీ మనిషికి అవసరం అయ్యాయి అనిపిస్తుంది నాకు.

వి. కె. ఉరవకొండ

★ మెజారిటీ సంఖ్య గల హిందువుల స్కూళ్ళల్లో ఫీజులు వసూలు చేయరాదని ఆదేశించిన నాయకులు, మైనారిటీ నిర్వహిస్తున్న పాఠశాలలలో రకరకాల పేర్లతో డొనేషన్లు వసూలు చేస్తుంటే, మైనారిటీ అన్న భావంతో వూరుకుంటున్నారే- దీనికి చర్య తీసుకోక పోవడానికి కారణం?

● మైనారిటీల ఐక్యత, బలం, బెదిరింపు, ఓ కంట్లో సున్నం ఓ కంట్లో వెన్న మన ప్రభుత్వపు ఉనికికి చాలా అవసరం.

★ కుల మత రాజకీయాల విద్వేషాగ్నులు శాంతిని దగ్ధం చేస్తున్న యీ భీభత్స వాతావరణంలో భారత భూభాగం సుందర నందన వనంగా, సమతా మమతల మందిరంగా రూపొందాలంటే?

● ఇదేదో మీ రాష్ట్ర సి. ఎమ్. గారి ఉపన్యాసంలో భాగంలా వుంది గాని మీ బెంగలా తోచడం లేదు గురూ! శాంతి కోరుకుంటే రాదు- సాధించాలని పూనుకుంటే- ఏమో రావచ్చు.

★ సాహిత్య లోకంలో పాఠకుడి పాత్ర ఎలాంటిది?

● ఇన్విజిబుల్. సీరియల్ అయితే చెప్పొచ్చు- ఉత్తరాల శీర్షికను పట్టి!

జి. ఎస్. విశాఖపట్నం


★ ప్రజా స్వామ్యం మన కలదా?

● ఎన్నడూ లేనంత డేంజరస్ కండిషన్లో నేడు ప్రజాస్వామ్యం వుందనడం- అబద్ధం అనలేరు.

పి. ఆర్. గుంటూరు

★ ప్రేమలో మగవాడు మోసం చేస్తే ఆడది భరిస్తుంది. అదే ఆడది మోసం చేస్తే మగవాడు భరించలేడు. ఎందుకని?

● మగవాడినన్న సూపర్ ఈగోతో తల వాచిపోయిన మగవాడు 'ఓ ఆడది నన్ను మోసం చేయడం- నేను సహించడమూనా' అని- తన్నుకొంటాడు. హత్య చేయడానికేనా సిద్ధపడతాడు. యాసిడ్ పోయడానికేనా తెగిస్తాడు- తనకు దక్కనిది ఎవరికో దక్కుతుందని కుళ్ళి అమానుషంగా ప్రవర్తిస్తాడు. అంతే.





నెస్టమ్ బేబి సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్టమ్. పాలు-పూర్తి పోషక విలువలున్న ఆహారం.
నెస్టమ్®
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త
రుచులను కోరుతాడు అందుకని—మీ
ఉచిత నెస్టమ్ వంటల పుస్తకం
కోసం రాయండి.
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం. 6016,
న్యూ ఢిల్లీ-110008.
Nestlé
Nestum
baby cereal
Rice
mix with milk
Nestlé
Nestum
baby cereal
Rice
mix with milk

బేరం-స్థాయి

వసుంధర

ప్రసిద్ధ నిర్మాత చెంచురామయ్యా నుంచి రచయిత జగన్నాధానికి పిలుపు వచ్చింది.

జగన్నాథం రచనల ద్వారా పేరు సంపాదించు కున్నంతగా డబ్బు సంపాదించ లేదు. అతడి రచనల్లో వాస్తవికత ఎక్కువగా ప్రతిబింబిస్తుంది. అయితే అతడి రచనల్లో సినిమా ఎలిమెంటు ఎక్కువగా ఉంటుందని అతడి అభిమాన్లు లంటూంటారు. అతడి కథలు సినిమాలుగా వచ్చిన రోజున మన చలన చిత్ర పరిశ్రమకు పట్టిన భావ దారిద్ర్యం తొలగి పోతుందని కొందరు విమర్శకులు కూడా అన్నారు. జగన్నాథం వయసులో బాగా చిన్నవాడు కావడం వల్ల అతడికి రచయితగా చక్కటి భవిష్యత్తుందని చాలా మంది అనుకుంటున్నారు.

ఇలాంటి సమయంలో జగన్నాధానికి చెంచు రామయ్య నించి పిలుపు వచ్చింది.

జగన్నాధానిది ప్రభుత్వోద్యోగం. అందువల్లనే అతడు విరివిగా కథలు రాయ గలుగుతున్నాడని కొందరంటారు. అతడి నెల జీతం పదహారు వందలు. అది మామూలుగా అయితే ఫరవాలేదు. అతడికి తలిదండ్రుల ద్వారా వచ్చిన బాధ్యత లున్నాయి. నెలకు కనీసం రెండు వేల రూపాయల ఖర్చుంటుందతడికి. ఆపైన ఓ సినిమా చూడాలన్నా, టీ. వీ. కొనాలన్నా, ఖరీదైన బట్టలు కావాలన్నా, భార్యకు నగ చేయించాలన్నా వేరే డబ్బు కావాలి. జగన్నాధానికి రచనలమీద వచ్చే డబ్బు కలిపినా ఈ ఖర్చు లన్నింటికీ సరిపోవడం లేదు. అందుకే అతడు విరివిగా రచనలు చేస్తున్నాడని కొందరను కుంటారు.

ఏ రచయితా యిలాంటి కారణాల వల్ల రచనలు చేయడు. ఆలోచించే మనసుకి స్పందించే హృదయం తోడైతే కలం పలుకుతుంది. అలాంటప్పుడు రచయిత ఎవరూ అడక్కుండానే రచనలు చేస్తాడు. అడక్కుండా పాడే కోయిలకు కవుల పొగడ్తలు మాత్రమే లభించినట్లే- అడక్కుండా రచనలు చేసే వాడికీ విమర్శల అభినందనలు మాత్రమే లభిస్తాయి.

"సినిమాలకు రాయి, బాగా డబ్బొస్తుంది"- అని హితులు, సన్నిహితులు అతడికి హిత బోధ చేశారు.

"రాయడానికి నాకేమీ అభ్యంతరం లేదు. ఆ అర్హత నాకుంటే సినీరంగం నుంచి నాకు పిలుపు రావాలి గదా!" అన్నాడు జగన్నాథం వారితో.

"పిలుపు రావాలంటే ప్రయత్నం చేయాలి"- అన్నారు వాళ్ళు.

ప్రయత్నమంటే వారి అభిప్రాయం వేరు. జగన్నాథం మాత్రం ప్రయత్న మంటే ఇంకా మంచి కథలు వ్రాయడమనుకున్నాడు. ఇతర విధమైన ప్రయత్నా లేమీ లేకుండానే అతడికి చెంచు రామయ్యా నుంచి పిలుపు వచ్చింది.

సినీ కథలకు తెలుగులో యాభైవేల దాకా పారితోషిక ముంటుందని జగన్నాథం భార్య నిర్మల విని ఉంది. భర్తకు చెంచు రామయ్యా పిలుపు రాగానే ఒక్కసారిగా ఆమెలో కోరికలు పురివిప్పాయి.

"యాభై వేలకు ఒక్క పైస కూడా తగ్గకండి- అసలే మీరు మొహమాటస్థులు...." అంది నిర్మల.

"పత్రికలో ప్రచురించ బడిన కథకు పారితోషికం నూర్రూపాయలు. దానికి సినిమా వాళ్ళు వెయ్యి రూపాయ లిచ్చినా చాలుగదా" అన్నాడు జగన్నాథం.

"ఇలాంటి ఆలోచనలే మిమ్మల్ని పైకి రానివ్వడం లేదు. స్టేజి మీద నాటకానికి అయిదు వందలు తీసుకునే హీరో సినిమాలో వేస్తే అయిదు లక్షలు తీసుకుంటున్నాడు. అది డబ్బు ప్రపంచం. డబ్బడిగిన వాడికే విలు వుంటుంది-" అంది నిర్మల అన్నీ తెలిసిన ఆరిందాలా.

"డబ్బును బట్టి కాదు విలువ. విలువను బట్టి డబ్బు"-

"ఇలాంటి వితండ వాదనలు కట్టిపెట్టి కాస్త ంకంగా ఉండండి. యాభై వేలకు ఒక్క పైసా తగ్గననండి- అంది నిర్మల,

"చెంచు రామయ్యా నా కథకు బాగా తక్కువిస్తానంటే ఏం చేయమంటావు? వద్దని వచ్చేయనా-" ముందే చెప్పు- అన్నాడు జగన్నాథం.

"ఆ పని మాత్రం చేయకండి. ఎలాగో అలా బాగా బేరం ఆడి సెటిల్ చేసుకుని రండి"- అంది నిర్మల.

జగన్నాథం చెంచురామయ్యను కలుసుకున్నాడు.

చెంచు రామయ్యా జగన్నాధానికి సకల మర్యాదలూ చేసి- "మీ కథ నాకు చాలా నచ్చింది. సినిమాగా తీయాలని పించింది. అయితే మీ కథలో సినిమా ఎలిమెంటు లేదు. సినిమాకు అనుగుణంగా దాన్ని మార్చడానికి ఎంతో శ్రమ పడాలి. ఆపైన లక్షల పెట్టుబడితో రిస్కు తీసుకోవాలి. కానీ ఆ కథ మీద నాకున్న అభిమానంతో అన్నింటికీ సిద్ధ పడ్డాను-" అన్నాడు.

"చాలా సంతోషం-" అన్నాడు జగన్నాథం.

"ఎంతిమ్మంటారు?" అన్నాడు చెంచురామయ్యా సూటిగా.

జగన్నాధానికి ఏమనాలో తెలియలేదు. చెంచురామయ్యా మాటలు విన్నాడు. ఏభై వేలు అడగడానికి మొహంమాటంవేసింది. ఎంతడగాలో తెలియక "అంతా మీకే తెలుసు-" అన్నాడు.

"సినిమాల్లో కథకు మేము యాభై వేల దాకా యిస్తాం. అయితే వాళ్ళు ప్రొఫెషనల్ రైటర్స్. కథను సినిమాకు అనుగుణంగా మార్చే శ్రమ వాళ్ళే తీసుకొంటారు. ఆ శ్రమకే మేము డబ్బిచ్చేది. లేకపోతే అధమ నాలుగైదు వేలకు మించి యివ్వక్కర్లేదు. ఇప్పుడు మీ కథను కూడా నేను ప్రొఫెషనల్ రైటరు చేతిలో పెట్టి ఏభై వేలూ ఖర్చు పెట్టాలి. ముందు మీకెంతిమ్మంటారో చెప్పండి..." అన్నాడు చెంచురామయ్యా.

తన కథకు నాలుగైదు వేల కంటే రాదని జగన్నాధానికి అర్థమైపోయింది. భార్య ఏమంటుందోనన్న భయం తప్పితే- జగన్నాధానికి అది పెద్ద మొత్తం లాగే ఉంది. అతడు చెంచురామయ్య ఇష్టానికే అన్నీ వదిలి పెట్టే యాలనుకున్నాడు. ఆ సమయంలో హీరో నుంచి ఫోన్ వచ్చింది చెంచురామయ్యాకు. ఫోన్ చేసింది హీరో కాదు. అతడి సెక్రటరీ.

"కాల్ షీట్ల అడ్జస్టమెంటు చాలా కష్టం. ఎలాగో ప్రయత్నిస్తాం కానీ ఈ చిత్రానికి పారితోషికం ఓ లక్ష పెంచాలి" అన్నాడు సెక్రటరీ.

"ఎప్పుడూ అయన్నే బుక్ చేస్తున్నాను. నాకే రేటు పెంచితే ఎలా?" అన్నాడు చెంచురామయ్యా.

"మీ క్కాబట్టే లక్ష. కొత్త వాళ్ళందరికీ రెండు లక్షలు....."

చెంచురామయ్యా బేరం మొదలు పెట్టాడు. జగన్నాధానికిద్దరి సంభాషణా వినపడుతూనే ఉంది. చివరికి బేరం 96 వేలకు సెటిలయింది. అది హీరో

క్కీ నంబరుట.

ఈ బేరం చూడగానే జగన్నాథం కడుపు మండింది. చూస్తుండగా చెంచురామయ్య హీరోకు సుమారు లక్ష రూపాయలు పెంచాడు. తన దాకా వచ్చేసరికి నాలుగూ అయిదూ వేలంటున్నాడు. నిర్మల చెప్పింది నిజం ఇది డబ్బు ప్రపంచం.

"చూశారుగా మా అవస్థ! ప్రతివాళ్ళూ మమ్మల్నేదో చేయాలని చూసేవాళ్ళే-" అంటూ చెంచురామయ్య సానుభూతి కోసం జగన్నాథం వంక చూశాడు.

జగన్నాథానికి సానుభూతి కలగలేదు- "నీది మాత్రంతక్కువ దోపిడీయా? నావంటి అమాయకుల్ని దోస్తున్నావు......" అనుకున్నాడతడు.

అందుకే అతను తన కథకు కనీసం పది వేలు కావాలన్నాడు. చెంచురామయ్య ఓ పట్టాన ఒప్పుకోలేదు- అయిదు వేలకు మించి ఇవ్వడానికి!

తను సినిమా తీస్తే జగన్నాథానికి రచయితగా పేరొస్తుందన్నాడు. అప్పుడందరూ అతడి కథకు యాభై వేలేమిటి- లక్ష కూడా ఇవ్వచ్చన్నాడు.

జగన్నాథం దిగి రాలేదు.

"సరే- హీరో కాల్ షీట్లు కూడా దొరికిపోయాయి కాబట్టి ఎంతో కొంతకు ఒప్పుకోక తప్పదు. హీరోతో బేరం కుదరలేదనీ- అదనంగా లక్ష యిచ్చాననీ అనుకుంటాను. ఆ నాలుగు వేలూ కలిపి- మొత్తం తొమ్మిది వేలూ యిస్తాను. అందరి నిర్మాతల్లా డబ్బు కోసం తిప్పకుండా ఇప్పుడే వెంటనే యిచ్చి అగ్రిమెంటు రాయించుకుంటాను. తొమ్మిది నా లక్కీ నంబరు. కాదనకండి...." అన్నాడు చెంచురామయ్య.



జగన్నాథం ఇంకేమి అనలేకపోయాడు. అతడు అగ్రిమెంటు రాసి- తొమ్మిది వేలు తీసుకుని ఇల్లు చేరుకుని భార్యకు జరిగింది చెప్పాడు.

నిర్మల ముందు భర్తనే తిట్టి పోసింది. తర్వాత నిర్మాత గురించి "అన్ని లక్షలు ఖర్చు పెట్టేవాడు మన దాకా వచ్చేసరికి వెయ్యి రూపాయలకు కక్కుర్తి పడ్డాడు- మీరైనా అడిగింది పది వేలే కదా- ఇరవై అడిగారా, పాతికడిగారా?" అంది.

"ఏమనుకుని ఏం లాభం? ఈ అనుభవంతో మున్ముందు జాగ్రత్తగా ఉందాం. ముందు డబ్బు లెక్క పెట్టు. ఇంత డబ్బు చూస్తుంటే వళ్ళంతా వణికింది. లెక్క పెడుతూంటే చేతులు వణికాయి. బుద్ధి సరిగ్గా పని చేయలేదు. నువ్వోసారి లెక్క పెట్టు....." అన్నాడు జగన్నాథం.

ఎవరి కెన్ని శాపనార్థాలు పెట్టినా- డబ్బు చూడగానే నిర్మల అన్నీ మర్చిపోయింది. ఒక్కసారిగా తొమ్మిది వేలంటే ఆ దంపతులకి మామూలు విషయం కాదు.

నిర్మల డబ్బు లెక్క పెట్టింది. డబ్బు సరిగ్గానే ఉంది.

"ఏమండీ- ఈ రోజే వెళ్ళి పట్టు చీర కొనుక్కుందాం....." అందామె.

నిర్మలకు చీర కొనుక్కోమని తలిదండ్రులు - రెండు వందల రూపాయలు పంపారు ఏడాది క్రితం. అవామె భర్తకే యిచ్చేసింది. జగన్నాథం ఆ డబ్బు అవసరానికి వాడుకుని- భార్యకు పట్టు చీర కొనిపెడతానని మాటిచ్చాడు. ఈ రోజు దాకా ఆ మాట నిలబెట్టుకునే అవకాశం రాలేదు.

"డబ్బంతా వృథా చేయవద్దు. ఏ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ కొంటే పన్నెండు శాతం వడ్డీ వస్తుంది. ఆ వడ్డీతో ఏటా కొన్ని ఖర్చులు వెళ్ళిపోతాయి. పట్టు చీర మాత్రం తప్పనిసరిగా కొందాం-!" అన్నాడు జగన్నాథం.

ఇద్దరూ అప్పటికప్పుడు బయల్దేరి బజార్లో పట్టు చీరలకు ప్రసిద్ధి చెందిన బట్టల దుకాణానికి వెళ్ళారు. అక్కడ చాలా సేపు చూసేక - భార్యాభర్తలిద్దరికీ ఓ చీర నచ్చింది. దాని ఖరీదు

ఇ 'వేమన' పద్యాలు

మోసగాడు



కాని వాని చేత కాసు వీసంబిచ్చి
వెంట దిరుగువాడు వెఱ్ఱివాడు
పిల్లి తిన్న కోడి పిలిచినా పలుకునా
విశ్వదాభిరామ వినుర వేమ.

బేరం-స్థాయి

300 మాత్రం. అంత మంచి పట్టు చీర మూడు వందలకే వస్తున్నందుకు వారెంతో సంతోషించారు కూడా! అయితే కౌంటర్లో బిల్లు వేసే వ్యక్తి ఎనిమిది వందలని వేశాడు.

"దీని ధర మూడు వందలే కదా!" అన్నాడు జగన్నాథం.

"కాదు సార్- అసలుసిసలు కంచి పట్టుచీర. మూడు వందలకెలా వస్తుంది? ఇది ఎనిమిది వందలు...." అనాడతడు.

"కానీ సేల్సుమన్ అలా చెప్పాడే?"

క్యాషియర్ సేల్సుమన్‌కి కబురు పెట్టాడు. సేల్సుమన్ వణికిపోతూ- "చీరకు అంటించిన కాగితం మీద అంకె చూసి చెప్పాను సర్!" అన్నాడు.

చీర మీద వేసిన అంకె ఎనిమిదో, మూడో తెలియకుండా ఉంది. చెప్పాలంటే అది మూడు లాగే ఉంది. అనుమానిస్తే మాత్రం ఎనిమిదనిపిస్తుంది.

"సేల్సుమన్ కొత్త! ఏమీ అనుకోకండి సార్- పొరపాటు మాదే..." అని- "ఒరేయ్ వీళ్ళకి మూడు వందల్లో చీప్‌రకం పట్టుచీరలు చూపించు.." అన్నాడు క్యాషియర్.

మామూలుగా అయితే జగన్నాథం ఆ మాటలకు పౌరుషపడేవాడు కాదు కానీ ఇప్పుడు జేబులో డబ్బుంది. అందుకని బింకంగా "డబ్బు కోసం కాదు మాట తేడా వచ్చిందని... మాకీ చీర నచ్చింది. కానీ....." అని ఆగాడు.

క్యాషియర్ స్వరం తగ్గించి- "సార్- పొరపాటు మాది కాబట్టి మీకు కొంత కన్సెషనిస్తాను. ప్రస్తుతం పట్టుచీరల మీద అయిదు శాతం డిస్కౌంట్ ఇస్తున్నాం, కానీ మీకీచీర ఏడు వందలకే యిస్తాం...." అన్నాడు.

అప్పుడు జగన్నాథానికి చెంచురామయ్యతో బేరం గుర్తొచ్చి- "తొమ్మిది నాకు లక్కీ నెంబరు. కాబట్టి ఆరు వందల డెబ్బై అయిదుకిస్తే ఈ చీర తీసుకుంటాను. లేకపోతే అక్కర్లేదు-" అన్నాడతడు క్యాషియర్‌తో. అన్ని అంకెలూ కలిపితే తొమ్మిది రావడానికి క్యాషియర్ రకరకాల అంకెల కాంబినేషన్ను సూచించి చివరకు, జగన్నాథం చెప్పిందానికి ఒప్పుకున్నాడు.

"ఈ చీర మీకు మాత్రమే ఈ ధరకిస్తున్నాను. ఇంకెవరికీ ఈ ధర చెప్పకండి సార్- బిల్లు కూడా ఎనిమిది వందలకే రాస్తున్నాను-" అన్నాడు క్యాషియర్.

అక్కణ్ణుంచి బైటకు వచ్చాక- "ఖరీదైన చీరలమ్మేటందుకు షాపు వాళ్ళు వేసే ఎత్తులివి. లేకపోతే ఎనిమిది వందల రూపాయల చీర అంత తేలికగా అమ్ముడుపోదు. ముందు తక్కువ ధర చెప్పడం- తరవాత పొరపాటనడం- ఒకసారి నచ్చిన చీరను మనం కాదనలేకపోవడం -దీని అసలు ఖరీదే అయిదొందలో ఆరొందలో ఉంటుంది. కానీ ఏం చేస్తాం- తప్పదు-" అన్నాడు భార్యతో.

"ధర దేముంది? చీర నాకు బాగా నచ్చింది" అంది నిర్మల.

జగన్నాథం రిక్షాను పిలిచాడు. ఎక్కడికి వెళ్ళాలో వినగానే అయిదు రూపాయలడిగాడు రిక్షావాడు.

"వచ్చేటప్పుడు రెండ్రూపాయలకు వచ్చాం-" అంటూ ఓ రూపాయి తగ్గించి అబద్ధం చెప్పాడు జగన్నాథం.

"రెండ్రూపాయల కెవరొస్తారు బాబూ- మామూలుగా అయితే మూడు రూపాయలు బాబూ! బజారుకి షాపింగుకి వచ్చారు. పేదవాణ్ణి- నాకో రెండ్రూపాయలు సంతోషంగా యివ్వలేరా?" అన్నాడు రిక్షావాడు.

జగన్నాథం బేరమాడబోయి ఆగిపోయాడు. ఆరువందల డెబ్బై అయిదు పెట్టి పట్టుచీర కొన్నాడు తను. అందులో ఎంత మోసపోయాడో తెలియదు కానీ అందుకు రవంత బాధ కూడా పడడం లేదు. రిక్షావాడికి- ఒకటి రెండు రూపాయలివ్వడానికి బేరమాడుతున్నాడు. చెంచురామయ్యకూ తనకూ తేడా ఏముంది- బేరం మొత్తం స్థాయిలో తప్ప! □

ఇప్పుడే

కిసాన్ వికాస పత్రం


కొనండి

లాభసాటి పెట్టుబడి -
5 1/2 సంవత్సరాల్లో మీసొమ్ము రెట్టింపు

- ఈ సర్టిఫికెట్లు వ్యక్తిగతంగాగాని, సంస్థ పరంగా గాని కొనవచ్చు.
- పెట్టుబడిపై పరిమితి లేదు.
- రు. 1000లు, రు. 500లు, మరియు రు. 10,000ల డినామినేషన్ల రూపంలో లభిస్తాయి.
- పరిపక్వత కాలానికన్న ముందే సొమ్ము పొందే సౌలభ్యం ఈ క్రింది విధంగా వుంటుంది.

రు. 1000ల డినామినేషన్‌కి

తర్వాత	చెల్లింపు మొత్తం
2 1/2 సం.	రు. 1280
3 సం.	రు. 1380
3 1/2 సం.	రు. 1450
4 సం.	రు. 1590
4 1/2 సం.	రు. 1690
5 సం.	రు. 1880
5 1/2 సం.	రు. 2000



తెలుగు సమాచారం

వివరాలకు:
మీ సమీపంలోని పోస్టాఫీసుల్లో, కలెక్టరు కార్యాలయంలోని తాసిల్దార్ని లేదా జాతీయ పొదుపు సంస్థ జిల్లా పొదుపు అధికారిని లేదా ఈ సంస్థ ఏజంట్లను సంప్రదించండి.

కమీషనర్
చిన్నమొత్తాల పొదుపు సంస్థ
తిలక్‌రోడ్, ఆబిడ్స్, హైదరాబాదు
ఫోను 232939/234412



(గత సంచిక తరువాయి)

"ఏమిటి దీప్యా ఆలోచిస్తున్నావ్?" అడిగాడు రాకా మళ్ళీ.

దేదీప్య చప్పున తన్నుతాను సంబాళించుకుంది. ఇప్పుడు తన తండ్రి హత్యకేసులో మురళీమోహనరావు పాత్ర గురించి రాకాకి చెప్పనవసరం లేదు. కాగలకార్యం గంధర్వులే తీర్చినట్టు రాకా అతనికి బాగా గుణపాఠం నేర్పాడు'. అనుకున్న ఆమెకి రాకామీద ప్రేమ రెట్టింపయినట్టనిపించింది.

"ఊహు..... ఏం లేదు. ఆ పేరు ఎక్కడో విన్నట్టనిపించింది." అని కుర్చీలోంచి లేచి చుట్టూ చూస్తూ –

"బ్రహ్మచారులైనా ఫ్లాట్ ఇంత నీట్‌గా ఎలా ఉందబ్బా!" అంది మాట మారుస్తూ.

జరిగిన కథ –12 : సీతాదేవి భర్త శ్రీనాథ్ జైలు నుంచి విడుదలై వస్తాడు. కుటుంబమంతా కారులో యాదగిరి గుట్టకు బయల్దేరగా, మార్గ మధ్యంలో శ్రీనాథ్‌ను దుండగులు కాల్చి చంపేస్తారు. సీతాదేవి, దేదీప్య విడివిడిగా దుండగులలో ఒక రొకరిని గుర్తిస్తారు. ఇద్దరూ ఒకరికి తెలియకుండా ఒకరు ప్రతీకారాలు ఆలోచిస్తుంటారు. దేదీప్య రాకాకు కూడా చెప్పకుండా ఉంటుంది. శోభనం రాత్రి శైలజ భర్తతో విచిత్రంగా ప్రవర్తించి, రివాల్వర్‌తో కాల్చుకుని చచ్చిపోతుంది. హిప్నాటిక్ సజెషన్ వల్ల ఈ ఆత్మహత్య జరిగి ఉంటుందని ఊహిస్తారు. శైలజ తండ్రి మోహనరావు. తన తండ్రి హంతకుడు మురళీమోహనరావు ఒకరేనని దేదీప్యకు తెలుస్తుంది.

రాకా చిరునవ్వు నవ్వాడు.

"థాంక్స్ ఫర్ది కాంప్లిమెంట్స్! నా ఇంటికి వచ్చిన మొదటి గెస్ట్‌వి నువ్వే. ఇక నీట్‌నెస్ విషయమంటావా–, నాది డేంజరస్ బ్రతుకు. ఎప్పుడు ఎక్కడికి వెళ్తానో– ఎప్పుడు పోలీసులకి పట్టుబడతానో తెలీదు. అందుకే ఏ విధమైన ఆధారాలూ దొరక్కుండా పడిన జాగ్రత్తలో ఆటోమేటిగ్గా ఇల్లు నీట్‌గా వుంటోంది!" అన్నాడు.

ఆ మాట అతను ఎంత మామూలుగా చెప్పినా – ఎందుకో అతని గొంతులో విషాదం ధ్వనించినట్టయింది!

"సరే గానీ దీప్యా! నేనో మాట అడుగుతాను. నిజం చెప్పాలి!"

"ఏమిటది?"

"మీ నాన్నగార్ని వేటాడి చంపిన వ్యక్తి ఎవరు? నీకు తెలిసీ చెప్పడం లేదని నాకు తెలుసు!" అన్నాడు దృఢంగా.

దేదీప్య మాట్లాడలేదు.

"నిజం చెప్తానని మాటిచ్చావ్. చెప్పు దీప్యా! ఎవడు వాడు? వాడి మీద పగతీర్చుకోవడం నీకిష్టం లేదా?" అనడిగాడు.

చివ్వున తలెత్తింది దేదీప్య. ఆమె కళ్ళు జ్వలిస్తున్నాయి.

"వద్దు..... దీనిలో ఇంకెవరి ప్రమేయమూ అక్కర్లేదు. నా తండ్రిని చంపి వాడికి తగిన శిక్ష నేనే విధిస్తాను!" అంది.

ఆ మాటతో ఆమె అంతర్యం పూర్తిగా అర్థమైపోయింది రాకాకి. టీనేజర్ల ఆవేశం ఎక్కువ – ఆలోచన తక్కువ. పైగా ఈ అమ్మాయి సినిమాలు చూ నవలలు చదివి ఏదో పగ తీర్చుకోవడం అనే ఫాసినేషన్‌లో వుంది. కానీ – నేరస్థ జీవితం ఎంత ప్రమాద భూయిష్ఠమైందో ఆమెకు తెలీదు!

"దీప్యా! నువ్వు ఎవరితో ఢీకొనబోతున్నావో తెలుసా? మనిషిని వేటాడి చం క్రూరమృగాల్లాంటి మనుషులతో. నువ్వు పగతీర్చుకునే దాకా కూడా వాళ నిన్ను మిగల్చరు. నాకు చెప్పు. కావాలంటే నాకూడా వుండు. ఈ ఒక్క పని నను చెయ్యనివ్వు!"

దేదీప్య మాట్లాడలేదు.

"ఆలోచించు దీప్యా! నువ్వు మీ నాన్నగార్ని పరిచయం చేస్తాననీ, అయ మీదకుట్ర పన్నిన వాళ్ళని నాశనం చెయ్యడానికి తోడ్పడమనీ అడిగిన విషయ మర్చిపోయావా? ఆయన్ని మనం దక్కించుకోలేకపోయినా– ఆయన ఆత్మశాం కోసం ఈపని చెయ్యనివ్వు." అన్నాడు రాకా.

కొద్దిసేపు ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చిన దానిలా "అతని పేర సోములు....." అంది దృఢంగా మెల్లగా.

ఉలిక్కిపడ్డాడు రాకా. అతని భృకుటి ముడిపడింది. అతని భావాన్ని అర్థ చేసుకున్న దానిలా తల వూపింది దేదీప్య.

"ఔను రాకా! ఆ రోజు నన్ను రేప్ చేయబోయిన వ్యక్తి – నాన్నని చంపి వ్యక్తి – ఒకడే! అతను సోములు!" అంది దేదీప్య.

* * * * * * * * * *


గయక్వాడ్ సంస్థానానికి వారసురాలు – గయక్వాడ్ చివరి సంస్థానాధీశుడ – మహారాజా ఆఫ్ గైక్వాడ్ రాజా తేజ్‌బహదూర్ మాన్‌సింగ్ ప్రతాపరాణా మునిమనుమరాలు రాణీ ప్రఫుల్ల మానస గాయత్రీదేవి చాలా హుందాగ వుంటుంది.

రాజరికాలు పోయినా ఆమె ఇంకా రాజ్యమున్న రాణీలా ప్రవర్తిస్తుంటుంది. ప్రభుత్వం ఆమెకి భరణం, ఓ బంగళా ఇచ్చింది. ●

హెత్రీ హోం ప్రొడక్ట్స్ ప్రై. లిమిటెడ్, సికింద్రాబాద్ సమర్పిస్తున్న స్పెషల్ సీరియల్

బంగళాలో ఆమె తన రాణీ హోదాకి తగిన విధంగా నౌకర్లను - చాకర్లనూ నియమించుకుంది. పన్నెండు పెంపుడు కుక్కలూ, వాటిని చూడ్డానికి మందీ మార్బలం వున్నాయ్. అవసరం లేకపోయినా నాలుగు ఫారిన్ కార్లు - రెండు గుర్రపు బగ్గీలు వున్నాయ్. భారత ప్రభుత్వం ఆమెకు భరణంగా ఇచ్చే సొమ్ము సాలీనా పన్నెండు లక్షలయితే - ఆమె పెట్టే ఖర్చులు పాతిక లక్షలు దాటుతుందని అంతా చెప్పుకుంటారు.

రాణీ గాయత్రీదేవి బుందేల్‌ఖండ్ రాజవంశానికి చెందిన రాజా రఘునాయక వీర సూర్యప్రతాప వర్మను పెళ్ళి చేసుకుంది. ప్రతాప వర్మకి రాజ్యం లేకపోవడంతో ప్రభుత్వం భరణం ఇవ్వలేదు. ఆయనకి చెందాల్సిన ఆస్తులు కోర్టు తగాదాల్లో వున్నాయ్. ప్రతాపవర్మ విదేశాల్లో బార్ - ఎట్- లా చదివాడంటారు. అది



కొత్త శీర్షిక ప్రారంభం


నాకు తెలిసిన నేరం

చలికాలం సాయంత్రం...

బాగా చీకటి పడిపోయింది... వర్క్ ఎక్కువగా వుండడం వలన అప్పటి వరకు ప్రిపేర్ చేసిన ఇన్స్పెక్షన్ నోట్సును షెల్ఫ్ చేసి సీట్లోంచి లేచింది కరుణ. తను, అంత సేపు వుండి పోయి తనను యింటికి పోనివ్వకుండా చేసినందుకు గుర్రుగా చూస్తున్న ప్యూన్ తప్ప ఆఫీసంతా నిర్మానుష్యంగా వుంది.

ఆమె వెళ్తుంటే, వెనుకే తలుపులన్నీ గబగబా వేసేయ నారంభించాడు ప్యూన్ "ఇప్పటికైనా కదిలావ్.. అదే మహా సంతోషం మహాతల్లీ.." అనుకుంటూ.. సాధారణంగా కరుణ సీట్‌కి వర్క్ ఎక్కువే. అంత మాత్రాన పని ఎగ్గొట్టి పారిపోయే మనస్తత్వం కాదామెది... సంస్థ యిచ్చే జీతంలో ప్రతి రూపాయికి తగిన ప్రతిఫలం ఇవ్వాలన్నదే ఆమె ఆశయం.. అందుకే, కాస్త లేటయినా, వుండి ఏ రోజు వర్క్ ఆ రోజు పూర్తి చేసి మరీ వెళ్తుంది..

కరుణ అడుగులు బస్టాప్ కేసి వడి వడిగా పడుతున్నాయి. అంత సేపుండి పోయిందన్న మాటేగాని, ఆమె మనసులో గుబులు గుబులుగానే వుంది. ఒళ్లంతా చిరాగ్గా వుంది. అరగంట వెయిట్ చేస్తే గాని తనెక్కవలసిన సిటీబస్ రాలేదు... ఇంటికి చేరుకునే సరికి ఎనిమిదిన్నర



దాటి పోయింది.

'ఆగవే'!

ప్రళయ గర్జన లాంటి అరుపుతో తుళ్లిపడి, లోనికి వెళ్లబోతున్న దల్లా తక్కున ఆగిపోయింది. ముందు గదిలో టేబిల్ దగ్గర మందు సీసాల్ని ముందు బెట్టుకుని ఒక్కో గుక్క చప్పరిస్తున్నాడు రామం. ఎంత సేపట్నుండలా తాగుతున్నాడో కళ్లు రక్తం ముద్దల్లా ఎర్రగా మారిపోయాయి. గొంతులో మత్తుగా గురగుర...

"ఇంత సేపు ఎవడితో కులికి వస్తున్నావే... ఎన్నిసార్లు చెప్పాను సాయంత్రం అయ్యేసరికి ఇంట్లో తగలడాలని.... మళ్లీ ఇవాళ కూడా ఆ

అనుమాన పిశాచి!

భాస్కర్‌గాడు తగులుకున్నాడా?"

ఆమె భర్త వైపు ఎంత అసహ్యంగా చూసింది అంటే, ఆ చూపులకే శక్తి వుంటే ఆ క్షణమే అతడు బూడిదగా మారిపోయి వుండేవాడు... భాస్కర్రావు తన కోలీగ్.. తనకన్నా కనీసం ఆరేడేళ్లు చిన్న.. నిష్కపటంగా, ఓ తమ్ముడిలా తనతో మసలుతుంటాడు... కొత్తగా ఈ మధ్యనే చేరడంవల్ల తనదగ్గర వర్క్ నేర్చుకుంటున్నాడు.

ఓ రోజు ఓ సిటీ బస్ డ్రైవర్‌కి, ఆటో వాడికి ఎందుకో గొడవ వచ్చి కొట్లాటకి దారి తీయడంతో, ఆ మధ్యాహ్నం నుండే ఇటు బస్‌ల వారు, అటు ఆటోల వారు స్ట్రైక్ ప్రారంభించారు. ఇంటికి వెళ్లేందుకు వేరే మార్గం లేకపోవడంతో, నిస్సంకోచంగా భాస్కర్రావు మోపెడ్ మీద ఇంటికి చేరుకుంది కరుణ

అది ఆమె పాలిట మరో శాపంగా మారింది. అతడికి మరో సాకు దొరికింది

కరుణ అందం మీద రామానికి మొదటి నుండీ అనుమానమే.. మొదటి చూపులోనే ఆకర్షించే అంగసౌష్టవం ఆమెది... కానీ తను? అనాకారిగా, ఆమె పక్కన దిష్టిబొమ్మలా వుంటాడు.. ఆ ఇన్‌ఫీరియారిటీతో చచ్చిపోతున్నాడు- తనకు తెలుసు... ఆమె కోసం మగాళ్లు వెర్రెత్తి పోతారు... గండు తుమ్మెదల్లా ఆమెను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు... ఏదో ఒక రోజు ఎవరి మోజులోనో ఆమె చిక్కుకు పోతుంది-

అదొక్కటే కాదు అతడి బాధ... ఎందుకో చిన్నప్పటి నుండి అదో వ్యాధిలా ప్రబలిపోయింది... ఎవరినీ నమ్మక పోవడం... అంతా తనకు ద్రోహం చేయాలని చూస్తున్నారనుకోవడం.. ఆ భావనతోనే క్రమంగా శాడిస్ట్‌గా మారి పోయాడు.

వ్యసనాలకు బానిసై పోయాడు... హింస రచనకు రాక్షసుడై పోయాడు. చీకటి పడితే ఆమెకు నరకమే... అర్ధరాత్రి అతడి సిగరెట్ చురక ఆమె వంటిపై ఎక్కడ నాట్యం చేస్తుందో, అతడి గోళ్ళు ఆమె దేహాన్ని ఎక్కడ గాయపరుస్తాయో.. ఎన్నో రాత్రులు మూగగా అనుభవిస్తున్న ఆమెకే తెలీదు ..

ఒకే ఒక కూతురు 'సుషుమ' పై ఆశలన్నీ పెట్టుకుని యాంత్రికంగా



బ్రతుకుతోందామె. కాలం కసాయిగానే గడిచిపోతోంది.

ఓ రోజు ఆమె గుండెల్లో మండుతున్న అగ్ని పర్వతం బ్రద్దలైంది. నెత్తుటి మడుగులో శవంగా మిగిలాడు రామం.

పోలీసులొచ్చారు... ఆ నేరం తనే చేసినట్టు ఒప్పుకుంది కరుణ... చుట్టు ప్రక్కల వారు కూడా, ఆ భార్యా భర్తల మధ్య సఖ్యత వుండేది కాదని, భర్త దుర్మార్గంగా ప్రవర్తించేవాడని ధృవపర్చారు..

ఆమె పోలీసుల వెంట నడవ బోయింది...

సరిగ్గా అప్పుడే.. కథ మరో మలుపు తిరిగింది. అప్పటి వరకు మౌనంగా వున్న 'సుషుమ' పెదవి విప్పి అరిచింది–

"వీడిని అమ్మకాదు... నేనే చంపేశాను .."

అందరూ నివ్వెర పోయారు...

పవిత్రపాపి

పూర్తయిందో – లేక ఆపేరుతో విదేశాల్లో విలాస జీవితం గడిపి తిరిగివచ్చాడో తెలీదుగానీ ఆయన ఇంగ్లీష్ దొరల పద్ధతిలో జీవితాన్ని గడపాలని కోరుకుంటాడు.

విదేశాలనుంచి డిగ్రీ తెచ్చుకున్నాడో లేదో గానీ విదేశీ మద్యం తాగే అలవాటునుమాత్రం తెచ్చుకున్నాడు. రోజూ ఆ మత్తులోనే మునిగి తేలుతుంటాడు.

పరువు ప్రతిష్ఠలంటే పడిచచ్చే గాయత్రీదేవికి తన భర్త తాగుబోతనే విషయం ప్రజలకి తెలియడం ఇష్టం లేదు. అందుకనే 'మందు'ను ఇంటికే తెప్పించి గుట్టుగా గదిలోనే ఆయన తాగే ఏర్పాట్లు చేసింది.

రాణీ గాయత్రీదేవి దగ్గర ఒక అపురూపమైన వజ్రాల హారం వుందనీ, అది తాతల నుంచి ఆమెకి సంక్రమించిందనీ చెప్పుకుంటారు. ఆ హారంలోని ఒక్కో వజ్రం కనీసం ఐదు కోట్లు విలువచేస్తుందని ప్రతీతి. అయితే ఆ హారాన్ని ఆమె ఎప్పుడూ ధరించదు. కేవలం పెద్ద పెద్ద ఫంక్షన్స్‌కీ – రాయల్ డిన్నర్స్‌కీ మాత్రమే వేసుకుంటూ వుంటుంది.

ముక్కున వేలేసుకున్నారు.... పదకొండేళ్ల పిల్ల తండ్రిని చంపేస్తుందా? ఎందుకు? ఎందుకు? ఎందుకు??

"అప్పటికి అమ్మ యింకా ఆఫీసు నుండి రాలేదు... నా లెక్కల నోట్సు తీసుకోడానికి మా క్లాస్‌మేట్ రాజు వచ్చాడు. పుస్తకం ఇచ్చాక తను వెళ్లిపోయాడు. ఆ తర్వాత వీడు రోజూ అమ్మను అన్నట్లుగానే నన్నూ, రాజుని కలిపి అసహ్యంగా..." దుఃఖం ఆపుకోలేక వెక్కి వెక్కి ఏడుస్తోంది సుషుమ....

"భరించలేకపోయాను... అందుకే... వంట గదిలోకి పోయి కత్తిపీట తెచ్చి వెనుకగా వెళ్లి మెడ మీద నాలుగుసార్లు కొట్టాను..."

ఎంత మంది అర్థం చేసుకున్నారో ఆ చిన్నారి తల్లిలో రగిలిన సంఘర్షణని, ఆ చిట్టి చెల్లి అనుభవించిన యాతనని....

ఇది చదివి, రామంలా మూర్ఖంగా, హేయంగా ఆలోచించే ఓ తండ్రైనా మారగలిగితే ఓ అర్థం, సార్థకత ఏర్పడినట్టే.

–సి. వి. నరసింహదాసు,
విజయనగరం

★ ★ ★



కామాంధకారంలో కన్నబిడ్డనే చంపుకొన్న కసాయి తల్లి!

1974వ సంవత్సరం, నవంబరు నెల.

అర్థ రాత్రి ఒంటి గంట ప్రాంతంలో, సికింద్రాబాదు నగరమంతా గాఢ నిద్రలో ఉంది. ఆ నిశ్శబ్ద రాత్రిలో ఓ వ్యక్తి గాబరాగా అటు ఇటు చూసుకొంటూ సైకిలు మీద వస్తున్నాడు. సైకిలు క్యారేజిపై ఒక గోనె సంచి మూట ఉంది. అదే సమయంలో మెయిన్ రోడ్డులో గస్తీ కాస్తున్న ఇద్దరు పోలీసులు అతడిని చూసారు. అతని వాలకాన్ని అనుమానించి ఆగమని కేకలు వేసారు. కాని అతడు ఇంకా వేగంగా సైకిలు త్రొక్కటం గమనించి పోలీసులకు అనుమానం ఎక్కువై వెంటబడి పట్టుకొన్నారు.

గోనె సంచి అంతా రక్తంతో నిండి ఉంది, లోన ఒక పన్నెండేళ్ల బాలుడి శవం ఉంది. పోలీసుస్టేషన్లో అతడికి కొన్ని 'మర్యాదలు' జరిగాక ఒక హత్యా ప్రకరణం బయట పడింది.

★ ★ ★ ★ ★ ★

ఎయిర్ ఫోర్స్ మెడికల్ డిపార్టుమెంటులో పని చేస్తుంటాడు ఆర్. యస్. సింగ్. అతడి భార్య మున్నీబాయి. వారికిద్దరు మగపిల్లలు పన్నెండేళ్ల సురేష్, ఐదేళ్ల సంజయ్. హాయిగా జరిగిపోయే సంసారమది.

యాదవ్ ఒక యువకుడు. ఎయిర్ ఫోర్స్‌లో నే పని చేస్తుంటాడు. ఒకే చోట ఉద్యోగం చేసేవారు కనుక సింగ్‌కు, యాదవ్‌కు మంచి స్నేహం. ఒకరింటికి ఒకరు వస్తూ, పోతూ ఉంటారు.

ఒకసారి సింగ్ ట్రయినింగ్ కోసం కొన్ని రోజులు బెంగుళూరు వెళ్లవలసి వచ్చింది. ఆ కారణంగా యాదవ్ తరచూ సింగ్‌గారి ఇంటికి రావడం, పోవడంతో యాదవ్‌కు, సింగ్ భార్య మున్నీబాయికి స్నేహం ఎక్కువైంది. అది అక్రమ సంబంధానికి దారి తీసింది. ప్రతి రోజూ యాదవ్ వారింటిలో నే ఉండసాగాడు.

మున్నీబాయి పెద్ద కొడుకు పన్నెండేళ్ల సురేష్ తల్లీ – యాదవ్‌ల మధ్య పెరుగుతున్న చనువును సూక్ష్మంగా పరిశీలిరచాడు. ఆ చనువు ఏమిటో అర్థం చేసుకోలేనంత వయస్సు కాదతనిది. మొదట తల్లికి తన నిరసన తెలిపాడు. మున్నీబాయి తన ప్రవర్తన ఏమీ మార్చుకొనక పోవడంతో తండ్రి వచ్చిన తరువాత చెప్పేస్తానని బెదిరించాడు.

ఆ రోజు రాత్రి మున్నీబాయి కొడుకులిద్దరికి అన్నం తినిపించింది. పదిగంటలకల్లా ఇద్దరూ గాఢంగా నిద్ర పోతున్నారు. మున్నీబాయి యాదవ్ కోసం ఎదురు చూస్తూ నిలబడింది. అనుకొన్న ప్రకారం యాదవ్ ఖచ్చితంగా పదిగంటలకు వచ్చాడు. ఒక కత్తిని తీసుకుని, నేరుగా సురేష్ దగ్గరకు వెళ్లి అతడి గొంతులో దిగేసాడు. మున్నీబాయి సిద్ధంగా ఉంచిన గోనెసంచి తెచ్చింది. ఆ సంచిలో ఆ పసిబాలుడి శవం కుక్కి మూట కట్టేసారు. ఆ మూటను ఇద్దరూ మోసుకొచ్చి సైకిలు క్యారేజిపై పెట్టారు. ఆ శవాన్ని దూరంగా నిర్జన ప్రదేశంలో పారేయాలని వారి ఉద్దేశ్యం.

★ ★ ★ ★ ★ ★

పోలీసుల ఇంటరాగేషన్‌లో ఈ విషయాలు అన్నీ చెప్పేసాడు యాదవ్. పోలీసులు మున్నీబాయి, యాదవ్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చారు. కోర్టులో యాదవ్‌కు మరణశిక్ష, మున్నీబాయికి యావజ్జీవిత ఖైదు విధించబడింది. కామాంధురాలై కన్నబిడ్డనే చంపుకొన్న ఆ కసాయితల్లి కథ యావత్ ఆంధ్రప్రదేశ్‌ని కదిలించింది అప్పట్లో.

పరపురుషుని వ్యామోహంలో పన్నెండేళ్లు పెంచిన కన్న కొడుకుని సైతం నిర్భీతితో చంపించిన మున్నీబాయిని ఆమె భర్త క్షమించాడో లేదో గాని కోర్టు మాత్రం యావజ్జీవ ఖైదు వేసింది. ఆమె కొన్నేళ్లు అలా జైలులో జీవచ్ఛవంలా గడిపింది. ఒక రోజు జైలులో కరెంటు పోవడం వల్ల గదులలో కిరోసిన్ దీపాలు పెట్టారు. ఆ క్షణంలో మున్నీబాయి ఆ దీపంలోని కిరోసిన్‌ని శరీరంపై చల్లుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకొంది.

–కె. వి. మధుసూదనరావు,
కాకినాడ



ఆ వజ్రాలహారాన్ని ఆమె పెద్ద మొత్తానికి ఇన్స్యూర్ చేయడంతో ఆమె దాన్ని ధరించినప్పుడల్లా ఆ విషయం ఇన్సూరెన్స్ కంపెనీకి తెలియజేస్తూ వుండాలి. కానీ అలా ఆ వజ్రాలహారాన్ని వేసుకునే ఆమె ముచ్చట ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రాణాంతకమౌతుంది.

అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రమాత విగ్రహ ఆవిష్కరణకు తనని ఆహ్వానించడంతో – కనీసం ఆ ఫంక్షన్ కయినా ఆ హారాన్ని వేసుకెళ్ళాలని ముచ్చట పడింది గాయత్రీదేవి.

కానీ ఆ హారం అంతమంది జనంలో ధరిస్తే దాన్ని ఎవరైనా దొంగిలించడానికి ప్రయత్నిస్తారనీ, అవకాశం దొరకకపోతే ఆమెను హత్య చేసైనా సరే దొంగిలిస్తారనీ – ఇన్సూరెన్స్ అధికారులు – పోలీసులు భయపెట్టడంతో గాయత్రీదేవి ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది.

కానీ ఎలాగయినా సరే ఆ వజ్రాల హారాన్ని ప్రజల ముందు ప్రదర్శించాలని ఆమె ఆలోచన. అందుకే ఆంధ్రమాత విగ్రహాన్ని ఆవిష్కరించేటప్పుడు తాను ఆ హారాన్ని ధరిస్తాననీ, తర్వాత గౌరవపూర్వకంగా ఆ హారాన్ని ఆంధ్రమాత కంఠంలో కొద్ది క్షణాలు అలంకరించి తిరిగి యధావిధిగా దాన్ని తన సెక్యూరిటీ బృందానికి అప్పగిస్తాననీ ఆమె మొండి పట్టు పట్టింది. విధిలేక ఇన్సూరెన్స్ వాళ్ళూ – గత్యంతరం లేక ముఖ్యమంత్రీ ఆమె ప్రపోజల్ని అంగీకరించారు.

ఆ ఫంక్షన్‌లో – రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీయే కాకుండా, ఇన్సూరెన్స్

పవిత్రపాపి


ప్రతినిధులు కూడా ఆ హారాన్ని వెయ్యి కళ్ళతో కనిపెడుతుంటారు. అంతేగాక రాణీ గాయత్రీదేవికి పర్సనల్ సెక్యూరిటీ బృందం కూడా వుంది. వాళ్ళ ముఖ్య విధుల్లో ఈ హారం కాపాడ్డం మొదటిది!

చెయ్యడానికి పనేమీ లేక పోవడంతో రాణీ గాయత్రీదేవి "అఖిల భారత స్త్రీల హక్కుల పరిరక్షణ సంఘం' అనే ఓ సంఘాన్ని స్థాపించింది. ఆ సంఘంలో ఆమె, ఆమె స్నేహితురాళ్ళు – ఇంకా కొంతమంది హైక్లాస్ లేడీస్ సభ్యులుగా వున్నారు. ఆ సంఘం ఆశయాలు, లక్ష్యాలు ఏమిటో, ఇంతవరకూ ఆ సంఘం ఏం సాధించిందో ఎవరికీ ఏమీ తెలియకపోయినా– గాయత్రీదేవి మాత్రం క్రమం తప్పకుండా పేపరు ప్రకటనలు గుప్పిస్తుంటుంది. స్త్రీ స్వేచ్ఛ గురించి ఆమె ఇచ్చే ఉపన్యాసాలకీ – స్టేటస్‌కీ – లావణ్యానికీ ముగ్ధుడైన ముఖ్యమంత్రి – తన స్టేటస్ చూపించడానికన్నట్లు – 'ఆంధ్రమాత' విగ్రహావిష్కరణకు ఆమెని ఆహ్వానించాడు. ఆమె అంగీకరించింది.

* * * * * * * * * *

సోములు ఆ వేళ చాలా హుషారుగా వున్నాడు.

అతనికి పేకాటలో చెయ్యితిరిగి భాగా లాభం వచ్చింది. దాంతో ఫ్రెండ్స్‌తో



కలిసి బార్ కెళ్ళాడు– తాగడానికీ తినడానికీ సగం డబ్బు ఖర్చు చేశాడు.

"ఇక ఇంటికి పోదాం గురూ!" అన్నాడు అతని శిష్యుడు జానీ.

"లేదురా! మజాచేద్దాం. క్యాబరేడాన్స్ చూద్దాం." అన్నాడు కొత్తపేట రౌడీ కోటిగాడు.

"ఒరేయ్ కోటిగా! ఒంటినిండా బట్టలు కప్పుకునే డాన్సులు మనకి నచ్చవు. బట్టలూడదీసే డాన్సులుంటే చెప్పు! అయాం రెడీ!"

"ఒవల్‌రైట్! 'జాయ్‌బెల్స్'లో క్యాబరేఉంది. కలకత్తా నుంచి కొత్త పిట్టల్ని పట్టుకొచ్చారట! చూద్దామా?" ఆనందంగా అడిగాడు కోటిగాడు.

"ప్చ్! వద్దు గురూ! ఆ డాన్స్ చూశామంటే నిద్రపట్టదునాకు!" అన్నాడు జానీ.

"ఏడిశావ్‌లే! మేం మాత్రం మగాళ్ళం కాదా? అంతగా అవసరమైతే ఆ క్యాబరే డాన్సర్నే లాక్కుపోదాం. వీల్లేదంటే ఆ బార్‌నే బద్దలు కొడదాం! ఎవరడ్డం వస్తారో చూద్దాం!" అన్నాడు కోటిగాడు.

"నోర్ముయ్యండిరా వెధవల్లారా! చెత్తవాగుడు మానేసి క్యాబరేకి పదండి!" అంటూ లేచాడు సోములు.

ముగ్గురూ బయటికొచ్చి 'జాయ్‌బెల్స్' కి జీప్‌లో బయల్దేరారు. పావుగంటలో 'జాయ్‌బెల్స్' లో అడుగుపెట్టారు.

అప్పుడే డాన్స్ ప్రారంభమైంది.

ఇంతలో –

సడన్‌గా వలయాకారంగా వున్న స్టేజీ మీద వెలుగుతున్న బ్లూలైట్లు ఒక్కసారిగా ఆరిపోయాయ్! కనిపించకుండా స్టేజీ వెనక అమర్చిన లైటు డిమ్‌గా వెలుగుతూ స్టేజీని లేత ఎరుపు రంగులో నింపేస్తోంది. అప్పటివరకూ హోరెత్తేలా మోగుతున్న వెస్టర్న్ మ్యూజిక్ మంద్రస్థాయిని చేరుకుంది. స్టేజీముందు డాన్స్ చేస్తున్న డాన్సర్లు స్టేజివెనక్కి వెళ్ళిపోయారు.

ఉన్నట్టుండి స్టేజీ మధ్యలో ఓ నీలిరంగు స్పాట్‌పడింది. ఆ స్పాట్‌లో ఓ డాన్సర్ ప్రత్యక్షమైంది. మ్యూజిక్ కనుగుణంగా ఆమె నర్తిస్తోంది. మెల్ల మెల్లగా మ్యూజిక్ వేగం పెరుగుతోంది. ఆమె సిస్టమేటిగ్గా వేస్తున్న స్టెప్స్‌ని ఎవరూ పట్టించుకోవడం లేదు. అర్ధనగ్నంగా వున్న ఆమె శరీరభాగాల్ని చూడ్డానికే ప్రయత్నిస్తున్నారంతా. ఉన్నట్టుండి ఆమె తన శరీరాన్ని కప్పిన పల్చటి షాల్‌ని కిందపడేసింది.

జనం పిచ్చెక్కి పోతుండగా 'టప్'మని ఒక్కసారిగా లైట్లు వెలిగాయ్. జనం ఈ లోకంలోకి వచ్చేసరికే ఆమె స్టేజీ మీద నుంచి మాయమయ్యింది.

ఒక్కసారిగా వాతావరణం వేడెక్కినట్లయింది.

గట్టిగా ఇంకా ఎవరో విజిల్ వేస్తుండేసరికి తల విదిలించి అటుగా చూశాడు సోములు. ఎవరో పాతికేళ్ళ యువకుడు, గజిబిజిగా వున్న జుట్టుతో పెద్ద కళ్ళజోడుతో గమ్మత్తుగా వున్నాడు. అయితే ఆ యువకుడి చేతిలో ఓ అమ్మాయివుంది. ఆ పిల్లని చూస్తూనే సోములు కళ్ళు చెదిరి పోయాయ్.

ఆమె శరీరం మీద బట్టలు ఒంటికి అతుక్కుపోయి ఒంపు సొంపులు స్పష్టంగా కనిపిస్తున్నాయ్. ఆమె పెదవులు అరవిచ్చిన గులాబీల్లా వున్నాయ్ ముఖ్యంగా ఆమెకళ్ళు ఓ వింత సోయగంతో మెరిసిపోతున్నాయ్. అంత అందమైన అమ్మాయి పక్కనే వున్నా ఆమెని పట్టించుకోకుండా క్యాబరే డాన్సర్ కోసం విజిల్ వేస్తున్న ఆ యువకుణ్ణి చూస్తే కోపం వచ్చింది సోములుకి.

తక్కున లేచి నిల్చున్నాడు సోములు.

"ఎక్కడికి గురూ! ఆ క్యాబరే డాన్సర్ దగ్గరికా?" అడిగాడు జానీ.

"ఛ! అదెవడిక్కావాలి? ఇప్పుడే వస్తాను. మీరిక్కడే వుండండి!" అంటూ ఆ యువకుడు కూర్చున్న టేబుల్‌దగ్గరకి నడిచాడు.

ఆమె తనని చూడగానే–

"హలో ....." అన్నాడు నవ్వుతూ.

ఆ అమ్మాయి మత్తుగా గమ్మత్తుగా అతని కళ్ళలోకి చూసి –

"హాయ్ హీమాన్!" అని కిలకిలా నవ్వుతూ పై నుంచి క్రిందికి అతని పర్సనాలిటీని మెచ్చుకున్నట్టుగా చూసింది.

సోములు నరాల్లో ఎవరో నిప్పు కణం పెట్టినట్లయింది.

"నాపేరు సోములు! నేనీ ఏరియాకి కింగ్‌ని!" అన్నాడు ఉద్రేకాన్ని అణుచుకుంటూ.

"అయాం నీనా అరోరా ఫ్రం బాంబే! నేనూ డాన్సర్నే ఈ రోజు ఆఫ్!" అంది విచిత్రంగా కళ్ళుతిప్పేస్తూ.

ఆమె క్యాబరేడాన్సర్ని అనగానే నిర్భయంగా ఆమె కెదురుగా కూర్చుని ఆకలి చూపులు చూస్తూ –

"నేను నీకీరోజు పార్టీ ఇస్తాను!" అన్నాడు సోములు.

ఆమె ఇబ్బందిగా పక్క వ్యక్తిని చూస్తూ – రహస్యంగా–

"ముందీ పీడని వదిలించుకోవాలి!" అంది.

"మరెలా? నారూం కెళదామా?"

"ఉహూ..... ఊరిబయటకెళదాం....." అంది.

ఇంతలో ఆమె ప్రక్కనున్న యువకుడు నీనాతో మాట్లాడుతున్న సోముల్ని కోపంగా చూశాడు.

"టో నీ..... అయాం గోయింగ్ అవుట్ విత్‌హిమ్!" అంది నీనా.

"నో! నో! యు మస్ట్‌బి విత్‌మీ! ఐడోంట్ లీవ్‌యూ!" అని నీనా చెయ్యి పట్టుకుని లాగాడు.

సోములు లేచి నిలబడి–

"మిస్టర్! ఆ అమ్మాయి చెయ్యి వదులు!" గర్జించాడు. ఇంతలో జానీ, కోటిగాడు అక్కడి కొచ్చేశారు.

"హు ఆర్యూ? ఐ విల్ కిల్ యూ!" అంటూ సోములు మీదికి దూకాడా యువకుడు.

గొడవ ప్రారంభమయే సరికి జనం ఎక్కడి వాళ్ళక్కడ చెల్లా చెదురు కాసాగారు. సోములు పక్కకి తప్పుకుని ఆ యువకుడి గడ్డం మీద గుద్దాడు. దాంతో అతను వెనక్కి విరుచుకు పడ్డాడు. దగ్గర కొచ్చి వాళ్ళని విడదీయడానికి ప్రయత్నిస్తున్న స్టీవర్డ్‌ని విదిలించి కొట్టి–

"ఎవరూ ఈ విషయంలో జోక్యం కలిగించుకోకండి! వచ్చారా నరికేస్తాను!" అని అరిచి అప్పుడే లేచిన ఆ యువకుడి డొక్కలో తన్నాడు. అతను ఎగిరి అవతల పడ్డాడు.

"రేయ్ జానీ, కోటీ! ఇదుగో ఈ డబ్బు తీసుకుని మీ ఇష్టమొచ్చిన వాళ్ళతో ఎంజాయ్ చెయ్యండి! నేను జీప్ తీసుకుని వెళ్తున్నాను! వీడి సంగతి చూడండి!" అనేసి జేబులోంచి కొంత డబ్బు తీసి వాళ్ళకిచ్చి నీనా చెయ్యి పట్టుకుని బయటికి నడిచాడు. బయటికి వెళ్ళగానే నీనా చప్పట్లు కొడుతూ–

"యు ఆర్ గ్రేట్ హీమాన్! హాయ్... హాయ్!!" అంటూ గంతులేసింది. విజయగర్వంతో ఆమెని జీప్ ఎక్కించి డ్రైవింగ్ సీట్లో కూర్చుని ఇంజన్ స్టార్ట్ చేస్తూ "ఎక్కడికెళదాం?" అనడిగాడు.

"సిటీ ఔట్ స్కర్ట్స్‌లో.... కొండల్లో... గుట్టల్లో... వెన్నెల్లో... హాయిగా మనిద్దరమే!" అంది నీనా అదోలా చూస్తూ. ట్రాఫిక్ లేకపోతే ఆ అమ్మాయినప్పుడే బలంగా వాటేసుకునే వాడు సోములు. బలవంతాన నిగ్రహించుకున్నాడు.

జీప్ నగరం దాటి రెండు కిలో మీటర్లు వెళ్ళింది – బొంబే హైవే వెంట. ఓ చోట కొండలు, గుట్టలు కన్పించేసరికి-

"అటు వెళ్దాం!" అంది నీనా.

సోములు జీప్‌ని రోడ్డు క్రిందకి దించి గుట్టల్లోకి తిప్పి కాలి బాటలా వుంటే అటుగా పోనిచ్చాడు సోములు. జీప్ స్పీడందుకున్న కొద్దీ నీనా ఉత్సాహంతో అరుస్తూ ఏవో హిందీ పాటలు పాడసాగింది. ఎగురుగా దారి కడ్డంగా రాళ్ళుండేసరికి అక్కడాపేశాడు జీప్‌ని.

"అబ్బ... రోడ్డుకి మరీ దగ్గరగా వున్నాం. ఆఫ్టరాల్ ఈ చిన్న రాళ్ళ మీదుగా మనం వెళ్ళలేమా? మీ రెంత గొప్ప డ్రైవరో గ్రహించాన్లెండి!" అంటూ అతని భుజం మీద సుతారంగా కొట్టింది. సోములు ఆమెని కాదనలేక జీప్ దిగి రాళ్ళని పక్కకి దొర్లించి జీప్ ముందు కెళ్ళడానికి దారి చేశాడు. జీప్ ఎక్కి చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు.

నీనా అక్కడ లేదు.

"నీనా!?" పిల్చాడు గట్టిగా.

"హాయ్!" అంటూ వెనక సీట్లోంచి లేచి నిలబడింది.

"హమ్మయ్య... అక్కడున్నావా? రా... ముందుకి...."

"ఊహు... నువ్ స్పీడ్‌గా డ్రైవ్ చేస్తుండు..... నేనంతకంటే స్పీడ్‌గా బట్టలన్నీ విప్పేసి నీ ప్రక్క కొస్తాను!" అంటూ గాల్లో ఓ ముద్దు విసిరింది. అప్పటికే ఆమె బట్టలు విప్పే ప్రయత్నంలో ఉన్నట్టుగా ఆమె భుజాలు నగ్నంగా కన్పించాయ్. అతనిలో ఆవేశం ఉరకలు తీస్తూ వచ్చింది.

"అబ్బ... ఆగలేను..." అన్నాడు వెనక్కి తిరిగి.

"నో... డియర్... నన్ను నగ్నంగా... పూర్తి నగ్నంగా... చూడ్డం ఇష్టం లేదా?" అడిగింది గోముగా.

"ఓ.కే. ఓకే... తొందరగా రా..." అంటూ జీప్ స్టార్ట్ చేశాడు.

"అలాగే డార్లింగ్... వెనక్కి తిరిగి చూడకూడదు మరి!" అంది.

పవిత్ర పాపి

ఓ ఫర్లాంగు దూరం వెళ్ళే వరకూ రాళ్ళు బాగా వున్నాయి. ఆ తర్వాత మెత్తటి మైదానం వచ్చింది...

"ఏయ్... అయిందా?" అడిగాడు.

"అవుతోంది... తొందర పడకు! ఇంకాస్త ముందుకు పోనియ్... బాగా స్పీడ్‌గా!" అంది.

అంతే! సోములు స్పీడ్ పెంచాడు. ఇంతలో "హ..... ష్!" మని ఏదో శబ్దం వినిపించేసరికి పక్కకి చూసిన సోములు సీనా జీప్‌లోంచి లాఘవంగా దూకినట్టు గ్రహించాడు.

"ఏయ్... అమ్మాయ్!" అని అరుస్తూ సడన్ బ్రేక్ వేశాడు. అంతే! అతనికి గుండాగినంత పనయింది!

జీప్ బ్రేక్ పడటం లేదు! ఇప్పటి దాకా బ్రేకులు బాగానే పని చేశాయి. ఇంతలో ఎవరు తీసేశారు? అంతలోనే అతని కర్థమై పోయింది. తాను రాళ్ళు ఏరడానికి క్రిందికి దిగినప్పుడు ఆ అమ్మాయి తీసేసి వుంటుంది. అంటే.... ఇదేదో గూడు పుఠాణిలా వుంది! విపరీతమైన వేగంతో పరుగెడుతోన్న జీప్‌ని ఎలా ఆపాలో అర్థం కాని సోములుకి ముచ్చెమటలు పోస్తున్నాయి. ఏం చెయ్యాలి? ఇప్పుడేం చెయ్యాలి? తీవ్రంగా ఆలోచిస్తున్నాడు సోములు.

ఒక్క క్షణంలో పరిస్థితిని బేరీజు వేశాడు సోములు! ఎక్కడో ఏదో మోసం జరిగింది.... ముందీ ప్రమాదం నుంచి బైట పడాలి! ఇంజన్ ఆఫ్ చేస్తే...? స్పీడు సడెన్‌గా కంట్రోల్ కాకపోవచ్చు. పెట్రోల్ కన్స్యూమ్ అయ్యే వరకూ అలా తిప్పితే దానంతట అదే స్లోగా ఆగి పోతుంది! ఆ ఆలోచన రాగానే జీప్‌ని వెనక్కి తిప్పాడు. అంతే! సోములు షాక్ తిన్నాడు. ఎదురుగా ఒక పవర్ ఫుల్ సెర్చి లైట్ లాంటిది సూటిగా అతని కళ్ళని తాకింది!

జీప్ షెడ్ల కాంతి పుంజంలా రిఫ్లెక్ట్ అయి అతను కళ్ళు తెరవ లేకపోతున్నాడు. ముందుకు పోనిద్దామంటే ఎదురుగా ఏముందో తెలియడం లేదు. ఒక వేళ ఏదైనా కొండరాయి వుంటే జీప్ ముక్కలయి పోతుంది. అనుకుంటూ జీప్‌ని మరో వేపుకి మళ్ళించాడు.

అక్కడ్నుంచి మరో పవర్ ఫుల్ లైట్ వెలుగు కళ్ళని తాకింది. ఆ లైట్ వెనకున్న సీనా రూపం గుర్తించిన సోములు కసిగా పళ్ళు కొరుక్కున్నాడు!

'డామిట్! తను తెలివి తక్కువగా కళ్ళు మూసుకు పోయి ఆ రాక్షసి వెంట పడ్డాడు!" అనుకున్నాడు. క్షణం ఆలోచించి, పోనీ జీప్‌లోంచి కిందకి దూకేస్తే!? అనిపించింది కానీ, జీప్ చాలా స్పీడ్‌గా వెళుతోంది. క్రింద అంతా గతుకులు... ఖర్మ చాలక ఏ రాతి మీదో పడితే తన ఎముకలు నజ్జునజ్జవుతాయి. ఇక వెనక్కి తిరిగి ముందుకు దూసుకు పోవడమే మంచిదనిపించి జీప్‌ని వెనక్కి తిప్పాడు. ధైర్యం చేసి యాక్సిలేటర్ మీద కాలు వేసి జీప్‌ని ముందుకు దూకిస్తున్న సమయంలో అతని కళ్ళు – హెడ్ లైట్ల వెలుగులో స్పష్టంగా కనిపిస్తున్న 'డేంజర్' అన్న ఎర్రటి అక్షరాల్ని చదివాయి. వాహనాలు ఆ దరిదాపులకి కూడ రాకూడదని హెచ్చరిస్తున్న బోర్డు అది! ఉలికి పాటుగా జీప్‌ని పక్కకు తిప్పే ప్రయత్నం చేశాడు. కానీ అప్పటికే ఆలస్యమైపోయింది.

రెప్పపాటులో... జీప్‌తో సహా సోములు అగాధంలో పడిపోయాడు. జీప్ లోయలో పడగానే పెద్దగా శబ్దం చేస్తూ భగ్గున మంటలు వ్యాపించాయి.

వెలుగు చుక్కలా మండుతోన్న ఆ జీప్‌ని కొండ అంచున నిలబడి చూశారు ఆ యువ జంట.

"నీ కక్ష తీరిందా దీప్యా?" సన్నగా నవ్వుతూ అడిగాడు రాకా. సీనా వేషంలో ఉన్న దేదీప్య ఊహించని విధంగా– హఠాత్తుగా రాకాని లతలా పెన వేసుకుపోయింది. ఈ హఠాత్పరిణామానికి విస్తుపోయాడు రాకా... అది అతనికి తొలి స్త్రీ స్పర్శ!!

బండరాయి లాంటి గుండెలోంచి ఉవ్వెత్తున లేచిన జీవజలంలా కదిలిపోయాడు రాకా.

మధురమైన ఆ స్పర్శతో అతని శరీరం నిలువెల్లా పులకరించింది.

అతని నరాల్లోని రక్తం వెయ్యి మైళ్ళ వేగంతో ఎగజిమ్ముతున్నట్టు అనుభూతి కలిగింది!

ఏమిటిది? ఏమిటీ తియ్యని వింత అనుభూతి?

ఏ ఆలోచన కలగకుండా ఇంత కాలం తను తప్పించుకు తిరిగాడో అదే తనను కట్టి పడేస్తున్నదేమిటి?

కంగారుగా తేరుకుంటూ–

"దీప్యా! ఏమిటిది? లే...." అన్నాడు రాకా.


ఆమె అతన్ని మరింత గట్టిగా అల్లుకుంది.


ఉద్వేగంతో ఆమె శరీరం కంపిస్తోంది. ఆమె ఊపిరి బరువుగా అతని చెంపల్ని తాకుతోంది.

"రాకా! టుడే అయాం టిర్రిబుల్లీ హాపీ! మా డాడీకి జరిగిన అన్యాయానికి ఒక కొడుకులా ప్రతీకారం చేశావ్! ఐ లవ్ యు రాకా! ఐ లవ్ యూ!" అంటున్న దేదీప్యను అనాలోచితంగా.... తనలో చెలరేగుతున్న సంక్షోభానికి విరుద్ధంగా... అసంకల్పితంగా రెండు చేతుల్లోనూ బంధించేశాడు రాకా.

వాతావరణం ప్రశాంతంగా ఉంది!

వాళ్ళ శరీరాల్ని చుట్టేస్తున్న గాలి సవ్వడి తప్ప ప్రకృతి అంతా నిశ్శబ్దంగా వుంది.





శక్తికి మించిన వ్యాయామం ప్రమాదకరం

వ్యాయామం ఆరోగ్యాన్ని అభివృద్ధి చేస్తుందన్న మాట అక్షరాలా నిజమే. అందుకనే ప్రాథమిక పాఠశాలలు మొదలుకొని కలాశాలల వరకూ గూడా వ్యాయామ విద్యను బోధిస్తున్నాయి. దీనిలో ప్రోత్సాహం కలిగించేందుకుగాను అన్నీ స్థాయిలలోనూ ఆటల్లో పోటీలు గూడా నిర్వహింపబడుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో గూడా అందరికీ అన్నీ ఆటల్లోనూ పోటీలు నిర్వహింపబడుతున్నాయి.

కానీ వ్యాయామం చేయడానికి అందరూ అర్హులేనా యని ప్రశ్నిస్తే– "అందరూ కాదు, కొందరే" అని ఆయుర్వేదం ఆదేశిస్తుంది.

"సహజ సిద్ధంగా కొంత శరీర బలం కలిగి యుండేవారు, మంచి పుష్టికరమైన ఆహారం తీసుకోవడానికి అవకాశం గలవారు మాత్రమే వ్యాయామం చేయాలి. ఆ వ్యాయామాన్ని గూడా తనకు గల శక్తితో సగానికి మించకుండానే చేయాలి. ఇట్లు కానప్పుడు ఆ వ్యాయామం మేలు చేయకపోగా కీడును కలుగజేస్తుంది." అని ఆయుర్వేదాచార్యులు శ్రీ సుశ్రుతాచార్యులు ఇలా చెప్పారు.

వ్యాయామో హి సదా పథ్యః
బలినాం స్నిగ్ధ భోజినాం
బలస్యార్థేన కర్తవ్యో
వ్యాయామో హంత్యతో న్యథా

సగం శక్తికి మించి వ్యాయామం చేయడం వలన క్షయ, ఉబ్బసం, వాంతి, తల తిరగడం లాంటి వ్యాధులు సంభవించే అవకాశమున్నదనీ పై వ్యాధులు గల వారూ, మరీ చిక్కిన శరీరం గల వారు గూడా వ్యాయామం చేయరాదని గూడా సుశ్రుతాచార్యులే తెలిపారు.



అందువల్ల అందరికీ వ్యాయామం తగదని తేట తెల్లమౌతూంది. విద్యాశాలలో వ్యాయామాచార్యులు గూడా విద్యార్థులకు మంచి భోజనం లభ్యమౌతూందా గమనించి వ్యాయామం చేయించాలి.

పరుగెత్తడం, ఈత కొట్టడం బరువెత్తడం మొదలగునవి కూడా వ్యాయామం క్రిందికే వస్తాయి. నేడు మహిళలు కూడా పై వ్యాయామాలను అభ్యసిస్తున్నారు. కానీ శ్రీ సుశ్రుతాచార్యులు వ్యాయామం పురుషుని దినచర్యే గానీ స్త్రీలది కాదని స్పష్టంగా చెప్పారు. పై విధమైన వ్యాయామాలవల్ల స్త్రీ సహజమైన సౌకుమార్యం దెబ్బతినడం నిజం.

ఆటల్లో పోటీలు నిర్వహించడం వలన ఉత్సాహంతో తోటివారిని మించడానికిగాను తన శక్తికి మించి ప్రయత్నించడం జరుగుతుంది. అందువలన సగం శక్తికి మించిన వ్యాయామం చేయడం చేత వెంటనే గాకున్నా, కాలాంతరంలో తీవ్ర అనారోగ్యానికి దారితీయడం తథ్యం. ఇటీవలే సోవియట్ శాస్త్రజ్ఞులు కూడా వ్యాయామం మరీ ఎక్కువైతే వ్యాధి నిరోధక శక్తి బాగా తగ్గిపోతుందని పరిశోధనలవల్ల కనుగొని చెప్పారు.

ఆయుర్వేద శిరోమణి రాజ రాజేశ్వరశర్మ

పల్చటి వెన్నెల వెండి రేకుల్లా కొండ గుట్టల మీద పరుచుకుంటున్నాయ్. వెన్నెల్లో రాళ్ళు వెన్న ముద్దల్లా మెరిసిపోతున్నాయ్...

ఆ మైదానంలో... రాళ్ళు కరిగే నిశ్శబ్దంలో – ప్రకృతి స్త్రీ పురుషుల్లా రాకా–దేదీప్య – ఒకరి కౌగిట్లో ఒకరు ఇమిడిపోయారు. వాళ్ళిద్దరూ పెదవి విప్పి మాట్లాడుకోకపోయినా – ఇద్దరి హృదయాలూ అంతులేని విషయాల్ని ముచ్చటించుకుంటున్నాయ్! కాలం స్తంభించి పోయినట్లయింది.

ఒకరి గుండె చప్పుడు మరొకరికి వినబడుతోంది! రాకా మెల్లగా దేదీప్య చుబుకం ఎత్తి ఆమె కళ్ళలోకి చూశాడు.

ఆమె కళ్ళలో ఓ విధమైన వింత మెరుపు... ఆ వెనుక పల్చటి తడి....!

"దీప్యా! ఐథింగ్... ఐ టూ లవ్ యూ....! నేను నీ ప్రేమలో పూర్తిగా పడిపోయాను..." వినీ వినబడనట్లు గుసగుసగా అన్నాడు రాకా.

దేదీప్య చేతులు అతని వీపు మీద మరింతగా బిగుసుకున్నాయ్. ఆర్తిగా తలఎత్తి తన పెదవుల్ని అతని కందించింది దేదీప్య లిప్త కాలం పాటు... ఒక్క క్షణం... ప్రకృతి పులకరించింది! ఒక్క క్షణం...

ఆ ప్రేమికుల తొలి సమాగమాన్ని చూస్తూ తన ఉనికిని మర్చిపోయి స్తంభించి పోయింది – కాలం!!!

* * * *

ఎయిర్ కండిషన్డ్ గది చల్లగా – ప్రశాంతంగా ఉంది.

ఆ గది మధ్యలో ఉన్న ఒకే ఒక కుషన్ ఛెయిర్‌లో, శంభుదాదా కూర్చుని వున్నాడు.

అతను తప్ప అక్కడ మరెవరూ లేరు.

"విన్నావా శంభుదాదా! ఎక్కడా ఎలాంటి పొరపాటు జరగకూడదు." అన్న గంభీరమైన కంఠ స్వరం – ఆ గది మధ్యలో వ్రేలాడుతున్న మైక్రో ఫోన్ నుంచి వినబడింది.

"లేదు బాస్! ఎలాంటి పొరపాట్లూ జరగవు!" అన్నాడు శంభుదాదా. మైక్‌లో చిన్నగా నవ్వు విన్పించింది.

"చిన్న పొరపాటు కూడా జరక్కపోవడం నీకూ నాకూ క్షేమకరం. ఆ హాసం ఉనికిని దాని ముందు అమర్చిన టీ. వీలు అనుక్షణం చూపిస్తూ వుంటాయ్. మిగితా సెక్యూరిటీ ఏర్పాట్లు ఈ పాటికి నువ్వు పరిశీలించే వుంటావు."

"పరిశీలించాను బాస్! ఏ మాత్రం పొరపాటు జరక్కుండా పని పూర్తి చేస్తాను!" చెప్పాడు శంభుదాదా.

"నాకు తెలుసు నీ శక్తి సామర్థ్యాలు.... అందుకే నిన్నెంచుకున్నాను. నీకూ నీ అనుచరుడికీ కావలసిన సెక్యూరిటీ గార్డు పాస్‌లు టేబుల్ మీదున్నాయ్. మరి ఎలా ప్లాన్ చేస్తావో నీ ఇష్టం. ఎవరికి ఏ మాత్రం అనుమానం కలిగినా మన ప్లాను అభాసు పాలవుతుంది! అలా జరిగితే నువ్వూ నీ ముఠా నామరూపాలు లేకుండా నాశనం అయిపోతారు. తెలిసిందా? నేను చాలా కరెక్ట్ మనిషిని! తప్పు చేసిన వాళ్ళని క్షమించే ప్రసక్తి లేదు!" మైక్‌లోని ఆ కంఠం కటువుగా పలికింది.

ఆ కర్కశత్వానికి అంత పెద్ద రౌడీ శంభుదాదాకే ఒళ్ళు జలదరించినట్లయింది.

"ఆల్‌రైట్! ఇక నువ్వు వెళ్ళొచ్చు. మన ఆపరేషన్ పూర్తయిన మరుసటి రోజు ఉదయం ఏడు గంటలకి ఇక్కడే కలుద్దాం! జాగ్రత్త! నాతో పిచ్చివేషాలు వెయ్యకు!" మరోసారి హెచ్చరించిందా కంఠం. శంభుదాదా తల పైకెత్తి ఓ సారి మైక్‌ని చూసి బయటికి నడిచాడు.

(ఇంకా వుంది)

ఆధునిక వ్యవసాయం అసలే వద్దు!



"వన్ స్ట్రా రెవల్యూషన్" రచయిత మాసనోబు ఫుకుఓకా.

మానవాళి భవిష్యత్తు ఒక్కొక్క మీట నొక్కడంపై ఆధారపడి ఉన్న ఈ నేపథ్యంలో గడిచిన ప్రతి దినమూ ఒక బోనస్. ఇలాటి సంక్షిష్ట సందర్భంలో ఒక చిన్న పుస్తకం రూపం పోసుకోవడం ఆశావాదులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. ఆ పుస్తకం పేరు "వన్ స్ట్రా రెవల్యూషన్." జపాన్‌కు చెందిన మాసనోబు ఫుకుఓకా రాసారీ పుస్తకాన్ని! ఈ పుస్తకం ఆధునిక వ్యవసాయ పద్ధతులను బాగా కించపరచి పృథ్విపై మానవజాతి సుఖ శాంతులతో చిందులు తొక్కడానికి ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాన్ని మన ముందు ఒక చక్కని రసగుళికగా అంద జేస్తుంది.

ఫుకుఓకా సుమారుగా ముప్పై సంవత్సరాలు జపాన్‌లోని తన ఫామ్‌లో వ్యవసాయం చేసి ఆ అనుభవాన్ని వన్ స్ట్రా రెవల్యూషన్‌లో వివరించాడు. ఈ వ్యవసాయ విధానాన్ని "నేచురల్ ఫామింగ్" అని అంటాడు. ఇది ముఖ్యంగా నాలుగు ప్రధాన సూత్రాలపై ఆధారపడి ఉంది. అవి:

– భూమిని దున్న కూడదు.

– రసాయనిక లేక తయారు చేసిన ఎరువులను వాడకూడదు.

– క్రిమి సంహారణ మందులు ఉపయోగించ రాదు.

– కలుపు మొక్కలను అసలే తీయరాదు.

ఇంకో మాటలో చెప్పుకోవాలంటే ఆధునిక వ్యవసాయ పద్ధతిలోని "అతి ముఖ్యమైన కార్యక్రమాలు– వ్యవసాయదారుడిని ఉక్కిరి బిక్కిరి చేసేవి బాగా డబ్బు దులుపుకునేటట్టు చేసి ఒక్కొక్కసారి మన ప్రకాశంజిల్లా పత్తి రైతుల ఆత్మహత్య వరకు పురికొలిపేటట్టు చేసే పనులు ఫుకుఓకా పద్ధతిలో అగుపడవు. అందుకే నేచురల్ ఫామింగ్‌ను ఫుకుఓకా క్లుప్తంగా "డు నథింగ్" అని ఉపదేశిస్తాడు.

ఆధునిక వ్యవసాయం ప్రవేశపెట్టిన వారికి, ఆచరించే వారికి ఫుకుఓకా సూత్రాలు నమ్మ శక్యంకాక తోసి పారేసేవిగా తోస్తాయి. కారణం అందరికి తెలిసిందే! ప్రపంచంలోని వ్యవసాయ విజ్ఞాన వేత్తలు, మహా పరిశోధకులు సూక్ష్మాతి సూక్ష్మమైన విషయాలను తీసుకొని మన విజ్ఞాన భాండాగారాన్ని క్రమేణా నింపేస్తున్నారు. ఫలితంగా కొత్త కొత్త వంగడాలు, పోటీలుపడి వస్తున్న రసాయినిక ఎరువులు, వ్యవసాయ క్షేత్రాల్లో అగుపడే ప్రతి పురుగు పంట బద్ధ శత్రువని తక్షణమే చంపే ఎన్నో రకాల క్రిమి సంహారక ద్రవ్యాలు మరియు కలుపు మొక్కలను నామరూపాలు లేకుండా చేసే వినాశకాలు జనించాయి. ప్రపంచ ఆహార సమస్య తీరాలంటే ఆధునిక వ్యవసాయ పద్ధతే మార్గమని అభిప్రాయపడేవారిని ఈ పుస్తకం నఖశిఖ పర్యంతం గట్టిగా ఒక ఊపు ఊపుతుంది. నేచురల్ ఫామింగ్‌కు "సైంటిఫిక్ బేసిస్" ఏమిటి అని ప్రశ్నించేవారికి పుస్తకంలో జవాబులు కూడ దొరుకుతాయి.

నేచురల్ ఫామింగ్ అమలు పరచడం ద్వారా వచ్చిన దిగుబడులను అత్యాధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా రాబట్టిన దిగుబడులతో పోల్చి చూస్తే ఏ మాత్రమూ తీసిపోవు. పోల్చదగినంతగా మరియు ఎక్కువగా కూడ వచ్చాయి. అందుకే ఫుకుఓకా ధైర్యంగా ఇన్ని సంవత్సరాల నుండి ప్రపంచంలో కోట్లాది కోట్ల రూపాయలను వెచ్చించిన శాస్త్రజ్ఞ సముదాయం మనకు ఏమిచ్చిందని ముక్కుకు సూటిగా ప్రశ్నిస్తాడు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రకృతికి దూరంగా తీసుకుపోయే మార్గంలో ఉంటే ఫుకుఓకా పద్ధతి నిక్కచ్చిగా ప్రకృతి ఒడిలోనే ముడివేసుకొని

నేచురల్ ఫార్మింగ్ ఎంతో ముద్దు!!

ఉంది. ఆధునిక వ్యవసాయంలో మనిషి యొక్క మానసిక పెంపుదల లేదు. ఒక భూమి తునకలో జరిగే క్రియలకు మరియు వ్యవసాయదారునికి అవినాభావ సంబంధం ఉండదు. నిపుణుల సూచనల మేరకు యాంత్రికంగా ప్రతి స్పందన గోచర మవుతుంది. తుదకు వలలో చిక్కిన చేపవలె గిలగిల కొట్టు కుంటాడు రైతన్న. ఆధునిక



ఆటోగ్రాఫ్ అడిగితే ఆలోచనలు రేకెత్తించే రేఖా చిత్రాలను గీసి ఇస్తున్న ఫుకుఓకా చిత్రాల్లో కూడ "నేచురల్ ఫార్మింగ్" సందేశం గోచరమవుతుంది.

వ్యవసాయంలో రైతుకు పాటా పద్యం రాయడానికి సమయ మెక్కడిది అని విచారిస్తాడు ఫుకుఓకా!

ఈ సంవత్సరం జనవరి నెలలో ఫుకుఓకా భారత దేశానికి వచ్చారు. విశ్వభారతి విశ్వ విద్యాలయం, శాంతి నికేతన్ ప్రదానం చేసిన "దేశికోత్తమ" బిరుదును మన ప్రధాన మంత్రి ద్వారా స్వీకరించారు. భారత దేశపు ప్రస్తుత వ్యవసాయపు స్థితిగతుల పట్ల వ్యాఖ్యానిస్తూ నేచురల్ ఫార్మింగ్‌కు ఎంతో అవకాశం ఉంది– అదృష్టం కొద్దీ మన వ్యవసాయ భూములు ఇంకా పనికి రాకుండా చేయి జారిపోలేదు అని గమనించారు. "భూమి నిద్రిస్తుంది, జాగరుకతతో ఉపయోగించుకుంటే మంచి ఫలితాలను రాబట్ట వచ్చు" అని సూచించారు.

మన దేశంలో కొన్ని సంస్థలు నేచురల్ ఫార్మింగ్‌ను చేపట్టాయి. ఫ్రెండ్స్ ఆఫ్ రూరల్ సెంటర్, రసూలియా (మధ్య ప్రదేశ్) వారు మొదటిసారిగా కొన్ని సంవత్సరాల క్రితం చేపట్టారు. పంట రాబడి చుట్టుపక్కల ఆధునిక వ్యవసాయ పద్ధతుల నవలంభించే భూములతో పోల్చి చూస్తే, నేచురల్ ఫార్మింగ్ ద్వారా దిగుబడి మెరుగుగా నున్నట్టు గమనించారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పన్నాలాల్ దాస్ గుప్త నేచురల్ ఫార్మింగ్‌ను నాలుగు జిల్లాలలో ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. గాంధీ శాంతి ప్రతిష్ఠానం, ఢిల్లీ మరియు ఐ. ఐ.టి. ఢిల్లీ వారు సంయుక్తంగా ఉత్తర ప్రదేశ్‌లోని బిజ్నోర్ దగ్గర గత రెండు సంవత్సరాల నుండి నేచురల్ ఫార్మింగ్‌పై ప్రయోగాలు జరుపు తున్నారు. వారి ప్రకారంగా గత సంవత్సరపు ధుర్భిక్షం దృష్ట్యా కూడ ఇతరుల పంటలతో పోలిస్తే దిగుబడులు ప్రోత్సాహకరంగా ఉన్నట్టు వివరించారు. ఈ విధంగా దేశంలో కొన్ని సంస్థలు నేచురల్ ఫార్మింగ్‌ను దేశ వైవిధ్య పరిసరాల్లో ప్రవర్తనను, దిగుబడులను పరీక్షించేందుకు కార్యక్రమాలను చేపట్టారు.

ఇంత ఆకర్షణీయమైన, ఆచరణ యోగ్యమైన, పెట్టుబడి లేకుండా ప్రోత్సాహకరమైన ఫలితాల నిస్తున్న నేచురల్ ఫార్మింగ్‌ను ప్రపంచంలోని రైతులు పెద్ద ఎత్తులో ఎందుకు స్వీకరించ లేదు అన్న ప్రశ్న మనకు రావడం సమంజసమే! తమ స్వదేశంలో, ఎంత మంది తన వ్యవసాయ పద్ధతిని ఆచరిస్తున్నారని అడిగితే సుమారుగా రెండు వందల రైతులు మాత్రం అని ఫుకుఓకా తెలిపారు. ఎంతో మహత్తర శక్తి ఉన్న ఈ నేచురల్ ఫార్మింగ్ ఈ పాటికి ప్రపంచ మంతా వ్యాప్తి చెందలేదు అనే ప్రశ్నకు ఫుకుఓకా తన పుస్తకంలో ఈ విధంగా జవాబిస్తాడు.

ఐ థింక్ దట్ వన్ ఆఫ్ ది రీజన్స్ ఈజ్ దట్ ది వరల్డ్ హాజ్ బికమ్ సో స్పెషలైజ్‌డ్ దట్ ఇట్ హాజ్ బికమ్ ఇంపాసిబుల్ ఫర్ పీపుల్ టు గ్రాస్ప్ ఎనీథింగ్ ఇన్ ఇట్స్ ఎన్‌టైర్టీ.

ఇటీవలే మాసనోబు ఫుకు ఓకాకి 1988వ సంవత్స రానికి రామెన్ మగ్ వేసే అవార్డు లభించింది.

వ్యాసం– ఫోటోలు: టి. సంపత్‌కుమార్

సీరియల్

తమస్





తెలుగుసేత: డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

హిందీమూలం: డా॥ భీష్మ సాహ్ని

(గత సంచిక తరువాయి)

"ఆఫీసులో కాకుండా ఇంటి దగ్గరే కలవడానికి వచ్చారంటే తప్పకుండా ఏదో పెద్ద విశేషమే ఉండి ఉంటుంది" రిచర్డ్ నవ్వుతూ అన్నాడు.

బంట్రోతు కర్టెన్‌ను ఎత్తి పట్టుకున్నాడు. పెద్ద మనుషుల బృందంలోని సభ్యులు ఒక్కొక్కరే గదిలో ప్రవేశిస్తున్నారు. రిచర్డ్ ద్వారం దగ్గరే నిలబడి గది కుర్చీలవైపు చూపిస్తూ, వారివైపు పట్టిపట్టి చూడసాగాడు. అందరూ వచ్చిన తర్వాత తాను టేబుల్ వెనక ఉన్న కుర్చీలో కూర్చుని, పెన్సిల్ చేతిలోకి తీసుకున్నాడు. పెద్ద మనుష్యుల బృందంలో నలుగురు తలపాగా, ఒకరు రూమీ టోపీ, ఇద్దరు గాంధీ టోపీ ధరించి ఉన్నారు. ఆ పెద్ద మనుష్యుల బృందంలోని వారిని చూడగానే వారితో వ్యవహరించడం పెద్ద కష్టం కాదనిపించింది రిచర్డ్‌కు.

"నేను మీకు ఏమి సేవ చేయగలనో చెప్పండి" చాలా నమ్రతగా, మర్యాదగా అన్నాడు రిచర్డ్.

డిప్యూటీ కమీషనర్ యింత మర్యాదగా మాట్లాడటం, సభ్యులకు చాలా ఆనందం కల్గించింది. ఇంతకు ముందున్న కమీషనర్ సరిగ్గా మాట్లాడేవారు కాదు. అసలు ఆయన దర్శనమే లభించేదికాదు.

అప్పటికే రిచర్డ్ సభ్యులను అంచనా వేసేసాడు. పోలీసు రిపోర్ట్సుల ఆధారంగా రిచర్డ్ ఈ రాజకీయ వ్యక్తులు ఎవరో అంచనా వేయగలిగాడు. గాంధిటోపీ పెట్టుకుని, సన్నగా ఉన్న మనిషిని పదహారు సంవత్సరాలు జైలులో ఉన్న బక్షీ అని, రూమీ టోపీ ధరించి ఆ మూల కూర్చున్న వ్యక్తిని ముస్లింలీగ్ నాయకుడు హయాత్ బక్ష్‌గా గుర్తించాడు. వీరివెంట అమెరికా జాతీయుడు. మిషన్ కాలేజీ ప్రిన్సిపాల్ హర్‌బర్డ్ కూడా వచ్చాడు. తనకు పరిచితుడన్న కారణంగా ప్రొఫెసర్ రఘునాధ్‌ను కూడా వీళ్ళు లాకొచ్చారని, మిగిలినవాళ్ళు వివిధ సంస్థల ప్రతినిధులై ఉంటారని రిచర్డ్ గ్రహించాడు.

"పట్టణంలో ఉద్రిక్తత పెరిగిందని నాకు వార్త వచ్చింది" బక్షీ వైపు తిరిగి అన్నాడు రిచర్డ్.

"ఆ విషయానికి సంబంధించే మేము మిమ్మల్ని కలవటానికి వచ్చాం" అన్నాడు బక్షీ.

ఉదయంనుండి జరిగిన పనులన్నీ చూసి బక్షీగారు చాలా విసుగు చెంది ఉన్నారు. ఆయన కొంచెం ఉద్వేగంగా కూడా ఉన్నారు. మొదటి చర్యగా ఆయన ముస్లింలీగ్ ముఖ్యుడు ప్రధాన్ ఇంటికి వెళ్ళాడు. అక్కడి వ్యతిరేకతను గమనించి డిప్యూటీ కమీషనర్ దగ్గరకు పెద్ద మనుషుల బృందాన్ని తీసుకు వెళ్ళటానికి నిశ్చయించుకుని ఒక్కొక్క సభ్యుడి ఇంటికి వెళ్ళి వాళ్ళనందర్ని ప్రోగు చేసుకొచ్చాడు. డిప్యూటీ కమీషనర్‌ను కలవటానికి వారి కెవ్వరికీ అభ్యంతరం లేకపోయింది.

"ప్రభుత్వంల వెంటనే జోక్యం చేసుకొని పరిస్థితిని తక్షణం అదుపులోనికి తీసుకొని వచ్చే ప్రయత్నం చేయాలి. లేకుంటే నగరంలో రాబందులు రాజ్యం చేస్తాయి."

జరిగిన కథ –6 : ప్రభాత ప్రదర్శన బృందం ఇమామ్‌దీన్ పేటలో పారిశుధ్య కార్యక్రమాన్ని పూర్తి చేయకుండానే వెనక్కి మళ్ళవలసి వస్తుంది. ఒక మసీదు ముందు చంపి పడవేసిన పందిని బక్షీ, జనరల్ పక్కకు లాగివేస్తారు. అప్పటికే ఉద్రిక్తంగా మారిన స్థితిలో అవును వెంట తరుముతూ ఒక ఆగంతకుడు పరుగెత్తుకొస్తాడు. సత్సంగ్ కార్యక్రమంలో హిందూ, సిక్కు పెద్దలు రక్షణ ఏర్పాట్లు గురించి చర్చిస్తారు. ఒక ప్రతినిధి వర్గం రూపొంది డిప్యూటీ కమీషనర్‌తో మాట్లాడడానికి వెళుతుంది. రణవీర్‌కు దేవవ్రత్ మాస్టర్ దీక్ష ఇస్తారు. నూనె మరిగించడానికి, ఆయుధాలు తయారు చేయడానికి సన్నాహాలు జరుగుతుంటాయి.

మిగిలిన సభ్యులు కూడా బాధపడుతూనే ఉన్నారు. అయితే వారెవరూ బక్షీగారిలాగా ఆవేశపడటంలేదు.

రిచర్డ్, ప్రొఫెసర్ రఘునాథ్‌ల చూపులు కలుసుకున్నాయి. రిచర్డ్ ఎక్కువ చనువుగా ఉండే వ్యక్తి హిందుస్థానీ ప్రొఫెసర్ రఘునాథ్ ఒక్కడే. వారిద్దరూ తరచూ కలుసుకొని భారతీయ చరిత్రను గురించి, ఆంగ్ల సాహిత్యాన్ని గురించి చర్చించుకుంటూ ఉంటారు. ప్రొఫెసర్ రఘునాథ్ ఎప్పుడూ మంచి మేధావి, పెద్ద మనిషిలాగానే రిచర్డ్‌కు కన్పిస్తాడు.

ఇద్దరి చూపులు "వీళ్ళ మనసులను అనవసరంగా ఈ ప్రాపంచిక విషయాలలో నికి లాక్కుని వచ్చారు. లేకపోతే మన ప్రపంచమే వేరు కదా!" అన్నట్టు కలుసుకున్నాయి.

రిచర్డ్ తల ఊపి పెన్సిల్‌తో టేబిల్‌మీద చిన్నగా కొట్టాడు.

"ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది, మీకా బ్రిటిష్ ప్రభుత్వంపై విశ్వాసం లేదు. ఇంకా ఆ ప్రభుత్వం చెప్పిన మాటలు మీరేం వింటారు" పెన్సిల్‌తో టేబుల్ మీద చిన్నగా కొడుతూ రిచర్డ్ వ్యంగ్యంగా అన్నాడు.

"శక్తి అంతా బ్రిటిష్ ప్రభుత్వం చేతిలోనే ఉన్నది. మీరు ఆ బ్రిటిష్ ప్రభుత్వపు ప్రతినిధి. పట్టణాన్ని రక్షించవలసిన బాధ్యత మీదే" ఉద్వేగంతో బక్షీగారి పెదవులు వణికాయి. ఆవేశంతో ఆయన ముఖం ఎర్రబడింది.

"శక్తి..... శక్తి అంతా ఇప్పుడు పండిట్ నెహ్రూగారి చేతిలో ఉంది." రిచర్డ్ నెమ్మదిగా నవ్వుతూ అన్నాడు. బక్షీగారి వైపు చూస్తూ "మీరు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడినా, మీలో మీరు పోట్లాడుకున్నా తప్పు బ్రిటిష్ ప్రభుత్వానిదే నన్నమాట" అతని పెదవులపై కొంటె చిరునవ్వు తొంగి చూసింది.



అంతలోనే మరలా సర్దుకొని "సరే! చెప్పండి ఈ సమస్యను మనమందరమూ కలిసి పరిష్కరించాలి " హయాత్ బక్ష్ వైపు చూస్తూ అన్నాడు.

'పోలీసులు జాగ్రత్తగా ఉంటే ఏమీ జరగదు. మసీదు ముందు జరిగిన సంఘటన వెనుక హిందువుల ఆకతాయితనం చాలా ఉంది" హయాత్ బక్ష్ అన్నారు.

"అందులో హిందువుల ప్రేరేపణ ఉందని మీరెలా చెప్పగలరు?" లక్ష్మీనారాయణ గభాలున లేచి బిగ్గరగా అన్నాడు

తనకు సంబంధించినంతవరకు సమస్యా పరిష్కారం జరిగిపోతూ ఉందని అనుకున్నాడు రిచర్డ్

"ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటే ఏమీ ఉపయోగం ఉండదు. మీరందరూ సమస్యా పరిష్కారం కోసమే నా దగ్గర కొచ్చారు " రిచర్డ్ సర్ది చెప్పాడు.

"అవును. మేము అందుకే వచ్చాము పట్టణంలో గొడవలు, కొట్లాటలు జరగాలని మేమూ అనుకోడం లేదు" హయాత్ బక్ష్ అన్నాడు.

లక్ష్మీనారాయణకు చాలా ఒంటరిగా అన్పించింది ఆయనకు తన ధర్మ బంధువులమీద కోపం వచ్చింది వారు కూడా వచ్చి ఉంటే మహమ్మదీయులతో ఒంటరిగా వాదించవలసి వచ్చేది కాదు మసీదులో ఆయుధాలు పోగుచేసి దాస్తున్న సంగతి అవును నరికేసిన సంగతి పది మాటల్లో డిప్యూటీ కమిషనర్‌కు చెప్పేవాడే అయితే ఇక్కడ వీరందరిముందు మాట్లాడటంవలన ఉపయోగం లేదని తెలిసి మౌనం వహించాడు హిందువులూ సిక్కులూ కలిసి వేరుగా డిప్యూటీ కమిషనర్‌ను కలిస్తే అన్ని విషయాలు స్పష్టంగా చెప్పే అవకాశం ఉంటేదని ఆయన అనుకొన్నాడు

"పట్టణంలో పోలీసు గస్తీ అక్కడక్కడా మిలటరీ కాపలా ఏర్పాటు చేస్తే అల్లర్లు జరగకుండా పరిస్థితి అదుపులో ఉంటుంది" బక్షీగారు రిచర్డ్ వైపు తిరిగి అన్నారు.

రిచర్డ్ తల ఊపి చిన్నగా నవ్వుతూ అన్నాడు "నేను డిప్యూటీ కమిషనర్‌ని, సైన్యానికి సంబంధించిన అధికారాలు నాకు లేవు. ఇక్కడ కంటోన్మెంటు ఉన్నమాట కరెక్టే కాని, సైన్యం నా ఆజ్ఞ ప్రకారం పని చేస్తుందన్నమాట యదార్థం కాదు."

"సైన్యం బ్రిటిష్ ప్రభుత్వానిదే, పరిపాలన బ్రిటిష్ ప్రభుత్వానిదే మీరు సైన్యాన్ని రంగంలోకి దింపితే పరిస్థితి అదుపులోకి వచ్చేస్తుంది" బక్షీగారు అన్నారు

రిచర్డ్ తల అడ్డంగా ఊపుతూ "సైన్యానికి ఆర్డర్లు జారీ చేసే అధికారం నాకు లేదు ఆ విషయం మీకు కూడా తెలుసు అనుకుంటాను డిప్యూటీ కమిషనర్‌కు అటువంటి అధికారాలు ఏమీ లేవు" అని అన్నాడు

"మీరు సైన్యాన్ని రంగంలోకి దింపకపోతే పట్టణంలో కర్ఫ్యూ విధించండి. పరిస్థితి చక్కబడుతుంది పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేయండి."

"ఇంత చిన్న విషయానికి కర్ఫ్యూ విధిస్తే పట్టణంలో భయాందోళన మరింతగా పెరిగే అవకాశముంది జాగ్రత్తగా ఆలోచించండి."

వారిని సలహా అడుగుతున్నట్లు మాట్లాడాడు రిచర్డ్

ప్రక్కనే ఉన్న రాక్ నుండి కాగితం తీసి పెన్సిల్‌తో ఏదో వ్రాసాడు తర్వాత, గడియారం వంక చూసాడు

"ప్రభుత్వం తన వైపు నుండి చేయవలసినదంతా చేస్తుంది కాని పట్టణంలోని ప్రజానాయకులు మీరు ప్రజలు మీ మాటలకు ఎక్కువ గౌరవం ఇస్తారు మీరందరూ కలిసి శాంతంగా ఉండమని వారికి విజ్ఞప్తి చేయండి "

ఇద్దరు ముగ్గురు వెంటనే తలలూపారు "

"కాంగ్రెస్, ముస్లింలీగ్ రెంటికి చెందిన నాయకులు ఇక్కడ ఉన్నారు మీరు సర్దార్‌జీని వెంట తీసుకు వెళ్ళండి అందరూ కలిసి శాంతి సంఘాన్ని ఏర్పాటు చేయండి పని ప్రారంభించండి ప్రభుత్వం మీకు అవసరమైన సహాయమంతా చేస్తుంది "

"ఆ పని మేము చేస్తూనే ఉన్నాము కాని ప్రస్తుతం పరిస్థితి చాలా క్లిష్టంగా తయారైంది. కొట్లాటలు మొదలైతే ఆపడం కష్టం అవుతుంది ఒక్క విమానం పట్టణంమీద చక్కర్లు కొడితే ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రజలకు ధైర్యం వస్తుంది అల్లర్లు ఆపడానికి మీరు ఈమాత్రమైనా చేయవలసిన అవసరం ఉన్నది" బక్షీగారు ఆవేశంతో అన్నారు

రిచర్డ్ తల ఊపుతూ చిరునవ్వు నవ్వుతూ కాగితంపై పెన్సిల్‌తో వ్రాస్తూ, "విమానాల విషయం కూడా నా అధీనంలో లేదు" అన్నాడు

"మీరు చేయాలనుకుంటే అన్నీ మీ అధీనంలోనే ఉంటాయి "

ఇంకా మెత్తగా మాట్లాడటం భావ్యం కాదనుకున్నాడు రిచర్డ్,


"వాస్తవానికి మీరు నాకు ఫిర్యాదు చేయటం తప్పు మీరు పండిట్ నెహ్రూ దగ్గరకో రక్షణమంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్ దగ్గరకో వెళ్ళవలసి ఉంది. ప్రభుత్వపు కళ్ళెం వారి చేతిలోనే ఉంది " ఈ మాటలంటూ రిచర్డ్ నవ్వాడు.

డిప్యూటీ కమిషనర్ వ్యంగ్యం చూసి మిగిలిన వారందరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు కాని బక్షీగారు ఉద్రేకంతో మాట్లాడసాగారు.

"ఒక గంట ముందే మీ ఇంగ్లీషు పోలీసు అధికారి 'రాబర్ట్స్' బలవంతంగా ఒక మహమ్మదీయ కుటుంబాన్ని ఒక ఇంటినుండి తరిమి వేశారని మాకు వార్త వచ్చింది. ఆ కారణంగా ప్రాంతంలో ఉద్రిక్తత పెరిగి పోయింది ఆ మహమ్మదీయుడు ఒక హిందువు ఇంటిలో అద్దెకు ఉంటున్నాడు దానివలన అక్కడ ఆవేశాలు పెరిగాయి, పట్టణంలో ఉన్న ప్రస్తుత పరిస్థితి దృష్టిలో పెట్టుకొని ఇటువంటి పనులు వాయిదా వేసుకోవడం మంచిదని నా అభిప్రాయం."

రిచర్డ్‌కు ఈ సంగతి తెలుసు ఆ పోలీసు అధికారి ఈ చర్య తీసుకునేముందు రిచర్డ్ సలహా కోసం వచ్చాడు అది కోర్టు తీర్పును అమలు పరచడానికి చేసిన పని అని, అటువంటివి రోజూ సాధారణంగానే జరుగుతూ ఉంటాయని వాటిని వాయిదా వేయవలసిన అవసరం లేదని రిచర్డ్ ఆ అధికారికి చెప్పాడు అయితే ఆ విషయం ఈ పెద్ద మనుషుల బృందంలోని మనుషులకు తెలియ చేయటం రిచర్డ్‌కు ఇష్టం లేదు. అందుకని తన కేమీ తెలియనట్టు, "దర్యాప్తు చేయించుతాను" అని గడియారం వైపు చూసుకున్నాడు

అప్పుడు పెద్ద వయసు కలిగిన మిషన్ కాలేజి ప్రిన్సిపాల్ అమెరికన్ ఫాదర్



హెర్బర్ట్ నెమ్మదిగా చెప్పసాగాడు.

'నగర రక్షణ, రాజకీయమైనదికాదు ఇది కేవలం రాజకీయ పార్టీల సమస్యేకాదు! పట్నంలోని ప్రజలందరి సమస్య ఇందులో పార్టీలను మరిచి పోవలసి యున్నది 'ఇందులో ప్రభుత్వపాత్ర కూడా గణనీయమైనదే మనమందరం కలిసి పరిస్థితులను చక్కదిద్దవలసియున్నది మనం అందరం ఇప్పుడే బగ్గుల్వరి పట్నంలో పర్యటించాలి పరస్పరం కలహించుకోవడంవలన ఉపయోగంలేదని ప్రజలకు విజ్ఞప్తి చేయాలి, నచ్చజెప్పాలి "

రిచర్డ్ వెంటనే ఆ సూచనను గట్టిగా సమర్థిస్తూ, –"మంచిది ఒక బస్సు తీసుకొని దానికి లౌడ్‌స్పీకరు తగిలించుకొని, మీరందరూ దానిలో కూర్చుని పట్నం అంతా తిరిగి మీ సందేశాన్ని విన్పించండి" అన్నారు

"రిచర్డ్ నోటినుండి ఈ మాటలు వచ్చేటప్పటికి బయట తోట వైపు నుండి ఆందోళనతో నిండిన రకరకాల మాటలు విన్పించసాగాయి

"వంతెన అవతల ఒక హిందువును హత్య చేసారు దుకాణాలన్నీ మూసి వేయబడ్డాయి " ఎవరో బయట నౌకరుతో చెప్పుతున్నారు

పెద్ద మనుషుల బృందంలోని సభ్యులంతా నిటారుగా అయ్యారు డిప్యూటీ కమీషనర్ బంగళా పట్నానికి చాలా దూరంలో ఉంది వాస్తవంగా అల్లర్లు మొదలైతే వీళ్ళందరూ ఎవరి ఇళ్ళకు వాళ్ళు వెళ్ళడం కూడా అసంభవం అయిపోతుంది అదే సమయంలో బయట గుఱ్ఱపుబండి వేగంగా పరుగెత్తుతున్న శబ్దం వినవచ్చింది రోడ్డుమీద ఎవరో పరుగెత్తుతున్నట్లు కూడా శబ్దాలు వినబడ్డాయి

"పట్నంలో గందరగోళం మొదలైనట్లుంది " లక్ష్మీనారాయణ గాభరాగా నిలబడి అన్నారు

"నాకు సాధ్యమైనంతవరకు నేను చేయవలసినది చేస్తాను" అన్నాడు రిచర్డ్

"అల్లర్లు మొదలైతే ఆపడం చాలా కష్టమే "

ఒక్కొక్క సభ్యుడు మెల్లగా లేచి బయటకు రాసాగారు డిప్యూటీ కమీషనర్ కూడా లేచి గుమ్మం వరకు వారితో పాటు వచ్చారు

"మిమ్ములను పంపే ఏర్పాటు నేను చేస్తాను పోలీసులు మీతో వస్తారు" అంటూ రిచర్డ్ టెలిఫోన్ దగ్గరకు నడిచాడు

"మీరు మా క్షేమం గురించి చింతించవద్దు నగరంలో అల్లర్లు జరగకుండా ఆపండి నా మాట విని కర్ఫ్యూ విధించండి సమయం ఇంకా మించిపోలేదు" బక్షీగారు బయటకు వస్తూ అన్నారు

రిచర్డ్ నవ్వుతూ తల ఊపాడు

బంగళా నుండి బయటకు వస్తూనే పెద్ద మనుష్యుల బృందంలోని సభ్యుల మనస్సులో ఆలోచనలు చెలరేగాయి గేటు దాటగానే, వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం మానేసారు కొంచెం దూరం అందరూ కలిసే నడిచారు కాని అకస్మాత్తుగా లక్ష్మీనారాయణా, సర్దార్‌జీ రోడ్డు దాటసాగారు లక్ష్మీనారాయణ తలపాగా తీసి చంకలో పెట్టుకొని పరుగెత్తుతున్నట్లు రోడ్డు దాటాడు

బంగళా బయట రోడ్డు మీదకు రాగానే కుడి చేతివైపు సొట్టపుగా ఉంటుంది ఆ బాట పట్నాన్ని, కంటోన్మెంటుతో వేరుచేసే వంతెన వరకు వెళ్తుంది

హెర్బర్ట్ తన సైకిల్‌మీద వచ్చాడు వయొ వృద్ధుడైనప్పటికి సైకిల్ తొక్కుతూనే ఉంటాడు నెమ్మదిగా సైకిల్ తొక్కుతూ పల్లం వైపు వెళ్ళసాగాడు శాంతి సంఘపు సమావేశం ఎప్పుడు జరుగుతుందని అడుగుదామని అనుకుని, వీళ్ళ కంగారు చూసి మానేశాడు అల్లర్లు మొదలైతే ఇంకా ఈ సమావేశం ఏం చేస్తుంది?

హయాత్‌బక్ష్ పరుగెత్తటం లేదు గాని, అంత వేగంగాను వెనుకకు తిరిగి చూసుకుంటూ నడవసాగాడు ఇంచుమించు అందరూ వెనుకకు తిరిగి చూస్తూనే వున్నారు

"ఏమీ ఫరవాలేదు మెల్లగా వెళ్ళవచ్చు ఇది మహమ్మదీయుల ప్రాంతమే!" హయాత్‌బక్ష్ మనసులోనే అనుకొన్నాడు

కాలేజీలపై వాలే సీతాకోక చిలుకలు

సగం పసితనం లంగా మీద
యవ్వనం ఓణీ వేసుకుని–
రంగు రంగుల కలల ప్రపంచంలో
ఊహలు ఎగరేసుకుంటూ–
ఎగురుతున్న ఈ సీతాకోక చిలుకలు
ఏ వెన్నెల్లో తడుస్తాయో
ఏ తీరాల్లో మెరుస్తాయో.
జీవితం బరువెంతో తెలియని
అమాయకత్వం ఒళ్ళంతా పూసుకుని
ఆశల చెట్లుకు నీళ్ళుపోసి పెంచుతూ–
శిశిరం రాదని పిచ్చిగా నమ్ముతూ–
తల నిండా పూలతో –
వచ్చిరాని పాఠాలను నెమరు వేసుకుంటూ–
కాలేజీలపై వాలుతున్న–
ఈ సీతాకోక చిలుకలు
పాఠాలు చదువుకోవటం తప్ప, నేర్చుకోవటం రాని– వీళ్ళకి
బ్రతుకు పుస్తకంలా ఇంతెక్కు చూపించండి
రేపు జీవితం పేపర్లో రిజల్ట్సు ఫస్ట్‌క్లాస్‌లో కనిపిస్తాయి!

–కాల్యూరి

రోడ్డు దాటిన తర్వాత సర్దార్‌జీ వేగంగా అడుగులు వేయసాగాడు అతని వెనుకే పది గజాల దూరంలో లక్ష్మీనారాయణ నడుస్తున్నాడు భారీకాయుడైన కారణంగా ఆయన వేగంగా నడవలేకపోతున్నాడు మాటిమాటికి రుమాలతో మెడ తుడుచుకుంటూ ఉన్నాడు. బక్షీ, మెహతాజీ ఇద్దరూ కొంచెం సేపు గేటు దగ్గర నిలబడి తర్వాత పల్లం వైపే నడవసాగారు

"ఉండు టాంగామీద వెళదాం నడచి వెళితే చాలా టైము పడుతుంది ' మెహతాజీ బక్షీతో అన్నారు బక్షీ ఆగిపోయాడు ఇంతలోనే అటు వైపుగా ఒక టాంగా వస్తున్నది. గుర్రపు డెక్కల చప్పుడు విని మెహతాజీ రోడ్డు ప్రక్కన నిలబడి చేతులు ఊపుతూ బండిని ఆపాడు

"ఎక్కడికి వెళ్ళాలి?" చామనఛాయ గలిగిన తక్కువ వయస్సు కల్గిన బండివాడు గుర్రపు కళ్ళెం లాగి పట్టుకుని అడిగాడు

"చౌరాస్తా దాకా వెళ్ళాలి "

"రెండు రూపాయలౌతుంది "

"వేళాకోళంగా ఉందా! రెండు రూపాయిలు దేనికి?" బక్షీగారు పాత అలవాటు చొప్పున అన్నారు

బండి కదలబోతున్నది

"బక్షీగారు! ఎక్కండి, అడిగినంతా ఇద్దాం ఇది బేరమాడే సమయమా?' అంటూ మెహతాజీ వెనక సీటు మీద కూర్చున్నాడు "త్వరగా పట్నంలోనికి పోనియ్యి"

వాళ్ళిద్దరూ టాంగా ఎక్కడం చూసి లక్ష్మీనారాయణ వెనక్కు తిరిగి వాళ్ళ వైపు రాసాగాడు కాని అప్పటికే టాంగా బయల్దేరింది చేసేదిలేక లక్ష్మీనారాయణ రోడ్డు మధ్యన నిలబడి వాళ్ళ వంకే చూస్తూ నిలబడిపోయాడు

"హిందువులు తోటి హిందువులను ఈవిధంగానే చూస్తారు పూర్వకాలం నుండి ఇదే జరుగుతూ వస్తున్నది " లక్ష్మీనారాయణ మనసులోనే క్షోభ పడ్డాడు.

ఈలోగా మిగిలిన ముగ్గురూ ఎవరికి వాళ్ళే కొంచెం దూరంగా, విడి,విడిగా పల్లం వైపు వెళుతున్నారు లక్ష్మీనారాయణకు కొంచెం ముందుగా కాంగ్రెస్ కార్యకర్త డాక్టర్ అబ్దుల్‌గని నడుస్తున్నారు ఆయనకు ముందు సర్దార్‌జీ సర్దార్‌జీకి ముందు హయాత్‌బక్ష్ హయాత్‌బక్ష్ కోటు తీసి భుజంమీద వేసున్నాడు

"కొంతమందిని టాంగాలో 'కూర్చోబెట్టుకుందాం" టాంగా ఎక్కగానే బక్షీగారు అన్నారు

'ఎవ్వరినీ ఎక్కించుకోవద్దు ఎడం చేతివైపు రోడ్డుగుండా వెళ్ళిపోదాం ఎవరు ఏర్పాట్లు వాళ్ళు చూసుకుంటారు పైగా, ఎవరిని ఎక్కించుకుంటావ్ ఎవరిని వదిలిపెడతావు?

టాంగా హయాత్ బక్ష్ ప్రక్కనుండి వెళుతున్నప్పుడు నవ్వుతూ –పిరికి పందల్లాగా పారిపోతున్నారా? ముందు బీరాలు పలుకుతారు తర్వాత పారిపోతారు '

హయత్ బక్ష్, బక్షీగారు ఇద్దరూ ఈ ఊళ్ళోనే పుట్టి పెరిగారు రాజకీయాలు



వేరైనా ఇద్దరూ చాలా స్నేహంగా ఉంటారు. చలోక్తులు కూడా విసురుకుంటూ ఉంటారు

హయాత్ బక్ష్ వెనుకకు తిరిగి చూసాడు. నడిచి వస్తున్న సర్దార్ ఖిషన్‌సింగ్‌ను చూసి 'బక్షీగారు వెళ్ళి పోయారా? శాంతి కూర్చే వాళ్ళంతా వెళ్ళిపోయారు వీళ్ళ స్వభావమే ఇంత" అని అన్నాడు

కాని సర్దార్ ఖిషన్‌సింగ్ ఏమీ మాట్లాడకుండా తలవంచుకు నడుస్తున్నారు అందరికంటె వెనుక నడుస్తున్న లక్ష్మీనారాయణ ఏదో విధంగా హయాత్ బక్ష్‌ను కలుసుకోవాలనుకున్నాడు. ముందు వచ్చేది మహమ్మదీయులు ఎక్కువగా నివసించే ప్రాంతం అందుచేత హయత్ బక్ష్ తోడుగా ఉంటే,అతనికి అందరూ తెలుసుగనుక ఏం ప్రమాద ముండదని ఆయన ఉద్దేశం అందుకే గొంతెత్తి పిలిచాడు.' కొంచెం ఆగండి! అంత తొందరేముంది "

ఆయన గొంతువిని ముందు నడుస్తున్న ముగ్గురూ ఎక్కడి వాళ్ళక్కడే ఆగిపోయారు కాని లక్ష్మీనారాయణ చేతిలో కర్ర ఊపుకుంటూ తిన్నగా హయత్ బక్ష్ వద్దకు వెళ్ళాడు

పట్నంలో ఏమైనా గడబిడ జరిగితే అంత మంచిది కాదు " అంటూ హయాత్ బక్ష్‌తో పాటు నడవసాగాడు. హయాత్ బక్ష్‌కు లక్ష్మీనారాయణ ఉద్దేశం అర్థమయింది అయితే హయాత్ బక్ష్‌కు కూడా స్వార్థముంది. వంతెన దాటిన తర్వాత వచ్చేదంతా హిందువులు నివసించే ప్రాంతమే! హయత్ బక్ష్ ఇల్లు ఇంకా అవతల ఉన్నది లక్ష్మీనారాయణ ప్రక్కన ఉంటే అక్కడ ఇబ్బంది ఉండదు వీళ్ళందరూ నగరంలో పెద్దమనుషులే వీళ్ళ జోలికి ఎవరూ అంత తేలిగ్గా రారని ఇద్దరికీ తెలుసు

" టాంగోలో కూర్చున్న బక్షీగారు మనసులోనే చాలా దుఃఖపడుతున్నారు ఏదైనా సంకట పరిస్థితి వచ్చినప్పుడు ఆయన సహచరుల మీద కేకలు వేస్తుంటారు ఆలోచించకుండా మాట్లాడేస్తుంటారు ఆయన బుద్ధి పనిచేయడం మానేస్తుంది

" మెహతాజీ! పట్నంలో రాబందులు రాజ్యం చేస్తాయి అంటూ బయటకు తొంగి చూడసాగారు

"జరిగేదేదో జరుగుతుంది ముందు పట్నం చేరనివ్వండి"

'పట్నానికి వెళ్ళి ఏం! చేస్తాం? అంతా ముంచుకు వచ్చేసింది,"

మెహతాజీ కూడా కంగారు పడుతున్నాడు కాని, బక్షీగారిలాగా బయట పడటం లేదు

'డిప్యూటీ కమీషనర్, మనమాటలు విన్నాడు. ఇంతకుముందు ఉన్నవాడు అసలు సరిగా మాట్లాడేవాడు కాదు '

ఈయన మాత్రం ఏం చేస్తాడు? మనం చెప్పిన మాట ఏం ఒప్పుకున్నాడు? ఎవర్నీ నమ్మడానికి వీలు లేదు అన్నాడు మెహతాజీ

'మహమ్మదీయులను కాకపోతే హిందువులను నమ్మవచ్చా? బక్షీజీ కటువుగా అన్నాడు

'బక్షీగారు! చూడండి విషయం చిన్నదే కాని తెలివి గల వాళ్ళు దాని నుంచే విషయమంతా తెలుసుకుంటారు ముబారక్ అలీ కాంగ్రెసు కమిటీ సభ్యుడు ఖద్దరుచొక్కా, ఖద్దరుసల్వార్ ధరిస్తాడు కాని తలమీద గాంధీటోపీకు బదులుగా పెషావర్ టోపీ పెట్టుకుంటాడు ముజప్పర్ మినహా కాంగ్రెస్‌లో ఉన్న మిగిలిన మహమ్మదీయులెవ్వరూ గాంధీ టోపీ ధరించడం లేదు

బక్షీగారు జేబులో నుండి రుమాలు బయటికి తీసి చెమట తుడుచుకున్నారు ప్రక్కన పెట్టిన తలపాగాను తీసి వళ్ళో పెట్టుకున్నారు

"హిందూ సభవాళ్ళు వార్డు కమిటీలను వేసుకున్నారు మనం అదికూడా చేయలేక పోయాం. వార్డు వార్డుకు శాంతి సంఘాలు వేస్తే బాగుంటుంది " మెహతాజీ మెడ తుడుచుకుంటూ అన్నారు

"మెహతాజీ! సిగ్గుతో పడి చావండి బక్షీగారు చిరాగ్గా అన్నారు.

'నేనేం చేసాను? నేనెందుకు చావాలి?

"రెండువడవల మీద కాళ్ళు పెట్టడం మంచిది కాదు నువ్వెప్పుడూ ఇట్లాగే చేస్తుంటావ్ ఒక కాలు కాంగ్రెస్‌లో, మరొకటి హిందూ సభలో, ఎవరికీ తెలియదు అనుకుంటావు కాని, అందరికీ తెలుసు '

"ఏదైనా గొడవ జరిగితే నన్ను నువ్వు రక్షిస్తావా? కాలవ అవతల ప్రాంతమంతా మహమ్మదీయులదే. నా ఇల్లు ఖచ్చితంగా కాలవ ఒడ్డునే ఉన్నది అల్లర్లు జరిగితే నువ్వు వచ్చి రక్షిస్తావా? బాపూజీ వచ్చి రక్షిస్తాడా? అప్పుడు నాకు ఆ ప్రాంతంలో ఉన్న హిందువులే నాకు ఆసరా. కత్తితో పొడిచే వాళ్ళు, నువ్వు కాంగ్రెస్ వాడివా? హిందూసభ వాడివా? అని అడగరు ఏం మాట్లాడవేం?"

"గుప్తాజీ నీ చావు నువ్వు చావు. ఇటువంటి సమయంలోనే మనుషుల అసలు రంగు బయట పడుతుంది. నువ్వు చాలా భ్రమలో ఉన్నావు. నీ మెదడు మొద్దుబారి పోయింది. నీ ఇల్లు మహమ్మదీయులు ఉండే చోటుకు దగ్గరఉంటే, నా యిల్లు హిందువులుండే చోటులో ఉందా?"

నీదేముంది నువ్వు బైరాగివి. నిన్నెవడు చంపి ఏం చేసుకుంటాడు. లతీఫ్‌ను కాంగ్రెసు ఆఫీసు నుండి పంపి వేయమని చెప్పాను. వాడు రహస్య పోలీసుల మనిషి అని. మన గురించి రిపోర్టు వ్రాస్తాడని, నేను వ్రాసిస్తాను. వాడి సంగతి

నీకూ తెలుసు, నాకూ తెలుసు. నువ్వు పాములకు పాలు పోసి పెంచుతుంటావు. మరొక వైపున ముబారక్ అలీ ముస్లింలీగ్ వారితో వ్యవహారాలు చేస్తూ ఉంటాడు. నీ దగ్గరా డబ్బులు తీసుకుంటాడు, ముస్లింలీగ్ వారి దగ్గరా డబ్బులు తీసుకుంటాడు. మీరంతా మంచి వాళ్ళే. అంతా చూస్తూనే ఏమీ చూడరు." అంటూ మెహతాజీ మండిపడ్డాడు.

"మనతో కలిసి పనిచేస్తున్నారే ఇద్దరు ముగ్గురు మహమ్మదీయులు, వారిని కూడా గెంటేద్దామా, నీబుద్ధి సరిగ్గా పనిచేయడం లేదు. లతీఫ్ ఒక్కడు చెడ్డవాడైతే అందరూ చెడ్డ వారేనా? నీతో మొట్ట మొదట కలిసి కాంగ్రెసులో పని చేసిన హకీమ్ కూడా చెడ్డవాడేనా, హబీబ్ అహమద్ కూడా చెడ్డ వాడేనా?......"

టాంగా పల్లందాటుకుని వంతెన వైపు తిరిగింది. కుడివైపు ఇస్లామియా స్కూలు మూసివేయబడింది. రోడ్డు మీద మనుషులు ఎక్కువగా తిరగడం లేదు. ఇస్లామియా స్కూలు భవనం బయట నలుగురైదుగురు మనుషులు గుంపుగా కూర్చుని ఉన్నారు. అప్పుడప్పుడూ గుర్రపు బళ్ళూ, సైకిళ్ళ మీద మాత్రం కనబడుతున్నారు. వెనక మిగిలిన నలుగురూ పల్లం వైపు దిగి వస్తున్నారు. ఎలక్ట్రిసిటీ ఆఫీసుముందు ఆ ఆఫీసులో పనిచేసే ముస్లింలీగ్ కార్యకర్త మౌలాదాద్ రోడ్డుపక్కన నిలబడి హయాత్ బక్ష్‌కు కన్పించాడు.

"ఎక్కడినుండి వస్తున్నావు? డిప్యూటీకమిషనర్‌ను కలవడానికి వెళ్ళారు కదూ!" అతను హయాత్ బక్ష్‌ను అడిగాడు.

"డిప్యూటీ కమిషనర్‌ను కలిసే వస్తున్నాము. మేము అక్కడ కూర్చుని ఉండగానే బయట కేకలు విన్పించాయి. అందరం ఏదో! గొడవ జరిగిందనుకున్నాము..... మీటింగు వాయిదా పడింది. అందరం అక్కడ నుండి బయల్దేరాం. పట్టణపు విశేషాలేమిటి?"

"ఉద్రిక్తత పెరిగి పోతున్నది. ముందు ఏదో! గొడవ జరిగిందంటున్నారు. ఇక్కడ వెనక వైపు పరిస్థితి ఏమిటి?"

"వెనక అంతా బాగానే ఉన్నది."

ఇంతలో హకీమ్, అబ్దుల్‌గని, సర్దార్ భిషన్‌సింగ్ అక్కడికి వచ్చారు. విడి విడిగా బయల్దేరిన వాళ్ళు ఇద్దరూ మొత్తానికి ఒకటయ్యారు. హకీమ్‌గారు కాంగ్రెస్ మహమ్మదీయుడైన కారణంగా బహుశా ఆయనతో కలిసి నడవడానికి భీషన్‌సింగ్‌కు అభ్యంతరం లేకపోయి ఉండవచ్చు.

"అల్లర్లు జరగకూడదు." లక్ష్మీనారాయణ అన్నాడు.

మౌలాదాద్ తీవ్రంగా లక్ష్మీనారాయణ వైపు చూస్తూ "మీ ఆటలు సాగితే అల్లర్లు జరిపించి ఉండేవారే. మేమే ఓర్పు పడుతున్నాము." అని అన్నాడు. ఇంతలో అతని దృష్టి హకీమ్ గారిపై పడింది. హకీమ్ గారిని చూడగానే మౌలాదాద్‌కు కోపంతో ఒళ్ళు తెలియలేదు. "ఈ హిందువుల కుక్క కూడా మీతో నే వచ్చిందా? వీడు ఎవరికి ప్రతినిధిగా వచ్చాడు?"

ముగ్గురూ నిశ్శబ్దంగా ఉండిపోయారు. హకీమ్‌గారు విని విననట్టు అక్కడ నుండి వంతెన వైపు వెళ్ళిపోయారు. కాని మౌలాదాద్ మాత్రం హకీమ్‌జీని వదిలి పెట్టలేదు.

"మహమ్మదీయులకు శత్రువులు కాదు. హిందువుల వెంట తోకాడించు కుంటూ తిరుగుతూ వాళ్ళ ఎంగిలి మెతుకులు తినే మహమ్మదీయులే, మహమ్మదీయులకు శత్రువులు."

హకీమ్‌జీ ఆగి శాంతంగా సమాధానం చెప్పడానికి ప్రయత్నించాడు.

"మౌలాదాద్‌గారు చూడండి! మీరు నన్ను ఇష్టం వచ్చినట్టు తిట్టవచ్చు కాని అన్నిటి కంటె ప్రధానమైన సమస్య దేశ స్వాతంత్ర్యం. ఆంగ్లేయులనుండి అధికారం ఎలా సంపాదించాలా అన్నదే ప్రస్తుత సమస్య. అంతేగాని హిందూ మహమ్మదీయులది కాదు."

"నోర్మూయిరా కుక్కా" మౌలాదాద్ ఎర్రబడ్డ కళ్ళతో అరిచాడు.

"వదిలేసేయ్, ఇది పోట్లాడుకునే సమయం కాదు"

ఆ కొంచెం సేపు లక్ష్మీనారాయణకు కాళ్ళు వణికిపోయాయి. కాని హయాత్ బక్ష్ పెద్దమనిషి కాబట్టి పరిస్థితిని చక్కబెట్టాడు- "హకీమ్‌జీ మీతు పెళ్ళింది. మీ నాయకులు మిమ్ములను వదిలి వేసి టాంగాలో వెళ్ళి పోయారు."

హకీమ్‌జీ మెల్లగా అక్కడ నుండి సాగిపోయాడు. సర్దార్‌జీ కూడా ఆయన వెంటే వెళ్ళసాగాడు. లక్ష్మీనారాయణ మాత్రం అక్కడ ఉండి పోయాడు.

"ఇంటికి వెళుతున్నారా? లీగ్ కార్యాలయానికి రారా?" మౌలాదాద్ హయాత్ బక్ష్‌ను అడిగాడు.

"నేను తర్వాత వస్తాను. నువ్వు వెళ్ళు."

హయాత్ బక్ష్, లక్ష్మీనారాయణను వెంట తీసుకు వెళుతున్నాడని మౌలాదాద్‌కు అర్థమైంది. అందుకే "లాలాజీ ధైర్యంగా ఉండండి. మేము ఉండగా మీ వంటి మీద ఈగ కూడా వాలదు" అన్నాడు.

"హయాత్ బక్ష్, లక్ష్మీనారాయణ ముందుకు సాగి పోయారు.

* * * * * * * * * *

పదకొండు గంటల సమయంలో లీజా వరండాలోని గుమ్మం వైపు వెళ్ళింది. కొద్దిగా పరదా తొలిగించి బయటకు తొంగి చూసింది. బయట ఎండ తీవ్రంగా ఉంది. ఎండ తీవ్రత చూసి ఆమె పరదా వేసేసింది.

ఇంట్లో చలికాచుకోడానికి ఉన్న పొయ్యి ప్రక్కన ఉన్న ఒక బొమ్మపై లీజా దృష్టి పడింది. పెద్ద పొట్ట, నుదుటిమీద ఎరుపు తెలుపు రేఖలు, కలిగి నవ్వుతూ కూర్చున్న ఆ బొమ్మ ఎవరో హిందూ దేవుని బొమ్మలాగా ఉంది. ఆ బొమ్మను చూసిన లీజాకు వాంతి చేసినంత పని అయ్యింది. ఈ బొమ్మను రిచర్డ్ ఎక్కడి నుండి తీసుకు వచ్చాడో!

ఆమె పెద్ద గదిలోనికి వచ్చింది. గది నిండా పెట్టి ఉన్న బొమ్మలు చూస్తుంటే ఆమెకు జడత్వ భావన కలగ సాగింది. అవి ఆమెకు మరణించిన బుద్ధుని శిరస్సుల లాగా కన్పించాయి. పుస్తకాలతో, బొమ్మలతో నిండి ఉన్న ఆ యింట్లో ఉండటం ఆమెకు భరించరాని విషయమైంది. గదిలో తిరుగుతూ ఉంటే బుద్ధుని బొమ్మలు రెప్పల చాటునుండి తొంగి చూస్తున్నట్టనిపించ సాగింది. రిచర్డ్ వెళ్ళి పోయిన తర్వాత ఆమెకు ఆ బొమ్మలన్నీ జడప్రాయంగా తోస్తాయి. రోజంతా ఒంటరిగా ఉండి పలుమార్లు చూసి ఆమెకు విసుగు కలిగి ఉండవచ్చు. ఆమె ఒక బుద్ధుని బొమ్మ ముందుకి వెళ్ళి నిలబడింది. ఏమీ తోచక స్విచ్ నొక్కింది. ఆ కాంతి ప్రసరణ కారణంగా బుద్ధుని ముఖం మీద నిజంగానే చిరునవ్వు తొంగి చూసింది. ఆమె లైటు ఆర్పి వేసింది. చిరునవ్వు మాయమైంది. ఆమె మరలా లైటు వేసింది. బొమ్మ ముఖంలో మరలా నవ్వు కన్పించింది. అయితే కనుకొలనుల నుండి ఆమెను తొంగి చూస్తున్నట్టనిపించింది.

లీజా తన గదిలోనికి వెళ్ళిపోయింది. లోపలికి వెళ్ళగానే టుం టుం అనే శబ్దం మంద్రంగా విన్పించింది. ఆమె మంచానికి వెనుక వైపున ఉన్న కిటికీకి చిన్న చిన్న కంచు గంటలు వ్రేలాడుతున్నాయి గాలి వీచినప్పుడల్లా అవి 'టుం టుం' అని శబ్దం చేస్తున్నాయి. నెమ్మదిగా ఎక్కడో దూరం నుండి విన్పిస్తున్నట్టుగా ఉండే ఆ గంటల మ్రోత చాలా మధురంగా ఉంటుంది. లీజా తిరిగి రావడానికి ముందు, రిచర్డ్సే వీటిని తెచ్చి ఆమెను సంతోష పెట్టడానికి ఆమె గదిలో కట్టాడు.

అప్పుడే ఫట్ మన్న శబ్దం విన్పించింది. లీజా ఉలిక్కి పడి ఎడం వైపుకు చూసింది. మొదట ఆమెకు ఏమీ కన్పించలేదు. ఆమె డ్రస్సింగ్ టేబుల్ వైపు చూసింది. అక్కడ ఒక బల్లి కొట్టుకుంటున్నట్టు చాలా వేగంగా కదులుతూ కన్పించింది. లీజా శరీరం వణికి పోయింది. బల్లి గోడ మీద నుండి లైటు ప్రక్కగా జారి పడింది. కొంచెం సేపట్లోనే అది కదలటం ఆగిపోయింది. లీజా, అది చచ్చిపోయింది అనుకుంది. వేడి పెరుగుతూ ఉన్నది. ప్రతిరోజూ బల్లులు చచ్చిపోతూ ఉన్నాయి. లెక్కలేనన్ని గదులున్నప్పటికీ ఈ బంగళా చాలా పాతది. ఇంగ్లీషు వాళ్ళు మొట్ట మొదట పంజాబులో అడుగు పెట్టినప్పటిది.

మీ పాపాయికి అందించండి సెరిలాక్ లాభం



తొలిసారిగా ఘన పదార్థాలను ఇస్తూ

4 నెలల నుంచీ మీ పాపాయికి, పాలతోబాటు ఘన పదార్థాలు కావాలి. సెరిలాక్ లాభాన్ని అందించండి.

పోషకాహార లాభం : సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలూ అన్నీ వున్నాయి. అన్నీ సమ పాళల్లో వున్నాయి.

రుచీ లాభం : పాపాయిలకు సెరిలాక్ రుచి ఇష్టం.

సమయం ఆదా లాభం : సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార వున్నాయి. దానిని వెచ్చటి నీటితో కలిపితే చాలు.

ఎంపిక లాభం : ఎంచుకునేందుకు మూడు రకాల సెరిలాక్ వుంది.

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకూ తయారుచేయటంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.



6 మాసాలు నించీ

4 మాసాలు నించీ

6 మాసాలు నించీ

ఉచితం
సెరిలాక్ బేబీ కేర్ బుక్
వ్రాయండి. సెరిలాక్
పోస్ట్ బాక్స్, నెం 3
న్యూ ఢిల్లీ 110008

Nestlé

సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం

రెండు సంవత్సరాల క్రితం ఇటువంటి బంగళాలోని నౌకర్ల ఇళ్ళల్లో గజంన్నర పొడవు ఉన్న పాము కనబడింది. అది అప్పుడప్పుడూ మంచాల కింద దూరుతూ గోడల వెంట ప్రాకుతూ ఉండేది. అయితే ఆ సంఘటన తర్వాత ఆమెకు ఆ బంగళాలో ఉండటం అసంభవ మన్పించింది. ఆ భయంతో చాలా రోజులు ఆమె బట్టల బీరువా తెరవ లేదు. తెరిస్తే ఏ పాముంటుందో నని ఆమె భయపడేది. అటువంటి మనఃస్థితిలో ఆమె విదేశాలకు వెళ్ళిపోయింది.

లీజా గుమ్మం దగ్గర ఉన్న కాలింగ్ బెల్ స్విచ్ నొక్కి గది బయటకు వచ్చేసింది.

లీజా భారత దేశం వచ్చే ముందు ఎన్నో ఆలోచనలతో వచ్చింది. బాగా తిరగాలని, బొమ్మలు గీయాలని, ఫోటోలు దిగాలని, సింహం వీపు పై కూర్చుని ఫోటో దిగాలని, చీర కట్టుకోవాలని, మొదలైన ఎన్నో ఆలోచనలతో వచ్చింది. కాని ఆమెకు ఇక్కడ లభించింది, చిటచిట లాడే ఎండ, పెద్ద బంగళాలో నిర్బంధం, ఎంతకీ గడవని పగళ్ళు, బుద్ధుని బొమ్మలు, బల్లులు, పాములు. బంగళా బయట జీవితం కూడా ఆమెకు రొటీన్‌గానే ఉంటుంది. క్లబ్, ఆంగ్లేయ అధికారుల భార్యలు, కమీషర్ భార్య, బ్రిగేడియర్ భార్య వాళ్ళ పెత్తనాలు అన్నీ ఆమెకు బోరు కొట్టించాయి. శనివారం రాత్రి క్లబ్‌లో డాన్సు ఉంటుంది. ప్రతిరోజూ ఏదో ఒక పార్టీ ఉంటూనే ఉంటుంది. కాని, దీర్ఘమైన దినాలు ఆమెకు గడవటం లేదు. ఏమీ తోచనప్పుడు ఆమెకు బీరు మీద మనసు పోతుంది. గదుల్లో అటు ఇటు తిరుగుతూ గ్లాసు నింపుకుంటూ బీరు త్రాగుతూ ఉంటుంది.

"నీలో నిజంగానే జర్మన్ రక్తం ఉండి ఉంటుంది. అందుకే నీకు బీరు అంటే అంత ఇష్టం" అంటూ రిచర్డ్ ఆమెను ఆట పట్టిస్తుంటాడు.

కాని ఆమెకు ఈ బీరు అలవాటు పెరుగుతూ ఉంది. రిచర్డ్ లంచ్ సమయంలో అప్పుడప్పుడు ఇంటికి వచ్చినప్పుడు లీజా బీరు మత్తులో సోఫాలో అస్తవ్యస్తంగా పడి ఉంటుంది. రిచర్డ్ ముద్దుల్లో, కౌగిట్లో ఆమెను ముంచి తేల్చు తున్నప్పుడు బీరు త్రాగనని ఒట్టు పెడుతుంది. కాని మరుసటి రోజు మళ్ళీ మామూలే.

ఈసారి ఆమె మంచి ఆరోగ్యంతో తిరిగి వచ్చింది. రిచర్డ్ అభిరుచులను పంచుకోవడమే కాక అతని అధికారిక కార్యక్రమాలలోను, సామాజిక కార్యక్రమాలలోను పాలు పంచుకోవాలను కుంటుంది.

జంతువుల రక్షణకు ఏర్పాటు చేయబడే సంస్థ ఏకార్యక్రమాలు చేపడుతుంది, తాను అందులో ఏం చెయ్యాలి అని మనసులోనే ఆలోచించసాగింది. బట్లర్ వచ్చినప్పుడు అతన్ని బీరు తెమ్మని చెప్పాలని మనసులో కోరిక ప్రబలంగా ఉంది. కాని ఈ బట్లర్ కొత్తవాడు. లీజా బలహీనత వాడికి తెలియదు. ఆమె మనసు పరి పరి విధాల ఆలోచించ సాగింది. తాను పందులూ, గొందులూ తిరిగి, గుర్రాలను, ఊర కుక్కలను చంపాలా? ఇదేం పని? లేకపోతే జిల్లా ప్రథమ మహిళగా తాను ఆ సంస్థకు గౌరవ అధ్యక్షురాలుగా ఉంటే మిగిలిన పని కింద వాళ్ళు చెప్తారా?

లీజా మనస్థితి చాలా విచిత్రంగా తయారైంది. ఒక వైపున విసుగుపుడుతుందనే భయం, రెండో వైపున ప్రథమ మహిళ, జిల్లా అధికారి భార్యగా గౌరవం, దజన్ల కొద్దీ నౌకర్లు, ఇంత పెద్ద బంగళా ఇవన్నీ ఆమెమనసును గందరగోళ పరచసాగాయి.

"మేమ్ సాబ్" ఎదురుగా బట్లర్ నిలబడి ఉన్నారు.

"మా గదిలో డ్రస్సింగ్ టేబిల్ మీద బల్లి చచ్చి పడి ఉంది. దాన్ని తీసుకు వెళ్ళి పారవేయ్". బట్లర్ 'చిత్రం' అనుకుంటూ అక్కడ నుండి వెళ్ళి పోయాడు.

లీజా నడుస్తూ మరలా వరండా కిటికీ దగ్గరకు వెళ్ళి పరదా ఎత్తి చూసింది. వరండాలో ఒక మూల రిచర్డ్ ఆఫీసు గుమస్తా ఉత్తరాలు సర్దుతూ కన్పించాడు. పల్చగా, తక్కువ వయసున్న ఆ గుమస్తా ప్రతి వాక్యానికి, రెండుసార్లు ఎస్సార్, ఎస్సార్ అంటూ తల ఊపుతూ ఉంటాడు. అతన్ని చూసి లీజా నవ్వింది. ఆగుమాస్తాకు ఇంగ్లీషు తెలుసు. అతను ఇంగ్లీషు మాట్లాడటం వింటుంటే లీజాకు చాలా సరదాగా ఉంటుంది. లీజా డైనింగ్ హాలుగుండా వరండాలోకి వచ్చింది.

ఆమెకూడా రిచర్డ్ లాగానే గుమస్తాగారూ అని పిలిచి, గుమ్మం దగ్గర ఉన్న కుర్చీలో కూర్చుంది. గుమస్తా తన ఫైల్ సర్దుకుంటూ పరుగెత్తుకుంటూ వచ్చి లీజాకు ఎదురుగా నిలబడి – ఎస్సార్! ఎస్ మేడమ్! అన్నాడు. "మవ్వు హిందువులా?"


"ఎస్ మేడమ్"

"నేను బాగానే తెలుసుకున్నాను కదూ! మవ్వు హిందువువే అని"

"ఎస్! మేడమ్".

లీజా అతని వైపే చూస్తూ ఉండిపోయింది. చూస్తూ చూస్తూ ఆమెకు ఆశ్చర్యం కల్గింది. తాను ఏ ఆధారంతో ఇతన్ని హిందువు అనుకుంది. ఆమెకు అర్థం కాలేదు. ఆమె ఆలోచనలో పడింది. వేషం చూసి తెలుసుకున్నానా అనుకుంటే ఇతను పేంటు, కోటు వేసుకొని టై కట్టాడు. హిందువులను గుర్తించడానికి ఏం గుర్తులుంటాయి. ఆమె అలవాటుగా లేచి అతని తలమీద చెయ్యి పెట్టి జుట్టులో వేళ్ళు జొనిపి వెదక సాగింది. గుమస్తా కంగారు పడిపోయాడు. ముప్పది ఒక్క సంవత్సరాల గుమస్తా గత పది సంవత్సరాలుగా ఈ ఆఫీసులో స్టెనోగా పని చేస్తున్నాడు. అయితే అతనితో మొట్ట మొదట సారిగా మాట్లాడిన డిప్యూటీ కమీషనర్ భార్య లీజాయే. మిగిలిన డిప్యూటీ కమీషనర్‌ల భార్యలు ఇతన్ని చాలా తేలికగా ఉపేక్ష భావంతో చూసేవారు.

(ఇంకా ఉంది)



నిరంతర శ్రామికుడు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి



ధర్మకార్యానికి... మతం ఎందుకూ? మంచితనానికి... కులం ఎందుకూ? ప్రజాసేవకు... జండా ఎందుకూ?

అంచరితోనూ మనం మంచిగా వుంటే మనకి శత్రువులే వుంటరు... అని నమ్మే వ్యక్తి శ్రీ రెడ్డిగారు–

ఇటు దానధర్మాలు చేస్తారు! అన్నదానాలు చేస్తారు! అటు... రుద్రాభిషేకాలు చేస్తారు! ఇటు శ్రీరామ దేవాలయాలు నిర్మిస్తారు! క్రైస్తవ మిషినరీ స్కూలు పిల్లలకు సహాయం అందిస్తారు... వివేకానంద... రామకృష్ణ మఠాలకు సహకారాన్ని యిస్తారు!

స్వామి రంగదానందతో రామకృష్ణ మఠం గురించి చర్చిస్తారు! స్వామి చిన్మయానందతో ఆధ్యాత్మిక సేవ చేస్తారు!

అందుకే ఆయన దృష్టిలో ధర్మాచరణకు మతంలేదు!...

అపర భగీరథుడు!

విశాఖపట్నంలో శ్రీ రెడ్డిని ప్రజలు "అపర భగీరథుడు" అంటారు. ఎందుకంటే... ఇటీవల ఆయన విశాఖపట్నంలో నీటి ఎద్దడితో ప్రజలు "దాహం దాహం" అంటున్నప్పుడు– పెద్ద బోరింగ్ పంపులు వేసి... వాటర్ టాంకుల ద్వారా ప్రజలకు నీళ్ళను సరఫరా చేయించారు!

నీటి సమస్య గురించి... కార్పొరేషన్ వారు పట్టించుకోడం లేదని విమర్శించడం కంటే. ఒక బోరింగ్ వేయించి... కొద్ది మందికైనా దాహం తీర్చగలిగితే మంచిపని అవుతుంది! నాలాగా... మిగతా పెద్దలు కూడా ముందుకు రావాలి... అంటూ పిలుపుని యిచ్చారు శ్రీ రెడ్డి.

కళాబంధు!

కళామతల్లికి సేవ చేస్తే... అది కూడా పుణ్యకార్యమే అవుతుంది! ఏ దేశంలో కళాకారుడు... ఆకలితో బాధపడకుండా ఆనందంగా వుంటాడో... ఆ దేశంలో ప్రజలు సిరిసంపదలతో సుఖపడతారు! ఈ వరదలకు... కరువు కాటకాలకు కారణం ఏమిటి? ఈ దేశంలో కళాకారులు బాధపడు తున్నారు! పేదరికంతో మగ్గిపోతున్నారు! కాబట్టి– కళాకారులకు మనం సహకరించాలి– అంటారు శ్రీ సుబ్బరామి రెడ్డి. సుబ్బరామి రెడ్డి కళాపీఠం ద్వారా... కొన్ని లక్షల రూపాయలను కళాసేవకు ఖర్చు చెయ్యడం జరుగుతోంది! అందుకే ఆయన్ని కళాబంధు అన్నారు.

అసాధారణ వ్యక్తి!

బయటకు సరదాగా... గ్లామర్‌గా సుఖ జీవితంలో ఓలలాడుతున్న వ్యక్తిగా కనిపించే శ్రీ సుబ్బరామిరెడ్డి నిరంతర శ్రామికుడు! రోజుకి ఇరవై గంటలు కష్టపడే వ్యక్తి అంటే చాలా మందికి ఆశ్చర్యం వేస్తుంది!

వ్యాపారపరంగా ఆయనకు... హైదరాబాద్... విశాఖపట్నం... ఒరిస్సా... మహారాష్ట్ర... బెంగాల్ మొదలైన చోట్ల... దాదాపు ఏడు ఎనిమిది బ్రాంచి ఆఫీసులు... వివిధ రకాలయిన వాణిజ్యాలూ వున్నాయి–

ఉదయం హైదరాబాద్‌లో వున్న శ్రీ రెడ్డి... మధ్యాహ్నం వైజాగ్‌లో... రాత్రి కలకత్తాలో వుండడం సర్వసాధారణం!


కొన్ని వందల మంది పనివాళ్ళతో... రకరకాల వ్యక్తులతో పనిచేస్తూ... పని చేయించుకుంటూ... ఇటు ధర్మకార్యాలు... అటు కళా సాంస్కృతిక కార్యకలాపాలకు సమయం ఎలా కేటాయిస్తారన్నది ఎవరికీ అర్థంకాని విషయం!

మన దగ్గర పనిచేసే పనివాళ్ళు... మనం వృద్ధిలోకి రావాలని కోరుకునే ఆత్మీయులు! వాళ్ళ మంచి చెడ్డలు మనం చూసుకుంటే... మన అభివృద్ధి వాళ్ళు చూసుకుంటారు– అంటారు శ్రీ రెడ్డి.

ఇది ఎంతయినా అభినందనీయ మయినది! ఇవాళ శ్రీ సుబ్బరామిరెడ్డి ఒక వ్యక్తి కాదు! ఆయన వెనుక వేలాది ప్రజలు వున్నారు! వందలాది కళాకారులు వున్నారు! యువతరం ఆయన పిలుపు కోసం ఎదురు చూస్తోంది! అందుకే–


శ్రీ టి. సుబ్బరామిరెడ్డి జన్మదినోత్సవం అందరికీ ఆనందోత్సవం.

–కృత్తిక



నా మిత్రుడు, ఆత్మీయుడు, నిర్మాత
వీటన్నిటికీ మించి సహృదయుడు
అయినటువంటి శ్రీ సుబ్బరామిరెడ్డిగారి
జన్మదినోత్సవ సందర్భంగా
నా హృదయపూర్వక శుభాకాంక్షలు

చిరంజీవి



ప్రముఖ పారిశ్రామికవేత్తలు చాలా మంది వున్నారు. లక్షలూ కోట్లూ గడిస్తున్న వారు ఎంతో మంది వున్నారు. కానీ – శ్రీ సుబ్బరామిరెడ్డి గారిలాగా... సాంస్కృతిక కార్యక్రమాలకు ... కళాభివృద్ధికి ... తన కాలాన్ని ... ధనాన్ని ఖర్చు చేస్తున్నవారు చాలా అరుదు! సుబ్బరామిరెడ్డి కళాపీఠం ... సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ద్వారా ఆయన చేస్తున్న సేవ... కృషి మరొకరికి సాధ్యం కాదు! ఆయన ఒక పార్టీకి... ఒక వర్గానికి చెందినవాడు కాదు!... అజాత శత్రువు! మంచి స్నేహితుడు! శ్రీ సుబ్బరామి రెడ్డికి ప్రతి రోజూ పుట్టిన రోజే! ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు !!

కృష్ణ



కొంతమందికి సంపాదించడం మాత్రమే తెలుసు. దానిని సద్వినియోగపరుచుకోవడం తెలియదు.

రెండూ తెలిసిన విజ్ఞుడు శ్రీ సుబ్బరామిరెడ్డి గారు ఎంతైనా అభినందనీయులు.

ప్రార్థించే చేతులు కంటే అర్థించే చేతులకు ఆర్ద్రత చూపించడం, ఉత్తమ లక్షణం! ఆ లక్షణం ఉన్న ఉత్తముడు శ్రీ సుబ్బరామిరెడ్డి గారు. నాకు మిత్రుడు.. ఆప్తుడు.. శ్రేయోభిలాషి అయిన వారిని గురించి యింతకంటే ఎక్కువ చెప్పడం ఉచితం అనిపించుకోదు.

మిత్రుడు
శోభన్‌బాబు

డబ్బువున్న వాళ్ళందరూ
సుబ్బరామిరెడ్డిలు కాలేరు!
డబ్బుతో పాటు... మంచి మనసు..
గుండె ధైర్యం వుండాలి!
మనసులో ఒకటి... బయటకు
ఒకటి మాట్లాడే వ్యక్తి కాదు ఆయన!
నాలాగా వున్నదీ వున్నట్టూ మాట్లాడే
శ్రీ రెడ్డిగారికి.... శుభాకాంక్షలు!

– రాధిక



శ్రీ సుబ్బరామిరెడ్డి చిన్న వయసులోనే ఉన్నత భావాలను, సమున్నత లక్ష్యాలను పండించుకొన్న సహృదయమౌళి. ప్రముఖ పారిశ్రామిక వేత్తగా చలనచిత్ర నిర్మాతగా నిరంతరం పురోగమిస్తూనే సాంస్కృతిక కళారంగాల్లో జరుపుతున్న కృషికి అండగా నిలిచిన కళాబంధువు అతడు. సంపాదనతో పాటు సంస్కారాన్నీ, ఖ్యాతితో పాటు నీతినీ ఎప్పటి కప్పుడే పెంపొందించుకుంటున్న ప్రగతిశీలి శ్రీ సుబ్బరామిరెడ్డి.

–సి. నారాయణరెడ్డి

వైస్ ఛాన్సలర్- ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయము



నా చిరకాల మిత్రులు
శ్రీ సుబ్బరామి రెడ్డి గారు
సామాన్య వ్యక్తి కాదు!
ఒక మహత్తర శక్తి !!
జన్మదిన శుభాకాంక్షలతో
– హేమమాలిని





నా సోదరులు
సుబ్బరామిరెడ్డి గారి
జన్మదినోత్సవం
మంచి వాళ్ళందరికీ
పండుగ రోజే!

వైజయంతిమాల

ఆత్మ బంధువు... ప్రజా బంధువు...
కళా బంధువు... అన్నింటినీ మించిన
దైవశక్తి గలవాడు...
ఈనాడు పేదలపాలిట పెన్నిధి...
రేపు.... కాబోయే ప్రజాప్రతినిధి
నా ఆత్మీయ మిత్రులు
శ్రీ టి. సుబ్బరామిరెడ్డి గారు
ఇంకా అగ్రస్థాయికి
చేరుకోవాలని
మనసార కోరుతూ–



మోహన్‌బాబు



He is a Very Nice Man
Very hospitable Man
Very Genuine Person

ఆయన అంత టాప్ పొజిషన్‌లో వున్నా కూడా అన్ని విషయాల్ని ఆయనే స్వయంగా చూసుకుంటారు. – అదే ఆయన గ్రేట్‌నెస్. అందుకే సుబ్బరామిరెడ్డి గారు అంటే నాకెంతో యిష్టం.

– శోభన

శ్రీ సుబ్బరామిరెడ్డి గారు మంచి నిర్మాత. మంచి మనిషి! ఆయన ముఖంలో ఎప్పుడూ చిరునవ్వు తాండవిస్తూ వుంటుంది! ఆయనకు దైవభక్తి ఎక్కువ! అన్నింటినీ మించి ఆయన ప్రిన్సిపుల్స్‌మాన్! అందరూ హేపీగా వుండాలని కోరుకునే మనస్తత్వంగల సుబ్బరామిరెడ్డి గారు ఇలాగే ఎన్నో ఎన్నో పుట్టినరోజు పండుగలు జరుపుకుంటూ హేపీగా వుండాలని కోరుకుంటూ ...... శుభాకాంక్షలు చెప్తున్నాను!

— శ్రీదేవి

గుప్తదానానికి మరో పేరు

సుబ్బరామిరెడ్డిగారి పుట్టినరోజు అని వినగానే నాకు చాలా ఆనందం కలిగింది. కొంత మంది మంచి మనుషుల పేర్లు వింటున్నప్పుడు... మన ఇంట్లో మనిషి అన్నంత ఆత్మీయభావం కలుగుతుంది. సుబ్బరామిరెడ్డిగారు చేస్తున్న సోషల్ వర్క్ గురించి, ఆయన చేస్తున్న మంచి కార్యాలు గురించి వింటూనేవున్నాను. సుబ్బరామిరెడ్డిగారు పెద్దా, చిన్నా అన్న భేదంలేకుండా అందర్నీ ఆప్యాయంగా పలకరించి అందరి కష్టసుఖాలను తెలుసుకుంటూ.... ఏదో విధంగా సహాయపడుతూ వుంటారు. ఆయన ఇలాంటి పంతగలెన్నో చేసుకోవాలని ఆయిన వలన ఎంతోమందికి మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. — ఊర్వశి శారద





మంచితనానికి మరో పేరు శ్రీ సుబ్బరామిరెడ్డి గారు! ఆయన వెండితెర హీరో కాకపోయినా... అంతటి గ్లామర్‌వున్న నిజమైన హీరో! శ్రీ రెడ్డిగారికి మా శుభాకాంక్షలు...

— జయప్రద

లోటు తీరుస్తున్నారు!

పూర్వకాలంలో కళలను మహారాజులు పోషించేవారు. కళాకారుల్ని గౌరవించేవారు. ఈనాడు... ఆ మహారాజులు లేని లోటును తీరుస్తున్నారు శ్రీ సుబ్బరామిరెడ్డిగారు.

— సుమలత



శ్రీ సుబ్బరామిరెడ్డిగారి పుట్టిన రోజు కళారంగానికి సంక్రాంతి! పేద ప్రజానీకానికి దీపావళి!! స్నేహప్రియులకు పండుగ రోజు! వారు ఎన్నో ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరుకుంటూ—

—భానుప్రియ





సుబ్బరామిరెడ్డిగారి గురించి అభిప్రాయం చెప్పేటంత గొప్పదాన్ని కాదు నేను! ఆయన గురించి చెప్పడం అంటే సూర్యుడి ముందు దివిటీ వెలిగించినట్టే!

—శ్రీమతి జయసుధ



సుబ్బరామిరెడ్డి గారు నిర్మిస్తున్న భారీ చిత్రంలో నేను నటిస్తున్నాను. ఆయన ఎంతో ఫ్రెండ్లీగా ఉంటారు. ఎప్పుడూ... ట్రిమ్‌గా టిప్‌టాప్‌గా.. అసలు ఆయనే ఓ హీరోలా ఉంటారు. గ్లామర్‌ని బాగా మెయిన్‌టైన్ చేస్తూ.... ఎంతో జోవియల్‌గా.. ఎంతో ఏక్టివ్‌గా... ఉండే సుబ్బరామిరెడ్డి గారు ఇలాంటి హాపీ బర్త్‌డేలు ఎన్నో జరుపుకోవాలని నా కోరిక!

రాధ



ఫూల్ జైసే ఇన్‌సాన్
కుష్‌బూ జైసే పవిత్ర్....
హమారే సుబ్బరాం రెడ్డీజీ
పున్‌కో సాల్ గిరహ్
ముబారక్‌హో!

— ఖుష్‌బూ


"అర్థం"లో మరో అర్థం ఉందని చెప్పడమే కాక చేసి చూపించే శ్రీ సుబ్బరామిరెడ్డి గారికి హార్థికాభినందనలు

అల్లు అరవింద్

బహుముఖ ప్రజ్ఞాశాలి

శ్రీ టి. సుబ్బరామిరెడ్డి గారికి-

జన్మదిన శుభాకాంక్షలతో



వ్యక్తిగతం

ఒకటిన్నర నిమిషంలో 220 లక్షల డాలర్లు!

మైక్ టైసన్ ముష్టిఘాతపు శక్తి గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. అట్లాంటిక్ సిటీలో మైకేల్ స్పింక్స్ పైన ఆయన వరుసగా ఎడాపెడా ఎనిమిది ముష్టిఘాతాలు కురిపించాడు. ఎనిమిదో దెబ్బకి స్పింక్స్ పడిపోయాడు. 91 సెకన్లలో పోటీ పూర్తయి పోయింది. ఈ మాత్రం శ్రమకు మైక్‌టైసన్‌కు అందిన ప్రతిఫలం ఎంతో తెలుసా? రెండు కోట్ల ఇరవై లక్షల డాలర్లు! అంటే దాదాపు ప్రతి సెకనుకూ ఆయనకు లక్షన్నర డాలర్లు సంపాదించాడన్న మాట! ఇప్పటి వరకూ బాక్సింగ్‌లో అత్యధిక సంపాదన పొందిన మైక్‌టైసన్ మూడు సంవత్సరాలలో కేవలం పోటీల నుంచే ఐదుకోట్ల



పదిలక్షల డాలర్లు సంపాదించాడు! ఈ డబ్బును కాజేయడానికి ఆయన భార్య, అత్త ప్రయత్నిస్తున్నారని, ఆయన భార్యకూ, ఆయన తగాదాలు రేపడానికి మేనేజర్ బిల్‌కేటన్ ప్రయత్నిస్తున్నాడని వదంతులు వస్తున్నాయి...

నిర్వాసితుడు కానున్న మాజీ ప్రధాని!



భారత మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ ఇల్లు ఖాళీ చేసి బైటికి పోవలసిందేనని దేశంలోని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. బొంబాయిలో మెరైన్ డ్రైవ్ ప్రాంతంలో ఓషియానా అపార్ట్‌మెంట్స్ భవనంలో నాలుగు పడకగదుల నివాస గృహాన్ని మొరార్జీదేశాయి ఎన్నో ఏళ్ల క్రిందట అద్దెకు తీసుకున్నారు. 1986 నుంచి ఆయనను ఖాళీ చేయించాలని ఇంటి యజమాని కుందన్‌లాల్ లక్ష్మీకాంత్‌గుప్త ప్రయత్నిస్తున్నారు. చివరికి ఈ వివాదం కోర్టుకెక్కింది. హైకోర్టులో ఓడిపోయిన మొరార్జీదేశాయి సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు 1984లోనే మొరార్జీదేశాయి ఇల్లు ఖాళీ చేయాలని ఆదేశించింది. కాని సరిగ్గా ఆ తీర్పు వెలువడిన రోజునే మొరార్జీ కోడలు, కాంతిదేశాయి భార్య ఆత్మహత్య చేసుకోవడంతో ఖాళీ చేసే గడువును నాలుగు సంవత్సరాలపాటు పొడిగించారు. ఈ గడువు 1988 డిసెంబర్‌తో అయిపోతున్నది. ఇన్నాళ్ళూ మొరార్జీదేశాయి ఆ ఇంటికి నెలకు రు. 539 మాత్రమే అద్దె చెల్లిస్తున్నారట. బొంబాయిలో అంత చౌకగా అంత పెద్ద ఇల్లు మళ్ళీ దొరికేనా?!....

బల్‌బీర్‌సింగ్ విడుదల



శ్రీమతి ఇందిరాగాంధీ హత్యకు కుట్ర చేశాడన్న ఆరోపణపై హత్య కేసులో నిందితుడుగా ఉండి, హైకోర్టులో శిక్షకు గురైన బల్‌బీర్ సింగ్‌ను సుప్రీం కోర్టు నిర్దోషిగా భావించి విడుదల చేసింది. శ్రీమతి ఇందిరాగాంధీ భద్రతా ఏర్పాట్ల విభాగంలో అప్పుడు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న బల్‌బీర్‌సింగ్‌కు హత్య కుట్రతో సంబంధం ఉన్నదని నిస్సందేహంగా చెప్పలేమని, కనుక ఆయనపై మరే కేసులూ లేకపోతే విడుదల చేయవచ్చునని న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారు. గత నాలుగు సంవత్సరాలుగా జైలులో ఉన్న బల్‌బీర్ సింగ్ తీహార్ జైలు నుంచి విడుదల కాగానే "నాకు న్యాయం జరుగుతుందని నేను అనుకోలేదు. కాని ఇప్పుడు ఇంకా ఈ దేశంలో న్యాయం జరిగే అవకాశం ఉన్నదని నమ్ముతున్నాను" అని ఆయన అన్నారు.......



జియా ఉల్ హక్ దుర్మరణం!

పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియా ఉల్ హక్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. పదకొండు సంవత్సరాల పాటు తిరుగులేని నియంతగా అధికారం నెరపిన సైనిక పాలకుడు జియా చివరికి మృత్యువు చేతిలో ఓడిపోయారు. 1924లో జలంధర్‌లో జన్మించిన జియా ఢిల్లీ, డెహ్రాడూన్‌లలో విద్యాభ్యాసం చేశారు. ఆయన 1945లో సైన్యంలో చేరి రెండో ప్రపంచ యుద్ధంలో బర్మా, మలయా, ఇండోనేషియాలలో యుద్ధంలో పాల్గొన్నారు. దేశ విభజన తర్వాత పాకిస్తాన్ సైన్యంలో అనేక బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించిన జియాను 1976లో జనరల్ టిక్కాఖాన్ మరణం తర్వాత ప్రధాని భుట్టో సర్వ సైన్యాధ్యక్షుడిగా నియమించారు. పది మంది సీనియర్లను కాదని జియాను ఈ పదవిలో నియమించిన భుట్టో ఒక సంవత్సరంలోనే జియా చేతిలో పదవీచ్యుతి పొందారు. సైనిక కుట్ర ద్వారా దేశాధికారం సంపాదించిన జియా తర్వాత తన పదవిని పటిష్టం చేసుకునేందుకు అనేక చర్యలు చేపట్టారు. పదకొండు సంవత్సరాల పదవీ కాలంలో తనను కూలదోయడానికి జరిగిన అనేక ప్రయత్నాలను ఆయన విజయవంతంగా తిప్పికొట్టారు. తన పాలన సైనిక పాలన కాదని, పౌర పాలనేనని చెప్పుకునేందుకు ఆయన రాజ్యాంగాన్ని మార్చి తనకు అధ్యక్ష పదవిని కట్టబెట్టుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.....

తొలి మహిళా పైలట్ హర్‌ప్రీత్

భారత దేశం కూడా ఇన్ని దశాబ్దాల విమానయాన చరిత్ర తర్వాత మహిళా పైలట్ల సంప్రదాయాన్ని ప్రారంభించబోతోంది. జాతీయ స్థాయి ప్రయాణీకుల విమానాల చోదకులుగా ఇంత వరకు మహిళలను నియమించడం జరగలేదు. ఆ స్థానాన్ని పొందిన తొలి వనిత ఇరవై సంవత్సరాల హర్‌ప్రీత్ అహ్లూవాలియా. హైదరాబాద్ నిజాం కాలేజిలో కామర్స్ డిగ్రీ పూర్తి చేసిన హర్‌ప్రీత్ రాయ్‌బరేలీలోని ఇందిరాగాంధీ ఉరన్ అకాడమీలో కమర్షియల్ పైలట్ కోర్సును పూర్తి చేసింది. ఈ అకాడెమీలో శిక్షణ పొందిన రెండో జట్టు 20 మందిలో ఈమె ఒకరు. ఈ జట్టు శిక్షణ మొన్న జూలై 7న



పూర్తయింది. "గాలిలో పైకి ఎగరడం పూర్తిగా భిన్నమైన పనిని చేయడంలో ఉండే ఉద్వేగ్నతే నన్నీ రంగానికి ఆకర్షించింది" అంటున్నది హర్‌ప్రీత్ అహ్లూవాలియా... □

చేదు మిఠాయి

– కొంపెల్ల విశ్వం

"వెంటనే బైల్దేరిరా– మురళి"

ఇంతే వుందా టెలిగ్రాంలో. వెంటనే బైల్దేరాడు తపస్వి. కానీ ఎంత ఆలోచించినా కారణం ఏమయి వుంటుందో అతనికి అర్థం కాలేదు. అర్థంకాని దాని గురించి వదలి పెట్టకుండా ఆలోచించడం అతని వృత్తి ధర్మం. వృత్తిపరంగానే కాదు, వ్యక్తిగా కూడా ఆలోచిస్తున్నాడు తపస్వి. ఎంత ఆలోచించినా ప్రయోజనం కనిపించడంలేదు. సిడ్నీషెల్డన్ కొత్త నవల చేతిలోకి తీసుకుని బెర్త్ మీద వాలి, ఆ పేజీల్లో మనసు పరిగెత్తించడానికి ప్రయత్నిస్తున్నాడు.

* * * *

స్టేషన్‌లో ట్రెయినాగింది. తపస్వి దిగాడు.

"నమస్తే సార్" శ్రీరామమూర్తి, మురళి పి. ఏ ఎదురొచ్చి చేతిలోని హేండ్ బ్యాగ్ తీసుకున్నాడు.

"ఎందుకు, అర్జెంటుగా రమ్మని టెలిగ్రాం యిచ్చారు? మురళీ ఎక్కడ?"

"పదండి, చెబుతాను"– అన్నాడే కానీ ఏమీ చెప్పలేదు శ్రీరామమూర్తి. స్టేషన్‌లోనూ, కార్లోనూ కూడా. తపస్వి తన ఆలోచన్లలో తనున్నాడు. బిజినెస్ మేగ్నెట్‌గా ఎంత బిజీగా వున్నా తన కోసం స్టేషన్‌కు రాకుండా ఎప్పుడూ లేడు మురళి. పైగా ఎప్పుడూ వసపోసినట్టు వాగే శ్రీరామమూర్తి మాటలు రాని వాడిలా మౌనవ్రతం పాటిస్తున్నాడు. ఆలోచనల్లో కారు ఆగడం గమనించనే లేదు తపస్వి.

"దిగండి సార్"

దిగాడు. దిగిం తర్వాత కానీ గమనించలేదు, ఎక్కడ దిగిందీ.

'ఇదేమిటీ, యింటికి తీసుకెళ్ళకుండా హోటల్‌కి తీసుకొచ్చావ్'– యిది తపస్వి అడుగుదామనుకుని, అడగని ప్రశ్న.

లిఫ్ట్‌లో పైకెళ్ళారు. 333 గది వద్ద నిలబడి బజర్ నొక్కాడు శ్రీరామమూర్తి. 'కమిన్' అనే పిలుపు కోసం చూడకుండా లోపలికి నడిచాడు. అనుసరించాడు తపస్వి. వెంటనే బైటకు వెళ్ళిపోయాడు శ్రీరామమూర్తి. మురళీ మొహంకేసి చూసాడు తపస్వి, చాలా దయనీయంగా, ఆందోళనగా, నిస్తేజంగా వుంది.

"ఏమిటి, ఏం జరిగింది, అసలెందుకిలా వున్నావ్?" ప్రశ్న మీద ప్రశ్న కురిపించాడు తపస్వి. అంతే! చిన్న పిల్లాడి కన్నా హీనంగా ఏడుస్తూ తపస్విని పెనవేసుకున్నాడు మురళి. ఆశ్చర్యపోయాడు తపస్వి– ఫేక్టరీలో ఎన్నో వేల వర్కర్లను తన కనుసంజ్ఞలతో నడిపే మురళి కన్నులలో నీళ్ళా!?. అలా ఏడుస్తూనే దిండు కింద నించి ఓ కాగితం తీసి తపస్వికిచ్చాడు. చూసి ఆశ్చర్యపోయాడు– మురళి భార్య వసుంధర విడాకుల కోసం పంపిన లీగల్ నోటీసు అది.

"ఏమిట్రా యిది!?" ఎలాగో అడిగాడు తపస్వి.

"ఏమిటో చెబుతావనేరా నిన్ను రమ్మన్నది"

"అదికాదు– వసు, నువ్వు చాలా అన్యోన్యంగా....."

"అవును.... అందుకే ఈ అన్యాయాన్ని భరించలేక పోతున్నాను. ప్లీజ్. ట్రై టు హెల్ప్‌మి"

"అలా డిజక్టెడ్‌గా ఫీలయితే ఎలారా? ముందు నిన్ను నువ్వు కంట్రోల్ చేసుకో"

"భార్యను కంట్రోల్ చేయలేని వాడ్ని.... నన్ను నేను ఏం కంట్రోల్ చేసుకోగలనురా?" ఏడుస్తూనే మాట్లాడుతున్నాడు మురళి. అతన్ని అనునయించి రాబట్టిన విషయం అసలు నమ్మశక్యం కాకుండా వుంది–

"ఇంపాసిబుల్. ఫేక్టరీ ఓనరివి, లక్షాధికారివి. నిన్ను వొదిలిపెట్టి అఫ్టరాల్ ఓ టేక్సీ డ్రైవర్ని పెళ్ళిచేసుకోబోతోందా వసుంధర? అసలు నువ్వు వొంటి మీద స్పృహ వుండే మాట్లాడుతున్నావా?"

"నాకు లేదు. నీకుందిగా. ఆవిడగారు నీకూ క్లోజేగా, యింటికెళ్ళి ఆవిడ్నే అడుగు" అన్నాడు మురళి గ్లాసులో విస్కీ వొంపుకుంటూ.

లిఫ్ట్‌లో కిందకెళ్ళాడు తపస్వి. శ్రీరామమూర్తి, డ్రైవరు సిద్ధంగా ఉన్నారు. 'ఓసారి యింటికెళదాం' అన్నాడు తపస్వి.

'తెలుసు' అన్నట్టు చూశారు శ్రీరామమూర్తి, డ్రైవరు.

ఎప్పుడూ కోలాహలంగా ఉండే ఆ ఇల్లు ప్రాణం లేని అందమైన మనిషిలా వుంది. మురళి తల్లి ఓసారి తపస్వి కేసి చూసి తలదించుకుంది. మురళి చెల్లెలు పుస్తకం చదువుతూ అసలు అతని రాకనే గమనించనట్టు వూరుకుంది. అదేమీ పట్టించుకోకుండా మేడ మెట్లెక్కి మురళి గదిలోకి వెళ్ళాడు తపస్వి. అద్దం ముందు కూర్చుని అందాన్ని సరిదిద్దుకుంటోంది వసుంధర. తన రాకను తెలియజేస్తూ చిన్నగా దగ్గాడు తపస్వి.

"దగ్గడమెందుకు, లోపలకు రా" అంది వసుంధర అతి మామూలుగా.

"నేను విన్నది నిజమేనా!?" లోపలికి వస్తూ అడిగాడు తపస్వి.

"నువ్విప్పుడు వచ్చింది ఆయన తరఫున కోర్టులో వాదించడానికి కాదా!?"

"అసలేమయింది నీకు?"

"ఆయన చెప్పలేదా!?"

"వసూ నువ్వేనా యిలా ప్రవర్తిస్తున్నది?"

"కొత్తగా ప్రేమ పిచ్చిలో పడిందాన్ని. ఇంకెలా ప్రవర్తిస్తాను చెప్పు" అంటూ తపస్వి బుగ్గ మీద చిన్నగా కొట్టి, "అర్జెంటు పని మీద నేను బైటకెళ్ళాలి. కోర్టులో కలుసుకుందాం. ఓకే" అంటూ తన సమాధానం కోసం కూడా చూడకుండా వెళ్ళిపోయింది వసుంధర.

* * * *

రుక్మిణి శ్రీకృష్ణుడ్ని కాకుండా ఇంకొకరి మీద మనసు పడినట్టు, సీత రాముణ్ని కాకుండా మరో మగవాడ్ని చూసి మోజుపడిందంటే నమ్మడం ఎంత కష్టమో వసుంధర మురళిని వదిలి వెళ్ళిపోతుందంటే నమ్మడం అంతన్నా రెట్టింపు కష్టం. వసుంధర మురళికి మాత్రమే కాదు, మురళి తల్లికి, చెల్లికి కూడా ఆరాధ్య దైవం. అలాంటి వసుంధర మరో మగాడి మీద మోజుపడి..... బుర్ర తిరిగిపోతోంది తపస్వికి. హోటల్ రూముకొచ్చి దిగి, కారును, శ్రీరామమూర్తిని పంపేసి మురళి గదికెళ్ళాడు తపస్వి. మురళి స్పృహపోయేంత వరకు తప్ప తాగి, పడివున్నాడు గదిలో. ఏం చేయాల్తో తోచలేదు. కాగితం, పెన్ను తీసుకుని నాలుగు లైన్లు బరికి, బ్యాగ్ తీసుకుని కిందకొచ్చి, టాక్సీ పిలిచి, స్టేషన్‌కు పోనిమ్మని కూర్చున్నాడు.

* * * *

ఉన్నవాడు వున్నట్టు వూరుకోకుండా టేక్సీ డ్రైవరు ఏదేదో వాగుతున్నాడు. పెద్దగా పట్టించుకోకుండా ఆఁ ఊఁ లతోనే సరిపెడుతున్నాడు తపస్వి. సడన్‌గా టేక్సీ రోడ్డు వార ఆపేసి "సార్, సార్, సార్" అంటూ స్టీరింగ్ మీద తలపెట్టి లుంగచుట్టుకు పోతున్నాడు డ్రైవరు.

"అరే, ఏమయింది" అంటూ టేక్సీ దిగి, అతన్ని సమీపించాడు తపస్వి కంగారుపడుతూ.

"సార్.... ఈ కుడి వైపు సందులో దేవకీ నర్సింగ్‌హోమ్ వుంది.... నన్ను అక్కడకు తీసుకెళ్ళండి" అతి కష్టం మీద చెప్పాడు డ్రైవరు. అతన్ని పక్కకు జరిపి, అతను చెప్పినట్టే చేసాడు తపస్వి. అతనికి గుండె జబ్బు వుందని, ఆల్రెడీ రెండుసార్లు వచ్చి తగ్గిందనీ తెలిసింది తపస్వికి.

అతనికి కాస్త స్పృహ వచ్చేవరకు అక్కడే వున్నాడు తపస్వి.

"సారీ!" అన్నాడు కళ్ళు తెరిచి. అతని పేరు రాజారామ్.

"పరవాలేదు.... తగ్గి"–

"పోతానన్నారు కదూ! మూడో సారి బాబూ, ఈ గుండె పోటు రావడం. బాబూ! మీరెవరో నాకు తెలీదు. కానీ మనసున్న మారాజని తెలుసు. లేకపోతే టాక్సీ డ్రైవరు కోసం ఇట్లా సాయపడతారా?"

"అది కాదు"–

"నన్ను చెప్పనివ్వండి. నా తాగుడుకు విసిగిపోయి నా భార్య నన్నొదిలి వెళ్ళిపోయింది. తాగుడు మానేశాను. కానీ ఆమె రాలేదు! ఆమె వొదిలిళ్ళిన..... కాదు, ఆమె తీసుకెళదామనే అనుకుంది– తాగిన మైకంలో నేనే ఇవ్వనన్నానంట. ఇప్పుడు అయిదేళ్ళ కొడుకు నాతోనే వున్నాడు. అడికి లోకం తెలీదు. అన్నీ మీరే దయ చూడాలి......

మరో సంగతి బాబూ, వసుంధరా ఫేక్టరీ ప్రొప్రయిటరుగారి భార్య వసుంధర....." గుండెల్లో నొప్పి వచ్చి ఆగాడు రాజారామ్.

"ఊఁ... వసుంధర" ఆత్రంగా అడిగాడు తపస్వి.


"చెబుతా.... ఆయమ్మ చాలా మంచిది బాబూ! నా బిడ్డ కోసమని పాతికవేలు ఆంధ్రా బ్యాంకులో డిపాజిట్ చేసింది".

"ఎందుకు!?"

"చెప్తా బాబూ! ఆయమ్మకు పిల్లలు లేరు. పుట్టరు కూడా. పాపం.... ఆయమ్మ కూడా ఎంతో కాలం బ్రతకదంట. బ్లడ్ కేన్సరు.... వాళ్ళ ఆయనకు, అత్తగారికి ఆమంటే ప్రేణం...... వాళ్ళ మనసు విరిచేయాలని నాతో సంబంధమున్నట్టు....." చెప్పలేక, చివరకు సరిగా చెప్పకుండానే ప్రాణం విడుస్తూ తన బిడ్డ జాగ్రత్త మాత్రం చెప్పి చనిపోయాడు రాజారామ్. అతని మరణం దుఃఖకారణమే అయినా ఓ చిక్కుముడి విడినందుకు కొంచెం సంతోషించాడు తపస్వి. కానీ అది కొంచెం సేపే. వసుంధరకి బ్లడ్ కేన్సర్. అది తెలీకుండా ఉండాలనే ద్వేషం పుట్టించుకుంది తన మీద. ఈ సంగతి మురళికి ఎలా చెప్పాలి?

ఈ సంగతులన్నిటి కన్నా ముందు రాజారామ్ కొడుకు సంగతే చూడాలనే కర్తవ్యం తపస్విని తొందరపెట్టింది. ఫార్మాలిటీస్ పూర్తి చేసి రాజారామ్ ఇంటి అడ్రసు పట్టుకుని వెళ్ళాడు తపస్వి. అయిదేళ్ళ కిరణ్ తండ్రి కోసం ఎదురు చూస్తున్నాడు. చుట్టుప్రక్కల వాళ్ళను కలిసి రాజారామ్ మరణం గురించి చెప్పి కుర్రాడ్ని తాను తీసుకెళ్ళబోతున్నానని చెప్పగానే వాళ్ళు సంతోషించారు. ఆ కుర్రాడి బాధ్యత వాళ్ళ మీద పడనందుకు. కుర్రాడ్ని దగ్గరకు తీసుకుని పెట్టె, బట్టలు సర్దుతున్న తపస్వి ఒక్కసారిగా వెయ్యి మెగావాట్ల షాక్ కొట్టినట్టయి అవాక్కయిపోయాడు. ఆ సర్దడంలో అతనొక ఫోటో చూసాడు. ఆ ఫోటోలో రాజారామ్ పక్కన వున్నది ఎవరో కాదు– తపస్వి భార్య రూప. పైగా అది రాజారామ్, రూపల పెళ్ళి ఫోటో. రెండు మూడుసార్లు తన గతం రూప చెప్పబోతే తానే వద్దనడం గుర్తొచ్చిందతనికి. కానీ.... కానీ.... ఇప్పుడిలా.... ఈ కుర్రవాణ్ణి తీసుకెళ్ళాలా వద్దా? బాగా ఆలోచించిన మీదట కిరణ్‌ను రూపతో కలపడమే న్యాయమనిపించింది తపస్వికి. ఇక తన జీవితం? మింగుడు పడని చేదు మిఠాయి. □





సీరియల్

హరికిషన్

(గత సంచిక తరువాయి)

సామూహిక వివాహాలు:–

ఆ రోజున పర్ణశాల ఆవరణ అంతా షామియానాలు వేసి అలంకరించారు. రంగు రంగుల కాగితాల తోరణాలతో, మామిడి తోరణాలతో చక్కగా అలంకరించారు.బల్లలతో చక్కని వేదికను కట్టి పూలతో, తోరణాలతో కల్యాణ వేదికను అలంకరించారు. జగదీష్, శార్వాణీ అహ్వానితుల్ని అందర్నీ సాదరంగా అహ్వానిస్తున్నారు. వర్మ, శాండిల్య, రంజిత్, అవినాష్ ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉదయం పది గంటలయింది. వేదిక మీద ఒకపక్కగా తనకు ఆనాడు కలలో కనిపించిన స్వామి ఊహా చిత్రాన్ని వేయించిన తైలవర్ణపు పటాన్ని పుష్పాలతో అలంకరించి ఉంచి దీపారాధన చేసేడు జగదీష్. శార్వాణి ఆనాటి వివాహాలకు కావలసిన సామాగ్రిని, తలంబ్రాల బియ్యాన్ని, పూల దండలనూ, భాషికాలనూ, మట్టెలనూ, మంగళసూత్రాలనూ సిద్ధం చేసింది. కిందపరజాల మీద అందరూ ఆశీనులైనారు. కల్యాణ వేదిక మీద పన్నెండు జంటలు నూతన వధూవరులు నూతన వస్త్రాలు ధరించి కూర్చున్నారు.

జగదీష్ లేచి స్వామిని మనస్సులో తల్చుకుని నమస్కరించి వేదిక ముందు ఉంచిన మైక్ ముందు నిల్చున్నాడు.

"సోదర సోదరీమణులైన అహ్వానితులందరికీ మా హృదయపూర్వక నమస్సుమాంజలులు. నూతన దంపతులుగా జీవితయాత్రలో పాల్గొనబోతున్న ఈ నూతన వధూవరులకు నా మనఃపూర్వక ఆశీర్వచనములు. సాధన ద్వారా వ్యక్తి నిర్మాణం, సేవ ద్వారా సమాజ నిర్మాణం జరుగుతుంది.

సాధన అంటే ఆశించిన వస్తువును అందుకునే నిమిత్తం పదేపదే ఆచరించే కర్మలు. ఆత్మను సన్నిహితం కావించుకొనేదే నిజమైన సాధన. సత్యకర్మలు లేని సాధనకూడా నిరర్థకమైనది. అదే విధంగా క్రమబద్ధమైన, పవిత్రమైన నడత యొక్క గమ్యం నీతి. నడత పరిపూర్ణతయే నీతి, నీతి మానవుని ఉన్నత స్థాయికి కొనిపోయే రాజమార్గమే. మానవుని పవిత్ర నడతలతో కూడిన దివ్యమైన మాధుర్య సారమే నీతి. స్త్రీ పురుషులలో ఇట్టి నీతి కలిగిన వారియందే వ్యక్తిత్వం వికసిస్తుంది. వయసొచ్చిన యువతీ యువకులో, ఇట్టి వ్యక్తిత్వం ఆవిర్భవించి, వికసించాలంటే వివాహం అత్యవసరం. వివాహాన్ని ఒక అవసరమైన క్రతువుగా భావించి, ఆ క్రతువులో దైవదత్తమైన ప్రేమానురాగాల్ని అనుభవించి గౌరవించక పోతే, నిజంగానే అదిఒక క్రతువుగానే మిగిలిపోతుందిగాని దాంపత్య జీవితపు శోభను సంతరించుకోదు.

కాని రానురాను మారుతున్న ఈ సాంఘిక వ్యవస్థలో, అవసరాలకు మించిన ఆడంబరాలు చూపిస్తున్న మన సమాజంలో వివాహం అనేది ఓ పెద్ద అర్భాట అట్టహాసాలతో కూడిన క్రతువే అయిపోయింది. పెళ్ళి నూరేళ్ళ పంటకాదు ఒక రోజు పంటగా మారింది. వరకట్న సమస్యను గురించి గొంతులు చించుకుని ఉపన్యాసాలు ఇచ్చినా, బిల్లులు పాస్ చేసినా, వ్యాసాలూ, సంపాదకీయాలూ

జరిగిన కథ–21 : హేమలత బంధువు ఆదిత్య సహాయంతో తన చెల్లి సమస్య తీరుతుందా అని శ్రీవిద్య ఆలోచిస్తుంది. సత్యభామ పెళ్ళికి సుముఖంగా లేక పోవడం మానసిక లోపమేమో అని గోపాలరావు గారు సైకియాట్రిస్టు దగ్గరికి తీసుకు వెళతారు. సైకియాట్రిస్టు సత్యభామను అభినందిస్తుంది. శ్రీవిద్య తన సమస్యనంతా ఆదిత్యకు వివరిస్తుంది. ఆదిత్య ఆమెను ముద్దులు పెట్టుకుని చెంపదెబ్బ తింటాడు. విమల తన మానసిక, శారీరక ఆరోగ్యం కోసం అపరిచితుడితో సంబంధం పెట్టుకున్నానని శ్రీవిద్యకు చెపుతుంది.

పద్నాలుగు భాషల్లో రాసినప్పటికి ఏ చర్యకూ లొంగని, ఏ దెబ్బకూ చావని, ఏ మంత్రానికీ తలవంచని ఆ రెండు తలల మొండి సర్పం తలఘెత్తి కాటువేస్తూనే ఉంటుంది. ఇది శాపమూ, పాపమూ, కర్మకాదు. ఒక రకమైన అహంకారం. నేరమూ, శిక్ష, చట్టమూ ఇవన్నీ న్యాయస్థానపు పరిధిలోకి వెళ్ళినప్పుడు సహాయపడుతుందనుకున్న ఆఖరి అస్త్రమేగాని, సామాజిక సహాయంకాదు. కోర్టుచుట్టూ, ప్లీడర్ల చుట్టూ ఎంత మంది తిరగ్గలరు? తిరిగినా న్యాయం అనేది ఏ రూపంలో జరుగుతుంది? భర్తనూ, అత్తమామల్నీ జైల్లో పెట్టినంత మాత్రంచేత అమ్మాయి కాపరం బాగుపడుతుందా? ఆ ధాంపత్య జీవితంలో తీపిగుర్తులూ, వెన్నెల రాత్రులూ ఉంటయ్యా? ఒక ఇల్లు అంటుకుంటే గాలి పాటంతో మరో వంద ఇళ్ళు కాలినట్లు, పదిమంది ధనవంతులు కట్నం ఇస్తే ఆ జాడ్యమే మిగతా అందరి ఇళ్ళల్లో ప్రవేసిస్తుంది. అంటే వ్యక్తి తనకున్న డబ్బు అహంకారంతో సమాజాన్ని కలుషితం చేస్తున్నాడు. ఈనాటి సాంఘిక వ్యవస్థలో అతి ముఖ్యమైన ఈ వివాహ క్రతువులో ఉన్నవాడి డబ్బు అహంకారం లేనివాడి వ్యక్తిత్వం మీద దెబ్బతియ్యటంతో, కన్య తండ్రికి, మిగిలేది పదిమందిలో మాటపడే మానసిక ఆవేదన, ఆ పిల్ల అనుభవించేది కట్నం డబ్బు పూర్తిగా తీసుకురాలేదనే సూటీ పోటీ మాటలు, ఇంకా ఆ అత్తవారు పరకట్నదాహంకల





రచయిత జవాబులు

పి వి. లక్ష్మి, మట్లపాలెం

ప్ర: ఈ నాటి యువతరంపై మీ అభిప్రాయం ఏమిటి? ఆడవాళ్ళు అబలలు కాదు సబలలు అనే రోజు ఎప్పుడు వస్తుంది వరకట్న పిశాచికి బలి అవుతున్న అక్కలకు మీరిచ్చే సందేశం?

జ బాధ్యతను విస్మరించి కొన్ని విషయాలపై మక్కువను అభిమానపు దురభిమానాన్నీ పెంచుకొంటున్నారు ఆడవాళ్ళు ఎప్పుడూ అబలా సబలలు. వరకట్నాన్ని గురించి లోగత సమాధానాలు ఇచ్చాను చదవండి

అలివేలు మంగమ్మ, ఏలూరు

ప్ర ఏ రంగంలో చూసినా పాలిటిక్స్ పాతుకుపోయి ఉంటున్నాయి పాలిటిక్స్‌ని పారదోలే అవకాశం లేదంటారా ఏ కొందరి స్వార్థానికో అంకితం అవుతూనే ఉండా లంటారా?

జ రాజకీయాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నవే పాలిటిక్స్ మంచివే స్వార్థం పాలిటిక్స్ చేయకుండా చూడవలసిన బాధ్యత ఓటర్లదే ఒక ఇంట్లోనే మూడు పార్టీలున్న ఈ రోజుల్లో...

దున్న కోదండరావు, పల్లి సారధి

ప్ర: స్త్రీని మాతృమూర్తిగా చూస్తాం మనం భార్యని బానిసగా చూసే నరరూప రాక్షసుల్ని శిక్షించేది ఎవరు? ఎప్పుడు? ఎక్కడ?

జ: శిక్షించే స్థాయికి భార్య చేరుకున్నప్పుడు ఆ భార్యే శిక్షిస్తుంది

కొత్తపల్లి వెంకట రమణ, సంధిపూడి

ప్ర: కాలాన్ని బట్టి మనిషి మారా లంటారా మనిషిని బట్టి కాలం మారా లంటారా?

జ: కాలం మారదు. మనిషే మారాలి

రాకెళ్ళ శ్రీనివాసరావు, బలిజేపల్లి

ప్ర: (1) తరిగిపోతున్న మానవత్వపు విలువల్ని పెంచాలంటే ఏం చెయ్యాలో రచయితగా మీరు చెప్పండి?

(2) ఈ మధ్య వస్తున్న నవలలన్నీ ఒకే మూసలో పోసినట్లు ఉంటున్నాయి. ఆడపిల్లలు-అనుభవాలు లాంటి సమాజానికి (వాస్తవానికి) దగ్గరగా ఉన్న నవలలు రావటంలేదు కారణం?

జ: (1) జనాభా పెరుగుదల, అవసరాలకన్నా ఆడంబరాలు ఎక్కువ కావటం, ఆర్థికంగా ఉన్నతస్థాయికి వెళ్ళాలనే తాపత్రయం, కలుషిత

ఆడపిల్లలు – అనుభవాలు

వారయితే ఆ పిల్లను అతిదారుణంగా హత్య చెయ్యటం ఈ సమాజంలో, వివాహ వ్యవస్థలో ఇదొక నడుస్తున్న చరిత్ర

వివాహాల్లో మరో పెద్ద జాఢ్యం కట్నం సమస్యను మించిన ఆడంబరత్వం. ఉదాహరణకి కన్యాదాత కుమార్తె పెళ్ళికి ఆరువందల శుభలేఖలు వేయిస్తాడు. అసలు కావాల్సింది మూడొందలు మాత్రం శుభలేఖల పంపిణీ ఈ రీతిగా సాగిపోతుంది.

ఎ బంధుమిత్రులకు 300

బి మా సిస్టర్ మ్యారేజ్ అని పెద్ద కొడుకు తన స్నేహితులికి ఇచ్చేవి 50

సి. అట్లాగే చిన్న కొడుకు పంచేవి– 50

డి పెళ్ళి కూతురు తన ఫ్రెండ్స్‌కి పంచేవి– 100

ఇ మా అక్కయ్య పెళ్ళని రెండో పిల్ల పంచేవి– 50

ఎఫ్. పెళ్ళి కూతురుతల్లి తనకు తెలిసిన ఆ పేటలో వాళ్ళకు పంచేవి– 50

ఇక పెళ్ళి కొడుకు తండ్రి, పెళ్ళికొడుకూ కలిసి దాదాపు వెయ్యి శుభలేఖలు వేయించి అదే రీతిలో వాళ్ళూ పంచేస్తారు తాంబూలాలు పుచ్చుకొనేటప్పుడే వరకట్నాన్ని చాటుగా ముందే పుచ్చుకుంటున్న సందర్భంలోనూ, పిల్ల తండ్రి కాబోయే వియ్యంకుడిని అడుగుతాడు 'బావగారూ, మీరంతా సుమారుగా ఎంతమంది వస్తారని' ఆయన స్టాటిస్టికల్‌గా ఆలోచించి "మేం పెళ్ళివారం రెండొందల మందీ, మాఅబ్బాయి స్నేహితులూ, ఆఫీసులో వాళ్ళూ ఓ యాభైమంది" అంటాడా కాబోయే వియ్యంకుడు. ఇక పిల్ల తండ్రి తేరిజువేసి ఆరేడు వందల మందికి వంట ప్రయత్నాలు చేయిస్తాడు ఆయన అంచనా తన ఆరొందల శుభలేఖలకి నాలుగొందల మందీ పెళ్ళి కొడుకువారి తరఫున రెండు వందల యాభైమంది ఇక వంటవాళ్ళు చెప్పేది ఆరొందల యాభై మందికి వంటచేస్తే ఏడొందలమందికి సరిపోతుంది, అంటారు

ఇంట్లో పెళ్ళి చెయ్యటానికి ఇల్లు ఎట్లాగూ చాలదు కాబట్టి కల్యాణమంటపం, ఎంత లేదన్నా ఎనిమిది వందల నుంచీ పన్నెండొందల వరకూ ఒక్కరోజు కల్యాణ మంటపం అద్దె షామియానాలూ, డైనింగ్ టేబుల్స్, కుర్చీలూ, వంట సామాన్లు, డెకరేషన్, కరెంటు ఖర్చులూ వగైరా మరో రెండు వేలు

ఇక ముహూర్తం జరుగుతూ ఉంటుంది అక్కడ సుమారుగా మూడొందల మందికి మించి ఉండరు. ఇక డైనింగ్ హాల్లో భోజనం చెయ్యటానికి కొత్త సినిమా రిలీజు మొదటి రోజున సినిమా హాలు దగ్గర ప్రేక్షకులు నెట్టుకుంటూ వెళ్ళినట్లు, ఈ ఆహ్వానితులు నెట్టుకుంటూ వెళ్ళికూర్చుంటారు ఆడపెళ్ళి వారికి సంబంధించిన వారో, మగపెళ్ళి వారికి సంబంధించిన వారో ఎవరూ ఎవరికీ తెలీదు చాలా కొద్దిమంది మినహా వాళ్ళ తరఫువాళ్ళని వీళ్ళూ, వీళ్ళ తరఫువాళ్ళని వాళ్ళూ అనుకుంటారు. వడ్డించేది కిరాయి సర్వర్స్ కాబట్టి, వాళ్ళకు ఎవరూ తెలీదు నాలుగు బ్యాచీలు భోజనాలుచేసి, కిళ్ళీలు చక్కగా వేసుకుని వెళ్ళిపోతారు మిగిలిన పదార్థాలు మరో వంద మందికి మాత్రమే సరిపోతయ్యి ఇక మిగిలిపోయిన వాళ్ళు.

ఎ మగపెళ్ళివారి బంధువులు 200

బి మగపెళ్ళివారి స్నేహితులు 200.

సి పెళ్ళికొడుకు ఆఫీసులో వాళ్ళు 50

రాజకీయ వాతావరణం.

(2) వాస్తవాన్ని వదిలిపెట్టి, దూరంగా ఉన్న అవాస్తవ, వాస్తవ సంఘటనల్ని దగ్గరకు తీయాలనే సాహితీ మనస్తత్వం-

గురురాజ్ షాబాద్, అయిజ

ప్ర: (1) జీవితంలో ఎన్ని ఎదురు దెబ్బలు తింటే ఆ జీవితం గురించి అంత బాగా తెలుస్తుంది కదండీ?

(2) ఆడది ఆదిశక్తి, ఒక మగవాడు దిగజారి పోవటానికీ, పైకి రావటానికీ ఆడది కారణం అవుతుంది. ఈ అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా?

జ: (1) మరీ ఎదురు దెబ్బలు తింటే మనస్సు మొద్దబారి పోతుంది. రెండు, మూడు ఎదురు దెబ్బలకు మనస్సు పరిపక్వత చెందటం శ్రేయస్కరం.

(2)అది ఆనాటి భావన. ఈనాటి స్త్రీలలో అలాంటి ఆదిశక్తులూ, అపర్ణకాళికలు లేరు. ఎటొచ్చీ కొన్ని కీర్తనాలు చావులవల్లనే కొంచెం తలపట్టుకోవలసి వస్తున్నది.

ఉత్తమ ప్రశ్న

అవినాష్, ద్రాక్షారామం

ప్ర: మనిషి సంతోషంలో దుఃఖాన్ని, దుఃఖంలో సంతోషాన్ని ఎప్పుడు చవిచూస్తాడు?

జ: వయస్సు ప్రభావంవల్ల లౌకిక సుఖాల్ని అనుభవిస్తూ సంతోషపడుతూనే, వార్ధక్యం తరుముకుని వస్తున్నప్పుడు ఆ పరిణామాన్ని ఆలోచించి దుఃఖ పడతాడు. మరణకాలం ఆసన్నమైనదని దుఃఖ పడుతూనే మోక్షం కలుగుతుందేమోననే ఆశతో సంతోషపడతాడు-

వేదాల వేణుగోపాల్, హైదరాబాద్

ప్ర: సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తుందా? ఎటువంటి సాహిత్యం? వ్యక్తుల దృక్పథాల్లో మార్పు వస్తుందా? నేటి సాహిత్యం వలన ఏమైనా లాభం ఉన్నదా? ఆనాటి సాహిత్యానికీ, ఈనాటి సాహిత్యానికీ తేడా ఏమిటి?

జ: తప్పక ప్రభావితం చేస్తుంది. చేసింది. పదికాలాలపాటు మనస్సుల్లో నిలిచిపోయే సాహిత్యం వ్యక్తుల దృక్పథాల్లో మార్పు తెస్తుంది. ఆనాటి సాహిత్యం ఈనాటి సాహిత్యాన్ని చదివి ఆలోచిస్తే మీకే తెలుస్తుంది-

పి. జగదీశ్వరి, విజయవాడ

ప్ర: ఇది వరకు సామాజిక స్పృహ అంటే ఏమిటో అనుకునేదాన్ని, మీ నవల చదువుతుంటే ఇదే కాబోలు అనిపిస్తున్నది. హావర్టీకి, రిచ్ పీపుల్సుకీ మధ్యగల అగాధాన్ని పూడ్చే మీ తాపత్రయం వెనుక ఏ లక్ష్యం దాగి ఉన్నది?

జ: నవల నచ్చుతున్నందుకు కృతజ్ఞతలు. లక్ష్యం వలన రచయిత చెప్పిందాన్ని ఎంత వరకూ హర్షిస్తారనేది వారి వారి అభిప్రాయాన్నిబట్టి ఉంటుంది. □

ఈ వారపు ఉత్తమ ప్రశ్నని పంపిన శ్రీ అవినాష్, ద్రాక్షారామం గారికి రచయిత నవల "మనసులు మారాయి" బహుమతిగా పంపటం జరిగింది.

డి. పెళ్ళికూతురు తరఫువాళ్ళు అందరూ కలిసి 200.


భోజనాల అరేంజ్‌మెంట్లు బావుండలేదు, చాలా తగ్గించి వంట చేశారు. వియ్యంకుడు పిసినారి, మర్యాద తెలీదు. కూతురు మెడలో మూడు ముళ్ళూ పడటమే ప్రధానం అనుకొన్నారుగాని, భోజనం పెట్టటం తెలీదు, తినటానికి లేక గతి లేక వచ్చాం అనుకున్నాడేమో పింజారి ఘటం, ఇక అల్లుడు వెళ్ళినా ఇంతే మర్యాదేమో - ఈ రకంగా రక రకాల కామెంట్లు. ఇక కూరలేని బ్యాచీ, పప్పువెయ్యని బ్యాచీ. సాంబారులో వేన్నీళ్ళు పోసింది వడ్డించుకున్న బ్యాచీ, జాంగ్రీ, మైసూర్‌పాక్, రవ్వ కేసరీ అయిపోతే, ఒక్క బంగాళాదుంప, బజ్జీతో సరిపెట్టుకున్న బ్యాచీ, పులిహోర కూడా అయిపోయిన బ్యాచీ, మజ్జిగలో నీళ్ళ బ్యాచీ, ఈ పరిస్థితికి కారకులు ఎవరు? కారణం ఏమిటి?శక్తికి మించిన ఫాల్స్ ప్రెస్టేజి, ఆడంబరత్వం. కన్యాదాత తప్పు పాతిక పర్సెంట్, పెళ్ళికొడుకు తండ్రి తప్పు ముప్పాతిక పర్సెంట్. అనేక రకాల వ్యాఖ్యానాలు. ఈ రకంగా పెళ్ళిళ్ళు జరగటానికి కారణం ఏమిటో మీరే ఆలోచించండి. ఫాల్స్ ప్రెస్టేజ్, ఆర్థిక పరిస్థితికి మించిన ఆర్భాటం, హంగామా, కోలాహలం.

ఈ విషయాల్లో మనస్తత్వంలో, మార్పు అనేది పెద్దవాళ్ళల్లో రాదు, కారణం సాంఘిక మర్యాద అనే పై పూతలో శక్తికి మించిన రీతిలో ఆడంబరత్వాన్ని చూపించటం. ఈ పెద్దవాళ్ళల్లో మార్పు తేవాల్సింది పెళ్ళి చేసుకోబోయే యువతీ యువకులు. కన్నతండ్రి అప్పులపాలయినా, నా పెళ్ళి మాత్రం చాలా ఘనంగా జరిపించాలి అనే భావం ఆడపిల్ల మనస్సులోనుంచీ తొలగిపోవాలి. రెండు వందల మంది వస్తాం అని చెప్పి ఎనిమిది వందల మందిని ఆహ్వానించిన తండ్రీ, తల్లి మనస్తత్వాన్ని ఆ పెళ్ళికొడుకూ దుయ్యబట్టాలి. కాని ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకు రాదలచిన యువతీ; యువకులు ఎంతమంది ఉన్నారు? ఆడంబరత్వం, శక్తికి మించిన గొప్పల ప్రదర్శన మనిషిలో నుంచీ పోవాలి అంటే, మనిషిలో సేవాభావం ఉంటేనే అది సాధ్యం అవుతుంది. ఏదో ఒక ఫలితాన్ని, స్వార్థాన్ని ఆశించి చేసే సేవ సేవకాదు. నిస్వార్థంగా చేసేది సేవ.

సేవను సమర్పణభావంతో చెయ్యాలి. పేదవారికీ, సుఖసంతోషాలకు నోచుకోని అభాగ్యులకూ సాంఘిక సేవా కృషిలో భాగంగా మాత్రమే సేవా సహాయం అందచెయ్యటం ఒక లక్ష్యం- దైవ సమర్పణ భావంతో దీనులూ; దుఃఖితులూ, ఆర్తులైన వారికి నిస్వార్థ దృష్టితో చేసేది చాలా అత్యుత్తమైన సేవ.

భగవంతుడు రెండు రూపాల్లో ఉంటాడు. ఒక రూపం లక్ష్మీనారాయణునిది, మరో రూపం దరిద్ర నారాయణునిది. అందరూ తమ క్షేమ లాభాల కోసం లక్ష్మీనారాయణునే కొలుస్తారు కాని; దరిద్ర నారాయణుని వైపు ఎవ్వరూ చూడరు. అన్ని మతముల సారం ఒక్కటే, కులం, మతం, జాతి, వృత్తి బేధాలను పాటించకుండా సర్వ మానవులకూ సేవ చేయటమే గొప్పసాధన.

ఈ సేవా కార్యక్రమాల్లో ఒక భాగమే నేడు సంకల్పించిన సామూహిక వివాహాలు, ఈ కల్యాణ వేదికమీద నూతన దంపతులు కాబోతున్న పన్నెండు జతల నూతన వధూవరులు ఉన్నారు. పేదలూ మధ్యతరగతివారూ, ఆడంబరం అనే అహంకారాన్ని విడిచిపెట్టినవారూ, కట్న కానుకలను విడనాడినవారూ, ఆదర్శాలను పల్లించటమే కాకుండా, అమలు జరపదల్చుకున్నవారూ అందరూ ఉన్నారు. ప్రేమించి పెళ్ళి చేసుకునేవారూ, పెద్దలు కుదిర్చిన సంబంధాలని ఆమోదించినవారూ ఉన్నారు. ఈ అన్ని మనస్తత్వాల వారూ ఒకే వివాహవేదిక మీద ఈనాడు దంపతులు కాబోతున్నారు. ఈ రీతిగా, ఇంత నిరాడంబరంగా, మీ అందరి సమక్షంలో వాళ్ళు దంపతులు కాబోతున్నారంటే, ఈ యువతీ యువకుల్లో మార్పు వచ్చిందనే చెప్పాలి. ఈ మార్పు వెయ్యికి పది మందిలో కాదు, నూటికి పాతిక మందిలో వస్తే ఆ మిగతా డెబ్బై అయిదుగురూ



న్యాయపీఠం



వి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

తప్పు చేసినవాడు తప్పించుకున్నాడు

వాల్తేర్ – రాయపూర్ రైల్వే లైనులో నర్లా రోడ్ వద్ద రెల్వేస్టేషన్‌వుంది. అక్కడ భగీరధపండా చిన్న హోటల్ పెట్టుకున్నాడు. ఆ వూళ్ళో అర్జునదాస్ అగర్వాల్ అనే పెద్దవ్యాపారి వున్నాడు. అతనివలన కౌసల్య అనే పెళ్ళికానిపిల్ల గర్భవతి అయినది. కౌసల్యను భగీరధపండా చేరదీశాడు. పనిమనిషిగా పెట్టుకున్నాడు. ఆమెకు భరణం యివ్వాలని ఆందోళనచేశాడు. అర్జునదాస్ కోపానికి గురిఅయ్యాడు. 1982 సంవత్సరం జూలై 17వ తేదీన రాత్రి పది గంటలకు భగీరధపండా హోటల్ తలుపువేసుకొని లెక్కలు చూసుకుంటున్నాడు. ఇంతలో కొందరు వ్యక్తులు తలుపు కొట్టారు. భోజనం కావాలిఅన్నారు. తలుపు తియ్యగానే నలుగురు వ్యక్తులు లోనికి ప్రవేశించారు. చపాతీ కావాలన్నారు. చపాతీ లేదు అన్నం వడ్డిస్తానన్నాడు భగీరధపండా. వారు గొడవచేశారు. భగీరధపండా భార్య రాధామణి వచ్చి భగీరధపండాను పక్క గదిలోనికి తీసుకొనిపోయింది. వచ్చిన వాళ్ళకు భోజనం వడ్డించింది. కాని వాళ్ళు భోజనం తినకుండా కుర్చీలు, బల్లలు విరగగొట్టారు. ఇంతలో రాధామణి ప్రక్కగది నుంచి భర్త కేకలు విన్నది. పరిగెత్తి వెళ్ళింది. భర్త పొట్టలో దిలీప్‌కుమార్‌చాంద్ పొడవడం చూసింది. ఇంకా ముగ్గురు వ్యక్తులు అక్కడవున్నారు. భగీరధపండాను రోడ్డుమీదకు ఈడ్చుకొనివచ్చి పొడిచారు. అక్కడ అర్జునదాస్ అగర్వాల్ వున్నాడు. అతనిని అంతం చెయ్యమన్నాడు. వాళ్ళు పోయినతర్వాత ఒక ట్రక్కులో రాధామణి భర్తను హాస్పిటల్‌కు తీసుకొనివెళ్ళింది. నర్లా పోలీస్‌స్టేషన్‌కు కబురుపంపింది. భవానిపట్నం హాస్పిటల్‌కు చేరగానే పండా మరణించాడు. సెషన్స్‌జడ్జి అందరికీ శిక్షలు విధించారు. ఒరిస్సా హైకోర్టుకు అప్పీలుచేసుకున్నారు. ఈ హత్య కేసులో నిందితుల తరపున వాదన యిలావుంది. ప్రాసిక్యూషన్‌వారు సాక్షులను అందరినీ విచారించలేదు. ప్రత్యక్ష సాక్షుల సాక్ష్యాలలో లోపంవున్నది. ప్రధమ సమాచార నివేదికలో రాధామణి చెప్పిన విషయాలు అనుమానం కలిగేవిగా వున్నవి. దిలీప్‌కుమార్ చాంద్‌పై మరణశిక్ష అన్యాయమన్నారు. అప్పీలు విచారించి ఒరిస్సా హైకోర్టువారు దిలీప్‌కుమార్ చాంద్‌పై మరణశిక్షను రద్దుచేసి, యావజ్జీవ కారాగారశిక్ష విధించారు. కిషన్‌లాల్ కామని, ప్రఫుల్లకుమార్ ప్రధాన్‌పై విధించిన యావజ్జీవ కారాగారశిక్షలో మార్పుచేయలేదు. అర్జునదాస్ అగర్వాల్ రోడుమీదనేవున్నాడు. అగర్వాల్ పండా యొక్క యింట్లోకి వెళ్ళేవీలులేదుగనుక అతనిపై శిక్ష రద్దుచేస్తూ నిర్దోషిగా విడిచిపెట్టినట్లు 1987లో ఒరిస్సా హైకోర్టు డివిజన్‌బెంచి తీర్పుచెప్పారు.

ఆడపిల్లలు-అనుభవాలు

నిస్సంకోచంగా మారిపోతారు. ఇప్పుడు క్లుప్తంగా వివాహక్రతువు జరుగుతుంది" అని తన ఉపన్యాసాన్ని ముగించాడు జగదీష్.

పన్నెండు జతల నూతన వధూవరులూ ఎదురెదురుగా కల్యాణ వేదిక మీద నిల్చున్నారు. పురోహితుడు మంత్రోచ్చారణ చేశాడు. జగదీష్ చెపుతూ ఉండగా ఆ నూతన వధూవరులు ఈ విధంగా ప్రమాణాలు చేశారు.

"దైవసాక్షిగా, పంచభూతాల సాక్షిగా, మమ్మల్ని కని, పెంచి, పెద్ద చేసిన మా తల్లి దండ్రుల సాక్షిగా, మీ పెద్దలందరి సమక్షంలో ఈనాటి నుంచీ మేము ఉభయులమూ నూతన వధూవరులమై, నూతన దంపతులమై, నూతన సంసార జీవితంలో అడుగు పెట్టబోతున్నాము. నిండు మనస్సుతో మమ్మల్ని ఆశీర్వదించండి"

"కలిమిలేముల్లోగాని, కష్టసుఖాల్లోగాని ఒకరికి మరొకరం చేదోడుగా ఉంటూ, పరస్పర అవగాహనతో, పరస్పర ఏకాభిప్రాయంతో, పరిణితి చెందిన వ్యక్తిత్వంతో, ఏ అరమరికలూ, అభిప్రాయబేధాలూ లేకుండా దాంపత్య జీవితాన్ని గడుపుతామని మా అంతరాత్మసాక్షిగా, ప్రమాణం చేస్తున్నాము."

"నిరర్ధకమైన వాగ్వివాదాలతో అహంకార, అహంభావ పూరితమైన మనస్తత్వాలతో, ఒకరిని మరొకరం కించపర్చుకుని సంసార జీవితాన్ని కలుషితమూ, దుఃఖపూరితమూ చేసుకోము, అని త్రికరణ శుద్ధిగా ప్రమాణం చేస్తున్నాము."

ఈ రకంగా ప్రమాణాలు చేశాక బాజాభజంత్రీలు మ్రోగుచుండగా మంగళసూత్రధారణ జరిగింది. మంగళసూత్రధారణ జరగగానే అందరూ అక్షింతలువేసి ఆ నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు. నూతన వధూవరులు పూలదండలు వేసుకుని, అందరికీ నమస్కరించి, అభయహస్త ముద్రికతో ఆశీర్వదిస్తూ ఉన్న స్వామి పఠం ముందు మోకరిల్లుతూ, స్వామిని మనస్సులో తల్చుకుని పరిపూర్ణ భక్తి భావంతో నమస్కరించారు.

ఈ ఉపన్యాసాన్ని, వివాహక్రతువునీ, వేడుకనీ స్త్రీలలో ఒక చివరగా కూర్చుని చూసి ఆనందించింది సత్యభామ. ఆమె కళ్ళల్లో ఆనందబాష్పాలు అణిముత్యాలవలె ప్రకాశించటం చూశాడు జగదీష్.


జగదీష్ ముగింపు వాక్యాలు చెప్పేడు. "ఈ నూతన దంపతులకు నా మనఃపూర్వక ఆశీర్వచనాలు. ఈనాడు నన్ను ఈ రీతిగా, నాకు చేతనయినంత సేవ చేసే అదృష్టాన్ని, అవకాశాన్ని కల్పించింది నాకు కలలో కనిపించిన ఈ స్వామి.

ఏ సేవా కార్యక్రమానికయినా, శుభ కార్యానికయినా ఒక్క సంకల్ప సిద్ధి ఉన్నంత మాత్రం చేతనే జరగదు. అంగబలంతో పాటు అర్థబలం కూడా కావాలి. యౌవ్వన జీవితం స్వర్గతుల్యమైనటువంటిది. అటువంటి స్వర్గ సుఖాలవైపే మనస్సును మరలించక, తోటి సోదరీ సోదరులకు సేవ చేయాలనే దృఢ సంకల్పాన్ని ఒక వ్యక్తి కలిగి ఉండటం ఆమె పూర్వజన్మ సుకృతం, భగవదనుగ్రహం. అటువంటి సేవాతత్పరతా భావాన్ని కలిగి, నిష్కల్మషంగా నిష్కామకర్మ చేస్తున్న ఆ మహనీయురాలికి నమస్కరిస్తున్నాను. మేము కోరినా, కోరక పోయినా మా వెనకనే అల్లంత దూరాన ఉండి, మా కలిమిలేముల పార్టీ తలపెట్టిన ప్రతి సేవా కార్యక్రమానికీ, తగినంత అర్థిక సహాయం చేస్తున్న ఆ పుణ్యాత్మురాలికి శతసహస్ర వందనాలు అర్పిస్తున్నాను, వయస్సులో చిన్నది, మనస్సులో పెద్దది, ఆ మహనీయురాలికి, దాతకూ ఏనాటికయినా ఒక నిండు సభలో పాదాభి వందనం చెయ్యక తప్పదు: ఆ అవకాశాన్ని నాకు కలిగించమని నా స్వామిని వేడుకుంటూ ఆమెకు విన్నవించుకుంటున్నాను. సర్వేజనాస్సుఖినో భవంతు:" అని అందరికీ, ముకుళిత హస్తాలతో నమస్కరించాడు జగదీష్ –

(ఇంకా ఉంది)



జండు బామ్
జలుబు, తలనొప్పి, బాధల్ని క్షణంలో పోగొట్టేది.



చదువుకోవడం అయ్యాక, ఆడు కోవాలని ఉబలాట పడతారు పిల్లలు. కాని బెణుకు నొప్పి కదలనీయకుండా వుంటే ఎంత ఇబ్బంది! అందుకే జండు బామ్.

బెణికితే మాత్రమే కాదు, తలనొప్పి, జలుబు - రొంప, నడుం నొప్పి, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, వీటన్నిటి నుంచి ఉపశమనాన్నిస్తుంది. ఇటువంటి ఇంకే ఇతర బామ్ కన్నా కూడా ఎంతో ఎక్కువ ప్రభావం గలది.

రంగు లేనిది కావడం వల్ల మరకలు పడతాయేమోననే భయం లేదు. జిడ్డు లేనిది కావడం వల్ల, మీరు ఇంట్లోనైనా, బయటనైనా మాలిష్ చేసుకోవచ్చు. పైగా ఇది సువాసన గలది కూడా.

జండు బామ్‌ని తక్కువ మోతాదులో వాడితే చాలు. అంచేత ఇది పొదుపైనది. కోమలమైన చర్మాన్ని కూడా లాలిస్తుంది. అందుకే తల్లులంతా తమ కుటుంబం కోసం జండు బామ్ కావాలంటారు.


కొనేటప్పుడు, సీసామీద ఎర్ర సీల్‌ని చూసి మరీ కొనండి.

5, 10, 30, గ్రాములలో దొరుకుతోంది.

జండు బామ్ నొప్పి హరించే బామ్

ULKA-Z-3-88 TEL

షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు




–యన్. రామ్‌జీ, న్యూఢిల్లీ

మనం క్రితం వారం ప్రాస్పెక్టస్‌ను గూర్చి వివరంగా తెలుసుకున్నాము కదా. మరి ఈ వారం మన సువిశాల భారతదేశంలో వున్న ఇన్వెస్టర్‌ల యొక్క అలవాట్లు, వారి ప్రాముఖ్యత, మొదలైనవి తెలుసుకుందాము. వీటిని మనం భౌగోళికంగా విభజించి వారి వారి అవసరాలు, అవకాశాలు పరిశీలిస్తే చాలా ఆసక్తికరంగా వుంటుంది. సాధారణంగా రసాయనిక ఎరువులు, చక్కెర తయారీ సంస్థలు మాత్రమే గ్రామీణ ప్రాంతాలలో వాటి వాటాలను అమ్ముకో గలిగినాయి. కాని మిగతా రంగాలు గ్రామీణ ప్రాంతాలకు చేరలేక పోయాయి. ఎందుకంటే రైతులకు ఈ రెండు రంగాలను గూర్చి తెలియటం ఒకటి, రెండవది మొదటి నుంచి చక్కెర కంపెనీలు కో ఆపరేటివ్ సొసైటీలు వుండటం కూడా కారణం కావచ్చు. ఉదాహరణకు మన కోస్తా ఆంధ్ర ప్రాంతంలో చూస్తే సాధారణంగా చాలా రైతు కుటుంబాలలో కె. సి. పి. షేర్లు గానీ, ఆంధ్రా సుగర్స్ షేర్సు గానీ వుండటం చూస్తూ వుంటాము. దీని వలన కొంత లాభం వున్నప్పటికీ ఈ షేర్స్‌ని ఎక్కువగా అమ్మటం, కొనటం జరగకపోవటం మూలంగా వీటికి రావలసిన గుర్తింపు గాని గ్లామర్ గాని వుండటం లేదు. అంతేగాక చాలామంది రైతులకు వారికి వారి తండ్రుల నుంచి సంక్రమించిన ఈ షేర్లను తమ పేరున బదిలీ చేయించుకోవాలని తెలియకపోవటం మూలంగా వాటి మీద వచ్చే డివిడెండ్‌లు అలా మురిగి పోతున్నాయి. కాబట్టి రైతన్నలారా మీ వద్ద అటువంటి షేర్లు వున్నట్లయితే సత్వరం మీ పేరున బదిలీ చేయించుకొని, వాటి మీద వచ్చే రాబడిని సద్వినియోగం చేసుకోండి. లేకుంటే ఆ డబ్బు మొత్తం, ఆ కంపెనీలు కేంద్రప్రభుత్వ ఖజానాలో కలిపి వేయవలసి వస్తుంది. మీకు అటువంటి విషయంలో ఎలా చేయాలి అనే ప్రశ్న ఉదయిస్తే మీరు నా పేరున ఆంధ్ర సచిత్ర వారపత్రిక కార్యాలయానికి రాస్తే మీకు దీనికి సంబంధించిన పత్రాలను, స్టాంపులను పంపించగలను. అంతేగాక షేర్ల విలువ చాలా మందికి తెలియక పోవటం మూలంగా వాటిని చాలా తక్కువ ధరకు అమ్మివేయటం కూడా జరుగుతున్నది. ఎందుకంటే నేను కాకినాడ వెళ్ళినప్పుడు ఒక వ్యక్తి నా వద్దకు వచ్చి తన వద్దనున్న షేర్లని చూపించి అవి అన్ని తన తండ్రిగారివని, వాటిని ఎలా వదిలించుకోవాలో తెలియటం లేదని మీరు కనీసం ఒక 5 వేలకు కొంటారా అని అడిగారు. ఆయన వద్ద నున్న షేర్లు అన్ని విలువ కడితే సుమారు ఒక లక్షా ముప్పయి అయిదు వేల వరకు ఉన్నాయి. ఆయనకి వాటి విలువ చెప్పి, వాటిని తన పేరున ఎలా బదిలీ చేయించుకోవాల్సింది చెప్తే మొదట నమ్మక పోయినా, తరువాత నమ్మి నాకు రెండు కిలోల కాకినాడ కాజాలు ఇచ్చి వెళ్ళాడు. కాబట్టి ఇటువంటి పరిస్థితి ఎదురైతే సరైన షేర్ బ్రోకర్ వద్దకు వెళితే మీకు అతడు పూర్తిగా సాయపడతాడు.

మొట్ట మొదటి నుంచి ఈ షేర్లు అనేవి చాలా వరకు పట్టణాలకు మాత్రమే పరిమితమయి వున్నాయి. దేశంలో వున్న 12 పట్టణాలలో 80 శాతం వాటాదారులు వుంటూ, మిగిలిన భాగమంతా కలిపి 20 శాతం మాత్రమే వాటాదార్లు ఉన్నారు. సుమారు 1970-1980 మధ్యలో రిలయన్స్ పుణ్యమా అని ఈ అలవాటు చిన్న పట్టణాల నుంచి పల్లె ప్రాంతాల వరకు వ్యాపించింది. కాని ఎంతో స్తోమత వున్న ఈ రెండు ప్రాంతాలలో కావలసిన మేరకు వ్యాపించలేదు. పైన చెప్పిన విధంగా ఈ 12 పట్టణాలలో కూడా 5 మెట్రోపాలిటన్ ప్రాంతాలు ఈవిధంగా వాటాదారులను కల్గి వున్నాయి. (ఈ లెక్కలు 1981 ప్రకారం సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాలలో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు సర్వే ఎప్పటికప్పుడు చేస్తూ ఉంటాయి. కాని మనదేశంలో అటువంటి ప్రయత్నం ఇంతవరకు జరగలేదు). బొంబాయి నగరం 35.3%, కలకత్తా 10%, ఢిల్లీ 9.5%, అహ్మదాబాద్ 7.4%, మద్రాసు 3.9% కల్గి వున్నాయి. అంటే 66.1% ఈ అయిదు పట్టణాలు కల్గి వుంటే వాదుదర 2.5%, పూనా 2.5%, బెంగుళూర్ 2.4%, సూరత్ 1.4%, హైదరాబాద్ 1.3%, జైపూర్ 1.1%, కాన్‌పూర్ 1.0% కలిగి వున్నాయి. అంటే 12.2% కల్గి వున్నాయి. ప్రపంచం మొత్తంలో అత్యధిక షేర్ హోల్డర్స్ గల నగరం న్యూయార్క్‌లో కేవలం 5.6% మాత్రం అమెరికన్ వాటాదారులలో వున్నారు. ఎందుకంటే అక్కడ భౌగోళికంగా విస్తృతంగా వ్యాపించి వుంది. మనదేశంలో ఈ మాదిరిగా వున్నది కేవలం గుజరాత్‌లో మాత్రమే.

ఇలా వుండగా రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే అధిక జనసాంద్రత కల్గిన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లు చాలా అధ్వాన్న స్థితిలో వున్నాయి అని చెప్పుకోవాల్సి వస్తుంది. ఇంతేగాక ఒక్కొక్క ప్రాంతం వారు, ఒక్కో రకమైన అభిరుచి కూడా కల్గి వున్నారు. ఈ విషయం గూర్చి వచ్చే వారం చర్చించుకుందాము. □



రెండులో ఒకటిని ఈ రోజే ఎన్నుకోండి



మా CAT 1000 సిరిస్. అవి కంప్యూటర్ సాంకేతిక సహకారంతో తయారుచేయబడినవి. ప్రతిసారి మీరు టి వి. చూసే సమయంలో మీకు దీని విశేష వుపయోగాలు తెలుస్తుంది. చక్కటి, సున్నితమైన, నిజజీవితంలోలా రంగుల దృశ్యం. ఇవన్నీ కంప్యూటర్ సహకార డిసైను, కంప్యూటర్ సహకార ఉత్పత్తి విధానం, పూర్తిగా కొరత నిషేధించబడిన ఎల్ ఓటి, ఎస్ఎమ్‌పిఎస్, ఎమ్ఓఎస్ఎఫ్ ఇటి, ఎలక్ట్రానిక్ ట్యూనర్, కలర్ ఐసిలు అన్నియు ప్రపంచ ఖ్యాతిగాంచినవారిచే ఉత్పత్తి చేయబడినవి వాడటం.

◄CAT 1000 SE

అతి అందమైన హుందాగా అగుపించే రంగుల టి.వి.




CAT 1000 DX ►

(రిమోట్ మోడల్)

డిజిటల్ సింథసైజర్ ట్యూనింగ్ మరియు 39 ప్రోగ్రాం జ్ఞాపకశక్తి

వేరుగా అమర్చిన CAT 1000 DX చేతి స్విచ్ సెట్టుకు ప్రోగ్రాం, బ్యాండు, ఛానలు, శబ్దం, రంగుల విచక్షణ, పరిశుభ్రత, మీకు ఏది కావలిస్తే అది మీరు ఉన్న చోటునుంచే సరిచేసుకునేందుకు మైక్రో ప్రోసెసరు కంట్రోల్ కలదు.

Solidaire
10
A DECADE IN CONSUMER ELECTRONICS



ప్రచురించిన బొమ్మ సహకారం: మిస్ గీతాంజలి అయ్యర్ మరియు సుజాతా ఫిలిమ్స్ లిమిటెడ్ వారి "అగ్నినక్షత్రం"లో స్టిల్లు.

సాలిడైర్

Insight-DE-770

శత్రువు

పాలడుగు వెంకటేశ్వరరావు

ఈ మధ్యన సుబ్రమణ్యానికి ఆఫీసులో పని ఎక్కువయింది. ప్రక్కసీటు పున్నారావు సెలవులో వెళ్ళాడు. అందువలన ఆ సీటు భారం కూడా సుబ్రమణ్యం పైనే పడింది. దానికి తోడు ఆ సమయంలోనే ఆఫీసు ఇన్స్పెక్షన్ వచ్చింది. అందువలన ఎంతగా ఫ్రెండు చెడగొట్టుకుని, చేతులు విరగ్గొట్టుకున్నా, పని పేరుకు పోయింది. పైనుంచి వత్తిడి ఎక్కువయింది.

ఆ రోజు ఆఫీసరు సుబ్రమణ్యాన్ని పిల్చి చెడామడా తిట్టాడు. ఆ సమయంలో సూపర్నెంటు కూడా అక్కడ్నే నిలబడి వున్నాడు. కానీ – ఆఫీసరు అంతగా మీద పడి తనని విరుచుకుని తింటుంటే సూపర్నెంటు వక్క మాట కూడా నోరు తెరిచి అనలేదు. తనకు సపోర్టుగా ముందుకు రాలేదు!

సుబ్రమణ్యానికి చిర్రెత్తుకుని వచ్చింది. కోపం బుస్సున పొంగింది. ఎగిరెగిరి పడ్డాడు.

ఆఫీసరు గది నుండి బయటికి రాగానే కుండ బ్రద్దలు గొట్టినట్టు అన్నాడు, సుబ్రమణ్యం.

'నేను ఈ వుద్యోగాన్ని రిజయినిస్తున్నాను. బోడి ముండా వుద్యోగం! పీడాకారి!!"

సూపర్నెంటు సూర్యారావు తెల్ల మొహం వేసి అన్నాడు. 'నిజమేనా?!'.

'ముమ్మాటికీ నిజమే' సుబ్రమణ్యం అన్నాడు.

'అంత తొందర పనికిరాదు సుబ్రమణ్యం. నా మాట విను.' బ్రతిమాలుతున్నట్టు అన్నాడు సూర్యారావు.

"ఎవరిదండీ తొందర? అన్యాయంగా ఆఫీసరు నన్ను అంతంత మాటలన్నాడు! ఈ రోజుల్లో అసలు పనిచేసే వాడికే గుర్తింపు లేదు! 'కాకా' పట్టే వాళ్ళవే రోజులు! నన్నేగదా ఆయన అన్నదీ. కనుక మీదేం పోయిందీ? మిమ్మల్ని అంటే మీకూ తెలిసి వచ్చేది! తనదాకా వస్తే గాని ఎవరికయినా....'

'నిన్నే గాదు సుబ్రమణ్యం! నన్ను కూడా ఆయన అంతకంటే పెద్ద పెద్ద మాటలే, అంటాడు. కావాలనేం అనడు ఆయన. కానీ, ఆ పరిస్థితులు ఆయన చేత అలా అనిపిస్తాయి. అంతే. ఆ తర్వాత వెంటనే ఆయన అంతా మర్చిపోతాడు. ఏదో ఒకరకంగా పని పూర్తి చేయించాలన్న తపన చేత ఆయన అలా అంటాడు గానీ.... ఆయనా మనలాగే మానవత్వమున్న మనిషే.'

'అవన్నీ నాకనవసరం. నాకు చీమూ నెత్తురూ వున్నాయి. మానం అభిమానం వుంది. నేనూ ఆత్మ గౌరవం గల ఒక మనిషినే. ఎవరయినా- ఇష్టం వచ్చినట్టు అంటే, పడివుండేది లేదు. రోడ్డు ప్రక్కన కిళ్ళీ కొట్టు పెట్టుకుంటే అంత కంటే ఎక్కువే సంపాదించగలను".

"కావచ్చును గాని అది అందరికీ చేతకాదు సుబ్రమణ్యం! కాస్త ఆలోచించు".

'అంతకీ ఏమిటండీ మీరనేది?! అసలు ఏమిటీ మీ వుద్దేశ్యం?' గర్జించాడు సుబ్రమణ్యం.

'నాయనా! తొందరపడకు. మనలాంటి చిరుద్యోగులకి అంత కోపం పనికి రాదు. నిదానం ప్రధానం'.

'ఓహో! అలా అయితే పరమశాంతంగా పడివుండి, రోజూ ఆయన పిలిచి వడ్డించే దరిద్రపు ఆ వడ్డనల నన్నిటినీ తృప్తిగా భోజనం చేయండి. నేను పోతున్నాను.' అని వళవరా 'రిజిగ్నేషన్ లెటరు' రాసి సూర్యారావు మొహాన్న కొట్టి, రొమ్ము విరుచుకుంటూ వీధిన పడ్డాడు సుబ్రమణ్యం- ఆవేశంతో వీరోచితంగా.

అదంతా వింటూవున్న ఆనందరావు అప్పుడే ఆ సంగతి ఆఫీసులో అందర్కీ చెప్పాడు. క్షణాలలో అది ప్రక్క ఆఫీసుల వాళ్ళకి కూడా తెల్సి పోయింది!

చిరాగ్గా ఇల్లు చేరిన సుబ్రమణ్యం వాకిట్లో దుమ్ములో కూర్చుని ఆడుకుంటూ వున్న మూడేళ్ళ పుత్రరత్నాన్ని చూసి చిరాకు పడ్డాడు. వాడు తండ్రిని చూసి నవ్వగా- సుబ్రమణ్యం –'వెధవా! మట్టి వళ్ళంతా అయ్యింది. బుద్ధి లేదూ?' అని అరిచి, 'ధాం ధాం' అని వాడి వీపు మీద రాంఛోలు మోత ప్రయోగించాడు! వాడు గొంతెత్తి ఏడ్చాడు!

'అయ్యో! అదేమిటండీ? చంటి వెధవని పట్టుకుని అలా కొట్టారు!' అంటూ పరుగెత్తుకుని వచ్చింది సుబ్రమణ్యం భార్య సుజాత. పసివాడ్ని చంకలోకి తీసుకుంది.

'అసలు నిన్ననాలి! నీకు బుద్ధి అనేది లేదు. శుచీశుభ్రతాలేదు. జ్ఞానం అసలే లేదు' అంటూ ఎగిరెగిరి పడ్డాడు సుబ్రమణ్యం. కళ్ళు ఎర్రగా చేసి తీవ్రంగా చూసాడు.

'సర్లెండి. అలిసిపోయి వచ్చినట్టున్నారు. టీ ఇస్తాను. కాళ్ళు కడుక్కురండి'. అంది సుజాత అనునయ పూర్వకంగా.

'టీ వద్దు, నీ మొహం వద్దు' అంటూ ఆవేశంగా ఎదుట వున్న కుర్చీని తన్నాడు సుబ్రమణ్యం, బలంగా. కుర్చీ మూడు పల్టీలు కొట్టి ముక్కలయ్యింది. కాలికి గాయమయి ఎర్రగా నెత్తురు వచ్చి చిమచిమలాడింది. చురచురమంది.

'అయ్యో! అయ్యో! గాయమయ్యింది. వుండండి. కట్టు కడ్తాను'. అంటూ దగ్గరకు రాబోయిన సుజాతని పక్క తోపు తోసి తిరిగి వీధిన పడ్డాడు సుబ్రమణ్యం.


బజార్లో అందరూ తననే చూసి నవ్వుతున్నట్లనిపించింది. గిల్టీ కాన్షస్‌నెస్.

'అదుగో! అతనే సుబ్రమణ్యం! వుద్యోగం పోయింది. ఇంకేముంది? బజార్న పడ్డాడు. పాపం!' అని గుసగుస లాడుకుంటున్నట్టు అన్పించింది. వాళ్ళు తన గురించే గుసగుసలాడు కుంటున్నట్టన్పించింది.

'ఏంటి సార్! సింగిల్ టీ ఇమ్మంటారా?' సెంటర్లో చిన్నస్వామి ఆప్యాయంగా అడిగాడు. రోజూ సాయంత్రాలు అక్కడ టీ తాగుతాడు సుబ్రమణ్యం.

అతన్ని సుబ్రమణ్యం కొరకొరా చూసి 'టీ వద్దు నీ బొందావద్దు' అన్నాడు కోపంగా.

'ఏంటండోయి సారూ! టీ తాగితే తాగారు. లేకపోతే లేదుగాని మాటలు జాగ్రత్తగా రానీండి మరి!' అని





హెచ్చరించాడు చిన్నస్వామి, చిన్నపుచ్చుకుని.

'వెధవ. వీడికి ఎంత పొగరు?' అనుకుని బుసలు గొట్టుకుంటూ అక్కడ్నుంచి కదిలాడు సుబ్రమణ్యం.

కాలికి దెబ్బ బాగానే తగిలింది. జివ్వుమంటూ వుంది, దెబ్బతగిలిన చోట.

హోటల్ రేడియోలో ప్రాంతీయ వార్తలు వస్తున్నాయి. చాలా మంది గుంపుగా మూగి వున్నారు. అక్కడ. ప్రభుత్వ వుద్యోగుల వేతనాల స్కేళ్ళు పెంచారని వార్త. గుంపులు గుంపులుగా వుద్యోగులు ఆ విషయమే చర్చించుకుంటున్నారు. వుత్సాహంగా.

ఈ పాటికి తన 'రిజిగ్నేషన్ లెటరు' ఆఫీసరు దగ్గరికి వెళ్ళి వుంటుంది. అయన వెంటనే తన రిజిగ్నేషన్‌ని 'యాక్సెప్ట్' చేసి పైకి రిపోర్టు కూడా పంపివుంటాడు. ఇంకెక్కడి వుద్యోగం? అంతా అయిపోయి వుంటుంది ఈపాటికి.

ఆనందరావు నలుగురు స్నేహితులతో కలిసి పే స్కేళ్ళ గురించే వుత్సాహంగా చర్చిస్తూ అటుగా వెళ్ళాడు. వెళ్తూ సుబ్రమణ్యం మీద వక వంకర చూపు విసిరేసి వెళ్ళాడు. పుండు మీద కారం రాసినట్లనిపించింది సుబ్రమణ్యాన్కి.

పళ్ళు పటపట కొరికాడు. కాలు దెబ్బ తగిలిన చోట తీపు పెట్టటం మొదలుపెట్టింది.

తిన్నగా డాక్టరు ఆచార్లు గారిదగ్గరకి వెళ్ళాడు.

ఆయన గాయానికి డ్రస్సింగు చేసి కట్టుకడుతూ – 'దెబ్బ ఎలా తగిలిందండీ?' అని అడిగారు, యధాలాపంగా.

'ఈ ఆరాలన్నీ మీకెందుకు?' అని చిరాకు పడ్డాడు సుబ్రమణ్యం.

ఆయన సుబ్రమణ్యాన్ని ఆశ్చర్యంగా చూసారు.


'ఇదిగోండి మీ ఫీజు! తీసుకోండి. అంతేగాని – అనవసరమయిన ఇటువంటి ఆరాలు తీసి కొంపలు కూల్చే ప్రయత్నాలు చేయకండి' అని హెచ్చరించి– అయిదు రూపాయలు జేబులోంచి తీసి విసిరి కొట్టాడు సుబ్రమణ్యం, కోపంగా.


'వక వైద్యుడుగా గాయం ఎలా అయిందో తెలుసుకోవడాన్కి నేను ప్రయత్నించటంలో కొంపలు కూల్చే ప్రయత్నాలు ఏమున్నాయండీ?' అన్నారు ఆచార్లు.

'అవన్నీ ఇక అనవసరం' అని అక్కడ్నుంచి కదిలి రామాలయం మండపం చేరి కూర్చున్నాడు సుబ్రమణ్యం. ఏం చేయాలో తోచటం లేదు.

కడుపులో కరకరలాడుతూవుంది. ఆలోచనలు ఈగల్లాగా ముసిరాయి.

ఆఫీసరు గదిలో మధ్యాహ్నం ఆ సంఘటన జరిగాక, సుబ్రమణ్యం మనసు మనసులో లేదు. ఆవేశం హెచ్చు మీరి కోపం తన్నుకు వచ్చింది. ఉద్రేకంలో యుక్తా యుక్త విచక్షణ నశించింది.





సూపర్నెంటు సూర్యారావుతో అనవసరంగానే ఘర్షనపడి తొందరపాటుతో రిజిగ్నేషన్ లెటరు రాసి, ఆయన మొహాన్న కొట్టాడు. ఆవుద్యోగం మళ్ళీ ఇప్పుడు కావాలంటే తల్లక్రిందులుగా తపస్సు చేసినా దొరకదు. కాంపిటీషన్. రోజులు మారాయి. చేజేతులా బంగారం వంటి ఉద్యోగాన్ని నీళ్ళు వదులు కున్నాడు తను, ఆవేశంలో. పాపం సూర్యారావు ఎన్ని విధాలుగానో నచ్చజెప్ప జూశాడు. తనే వినలేదు. ఆ వుద్యోగం తప్ప తనకి మరి ఏ ఆధారం లేదు. తన మీద ఆధార పడి వున్న సంసారం, భార్య సుజాత ఎంతో మంచిది. శాంత స్వభావురాలు. అనురాగ మయమయిన అయిదేళ్ళ సంసారపు తొలి పంట మూడేళ్ళ బాబు. బొద్దుగా బొసలు కన్పించే నవ్వుతో ముద్దు వస్తుంటాడు. అకారణంగా ఆ రోజు తన చేతిలో వాడి వీపు పేలింది. చంటిపిల్లలకేం తెలుసు?! దుమ్ముతో ఆడకూడదన్న మాటనిజమే గానీ ఆ విషయం అవగాహన చేసుకోగలిగిన వయస్సు కాదు వాడిది.

ఆ వుద్రేకంలో తను ఎంతో ప్రేమించే సుజాతను కూడా క్రూరంగా తోసి పారేసి వీధిన పడ్డాడు. సంసారం పెట్టిన కొత్తలో నూరు రూపాయలు పెట్టి చేయించాడు ఆకుర్చీని, 'గెస్టులు' వస్తే కూర్చుంటారని. ఎంత మంచి కర్ర! ఎంత చక్కని పనితనం! పిచ్చి కోపంలో తను కసిగా తన్ని దాన్ని విరగ్గొట్టి ఏం సాధించినట్టు?! అది ముక్కలయి పోయి పనికి రాకుండా పోయింది. వందరూపాయలూ పోయింది! కాలికి గాయమయింది. పైగా వైద్యానికి అయిదు రూపాయలు వదిలింది. చిన్నస్వామితోను, ఆచార్యుతోనూ అకారణ వైరం కొని తెచ్చు కున్నాడు. టీ అవసరం లేదని చిన్న స్వామితోను, ఏదో యాక్సిడెంటయిందని ఆచార్యు తోనూ చెప్పి వుంటే తన గౌరవం నిలిచివుండేది. అందువలన పోయేదేమీ వుండేది కాదు!

మరి – ఇదంతా ఇట్లా ఎందుకు జరిగింది?! తను

శత్రువు

అట్లా ఎందుకు ప్రవర్తించినట్టు? స్వతహాగా, ఆఫీసరు దుష్టుడు కాదు. ఆఫీసరు అన్నాక అయిన అనకా తప్పదు. తనలాంటి వాళ్ళు పడకా తప్పదు. ఆయనకి నోరు దురుసే గాని హృదయం మంచిది. ఆఫీసులో అందర్నీ కుటుంబ సభ్యులుగా చూసుకుని గతంలో ఎన్నోసార్లు ఆయన వుదారంగా ప్రవర్తించటం తనకి తెలుసు! అన్నీ తెలిసీ – తను అలా ఎందుకు ప్రవర్తించినట్టు? ఏం చేద్దామనీ? కిళ్ళీ కొట్టు పెట్టుకుందామనా? సూర్యారావు అన్నట్టు అది తనకి చేతనయిన పనియేనా?

చీకటి పడింది. సుబ్రమణ్యం దిగాలు పడ్డాడు. నీరసంగా మూలిగాడు.

బజార్లలో లయిట్లు వెలిగాయి. పునరాలోచన సుబ్రమణ్యాన్కి తన తప్పుని విడమర్చి చూపింది. రామాలయం మండపం దగ్గర్నుంచి సుబ్రమణ్యం కాళ్ళు చరచరా కదిలాయి. అప్రయత్నంగానే సుబ్రమణ్యం ఆఫీసు మెట్లెక్కాడు. ఆఫీసులో లయిట్లు ఇంకా దేదీప్య మానంగా వెలుగు తున్నాయి! వాచ్ మన్ స్టూలు మీద కూర్చుని కునికిపాట్లు పడుతున్నాడు.

ఆఫీసరు గదిలో ఆఫీసరూ, సూపర్నెంటు సూర్యారావూ ఫైళ్ళు ముందు వేసుకుని పరపరా రాసుకుంటున్నారు. దీక్షగా పని చేసుకుంటున్నారు.

'అదుగో సుబ్రమణ్యం వచ్చేసాడు! రావయ్యా, రా, కూర్చో' అని పలకరించాడు సూర్యారావు, స్నేహంగా నవ్వుతూ.

'నీ కోసమే చూస్తున్నామయ్యా! నీ చెయ్యి కూడా పడితే గానీ ఈ పని పూర్తయ్యి, రేపటికి 'ఇన్స్పెక్షన్ మెటీరియల్' రడీ అయ్యేటట్టు లేదు. రా.' అని ఆహ్వానించాడు ఆఫీసరు, సుబ్రమణ్యాన్ని. మారు ఆలోచన లేకుండా పనిలోకి చొరబడ్డాడు సుబ్రమణ్యం. ముగ్గురూ కూర్చుని మధ్యలో మూడు సార్లు టీలు తెప్పించుకుని త్రాగి పని పూర్తి చేసేటప్పటికి రాత్రి పన్నెండయింది! అయితేనేం? పని పూర్తయిందన్న తృప్తి మిగిలింది! వద్దన్నా వినకుండా, సూర్యారావునీ, సుబ్రమణ్యాన్నీ ఇళ్ళ దగ్గర తన కారులో దింపి– తను ఇంటికి వెళ్ళాడు ఆఫీసరు. వాళ్ళ ఇళ్ళు దగ్గర దగ్గరే! 'ఇక నేను వస్తాను సార్' అన్నాడు సుబ్రమణ్యం.

'సుబ్రమణ్యం! ఇదుగోనయ్యా, నీ కాగితం నువ్వు తీసుకో' అని జేబులోంచి తీసి అందించాడు సూర్యారావు నవ్వుతూ. కొంపదీసి అది తన రిజిగ్నేషన్ యాక్సెప్టెన్సు లెటరు కాదు గదా! 'ఏమిటి సార్ అది?!' గజగజ లాడాడు సుబ్రమణ్యం.

'అదేనయ్యా, నీవు మధ్యాన్నం, మహావీరావేశంతో పరపరా రాసేసి నా మొహాన్న కొట్టావే! అదే! నీ 'రిజిగ్నేషన్ లెటర్.'– అని నవ్వాడు సూర్యారావు. వణుకుతూన్న చేతులతో దాన్ని అందుకుని ముక్కలుగా చింపేస్తూ– 'కోపంతో పిచ్చి పని చేసాను సార్. మొత్తానికి ఇది ఆఫీసరు గారి దాకా పోకుండా ఆపి మీ దగ్గర పెట్టుకుని, నాకు ఎంతో మేలు చేసారు మీరు! చాలా థాంక్సండీ.' అన్నాడు సుబ్రమణ్యం, కృతజ్ఞతగా.

'నీ రిజిగ్నేషన్ లెటరు ఆఫీసరు గారి దగ్గరకి ఎందుకు వెళ్ళలేదూ? వెళ్ళిందయ్యా. కానీ ఆయన దాన్ని చూసి నవ్వి తిరిగి నా కిచ్చేసారు! ఇచ్చి– ఏమన్నారో తెలుసా?'

సుబ్రమణ్యం ప్రాణ్నుడిపోయాడు! 'ఏమన్నారు సార్?' అనడిగాడు. 'కోపం మనిషికి గొప్ప శత్రువు'! మన సుబ్రమణ్యం తన శత్రువు చేతిలో చిక్కి ఇటువంటి పని చేసి వుంటాడు! ప్రశాంతంగా ఆలోచించుకుని, తిరిగి తన నిర్ణయాన్ని పునః పరిశీలించుకునే అవకాశం అతనికివ్వటం మన ధర్మం'– అన్నారు. అందుకే నీ లెటరు నిన్ను క్షేమంగా చేరింది. ఇక నీ ఇష్టం'– అని నవ్వాడు సూర్యారావు. సుబ్రమణ్యం కళ్ళు అప్రయత్నంగా చెమర్చాయి. ☐



దూరదర్శనం

లత

నిర్మల

నిర్మల పుట్టింటికి వెడుతుంది చెల్లెలు పెళ్ళి కోసం – ఇక్కడ వకీలు ప్రాక్టీసు తగ్గుతుంది. రెండో కొడుకు పప్పులో కి.నెయ్యి లేదని ఏడుస్తూ తండ్రిని నానా మాటలూ అంటాడు ఇక పెళ్ళిలో పెళ్ళి కొడుకు అనీ – తనకి తప్పి పోయిన పెళ్ళికొడుకనీ – స్నేహితురాలు సుధ భర్త అనీ– తమ ఇంటి డాక్టరనీ అర్థం చేసుకుంటుంది నిర్మల – ప్రేమచంద్ ఈ నవలలో ఉత్తర హిందూ స్థానంలో ఆచారాలు చక్కగా వర్ణించారు. ఆడవాళ్ళు పెళ్ళిళ్ళలో ఘోరంగా డాన్సు చేస్తారు. కులమత విభేదం లేకుండా బరాత్ ఉంది. వరస అయిన వారు బొట్టు పెట్టి స్వీటు నోట్లో పెడతారు. ఇవన్నీ వాళ్ళ సరదాలూ ఆచారాలూ కూడా– మొత్తానికి ఈ నాటిక బాగుంది.

గణదేవత

ప్రసిద్ధ బెంగాలీ రచయిత తారాశంకర్ బెనర్జీకి జ్ఞానపీఠం ఎవార్డు సంపాదించి పెట్టిన నవల. ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్ అయింది. టి. వి. సీరియల్ నాటికగా ఇస్తున్నారు. కాని ఎనౌన్స్‌మెంట్ అవగానే కరెంటు పోయింది– బుధవారం అంధకారం రాత్రి రెండు గంటలకు వచ్చింది కరెంటు. కరెంటు కోత లేదని ఎనౌన్స్ చేయటమే గాని రెండు రోజుల కోసారి కరెంటు పోతున్నది. బహుశా ట్రాన్స్ ఫార్మర్లు పోయాయనీ ఆఫీసర్లు, వర్కర్ల అసమర్థత అనీ ప్రజలనుకుంటున్నారు. అదే మనాళ్ళకి కావలసింది.

ట్రెజర్ ఐలాండ్

ఆదివారం అయిదు గంటలకు ప్రసిద్ధ రచయిత స్టీవెన్సన్ రచించిన –ట్రెజర్ ఐలాండ్ నవల బొమ్మల ద్వారా ఇంగ్లీషులో వేస్తున్నారు. ఈ నవల కాంచన ద్వీపం అనే పేరుతో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్ అయింది. బొమ్మల కథ బాగుంది– సముద్ర తీరంలో ఉండే ఆ హోటలు – అందులో ఒకడు ఉంటూ నిధి వున్న ద్వీప పటం వదలటం బాగుంది. ఒక్కతడవ చిన్న పిల్లనై పోయాను.

ఝాన్సీకి రాణి

సోమవారం ఆగస్టు పదిహేను స్వాతంత్ర్య దినం– ఢిల్లీ నుంచి వచ్చిన ఝాన్సీకి రాణి సినిమా చాలా బాగుంది. ఇక సాయంత్రం కార్యక్రమాలలో 'మేలుకో నవయువకా నడువు దేశ నౌకాలాటి పాటలతో మూడ్ చెడగొట్టారు.

న్యూస్‌లో ప్రధాన మంత్రికి నిముషం– వెంగళరావుగారికి అరనిముషం– ముఖ్యమంత్రికి మూడు నిముషాలూ కేటాయించారు.

చాంద్ సితారే

పిల్లల నాటిక– ఇద్దరు చిన్న పిల్లలు చాలా స్నేహంగా ఉంటారు. కాని అందులో ఒకడికి కారువచ్చేసరికి కొంత వరకు గర్వంగా ప్రవర్తిస్తాడు. అది చున్నూ అనే రెండో వాడు ఒప్పుకోడు. ఇంతలో ఆ కారు ఏక్సిడెంటవడం అందులో ఇరుక్కున్న చున్నూ స్నేహితుడికి బుద్ధిరావడం జరుగుతుంది– ఈ కథ ఏమీ బాగుండలేదు. కామినీ కౌశల్ డైరెక్షన్ ఎంత మాత్రం బాగుండలేదు. ఈ ఆదివారం పిల్లలకి ప్రత్యేకంలాగుంది– సినిమాలు తప్ప.



కామినీ కౌశల్

నరుడా! ఏమి నీ కోరిక

నాటిక రచన పి. రాము. ఈ నాటిక రీ టెలికాస్ట్‌లాగా ఉంది. గతంలో ఒకసారి చూశాను– ఇదొక స్టేజి నాటకంలా ఒక స్టేజి వాడారు. స్త్రీ పాత్ర లేదు. ఫారిన్ ఉద్యోగాలూ– కాంట్రాక్టులూ– రాజకీయ పదవులూ– ఇప్పిస్తానని చెప్పి లక్షలు మోసం చేసిన వారికథ– ఇది ఏదో ఫరవాలేదు కాని టి. వి. గంట సమయం ఈ సెకండ్‌హాండ్ నాటికకు కేటాయించిందంటే చాలా విచారంగా ఉంది. ఆ మాత్రం కొత్త నాటికలు లేవా? స్పెషను డైరెక్టరు తరచు టి. వి.లో కనపడాలనే కోరికని వదిలిపెట్టి– మంచి ప్రోగ్రాంలు వచ్చేట్టు చూడాలి. ఆయనకు తెలుగు బహుశా రాదు కాని గంట టి. వి. సమయం వేస్తు చేశారు.

ఖజానా

కొత్త నాటిక. రిచర్డ్ డైహన్ కథకి నాటికానువాదం. సాహిత్య ఖజానా– అని మనం అర్థం చేసుకోవాలి.

లూసీ అమ్మ ముగ్గురు పిల్లల్ని పెంచింది. కాని ఆ పిల్లలు ఆమె ఉంటున్న తండ్రి ఎస్టేటు అమ్మాయిలని వస్తారు. కాసేపు పోట్లాడుకున్నా లూసీ అమ్మ వచనం విని క్షమాపణ చెప్పుకుంటారు. లూసీ అమ్మ జోలపాడి ప్రాణం వదుల్తుంది. ముగ్గురూ ఏడుస్తారు. ఈ కథ ప్రపంచ సాహిత్య ఖజానాలో కిగాని, భారతీయ సాహిత్య ఖజానాలో గాని దాయతగ్గది కాదు. ప్రెజంటేషను బాగుంది.

హిమాలయ దర్శన్

రెండో భాగం. ఇంగ్లీషుసాబ్ ఇంగ్లండు వెళ్ళ లేకపోతాడు. ఢిల్లీలోనే డబ్బు అయిపోయింది– తిరిగి తను అమితంగా ప్రేమించే హిమాలయంలోని స్వగృహానికి వస్తాడు– కిందటి వారం ఇంగ్లండులో ఏమైనా ఆస్తి పాస్తిలున్నాయేమో అనిపించేట్టు ఉంది. అది ప్రెజెంటేషను తప్పు. హిమాలయ గృహాన్నే మహాజన్ కాజేయాలని చూస్తాడు. ఇంగ్లీషుసాబ్ తిరిగి వచ్చాక ఇంటితాళం దుకాణాదారు దగ్గర ఉంది– డబ్బు ఇస్తే ఇస్తాను– అని మెత్తగా తీయగా చెపుతాడు. గ్రామస్తుల ఇంట్లో ఉంటాడు. రామ్‌ప్యారీ అనే కొండజాతి యువతి ఈ సారి పరిచయం అయింది. కథ ఎలా ఉన్నాగానీ హిమాలయపు అందాలు చూడవచ్చును.

ఫెయిరీ టేల్స్

ఇదీ పిల్లలనాటికే– మాంత్రికులూ, పొడుగాటి జడలూ, ఒంటిస్తంభం మేడలూ– హీరో ఒంటిస్తంభం మేడంలోని అమ్మాయిని ప్రేమించడం, మంత్రగత్తె అది తెలిసి ఎడారిలో వదలడం– వారిద్దరూ కలవటం. ఏదేమయినా ఈ ఆంగ్ల జానపద గాథలు బాగుంటాయి. □



ఈకాలం పిల్లలు....

కె.నాగేశ్వరి

మత్తుమందులంటే ఏమిటి? ఇవి కేవలం నల్లమందు, గంజాయిలకే వర్తించేవి. ఎవరైనా నిద్రముఖంలాగ జోగుతూంటే "నల్లమందూభాయ్" అని హాస్యం చేసేవారు. వీరిని అంటరానివారికంటే దూరంగా వుంచేవారు. వీటిని తగు మోతాదులో కొన్ని మందులలో తప్పనిసరిగా వాడతారు.

హిప్పీలు బయల్దేరాక కుర్రకారు వీటికి అలవాటుపడటం ఎక్కువైంది. ధనిక దేశాలలో తల్లి తండ్రులు పూర్తి సోఫిస్టికేటెడ్ లైఫ్‌కి అలవాటుపడి కనీసపు మమతను కూడా పంచివ్వకపోతే తయారైన చెదపురుగు లాంటి జాతి ఈ హిప్పీలు. మనదేశంలో తల్లితండ్రుల కంతటి సుఖం ఉందా?

పాత తరంలో, యిప్పటికీ కొన్ని మూర్ఖపు చాదస్తాలున్న కులాలలో తల్లికి ఆడపిల్ల కుంచంపాటి ఎదగకుండానే గాదంతఎత్తు ధనం పోగు చేయాల్సిన అవసరంవుంది. "మా అమ్మాయికి కాస్తంత చదువున్నవాడ్ని తేవాలన్న లక్ష కావాలి" అని తెగతాపత్రయపడిపోతుంటారు. సామాన్య కుటుంబాలలో తలసరి ఆదాయం, తిండికీ బట్టకీ పోగా కనీసపుకోర్కెలకు కొంతకేటాయించితే అతి కష్టంమీద కొంతవెనకేయవచ్చు. బంగారపు గుడ్లుపెట్టే బాతులాంటి ఉద్యోగం ఉన్నవారు తప్ప కష్టించి పనిచేసి నిల్వవేయాలంటే ఎంతో శ్రమను పెట్టుబడిగా పెట్టాలి. శరీరం తట్టుకోలేనంత, మనసు నిభాయించుకోలేనంత శ్రమ కూడా మనిషిని ఎంతో దెబ్బతీస్తుంది.

విసుగు, నీరసం, అలసట మొదలైనవి శరీరంలో చోటుచేసుకుని దీర్ఘవ్యాధులకి దారితీసేట్లు


మాదక ద్రవ్యాల మహమ

చేస్తాయి. ఒక రిద్దర్ని కన్నా స్త్రీలకు గర్భాశయ వ్యాధులు, రొమ్ము కాన్సరు, హైబ్లడ్‌ప్రేషర్, షుగర్ మొదలైన వ్యాధులన్నీ ముప్ఫయి సంవత్సరాలు మించకుండా వస్తున్నాయి. ఇంక మగవార్ని మితిమీరి వత్తిడి చేస్తే వారూ యిల్లు వదిలి పక్కదారి పట్టవచ్చు. లేదా మనసులో మధనపడి అల్సర్, కాన్సర్ మొదలైన వ్యాధులకు గురికావచ్చు.

ఇలాంటి పరిస్థితిలో మనదేశ జనాభాలో అధికశాతం వుంటే, చిత్రంగా పిల్లలు స్కూలు చదువులనుంచే ఈ మత్తుపదార్థాలకు బానిసలవడం ఎంత శోచనీయం!..... అదీ తండ్రి సంవత్సరాదాయం రు 30,000 అనుకుందాం. ఇన్‌కమ్‌టాక్స్, ఎల్. ఐ. సి, హవుసింగ్ లోన్, పి. ఎఫ్. మొదలైనవి కట్టి మిగతా జీతం యింటికి తెస్తారు. అందులో ముందు పిల్లలకు కాన్వెంట్ ఫీజు, రిక్షాకు, లంచ్ అవర్‌లో పెట్టే ఖరీదైన తినుబండారాలు (ఉదా: బ్రెడ్, బట్టర్, జామ్, బిస్కెట్స్, కేక్స్, • సాండ్‌విచెస్, ఆమ్లెట్స్) మొదలైనవి. హార్లిక్స్, బోర్నవిటా, కాంప్లాన్ మొదలైనవాటికోసం డబ్బు పక్కనపెట్టి మిగతా దైనందిన జీవితపు అవసరాలు చూసుకోవాలి. అంతకంటె ఓ వెయ్యి ఎక్కువైనా, తక్కువైనా యించుమించు పిల్లల ఖర్చులు యిలాగే వుంటాయి. దూరప్రాంతాలు, రాష్ట్రేతరప్రాంతాలకు బదిలీ అవుతుంది. అప్పుడు అక్కడకెళితే భాష సమస్యకాదని, ఈ ఇంగ్లీషు మీడియమ్స్‌లో చదివిస్తారు. నిజంచెప్పాలంటే సంసారపక్షంగా ఏ జడ్. పి. స్కూలులోనో, గరల్స్ హైస్కూలో లేక మగపిల్లల ప్రత్యేక పాఠశాలలో చదివిన పిల్లలలో కంటె వీరికి ఏ పరితనం ఎక్కువ. అంతేకాదు – పెద్దలదగ్గర వినయంకూడా తక్కువ. అయితే వచ్చే మార్కులు, ర్యాంకులు, మాట్లాడే తీరు, నలుగురిలోకీ చొచ్చుకుపోయే చొరవ, అరమరికలు లేకుండా కలిసిపోయే నైజం యివన్నీ ఒకప్పుడు ఈ ఇంగ్లీషుమీడియం చదవడంవల్ల అబ్బేవి.

ప్రస్తుతం పరిశీలనలో తేలిందేమిటంటే పెద్దపెద్ద నగరాలలో ఈ స్కూల్సులో చదివే పిల్లలే ఈ మత్తుపదార్థాలు సేవిస్తున్నారు. లేక తీసుకుంటున్నారు. హాయిగా తూనీగల్లాగ ఎగురుకుంటూ, ఆడుకుంటూ, పాడుకుంటూ సరదాగ ఉండాల్సిన వయసులో ఈ భయంకరమైన అలవాటుకు గురయితే వారి భవిష్యత్తు ఎలా గుంటుందో కూడా ఒక్కసారి ఆలోచిస్తే అగమ్యగోచరమనేచెప్పాలి.

వీటిని తీసుకుంటే మనిషి ఎలా బాహ్యప్రపంచాన్ని మరుస్తాడో, ఎలా తీసుకోవాలో యిప్పటికే కొన్ని టి వి. సీరియల్స్, పత్రికలలో సీరియల్స్ విప్పిచెప్పాయి వాటిని అలవాటుచేసేంతగా విప్పిచెప్పాయి విమర్శలు కూడా చెలరేగేయి. వాటి వాడకంవల్ల నష్టం ఏ తీరున వుంది? అదీ ప్రస్తుతం తెలుసుకోవల్సింది. పై ఊర్లలో పెద్దచదువుల నిమిత్తం ప్రత్యేక సదుపాయాలతో వుంచిన పిల్లల కాలేజీతొలిమెట్టులోనే వీటి సాహచర్యం వల్ల చెడిపోతున్నారు. అలాగే స్పర్ధ ఎక్కువైన ఈ విద్యవలన కూడా కొందరు తామేం నిలబడగలమ




నిరాశా నిస్పృహలతో కూడా వీటిని అలవాటు చేసుకుంటున్నారు.

పెద్దలు తమకున్న అభిరుచులు, వ్యాపకాలు మానేసి, పిల్లలపైనే దృష్టిపెట్టుకుని శ్రద్ధ తీసుకున్న సందర్భాలలో కొందరు వీటిబారినుండి తప్పించుకోగల్గుతున్నారు. అది పిల్లలను వేరే ఊర్లలో వుంచినవారికి సాధ్యంకాదు.

ఈ అలవాట్లకు లోనైనవారు కాలేజీ చదువు పూర్తి చేయలేరు. ఆ అలవాటు అంత భయంకరమైనది. రక్తం త్రాగే పిశాచిలా మనిషిలోని సారాన్ని పీల్చి పట్టికట్టివంటి అస్తిపంజరంలాంటి దేహాన్ని మిగులుస్తుంది. దోర జామపండులా నిగనిగలాడాల్సిన యువతీయువకులు, లోతుకుపోయిన కళ్ళతో, పీక్కుపోయిన చెంపలతో కళావిహీనమైన వదనాలతో, శూన్యమైన జ్ఞానంతో నామమాత్రంగా బ్రతుకుతారు. ఎందరో తల్లి తండ్రులు పిల్లల్ని చదువుమానిపించి యింటికి తెచ్చి, మార్చడానికి యత్నిస్తున్నారు.

పోస్టుగ్రాడ్యుయేషన్ లెవల్లో టీనేజ్ దాటుతుంది. అప్పటివరకూ యిటువంటివాటికి అంతో యింతో దూరంగా వున్నవారు ఈ స్థాయికి వెళ్ళగలుగుతున్నారు.

ఈ విషయంలో పిల్లలను పూర్తిగా తప్పు పట్టడానికి వీల్లేదు. మంచి కుటుంబ




వాతావరణంలో వున్న పిల్లలు వీటిజోలికి వెళ్ళటంలేదు. అందుకనే అటు పెద్దలకూ పిల్లల్ని ఎంతచేతకానితల్లయినా ఆరు నెలలవరకూ పెంచగలదు. తరువాతి పంథొమ్మిది సంవత్సరాలే కష్టం అనుకోవాలి. లేదా పిల్లలైనా, తల్లిదండ్రులను అవసరాలకు అడిగినట్లే అభిమానాన్నీ బలవంతంగా నైనాపొందాలి. కుటుంబ వాతావరణంలో సామరస్యాన్ని పెంపొందించుకోవాలి.

పరీక్షలు తెలివికి కొలబద్దలు కావు. జీవితానికి దర్పణాలు కావు. ఎన్నోరకమైన వృత్తివిద్యలున్నాయి. సాంకేతిక విద్యలున్నాయి. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీములున్నాయి. జనావాసానికి దూరంగా పచ్చనిప్రకృతిలో జీవించే గురుకుల వాసాలున్నాయి. పల్లెలెక్కువైన మనదేశంలో పల్లెలో జీవించవచ్చు. అంతేగాని విషపుకోరల్లో యిరుక్కున్నట్లు పిల్లలు ఈ అలవాటుకు గురికాకూడదు.

అలాగే తెలివి ఓపాలు ఎక్కువైతే అతి చురుకుతనం. పాదరసంలా ఒకచోట నిలువనిబుద్ధి వుంటాయి. ప్రతీదీ చూసి తెలుసుకోవాలని యిటువంటి ఊబిలోకి దిగే పిల్లలు ఎంతో భవిష్యత్తు కోల్పోయినట్లే! దేశానికి వుపయోగపడే ఒక్కో భావిపౌరుడూ యిలా పతనంచెందితే యింక దేశమెలా ప్రగతి సాధిస్తుంది. మనదేశపు పిల్లలకు కష్టపడి పైకిరావడమే ప్రగతికి బాటని తెలుసుకోవాలి. మన వాతావరణానికీ, నైతిక జీవనానికీ ఈ మత్తుపదార్థాలు ఏంతమాత్రం పడవు. □

నిత్య నూతన సీరియల్



జరిగిన కథ– 57 : రంగారావుగారు దొరసానిని వివాహం చేసుకుంటారు. దేవదాసి ప్రతిరోజూ దేవాలయానికి పోయి స్వామిని సేవిస్తూ ఉంటుంది. అరుంధతి ఆరోగ్యం చెడిపోతుంది. గణాచారి తన నివాసం దేవాలయంలోకి మారుస్తుంది. సుసానీ ఇంగ్లాండ్ కెళ్ళిన తరువాత రంగారావు బియాట్రిస్ అనే ఫ్రెంచ్ వనితను తీసుకువస్తాడు. రంగారావు వ్యాధిగ్రస్తుడవుతాడు. తిరిగి వచ్చిన సుసానీకి బియాట్రిస్ వ్యవహారం తెలుస్తుంది. హరప్ప నాయడు కోటకు అధికారి అవుతాడు కుమారస్వామికి కళాశాలలో ఉద్యోగము చాలా కష్టంగా ఉంటుంది.

(గత సంచిక తరువాయి)

కుమారస్వామి ప్రొద్దు గ్రుంకి యింటికి పోయెను. చిన్న ధర్మారావు రెండేండ్ల వాడు. తండ్రి ఇంటికి పోయినంతనే ఆనాడు తండ్రి వద్దకు వచ్చెను కుమారస్వామి కొడుకును పట్టించుకొనడు. అది శ్యామలకు కోపము. మీది కురికిన కుమారుని కుమారస్వామి "ఒహో! ఈనాడేదో కొత్త ఉన్నది" అనెను. పిల్లవానిని తీసుకొన్నాడు కాదు.

శ్యామల: అంత యిష్టము లేనిది పిల్లలను కనుట ఎందులకు?

కుమార: నీవు దొంగతనము చేసి నా మీద నెట్టుచున్నావే! అని నవ్వెను. శ్యామలయు నవ్వెను. ఆ నవ్వులో కుమారుని తీసికొన [illegible]నది కాదు.

కుమార: నేడు మంగమ్మగారు వచ్చినదా?

శ్యామల: మీరు వచ్చినదెచ్చుట నుండి?

కుమార: మాష్టరుగారింటికి వెళ్ళినాను.

శ్యామల: ఎప్పుడో దేవుని కళ్యాణోత్సవ మట గదా?

కుమార: ఇంక అయిదారు నెలలున్నవి. నీకెవరు చెప్పిరి.

శ్యామల: మంగమ్మగారు చెప్పినది. ఆమె యింధాకటి నుండి యిచటనే ఉన్నది.

కుమార: ఆమెకు కళ్యాణము మాట ఏమి పట్టినది?

శ్యామల: కళ్యాణ మంతయు ఆమె మీదుగా పోవునట్టున్నది.

కుమార: ఏమిటి కథ?

శ్యామల: ఆమె అనాటికి స్వామికి ఎన్నియో చేయునట. పది పదునొకండు వేలు వ్యయపెట్టి స్వామికి తన యిష్టము వచ్చినట్లు చేయునట!

కుమార: జమీందారుగారు ధర్మకర్త, యామెయా? వారేమను చేయనీయరు.

శ్యామల: అబ్బాయికి నిద్ర వచ్చుచున్నట్లున్నది. ఇటు తెండు.

మరునాడు కుమారస్వామి మంగమ్మ యింటికి పోయెను. వాలికి చొక్కా తొడిగిరి. చిన్న టోపి పెట్టిరి. కుమారస్వామి మంగమ్మతో అన్ని బాగుగానే ఉన్నవి. కాని వాలికి "నెక్ టై కట్టలేదేమి?" అని వ్రక్కనేదో గుడ్డ పీలిక ఉండగా, దానిని వాని మెడకు బిగించెను. మంగమ్మ "అది చచ్చిపోవునయ్యా!" అనెను. కుమారస్వామి చచ్చిపోయినచో దీని ఫోటో కూడ బల్లమీద పెట్టుకొనవచ్చును" అనెను. మంగమ్మ "నీవు మా యింటికి రావలదన్న రాకుండ మానవు. వచ్చినచో నీ నోరూరకుండదు–

కుమార: లజ్జాభిమానములు వదలిన తరువాత ఏమి అన్నను మనసు కష్టముగా ఉండదు. మనస్సు లజ్జాభిమానములను వదలునది రెండు విధములుగా– ఒకటి మనస్సును పరిపక్వము చేసికొని యోగులగుట వలన; రెండవది మనస్సును మహాకలుషితము చేసికొని, ఒకదానిని గురించి ఊహించినందువలన, లాభము లేనంత వ్యసనము పెంచుకొనుట వలన, మనస్సును పాపమునందు బహుధా నిమగ్నము చేసి యెంత దూరము చేయును? అప్పటికి ఛీ అని ఒక మొండి వైరాగ్య ముదయించును. ఇప్పటి యీ కేషబ్జీ మతం మొదలైన మతముల వారి సిద్ధాంత మిదియే. ప్రేమయే భగవంతుడందురు. సర్వ భూతముల యందును దయ ఉండవలయునందురు. తనయందు వలెనే సర్వభూతములయందు దయగల వాడేని వానికి స్వార్థమేమున్నది? అన్ని భూతముల యందును సమానత కలుగుటయే మోక్షము. అది యింద్రియములను నియమించి చేయమన్నారు మన పూర్వులు. ఇంద్రియములకు ప్రవృత్తి కల్పించి చేయుమనుచున్నారీ నూతనులు. నియమించుట నిశ్చయమైన మార్గము. బహుధా ప్రవృత్తి కలిగించుకొనుట యెచ్చటనో ఫలవంత మగును.

మంగమ్మ: (చేయి మంగమ్మ వైపునకు, జూపించి) ఇచ్చుట. నీకది యిష్టము లేనిచో (వాలి వైపునకు చూపించి) ఇచ్చుట.

మంగమ్మ: ఇది వఱకే మమ్మిద్దఱి నొక రాశిలో చేర్చితివి.

కుమార: ఎవరి నెవరి నొక్కొక్క రాశిలో చేర్చవలయునో నాకన్న వేణుగోపాల శతకము వానికి బాగుగా తెలియును.

మంగ: ద్విపద కావ్యమ్ము, ముదిలంజ, దిడ్డి కంత– ఇవి మూడు నొకరాశి అన్నాడు.

కుమార: గౌరన్న కెంత కోపము వచ్చినదో?

మంగ: పాల్కురికి సోమనాధునకెంత రావల యునో?

కుమార: చెన్నమల్లు సీసములు వ్రాసిన అతనికి ద్విపద కావ్యము వ్రాసిన దోషము పోయినది.

మంగ: అవి నాకు వినిపింతునంటివే?

కుమార: నీకు వినిపించుట నాకర్మ మేమి కాలిన దమ్మా? నిక్షేపముగా మిషనరీ వారు నూటపాతిక రూకలు జీతమిచ్చుటయేమిటి? నేను నీ కొలువు చేయుటయేమి? అందులో అడకొలువు.

వాలి కిచకిచ నవ్వింది.

కుమార: ఈ ద్రాభ నవ్వు లెందులకు? తాను నాకన్న యేమి వెలగబెట్టినాడు? పచ్చి కాఫీ తాగని వెధవ?

మంగ: నీవు మాటి మాటికి వాలిని తిట్టకు.

కుమార: నేడు వాని మొగము చూచినచో నాకొడలు మండిపోవుచున్నది. వీనికి దొర టోపీ యేమిటి. టోపి పరువంతయు పోయినది.

మంగ: ఇంక నీకు సెలవు లెన్నాళ్ళున్నవి?

కుమార: పగలు పీడగానున్నది కాబోలు!

మంగ: నీ యిష్టము వచ్చినట్లు మాట్లాడుము! నాకేమి పీడ?

కుమార: నీ యింటికి వచ్చినచో నిదేనమ్మా! ఏదో ముచ్చటగా నిన్నొక మాట అనవలెననిన నీకు

ముక్కు బారెడు. వాలి నేమైన ననవలె ననిన వీని కసలు ముక్కేలేదు– "వీనికసలు ముక్కే లేదు" అని సంగీతముతో ననజొచ్చెను.

మంగమ్మ : నేను లోనికి, పోవుచున్నాను.

కుమార : నేనంత లోనికి రాలేను– ఇ రువురును సోయి చావడిలో కూర్చుండిరి. చెంగ్రలావు వచ్చెను.

చెంగ : కుమారస్వామిగారూ! మీరు చూచితిరా?

కుమార : చెంగ్రలావూ, నీవు విన్నావా!

మంగమ్మ : ఆయన చూచినదేమిటి! ఈయన న్నదేమిటి?

చెంగ : ఏమిటా! మీ యిద్దరి గురించి పిల్లలు గోడల మీద వ్రాసినారు.

కుమార : మంచి పని చేసినారు. ఇంతకు మంగమ్మగారికి మంచి రోజులు.

మంగ : దుర్మార్గులు వేయి రీతులనందురు. నీవు దుఃఖించవలసినపుడు హాస్య మాడెదవు. తాటి చెట్టు క్రింద నిలుచుండి పాలు త్రాగినను కల్లే యందురు.

కుమార : నేను తాడి చెట్టు క్రింద నిలుచుండను లేదు; పాలు త్రాగనులేదు. కల్లనుకొనిన నాకేమి భయము. కల్లు వట్టి కర్మ కర్త లేదు. క్రియలేదు. "వాడు కల్లు త్రాగెను"లో వాడు, త్రాగెను లేదు. వట్టి కల్లున్నది. నాకేమి నష్టము!

మంగ : నీ చమత్కారము నా మొగము వలె నున్నది.

కుమా : దానికేమి! ఎనుబది వేలు సంపాదించినది.

మంగ : వారట్లు వ్రాసిరనగా నీకేమియు మనస్సునకు కష్టముగా లేదా యేమి? చెప్పుము.

కుమార : మీ యింటి పేరేమిటి? పలుపులేటియా, పసుమర్తియా! ఏదో "పి" అను అక్షరమున్నది. నేను దానికి పిచ్చియని అర్థము. చెప్పెను. పిచ్చి మంగమ్మగారూ! లోకము మీకు మేలు చేయు చున్నది. పరులను గూర్చి మిథ్యాప వాదములు పలికినవారు, వారి పాపములు పంచుకొందురు. నేనిది వఱకు చేసిన పాపమే నెడీ జనమంతయు పంచుకొనుచున్నది. నీకు మంచి రోజులు దగ్గఱకు వచ్చినవి. నీ యందు సద్గుణమే తప్ప దుర్గుణము నాగు గోచరించలేదు. నీ పాపములు నశించు చున్నవి. ఇంక నైదారు నెలలో నీ వేమగుదువో యెవరికి తెలియదు.

మంగ : నాయనా! తెలియక పాపము చేయుదు మనుకొనుము. మన మనుభవించనే వలయునా?

కుమార : తెలియక పసిపిల్లవాడు నిప్పు ముట్టు కొనెను. అది కాలకుండ మానునా?

మంగ : నీవింత తెలివికలవాడ వెట్లయితి?

కుమార : చంద్రునకంత కాంతి యెట్లు వచ్చినది?

మంగ : నీవు వంకరగా తప్ప సరిగా మాటాడలేవు.

కుమార : ఇంకను దొడ్డి త్రోవనే యున్నారా.



వేయి పడగలు

మంగ : నేనదికాదు చెప్పునది. నీ యర్థము సరియై ఏదియో యొక యలంకారము లేకుండా మాటాడవని. వంకర యన్న వక్రోక్తి యని.

కుమార : ఆ ప్రసంసా పత్రము వ్రాసి నా మొగానం బాఱవేయుదు. వీరుద్యోగము తీసివేసినచో మరొకచోటం దెచ్చుకొందును.

మంగ : నావంటి దానికే నమస్కారము చేసినచో నన్నుబోలి బ్రదుకమన్నదట!

కుమార : నోరార అనుకోరాదా! నావంటిదాని కని మర్మమెందులకు?

మంగ : చెంగల్రావూ!. వాలినెవరో పిల్లలు బెద్దలతో కొట్టుచున్నట్లున్నది. వాడూరకే అఱచుచున్నాడు. పోయి తీసికొని రమ్ము.

కుమార : వాలి పీకు దొరికెనా, కొన్నారా?

మంగ : ఇదివఱకు చెప్పితిని. కాదా!

కుమార : మఱచిపోయినాను.

మంగ : కాదేదో ఎత్తు వేయుచున్నావు.

కుమార : ఎత్తు కాదు, పల్లమే.

మంగ : దీనిని సాహెబెవడో ఆడించుచు వీని తల్లితో బాటు తెచ్చెనట. తల్లికి విద్య వచ్చును. ఇది దాని వెంట వెంటనే తిరుగుచుండెనట. చెంగలరావు దీనిని తల్లికి, కొంచెము దూరముగా పోనిచ్చి, దీనికేదో మందు పెట్టెను; ఆ మందు తిన్న కోతులు, మృగములును, పెట్టిన వాని వెంట వచ్చునట. కొంత సేపైన తరువాత సాహెబు చూచుకొనగా పిల్ల కనిపించలేదు. ఇది బెజవాడలో జరిగిన పని. చెంగలరావు దీనిని తెచ్చెను.

కుమార : మరి దీనికి చెంగలరావు నందుకన్న నీ యందెక్కువ ప్రేమయే!

మంగ : ఆ మందు మత్తు నాల్గు రోజులుండును.

కుమార : చెంగలరావు కోతినెందుకు తెచ్చినట్లు?

మంగ : ఊరకయే.

కుమార : పాపము! దాని తల్లి యెంత యేడ్చుచున్నదో! నిర్ఘయము తమకు లభించుటయే చూచుకొందురుగాని. ఆ వస్తువో, మనిషియో నష్టమైనందు వలన కలవారి కెంత దుఃఖము పుట్టునో యోచించరు. ఇది కనబడక పోవుట వలన తల్లి కోతి చనిపోయి ఉండవచ్చును.

మంగ : నీ మనసు చిత్రమైనది. ఉండి యుండి అట్లు స్వర్గ వీధులకు పోవునేమి?

కుమార : నేను చెప్పినది తెలిసినదా?

మంగ : నీవు నన్ను నిందించుట లేదు. ఇది చెంగలరావు చేసిన తప్పు.

కుమార : కోతి చెడిపోయినది. మంగమ్మ: ఇద్దఱమొక్కసారియే బాగుపడెదములే?

కుమార : నేనంత యర్థమనుకొనలేదు.

మంగ : నీకును కొంత పుణ్యముండకపోదు.

కుమా : పుణ్యమనకుము! ఫలమనుము.

మంగ : అవును. మీరింకను బాగుపడి ఋట్టు కట్టవలసినవాండ్రు.


సెలవులైపోయి మఱల పాఠశాలలు తెఱచిరి. కుమారస్వామి ఒక గ్రంథము పాఠము చెప్పుచుండెను. ఆ పుస్తకమునందౌ చిత్యము లేదు. గుణములు లేవు. శబ్దగతార్థగత వాక్యగత దోషములు సమృద్ధిగాన్నవి. అతడు ఏనుగు వృద్ధి పుస్తకమచట బెట్టి విద్యార్థుల కుపదేశించెను. "ఎవడో యొక గ్రంథము వ్రాయును, వాడు పండితుడు కూడనై యుండవచ్చును. మహా కవికొక్కనికే యౌచిత్యము తెలియును. ఔచిత్య మెరుగనివాడు వ్రాసిన గ్రంథము తగులబెట్టవలయును. పాఠ్య గ్రంథములు నిర్ణయించువారి నాశ్రయించినచో, నెట్టి గ్రంథమయినను బాఠ్యగ్రంథముగా నిర్ణయింపబడును. ఆ సభవారు పుస్తకములే చదువరు. ఇది ఫలాన శాస్త్రిగారు వ్రాసిరి. ఆయన చాల మంచివాడు. ఏదో పది డబ్బులు వచ్చును. వాడు సంతోషించునని పుస్తకములు వేయుదురు. ఇది వర్తకము కన్న కనాకష్టమయిపోయినది. తప్పులున్నవనుట తప్పు అసలిన్ని పుస్తకము లెందుకు? ఆరు సంవత్సరముల్లు మీరందరు స్కూలు ఫైనలుదాక తెలుగు చదివితిరి, తరువాత నాలుగేండ్లు చదువుదురు. ఇప్పటికి "ఉత్తునకు సంధి నిత్య"మనగా తెలియదు. "జలజాతాయత నేత్ర"యన్నచో అర్థము తెలియదు. మొన్న నీ పెద్ద మనిసి లేచి కీచక వధ పాఠము చెప్పుచుండగా పాండవులు విరాట నగరంలో ఎందుకున్నారని అడిగెను. పది పుస్తకములు చదువుడని మీ మొగాన కొట్టుటయే కాని మీకు చదువు వచ్చుచున్నదా? లేదాయను విచారణ లేదు. ప్రతివాడును పరీక్ష అగుచున్నాడు. క్రొత్త పద్యమిచ్చి అర్థము చెప్పుమనగా ఎవడును చెప్పలేడు. పుండరీకమనగా వ్యుత్పత్తి యేమిటి? సైరంధ్రికి వ్యుత్పత్తి యేమిటి?– ఇవి ప్రశ్నలు. ఇంక తెలుగు పరీక్షా పత్రములలో పాఠ్య గ్రంథములు మారుట తప్ప స్కూలు ఫైనలుకు, యఫ్.ఏ.కు, బి.ఏ.కు ప్రశ్నలన్నియు ఒకటే మోస్తరు వ్యాకరణ విషయములు ఎఫ్.ఏ.కు అవియే. ఎమ్.ఏ.కు అవియే పరీక్షా పత్రమిచ్చువాడు తాను తెలివిగా నీయవలయునని ప్రయత్నించుటయే కాని ఆ తరగతి విద్యార్థుల కెంతవరకీయవలెనన్న విచారణ లేదు. ఇంగ్లీషులో వ్యుత్పత్తులు ఎం.ఏ. కడుగుదురు. స్పెషల్ యింగ్లీషువారి నడుగుదురేమో! తెలుగులో థారుథారము దగ్గఱనుండి అడుగుదురు. ఈ తెలుగు వ్యాకరణము సరిగా వచ్చునవారు మన ఉపన్యాసకులలో, పండితులలో ఎవరైనను గలరా? ఒకరిద్దరున్నచో ప్రయోజనమేమి? విద్యార్థికి పద్యాన్వయము, బహుశబ్దార్థము, సంప్ర

మీరు పింఛనుదారులా?

అయితే.....

నెలవారీ ఆదాయ పథకం లో

పెట్టుబడి పెట్టండి.



ముఖ్యాంశాలు

- పొదుపు ఖాతాలు నిర్వహించే ఏ పోస్టాఫీసులోనైనా ఈ పథకం క్రింద ఖాతా ప్రారంభించవచ్చు.
- రు.5000లు కనీస పెట్టుబడి. రు.2 లక్షలు గరిష్ఠ పెట్టుబడి (ఇద్దరు మేజర్ల సామూహిక పెట్టుబడి రు.4 లక్షలు).
- సాలుకు 12% చొప్పున ప్రతినెలా వడ్డీ చెల్లింపు.
- రు.10,000ల పెట్టుబడికి ప్రతినెలా రు.100ల వడ్డీతో పాటు పరిపక్వత కాలానంతరం (ఆరు సంవత్సరాలు) 10% బోనస్ కూడా చెల్లింపబడును.
- సెక్షన్ 80-L క్రింద ఆదాయం పన్ను రాయితీ కలదు.
- నామినేషన్ సౌకర్యం వుంది.

12%
వడ్డీ +
10%
బోనస్

తెలుగు సమాచారం

వివరాలకు:
మీ సమీపంలోని పోస్టాఫీసులో,
కలెక్టరు కార్యాలయంలోని తాసిల్దార్ని లేదా
జాతీయ పొదుపు సంస్థ జిల్లా పొదుపు అధికారిని లేదా
ఈ సంస్థ ఏజంట్లను సంప్రదించండి.

కమీషనర్
చిన్నమొత్తాల పొదుపు సంస్థ
తిలక్‌రోడ్, ఆబిడ్స్, హైదరాబాదు
ఫోను 232939/234412

దాయము, పురాణ కథా సంథానము తెలియకుండ చేసి, వానికి వ్యాకరణము, ప్రకృతులు, వికృతులు, వ్యుత్పత్తులు చెప్పి ప్రయోజనమేమి? ఇన్ని దుష్ట గ్రంథములు— చెప్పుటకన్న ఒక సద్గ్రంథము చెప్పినచో చాలును. తెలుగు సిలబసు ఇంగ్లీషు దానినిబట్టి వ్రాసిరి. అక్కడ పద్య ప్రబంధ మున్ననిక్కడే పద్య ప్రబంధము. అచ్చట నాటకమున్న ఇచట నాటకము. అచట నాందిట్రైల్సు, గద్యపు స్తకములున్న ఇచట రెండు గద్య పుస్తకములు! అంతియే కాని, ఆ భాషా సంప్రదాయమేమి? యీ భాషా సంప్రదాయమేమి ఏ భాష నెట్లు చెప్పవలెనని విచారించిన వారెవరు ఒక్క పెద్ద బాలశిక్ష చిన్న తనములో గట్టిగా చెప్పినచో తెలుగు రాకపోవుట సగము పోవును. విద్యార్థులకు చదువు వచ్చుట యెందులకు? పుస్తకము అమ్మినచో డబ్బు వచ్చును. పరీక్షా పత్రములిచ్చి నందులకు డబ్బు, దిద్దినందులకు డబ్బు వచ్చును. ఇన్ని పుస్తకములున్నగాని ఎక్కువ పరీక్షా పత్రములిచ్చుటకు వీలుండదు. విశ్వ విద్యాలయములోని ఆంధ్ర భాషాబోధనము బాగుండవలయు నన్నచో హైస్కూళ్ళలో తెలుగు చెప్పు పద్ధతి అంతయు మారవలయును. ఇన్ని పుస్తకములు తీసివేయవలయును. అందరు అన్ని రీతులుగా పాటము చెప్పుదురు. పరీక్షా పత్రమిచ్చిన వాడు తాను చెప్పినట్లే ప్రశ్నలిచ్చును. అతడున్న కళాశాలలో చదివినవారికి లాభము; తక్కినవారికి నష్టము స్కూలులో చేరిన పరీక్షలలో అందరు ఉత్తీర్ణులై విశ్వ విద్యాలయ పరీక్షలలో తప్పుట కిదియొక హేతువు! ఏది ఎట్లున్నను చదువుటకు ఆహ్లాదము కలిగించు గ్రంథములైన ఉన్నచో ఎట్లో యొకట్లు చదువవచ్చును. ఎద్దు నమ్ముటకు వచ్చు లంబాడి వాండ్రు జొన్న రొట్టెలు తెచ్చుకొందురు. అవి వారింటి వద్ద బయలుదేరునప్పుడు చేయించి

వేయిపడగలు

మూట గట్టుకొని వత్తురు. ఎన్ని దినములైనను సరే, మూటలో ఉండి యొక్క రొట్టె తీయుట, తినుట, నీరుత్రాగుట. యిది వారి భోజనము. మన యీ పాఠ్య పుస్తకములా రొట్టెలవలె నుండును. వానిని చదువు వారము మనమును లంబాడీవారి వలెనే ఉన్నాము. వారెద్దు నమ్మి లాభము తీయుదురు, మనము మన పరీక్షలనమ్మి ఉద్యోగములు తెచ్చుకొందుము.

కుమారస్వామి యదృష్ట మతనికి తెలియకుండ తెర వెనుక నడువడ నారంభించెను. అతని యుద్యోగము సంవత్సర మధ్యమున తీసి వేయుటయా, సంవత్సరాంతమున కేనా అని విచారణ పుట్టెను. సంవత్సర మధ్యమున నైనచో నతడు దావా వేయవచ్చును. అందు చేత సంవత్సరాంతమునకే నిర్ణయించబడెను. అతనిని తీసి వేయుటకు హేతువులు కల్పించబడెను. అతడు చెడ్డ పేరు కలిగిన మంగమ్మ యింటికి రాకపోకలు జరుపుచున్నాడు. దాని వలన విద్యార్థులకు సరియైన ఆదర్శ ముండదు. అతడు విశ్వ విద్యాలయము, విద్యా పద్ధతి సర్వమును తిరస్కరించును. దాని వలన విద్యార్థులకు తాము పొందుచున్న విద్యా పద్ధతి యందు ద్వేష ముప్పతిల్లి వారి పురోభివృద్ధికి భంగము కలుగును. అతడు క్రైస్తవ మతమును నిందించును. క్రైస్తవ మతము సర్వ మతములలో ఉత్తమమైనది. ప్రజా స్వామికాభిప్రాయములు, సర్వజనసామాన్యత మొదలైన ఉన్నత భావములా మతములోననే యున్నవి, ఫలితము కుమారస్వామి ఉన్నత భావములకు వ్యతిరేకి. అభివృద్ధికి ప్రత్యర్థి, మనో వికాసమునకు పరిపంథి.

అతడు కళాశాలలోని విద్యార్థులతో కలసి మెలసి ఉండును. అట్లున్నచో బాలుర యందు విధేయత ఉండదు. అతడు ప్రసంగించునపుడు కుఱ్ఱవానివలె మాటాడును. బాధ్యత తెలియదు. దాని వలన విద్యార్థుల శీలమునందు పలుచదన మేర్పడును. ఎన్ని విధముల చూచిన అతని వలన కళాశాల పురోభివృద్ధికి భంగకరముగా ఉన్నట్లున్నది. ఈట్సునుదొరయు మరి కొందఱుపన్యాసకులును విచారించిరి. పైని విశ్వ విద్యాలయము వారడుగుదురు. ఈ దోషములు తగినంతవో, కావో! మరి కొన్ని క్రొత్త దోషములు చూపించవలయును. కొన్ని దోషములు కల్పించిరి. కళాశాలలో విద్యార్థినులున్నారు. వారి యెదుట కుమారస్వామి అసభ్యముగా మాట్లాడెనని ఒకటి; అతడి తరోపాధ్యాయులను నిందించవలసినదిగా విద్యార్థులను ప్రబోధించెనని రెండు, దీనికి ఋజువేమిటి? కొందరు క్రైస్తవ విద్యార్థుల చేత కుమారస్వామి అట్లు చేసెనని ఉత్తరములు వ్రాయించిరి. "కుదిరె పతకమిప్పటికి" అన్నట్లయినది. కళాశాలలు మూయక ముందు పది పదేను రోజులింకనున్నవి. కుమారస్వామి పాఠము చెప్పుచుండెను. గ్రంథములో శివ విష్ణు బ్రాహ్మస్తోత్రములు కలవు. స్తోత్రములన్నియు నొకటిగానే ఉన్నవి. ఒక విద్యార్థి లేచి "ఇంత మంది దేవతలేమిటి?" అని ప్రశ్నించెను.

కుమారస్వామి : "అబ్బాయి! ఈ ప్రశ్నకు సమాధానము నేను చెప్పెదను. మీకు నేను విషయము తెలియవలెనని బోధించుచుంటిని. మీకు చక్కని వివేకము కలుగవలయునని నా ఉద్దేశ్యము. అది నాకు విషమగుచున్నది మనిషి బ్రతుకుట కనేక మార్గములున్నవి. లోకమున చాల మంది పురుషులు తాము దుర్నీతిపరులై పైకి చాల పెద్ద మనుష్యులవలె అంటింతురు. కొందరు సృష్టిలోని పరమ రహస్యము, దానిలోని విషాదచ్ఛాయలు మనసులో నుంచుకొని, హృదయము వానిచేత దహింపబడిపోవుచుండగా పైకి చాల ఉత్సాహముగా ఉందురు. హృదయము, సృష్టి భావమే ఎరుగని కితవులకు బాహిరములైన అల్ప విషయములందు మిక్కిలి పాటింపు. మీరు వారికి సానుకూలపడుచున్నట్లు తోచుచున్నది. నాకేమియు నష్టము లేదు" అనెను. విద్యార్థి అయ్యా, మేమడిగిన దానికిని తమురు చెప్పిన దానికి సంబంధము లేదు.

కుమార : ఆ సంబంధము పైకి కన్పించుట లేదు. ఆ దుర్మార్గ మంతయు మనలో ఉన్నది. ఎంత వఱకు యధార్థ విషయమును మన్నించకుండుట, ఆ యధార్థ విషయమును ప్రబలింపజేయుట!

కుమారస్వామి పదునేను దినములు కన్నులు మూసికొని గడపెను. వేసవి సెలవులారంభించు చుండిరనగా అతనికి మూడు నెలలు ముందుగా మీ

ఇటీవల కడప ఆకాశవాణి క్యాజువల్ కళాకారుల (సంగీతం) సంఘం సమావేశంలో పాల్గొన్న గౌరవాధ్యక్షులు శ్రీ పి. సాంబశివయ్య, అధ్యక్షుడు శ్రీ టి. వి. సుబ్బారావు కార్యదర్శి శ్రీ హెచ్. హృషీకేశవరావు, కోశాధికారి శ్రీ జి. వి. ఎల్లయ్య, ఉపకార్యదర్శి శ్రీ జి. రమణ, ఉపాధ్యక్షుడు శ్రీ సుబ్బారాయుడులని చిత్రంలో చూడవచ్చు.



నిర్మాణ కౌశలంలోని కొన్ని మరపురాని అందాలను కోరమాండల్ సిమెంట్‌తో శాశ్వతం చేయండి.



ఎన్నో రోజుల సునిశిత యోచన – చక్కని నమూనాను కొంగ్రొత్త పద్ధతిలో నిర్మించాలనే తపన – గంటలకొలదీ శ్రమ – చివరకు మీ కట్టడం రూపుదిద్దుకొని మీ ముందు నిలిచినపుడు కలిగే **అలౌకికానందం – అదే మీ జీవితంలో మరపురాని మధురానుభూతి.**

- మీ అంతరంగాన్ని బాగా అర్థం చేసికొని మీ అవసరాలకు సరిపడే విధంగా తయారుచేయబడినశక్తివంతమైన సిమెంట్.
- 'కోరమాండల్ సిమెంట్' – కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వారి తయారీ.
- నాణ్యత కోసం, శక్తివంతంగా చేయడం కోసం, మన్నిక కోసం, ప్రతిచిన్న విషయాన్నీ వేయికన్నులతో పర్యవేక్షించి తయారుచేసిన సిమెంట్ – 'కోరమాండల్ సిమెంట్'.
- మా ఉత్పత్తి, కంప్యూటర్ల పర్యవేక్షణతో – నిరంతర పరీక్షలతో – నాణ్యతా నిబంధనలతో – ప్రతి అడుగుకీ ఎక్స్‌రేలతో – క్షుణ్ణంగా శోధింప బడుతుంది.
- నాణ్యత మా ధ్యేయం – ఇప్పుడే కాదు, ఎల్లప్పుడూ.

వ్యాపార విచారణలకు:


రిజిస్టర్డ్ ఆఫీసు:

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్.

1-2-10, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాదు-500 003.
టెలిఫోన్: 842034/840116

ప్రాంతీయ ఆఫీసులు:

5వ ఫ్లోరు, దేర్ హౌస్ ఎనెక్స్, 44 మూర్ స్ట్రీట్,
మద్రాసు-600 001. టెలిఫోన్: **586322,580073**
4/5 క్వీన్స్ రోడ్, బెంగళూరు-560 001. టెలిఫోన్: 27764



కోరమాండల్ సిమెంట్

శక్తివంతమైన సిమెంటే యుక్తివంతమైన పెట్టుబడి కోరమాండల్ సిమెంటే వాడండి

Sistas/CFL/73/88 Tel-2

యుద్యోగము ముందునాటికుండదని జాబు నొసగిరి. అతడు ఈట్సను దొరను చూచుటకు పోయెను. ఈట్సను కుమారస్వామిని చాల గౌరవించెను. అది మర్యాద లక్షణము.

కుమార : ముందునా టికి నా ఉద్యోగము లేదని తమరు పంపించిన కాగితమందినది.

ఈట్సను : చాల విచారముగా నున్నది. మాకు ధన లోపముగా నున్నది. మిమ్ము తీసివేయక తప్పక వచ్చెను.

కుమార : ఒక మనిసి లేకుండా మీకు తెలుగు చెప్పించుట జరుగదు. నా ఉద్యోగము పోయినదని కాదు చిదానందశాస్త్రియని ఒక పండితుడున్నాడు. ఆయన తర్క వ్యాకరణములలోను, సాహిత్యము నందును మహా విద్వాంసుడు. కాశీలో పదునాలు గేండ్లుండి చదివి వచ్చెను. ఆయనను వేసి కొందురా?

వేయిపడగలు


లేకుండా తుడిచి వేసితిరి. దిగ్దంతుల వంటి పండితులు దేశము నందు దిక్కు- మొక్కు లేకయున్నారు. జమీందారులేమో వ్యర్థులై వ్యామోహితులై, కామ దూషితులైపోవుచున్నారు. వారు పండితులను పోషించరు. ఆ రోజులు పోయినవి. విద్వాను పరీక్షయైనగాని ఉద్యోగములు దొరకవు. దేశమందఱికొంకి చదవులే చదువుదురు. ఇంగ్లీషు చదువారంభించిన తరువాత ఇప్పటికి తెలుగు పూర్తిగా చచ్చినది. దేశ భాషలు నశించినవి. మరియొక్క పది యేండ్లలో భాష్యాంతవైయా కరణుడుగాని, బాధాంత తార్కికుడుగాని, మీమాంసకులుగాని కనిపించినచో చెవి తెగ గోయించుకొందును. మిల్టను వ్రాసిన "ఏరియా పెజిటిగా" మీరు చదివితిరిగదా! పుస్తకములను,

అనుసరింతురు. లోకమున అందరు మనసా యిన్ని దృష్టములయిన ఊహలయిన నూహింతురు. నలుగురును గలిసికొను వఱకచ్ఛీలురవలె నటింతురు. మన విద్యా పద్ధతి చాల దుర్మార్గముగా ఉన్నదని పెద్దలందరికిని తెలియును. అందరును గృహముల యందు సానుభూతి చూపింతురు. సెనేటు సభకు పోయి నంతలో మఱల మాయ క్రమ్మును.

ఈట్సను : మీరు వయస్సుచేత చిన్నవారు. మనసులోనున్న భావములన్నియు చెప్పరాదు. దాని వలన మీ పురోభివృద్ధికి భంగము కలుగును.

కుమార : అయ్యో, అయ్యో! ఈ ఆత్మ వంచన చేత దేశము ప్రళయాభిముఖమైపోవుచున్నది. నావంటి వాడు బ్రతికి ఉండరాదు. తెలిసి తెలిసి యింత ఘోరము చేయుటయా? నాకు నీ మూడు నెలల జీతమక్కఱలేదు. మీరు నాకు డబ్బు పంపినచో





ఈట్సను : ఆయన విద్వాన్ పరీక్ష యందుత్తీర్ణుడయ్యెనా?

కుమార : మీ విశ్వ విద్యాలయమంతయు కలిసి ఎంత మంది ఉభయ భాషా ప్రవీణులను తయారు చేసెనో వారందరును, వారిని పరీక్షించిన వారును గలిసినను చిదానందశాస్త్రిగారితో సరిపోరు. ఆయన బులుసు పాపయశాస్త్రిగారు, అచ్యుయ్య శాస్త్రిగారల వంటివాడు.

ఈట్సను : విశ్వ విద్యాలయ పరీక్ష పొందిన వాడుగాని మాకు పనికిరారు.

కుమార : అవునవును! మఱచిపోతిని. మీ కళాశాలలో మీకు తగినవారుండవలయును. సంస్కృతాంధ్రములు నశించుట యెట్లాయని మీప్రయత్నము. దానికనువైన పండితులనే మీరు తెచ్చెదరు. అట్టివారినే మీ విశ్వ విద్యాలయపు కార్ఖానాలో తయారు చేయుచున్నారు. విద్వానులని పెట్టి మా దేశములోనున్న మహా పండితులందరిని విద్యలను జంపుట ప్రాణ హత్యకన్న మహా ఘోరమైనది.

ఈట్సను : మీరు చాల ఆవేశపరులు; యాథార్థ్యమే చెప్పుచున్నారు. కాని నేను మీరు చెప్పుచున్న శాస్త్రిగారికుద్యోగ మీయజాలను.

కుమార : మీరిచ్చెదరని నేను చెప్పలేదు. మీరెందుకు నన్ను దీసివేయుచున్నారో నాకు తెలియును. అనేక దోషములు కల, ఒక పద్ధతిని నిర్ణయించి, ఈ దోషము నా పద్ధతి చేత సమర్థింప చూచుచున్నారు.

ఈట్సను : ఆ సంగతి నిజమే, కాని యేమి చేయవలయును. దీనిని మార్చుట నా చేతిలో నున్నదా?

కుమార : -మీ అధికారులందరు ఇట్లే అనెదరు. మీరు విడి విడిగానున్నప్పుడు చక్కగా ఆలోచింతురు. అందరును కూడిన వెంటనే "గుడ్డి ఎద్దు చేనిలో పడినట్లు" ప్రాత పద్ధతియే తిరుగ కొట్టెదను. నేనీ పాపపు కూడెట్లు తిందు? మీరు తెలియక చేయుచుంటిరేమో! అనుకొంటిని. బుద్ధిపుర్వకముగా ఇంత వంచన పనికిరాదు. మా హిందువులు పైకి నీతులు చెప్పినను లోపల పరమ నాస్తికులు. మీరంతకన్న! సెలవు తీసికొందను. క్షమించవలయును, ఒకానొకడు నావంటి వాడు లోని మంట దాచుకొనలేడు. దాచుకొన్నచో లోననది వానిని తగులబెట్టును. ఆ మంట బయటికి వచ్చి వాని జీవనాధారమును తగులబెట్టును. లోపల తగులబెట్టి యుత్తమ గతులు లేకుండు చేయుటకన్న బయట తగులబెట్టి తిండికి మాత్రము లేకుండ చేయుట యెక్కువ నష్టము లోనిది కాదు.

అని కుమారస్వామి వెడలిపోయెను. ఈట్సను "నిజముగా ఇట్టి యకల్మష ప్రకృతులకు లోకములో తావు లేదు. వారు చనిపోవలసినదే! వారు కష్టపడవలసినదే! అధికారమున్న చోట ఇట్టి యధార్థ ప్రవర్తన యుం

వారఫలం

23-9-1988 శుక్రవారం నుండి 29-9-1988 గురువారం వరకు

★ **మేషం:** మీరు పత్రికాధిపతులా, రచయితలా, రంగు రంగు వస్తు విక్రేతలా? వ్యవసాయంలో నిమగ్నమయ్యేవారా? పత్రికా ముద్రాపకులా? పాత్రికేయులా, మేలైన వారం. స్త్రీలకు: రచయితలకు, రాజకీయ పరిశీలకులకు మేలే.

★ **వృషభం:** దిన దిన గండంగా యిటీవల కొంత బాధపడిన మాట వాస్తవమని మీరే గ్రహించి ఉంటారు. అనుకూల మిత్ర సహాయమున్నది. వృత్తియందు రాణింపు గల సమయమే. ముందే గ్రహిస్తే మేలేగా! స్త్రీలకు : బంధువర్గీయులతో లేనిపోని మాటలు, అప్పు యిచ్చిన వ్యక్తులతో గొడవ రావచ్చు. గ్రహస్థితి అది!

★ **మిధునం:** గత కొన్ని వారాల కన్నా మేలైన సమయం. అపూర్వ వస్తు సేకరణకు అనుకూలం. స్థిరచరాస్థి వ్యవహారాలు మీకు అనుకూలించ నున్నవి. అభిమానించే వారున్నారు. స్త్రీలకు: అభీష్ట సిద్ధి, ఉద్యోగ వృద్ధి, వ్యాపారాభివృద్ధి.

★ **కర్కాటకం:** వ్యాపారం చేయాలని ఉబలాటం చెందే వారికి అనుకూలం. ప్రయత్నాలకు దిగవచ్చు. శుభదాయక వారం. స్థితి యందు పెంపు. ఇరుగు పొరుగు గొడవలు రాకుండా చూచుకోండి. 'కేతు' గ్రహ విజృంభణం యిబ్బందికి దారి తీయవచ్చు. స్త్రీలకు: ఉత్తముల స్నేహం, ఉద్యోగ వృద్ధి.

★ **సింహం:** రాజకీయాలలో కాలం వ్యయించుట అనవసరం. శుభకార్యాలు కలిసిరాలేదని బెంగపడ నవసరం లేదు. 'గ్రహచారం' అట్టిది. మిత్ర సమాగమమున్నది. ఇచ్చిన ఫైకం తెచ్చుకొనుటకే మీరు గావించే కృషి సాధింపబడుతుంది. స్త్రీలకు: ధన లోపం లేదు. వృత్తిలో మేలున్నది.లాభసాటి బేరాలున్నవి.

★ **కన్య:** కృషి లోపం చేయకండి. ఏ రంగాన తిరిగే వారికైనా అనుకూలమే. కొందరకు తమ కృషి ఫలితం వలన నూతనోద్యోగ ప్రాప్తి, విద్యా వికాసం. బంధువర్గం మూలాన మేలు. రాజకీయరంగానుకూలత చేకూరుట నిశ్చయం. అందుకు ముందే గ్రహించుటకే వార ఫలం. స్త్రీలకు : సభా మర్యాద, ఆరోగ్యాభివృద్ధి.

★ **తుల:** ఆదాయం గల వారం. చేసే వ్యాపారం 'మేలే' అని తెలుసుకోగలుగుతారు. ఒకానొ వ్యవహారం క్లిష్టదాయకమైనా, మీ చాకచక్యం వలన మేలవుతుంది. అతిధి అభ్యాగతుల ఆదరణ గల దినాలు. స్త్రీలకు: ఉత్సాహజనకమైన వారం.

★ **వృశ్చికం:** గ్రహించండి. అమిత లాభదాయక దినం. ఎంతో కాలంగా పోరాటంలో నిలిచిన వ్యవహారం, క్రమంగా ఈ వారాంతాన సానుకూలం కాగలదు. అని గ్రహించాలి. అవసరాలకు ద్రవ్యమందుతుంది. రాజకీయ వాదులకు మేలు. స్త్రీలకు: ఉద్యోగంలో చక్కని అవకాశం, శుభ ప్రశస్తి, మిత్ర సమాగమం.

★ **ధనుస్సు:** వారఫలం శుభదాయకం. అంటే మరేం లేదు. వివాహాది శుభ కార్య ప్రస్తావనలు, రాజకీయాలందు మీ కృషి విస్తారంగా రాణించగలదు. అవసరాలకు కావలసిన ద్రవ్యాదాయం, పుస్తక విక్రేతలకు లాభం చేకూరుట గమనింపదగిన అంశాలు. స్త్రీలకు: సభా గౌరవం, పత్రికారంగాన ప్రసిద్ధి ఏర్పడగలదు.

★ **మకరం:** వ్యాపార నిమిత్తమో, బంధు వర్గీయులను సందర్శించి ముచ్చటించు నిమిత్తమో, మీరు దూర ప్రాంతాలకు వెళ్ళనున్నారు. అలాంటి యత్నం అధికంగా లాభిస్తుంది. స్థిరాస్థి పెంపొందించుకొంటారు. 'విపరీత రాజయోగ' మున్నది. స్త్రీలకు: అనవసరంగా తగాదాలు రావచ్చు. జాగ్రత్త!

★ **కుంభం:** తిరిగి తిరిగి ఒకానొక రాజకీయ వ్యవహారాన మేలు పొందుతారు. విద్యార్థులకు బహు లాభదాయక కాలం. మీ యింట శుభం జరగవచ్చు. 'నా' అనుకున్న వారి సహాయమున్నది. ఆదాయానికి ఎలాంటి లోటు రాదు. స్త్రీలకు : వాహన సుఖం, కుటుంబానందం.

★ **మీనం:** మీకు చేదోడు వాదోడుగా నిలచిన మిత్రులు హటాత్తుగా ఈ వారంలో దూరం కావచ్చు. శుభ ప్రస్తావనలున్నాయి. ఒక వేళ కొందరకు శుభకార్యం సానుకూల మగుటకు, కనీసం నిశ్చితార్థానికి అస్కారం. మీకు గల రాజకీయ పరిజ్ఞానం, వికాసవంతం కానున్నది. స్త్రీలకు: సభా గౌరవం, రచనా విధాన గౌరవం చేకూరుట నిశ్చయం. అదే వారఫల విశేషం.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

డెనా. బీపటితో జగత్తు జగత్తు కాదు. కృత్రిమములైన పద్ధతులున్నగదా వ్యవహారము సాగుట! కృత్రిమము లేనిచో వ్యవహార మెందుకు?" అనుకొనెను. అప్పటికి రెండు జాములైనది. వేసవి యెండలు మలమల మాడ్చుచున్నవి. రోడ్డుమీద ఇసుక సుడులు సుడులుగా తిరిగి గాలిచేత లేచి పారిబోవు జనుల మొగములందు విసరికొట్టెను. బంగాళాలో సుఖముగా గూర్చున్న ఈట్సను, త్రాచువలె వాయువశమున లేచి నిలుచున్న యా మంటి సుడిని చూచెను. అది స్తంభము కట్టినది. గాలి ప్రోగు చేసినట్లున్నది. ఆ మంటి స్తంభము పరివేగ పరిఘూర్ణితమై విచిత్రముగా నిలుచుండి తానున్న యెడ నేత్రదృష్టి కనిపించుటలేదు. ఆ స్తంభమును స్తంభముగా వాయువు దూరముగా తీసికొనిపోయెను. ఆ మహాతపత్తీక్ష్ణ్యమునకు వృక్షములు నీడలీదగినంత సాంద్రత లేకపోయినవి. ఎండ మొగములందు, గూబలందు పరిసిక్తాధరములందు నిప్పులు చెఱగి ఫెడీలుమని కొట్టెను. గూబలు పగిలిపోయెను. పెదవులెండిపోయెను, మొగములు వివర్ణమయ్యెను. వట్టివేళ్ళ తడకల వెనుక కూర్చున్న ప్రాణి - తడికలు తడిపినవాడు తాను కాదు. అయినను - సుఖపడెను. బయటనున్న ప్రాణి తడిపె?నది తానే - యెండచేత మాడెను. ఎంత దుష్టమైన మనో విజృంభణమువలె సాగెను. లోకబంధుడు, జగత్ప్రభువు - ఇనునినుండి యీ తీక్ష్ణ తపమేమిటి ప్రభువు దయారాశియే. ఇది వేసగి మాహాత్యము. వేసగియు తాను చేసిన మేలు తాను చేయును. పొలములు నెఱియలు వడును. అప్పుడు మఱల దున్నినచో పంట సరిగా నుండును. తరుమూల ఫలాదులు, నదీ జలము సుఖముగా ననుభవించలేని కృతక జీవులు" పొలములు దున్నుకొననే వలయును. అక్కఱలేని వెన్నెయి అప్పు దక్కఱ యున్నట్లు తోచెను. సూర్యాతపము చివురాకులపై గంటి కెంపులు కల్గించి బాల దూర్వలపై నసూయ వెడలగ్రక్కి, వాయువీచికలో క్రూరమైన ప్రవృత్తిని వెలార్చెను. శుష్క కుల్యాతటాక ప్రదేశములు ప్రాణమన్నది నిలువ నీయలేదు. కుళీర మండూకాది సర్వ జంతువులును భూవివరములందు త్రవ్వుకొనిపోయి పచ్చి మట్టితో నొకటియై పోయెను, మరల వర్షాకాలము వచ్చునా? అప్పటికి సుబ్బన్నపేట యిట్లే ఉండునా? దేవదాసి, గణాచారి, మంగమ్మ, వసిరిక, అరుంధతి - వీరందరు రేపు వర్షాకాలము చూతురా? కొందరు చూతురేమో? వారైనను యెంతసేపు? ఆ ప్రళయా తపములందు దూరమున నొక చిన్న మేఘము వట్టి యది పెద్దదై నల్లనై నడిమి యాకాశమునకు వచ్చి, నాల్గు చినుకులు చినికి మఱల దూరముగా పోయి మహా వాయు పరిధూతమై ముక్కలు ముక్కలై చెల్లా చెదురయ్యెను. (ఇంకా ఉంది)

సినిమా విశేషాలు

-జి.వి.జి

రేలంగి, రాజేంద్రప్రసాద్ కాంబినేషన్‌లో "పూలరంగడు"

"అన్నా వదినల ఆప్యాయతల మధ్య పూలరంగడిలా పెరిగిన హీరో కథ. మధ్యలో ఈ అనుబంధానికి బ్రేక్ పడుతుంది. ఐతే, ఆత్మీయతను ఎవరూ విడదీయలేరనే సత్యం ఈ చిత్రం ద్వారా చెప్పబడుతుంది. రాజమండ్రి దగ్గర పూర్తిగా గ్రామీణ వాతావరణంలో ఆగస్ట 8 నుంచి 23, సెప్టెంబర్ 8 నుంచి 23 వరకు జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది. పూలరంగడుగా రాజేంద్రప్రసాద్, అన్నగా శరత్‌బాబు, వదినగా వాణిశ్రీ నటిస్తున్నారు." అన్నారు రేలంగి నరసింహారావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వై. సత్యనారాయణ నిర్మిస్తున్న శుభోదయ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో అశ్విని, నూతన్‌ప్రసాద్, బ్రహ్మానందం ఇతర నటవర్గం. సత్యానంద్ మాటలు, రాజ్‌కోటి సంగీతం, బి. కోటేశ్వరరావు ఛాయ, బి. నాగేశ్వరరావు సంయుక్త దర్శకత్వం, సి. హెచ్. సత్యనారాయణ నిర్వహణ, డి. రాజగోపాల్ కూర్పు బాధ్యతలు వహిస్తున్నారు.

"ఇల్లు - ఇల్లాలు - పిల్లలు"

"ఘన విజయం సాధించిన 'వీడు- మనవి- మక్కళ్' అనే తమిళ చిత్రం మాతృక," అన్నారు విశు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పుష్పాభట్, గంగాధరరావులు నిర్మించే స్వాతి ఫిలిమ్స్ వారి పై చిత్రంలో ఈయనతో పాటు 'ఊర్వశి' శారద, చంద్రమోహన్, తులసీరాం, ఆనందబాబు, రాఘువ, రమణమూర్తి, ముచ్చెర్ల అరుణ, దివ్య, దేవి, పౌర్ణమి, కుట్టి పద్మిని, పి. ఆర్. వరలక్ష్మి పాత్రధారులు. ఆకెళ్ళ మాటలు, సీతారామశాస్త్రి పాటలు, బాలకృష్ణ ఛాయ, విజయానంద్ సంగీతం, సుందరరాజన్ శిల్పం, జార్జి ప్రసాద్ ప్రొడక్షన్, గణేశ్- కుమార్ కూర్పు నిర్వహిస్తున్నారు.



ఎన్నికల్లో నిలబడితే తప్పకుండా గెలుస్తాను ఎందుకంటే నా అందం మీద నాకు నమ్మకం ఎక్కువ!



"త్రినేత్రుడు"లో భానుప్రియ

కృష్ణంరాజు, బాపినీడుల ''మనిషి''

"విధి వక్రించి ఆలుమగల మధ్య ఎడబాటు ఏర్పడుతుంది తర్వాత ఆ ఇద్దరూ ఒకరి కోసం మరొకరు త్యాగానికి సిద్ధపడడం, తాను తల్లి కాకపోయినా- మాతృత్వాన్ని కల్గించే పెనిమిటి ఉండి కూడా వైధవ్యాన్ని ప్రదర్శించే భార్య ప్రధాన ఇతివృత్తం.' అన్నారు విజయబాపినీడు ఈయన దర్శకత్వం వహించే శ్రీ దత్తసాయి క్రియేషన్స్ 'మనిషి" చిత్రంలో కృష్ణంరాజు, జయప్రద, 'రాకీ' శ్రీరాంకుమార్, కల్పన, నిర్మల, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, అభినయ ఆర్ట్స్ కళాకారులు పాల్గొంటున్నారు కాశీ విశ్వనాథ్ సంభాషణలు, బాబూరావు రచనా సహకారం, వేటూరి- భువనచంద్ర గీతాలు, వాసూరావు సంగీతం, కె ఎస్ హరి ఛాయ, బి చలం, శిల్పం, తార నృత్యాలు, సాహుల్ సాహసాలు, నాయని మహేశ్వరరావు కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించే ఎ సారథి జూలై 11 నుంచి ఆగస్టు 5 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది తదుపరి షెడ్యూల్ ఆగస్టు 11 నుంచి 20 వరకు పాటలను కొడైక్కెనాల్‌లో పిక్చరైజ్ చేస్తాం." అన్నారు

"అత్త మెచ్చిన అల్లుడు"

శ్రీకాకుళం ప్రాంతంలో జరిగిన ఓ సంఘటనకు నాటకీయతను జోడించి రూపొందిస్తున్నాం తమకు దక్కనిది -ఇతరులకు కూడా దక్కకూడదనే మనస్తత్వాలకు దర్పణం పట్టే చిత్రమిది పాలకొల్లు, అంతర్వేది వగైరా ప్రాంతాలలో ఒక పాటను చిత్రీకరించడంతో మొత్తం షూటింగ్ పూర్తయింది. తన తండ్రిని ఎవరైనా జైలుకు పంపిస్తే ఎంత బావుణ్ణు - అనే బుజ్జిబాబు పాత్రను నేను ధరించాను." అన్నారు కోడి రామకృష్ణ, ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సూర్యకిరణ్ సమర్పించే శ్రీ లలిత కళాంజలి ప్రొడక్షన్స్ వారి పైచిత్రంలో కృష్ణ, డాక్టర్ భానుమతీ రామకృష్ణ, జయప్రద, సత్యనారాయణ, రాజా, గోపి, బేబీ విజయ, శైలజ, జయమాల, లక్ష్మింశెట్టి నాగేశ్వరరావు, గాదిరాజు సుబ్బారావు, ఎస్ వి రామారావు, చలసాని కృష్ణారావు, పది పైసల సుబ్బారావు పాల్గొన్నారు ఎస్. వి. రామారావు కథా సంవిధానానికి తోటపల్లి మధు సంభాషణలు సమకూర్చారు సి నారాయణరెడ్డి, జొన్నవిత్తుల గీతాలను కె. వి మహదేవన్ స్వరపరిచారు. వాకాడ తాతయ్య సారథ్యంలో కె ఎస్ హరి, డి ఆర్ కె రాజా, బుజ్జి, రమణ, సాహుల్, బి శ్రీధర్, తాతా సురేష్, కోడి వెంకటరమణ, శివసుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, రవికుమార్ ప్రభృత సాంకేతిక వర్గంతో బి హెచ్ సూర్యచంద్రరాజు నిర్వహణ. వాకాడ అప్పారావు నిర్మాత



''పూలరంగడు''లో వాణిశ్రీ

అక్టోబర్ 2న యార్లగడ్డ రాజలక్ష్మి వెంకన్న చౌదరి కళాపీఠం అవార్డులు


శ్రీ యార్లగడ్డ శంభుప్రసాద్

"ఈ మూరు స్మారక అవార్డులను (యాభై వేల రూపాయలు) అక్టోబర్ 2న జరిగే ఉత్సవంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ ఎం. జి. కె. మీనన్‌గార్లకు అందజేస్తాం. ఆ రోజే సావిత్రి మెమోరియల్ అవార్డ్ కూడా అందజేయబడుతుంది. నిరుడులాగే 10 మంది వృద్ధ కళాకారులకూ, 10 మంది విద్యార్థులకూ నగదు బహుమతులిస్తాం. ప్రతి ఏడాదీ సాహితీ అవార్డుగా ప్రతి ప్రముఖునికీ అయిదు వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని ఇవ్వడానికి నిశ్చయించాం," అన్నారు వితరణశీలి యార్లగడ్డ శంభుప్రసాద్ తన 43వ జన్మదినోత్సవాన.

విజయవాడ– గుంటూరు మధ్య నిర్మితమవుతూన్న యార్లగడ్డ వెంకన్న చౌదరి మెడికల్ ఫౌండేషన్ (కాన్సర్ హాస్పిటల్) భవనానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు జనవరి 2న ప్రారంభోత్సవం చేస్తారు. దీనికి శ్రీ శంభుప్రసాద్ 30 లక్షల రూపాయలు విరాళమిచ్చారు.

–(జి. వి. జి.)

జయప్రద చిత్రంలో కృష్ణ

"కృష్ణగారు, నేను కలిసి పని చేస్తున్న మొదటి చిత్రమిది. 'గిరఫ్‌దార్' హిందీ చిత్రం ఆధారం. సెప్టెంబర్‌లో ప్రారంభోత్సవం. ఇది జయప్రద 200వ చిత్రమవడం మరో విశేషం," అన్నారు రవిరాజా పినిశెట్టి. ఈయన దర్శకత్వంలో నీలవేణి కృష్ణ, సౌందర్య నిర్మించే జయప్రద ఇంటర్నేషనల్ వారి తాజా చిత్రంలో కృష్ణ, జయప్రద, 'రాకీ' శ్రీరామ్‌కుమార్, సీత, సత్యనారాయణ, నూతన్ ప్రసాద్, కోట శ్రీనివాసరావు, ప్రదీప్‌శక్తి ప్రభృత నటవర్గం. జి. సత్యమూర్తి సంభాషణలకర్త. రాజ్–కోటి సంగీత దర్శకులు.

కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో "అడవిలో అర్ధరాత్రి"

"ఊటీలో సాంగ్స్ పిక్చరైజ్ చేయడంతో షూటింగ్ పూర్తయింది," అన్నారు కె. ఎస్. ఆర్. దాస్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డాక్టర్ కె. శ్యామలాదేవి


"ఓ భార్య కథ"లో జయసుధ

సమర్పించే శ్రావణా మూవీస్ వారి పై చిత్రంలో నటి భారతి సోదరుడు శశికుమార్ హీరో, దివ్య హీరోయిన్. ఇంకా ప్రసాద్‌బాబు, త్యాగరాజు, రామరాజు, డి. పి. రాజు, విక్రమ్, విశ్వనాథ్, కొండా శేషగిరిరావు, రామకృష్ణ, పొట్టి ప్రసాద్, విజయకుమార్, ముచ్చెర్ల అరుణ, హరిప్రియ, నిర్మల నటించారు. సుదర్శన్ భట్టాచార్య మాటలు, ఎస్. ఆర్. కె. మూర్తి ఛాయ, జాలాది –రాజశ్రీ గీతాలు, రాజ్–కోటి సంగీతం, ప్రమీల నృత్యాలు, అప్పాజీ సాహసాలు, ఆదికేశవన్ – ఉమాపతి ప్రొడక్షన్, కె. రామమోహనరావు కూర్పుతో ఎన్. కృష్ణమూర్తిరాజు నిర్వహణ బాధ్యతలు వహించారు. ఎన్. శ్రావణకుమారి నిర్మాత.

దాసరి కొత్త చిత్రాలు

జయసుధ సమర్పించే జె. ఎస్. కంబైన్స్ చిత్రం, నాగార్జున హీరోగా లక్ష్మి నమ్రత చిత్రం, నవంబర్ నుంచి చిరంజీవి హీరోగా విజయమాధవీ పిక్చర్స్ చిత్రం, వెంకటేశ్ హీరోగా సురేష్ రామానాయుడి చిత్రాలకు అంగీకరించినట్లు దర్శకరచయిత దాసరి నారాయణరావు తెలిపారు.

కృష్ణతో ఎస్. ఆర్. ఫిలిమ్స్ "మంచి కుటుంబం"

"అక్టోబర్ 6-20, నవంబర్ 11-25 షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది", అన్నారు జి. రామ్మోహనరావు. ఈయన దర్శకత్వం వహించే ఎస్. ఆర్. ఫిలిమ్స్ "మంచి కుటుంబం"లో కృష్ణసరసన రాధ నాయిక. 'ఊర్వశి' శారద, నూతన్‌ప్రసాద్, గిరిబాబు, శివకృష్ణ, సుధాకర్, రాజేష్, ప్రదీప్‌శక్తి, రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, వరలక్ష్మి తారాగణం. పరుచూరి సోదరుల మాటలు, వేటూరి గీతాలు, రాజ్‌కోటి సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, రామ్‌సూరి సంయుక్త దర్శకత్వం, ఎస్. వెంకటేశ్వరరావు నిర్వహణతో ఈ చిత్రాన్ని నిర్మించే ఎస్. రామచంద్రరావు "జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల", అన్నారు. □

చర్మవ్యాధులకు



అతి గాఢంగా పనిచేసే
అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

చర్మవ్యాధులకు ఉపయోగపడే సాధారణ ఆయింట్‌మెంట్లు ఎక్కువగా చర్మం లోపలకు ప్రవేశించలేవు. కాని అమోఘమైన చర్మరోగ నివారణ ఔషధాలు విశిష్టంగా చేరిఉండడంచేత అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంటు మాత్రము లోపలకు ప్రవేశిస్తుంది. సాధారణ చర్మవ్యాధులను అతి శీఘ్రంగా నిర్మూలించి చర్మాన్ని పూర్వస్థితికి తెచ్చి సహజంగాను ఆరోగ్యవంతంగాను ఉంచుతుంది. అమృతాంజన్-డెర్మల్ ఆయింట్‌మెంట్ తామర, గజ్జి, దురద ఇతర చర్మ రోగాలకు అదర్శమైన నివారిణి. నేడే కొనండి!

అమృతాంజన్ లిమిటెడ్ 42-45, లజ్ చర్చ్ రోడ్డు, మద్రాసు 600 004

Amrutanjan Limited

శ్రీ ఎన్. టి. రామారావు నేషనల్ ఫెడరల్ ఫ్రంట్

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ ఐని ప్రతిపక్షాలు ముఖాముఖిగా ప్రతిఘటించి విజయం సాధించ డానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగు దేశం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు నేషనల్ ఫెడరల్ ఫోరం అనే కొత్త సమైక్య ప్రతిపక్ష సమాఖ్యను రూపొందించి, ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నించ నున్నారు. ఇది ఇటీవల విజయవాడలో జరిగిన తెలుగుదేశం మహానాడులో శ్రీ రామారావు సూచించిన "సహకార సమాఖ్య పద్ధతి" అనే సూత్రానికి అనుగుణంగా రూపొందింది. ఈ నేషనల్ ఫెడరల్ ఫ్రంట్‌లో చేరిన ప్రతిపక్షాలకు రాష్ట్ర స్థాయిలో తమ తమ విశిష్ట ప్రత్యేక వ్యక్తిత్వం వుంటుంది. జాతీయ స్థాయిలో మాత్రం ఈ ఫ్రంట్‌కు ఉమ్మడి పతాక, ఉమ్మడి గుర్తు ఉంటాయి. ప్రతిపక్షాలు ఉమ్మడిగా అంగీకరించిన విధానాల, కార్యక్రమాలను బట్టి ఎన్నికల ప్రణాళిక రూపొందిస్తారు. దీని నాయకుని ఫ్రంట్‌లో చేరిన ప్రతిపక్షాల ఏకాభిప్రాయంతో గాని, ఉమ్మడిగా అంగీకరించిన ఇతర విధాలుగా గాని ఎన్నుకుంటారు. దీని నిర్వహణకు, విధానాలు, కార్యక్రమాలు కొనసాగించ డానికి ఒక మండలిని నెలకొల్పుతారు. దీనితో ఫ్రంట్‌లో చేరిన ప్రతిపక్షాల ప్రతినిధు లుంటారు. ఈ అభిప్రాయాలు తెలిపే కరపత్రాలను శ్రీ రామారావు ప్రతిపక్షాల తరపున ఉత్తర భారత రాష్ట్రాలలో జూన్ రెండవ వారంలో జరిపిన పర్యటనలో ప్రజలకు పంచి పెట్టారు. కాంగ్రెస్-ఐ నుంచి అధికారాన్ని శాశ్వతంగా లాక్కొనడానికి ప్రతిపక్షాలు జాతీయ, రాష్ట్రీయ స్థాయిలలో ఐకమత్యంతో పోరాడాలని ఆయన ఆ కరపత్రంలో నొక్కి చెప్పారు. స్వాతంత్ర్య సంపాదన కోసం మహాత్యాగాలుచేసిన వారి ఆశలపై కాంగ్రెస్ ఐ చన్నీళ్ళు చల్లిందని దూషిస్తున్నప్పుడు, ఇప్పటి దేశదౌర్భాగ్యానికి ప్రతిపక్షాలనూ అనవలసి వుంటుందనీ, ఎందుకనగా, ప్రతిపక్షాలు ఐకమత్యంతో లేనిదానివల్లనే, రాష్ట్రాలలోనూ, కేంద్రంలోను కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధిస్తున్నదని రామారావు అన్నారు. ఎన్నికలలో ఎన్నడూ 32 నుంచి 37 శాతం మించని ఓట్లు తెచ్చుకొన్న కాంగ్రెస్ ఐ 80 కోట్ల ప్రజలను పాలిస్తున్నదనడానికి వివరణ ప్రతిపక్షాలలో అనైక్యం కాక మరేమిటి? – అని ఆయన ప్రశ్నించారు.

40వ భారత వార్షికోత్సవాల సందర్భంలో అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో నవభారత నిర్మాత శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తైల వర్ణ చిత్రాన్ని మాజీ భారత ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి ఆవిష్కరించారు. మాజీ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు, స్వామి నందానంద, స్వామి రామ కృష్ణానంద, స్వామి ఉద్ధ్వానంద, శ్రీ మండలి బుద్ధ ప్రసాద్, స్వాతంత్ర్య యోధులు శ్రీ ములుంకుట్ల వెంకటప్పయ్య, శ్రీ కె. కె. పెరుమాళ్ళు ప్రభృతులని చిత్రంలో చూడవచ్చు.




దక్షిణ భారతంలో పెద్దస్థూపం:

రాష్ట్ర పురాతత్వశాఖవారు, ముఖ్యంగా ఆ శాఖ డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణశాస్త్రి ఆంధ్రప్రదేశ్‌ను మరొక కీర్తికిరీటంతో అలంకరించారు. దక్షిణభారతంలో చాలా పెద్దదైన ప్రాచీన బౌద్ధస్థూపాన్ని కనుగొని ఆంధ్రచరిత్రకు, భారత చరిత్రకు మరి కొన్ని స్వర్ణపుటాలు చేర్చారు. ఈ కీర్తికిరీటం నేలకొండపల్లి గ్రామంలో జరిగిన త్రవ్వకాలలో వెలువడిన ఇక్ష్వాకులనాటి గొప్పస్థూపం. నేలకొండపల్లి ఖమ్మంజిల్లాలో హైదరాబాద్ – విజయవాడ జాతీయరహదారిలో కోదాడకు 12 మైళ్ళదూరంలో వుంది.

ఈ గ్రామంలో విరాటరాజు గద్దెదిబ్బ అనే ఒక మట్టిదిబ్బవుంది. ఈ ప్రాంతం భక్త రామదాసు జన్మస్థలంగా ప్రసిద్ధికెక్కింది. ఇక్కడ కీచకుల గుండం మున్నగు ప్రదేశాలలో రాష్ట్రపురాతత్వ శాఖ 1975లో సర్వేక్షణం జరిపింది. అప్పుడు నవీనశిలాయుగం మొదలు క్రీస్తుశకం ఆరవ శతాబ్దంవరకు వున్న చరిత్ర సంస్కృతులకు చెందిన శిధిలాలు వెలువడ్డాయి. వీటి ప్రాముఖ్యం తెలిసి పురాతత్వశాఖ డైరెక్టర్ డాక్టర్ కృష్ణశాస్త్రి 1983లో నేలకొండపల్లిలో త్రవ్వకాలు ప్రారంభించారు. ఆయనకు డిప్యూటీడైరెక్టర్ శ్రీ డి. ఎల్. ఎన్. శాస్త్రి సహాయకులుగా వున్నారు. ఈ త్రవ్వకాలలో బౌద్ధస్తూపం పాలరాతి నమూనాలు, బుద్ధుని విగ్రహాలు, పక్షులు, జంతువులు, యక్షుల కాల్చిన మట్టిబొమ్మలు, దంతపుగాజులు, మట్టిపూసలు, ఇక్ష్వాకులు, విష్ణుకుండినులకాలం నాణేలు దొరికాయి. స్తూపం వెలువడింది. ఇది క్రీస్తుశకం నాలుగైదు శతాబ్దాల ఇక్ష్వాకు – విష్ణుకుండినుల కాలంనాటిది కావచ్చునని డాక్టర్ కృష్ణశాస్త్రి అభిప్రాయపడుతున్నారు. ఈ స్తూపం వ్యాసం 106 అడుగులు, ఎత్తు 54 అడుగులు. ఈ స్తూపం సంపూర్ణమైనదని, ప్రదక్షిణ మార్గం, అండం, హర్మిక మున్నగునవి బయటపడ్డాయని శ్రీ డి. ఎల్. ఎన్. శాస్త్రి తెలిపారు. ఈ స్తూపం అనాటి శిల్ప వాస్తుకళకు మహోన్నతమైన మచ్చు అని ఆయన అన్నారు. స్తూపం వేదికకు నాలుగువేపుల అయకాలు వున్నాయి. వేదికను కలుపుతూ మెట్లున్నాయి. స్తూపం సంపూర్ణంగావున్నా, చుట్టూవున్న యిటుకలను దీనిప్రాముఖ్యం తెలియని గ్రామస్థులు తీసుకొనిపోవడంవల్ల కట్టడం బలహీనమైంది. 1978లో కీచకులగుండం ప్రాంతంలో త్రవ్వకాలు సాగించగా, ఇక్ష్వాకులనాటి

ఆంప్రో మిల్క్ బేస్

బడిపిల్లల బిస్కెట్



Sista's-EIPL-97/88 Tel

పాలలోని పౌష్టికత పరిపూర్ణంగా గలది.



భీమవరం డి యన్ ఆర్ విద్యా కళాశాలలో ఇటీవల జరిగిన కోనసీమ సైన్సు పరిషత్ 58వ మహాసభలో, ప్రసంగిస్తున్న సైన్సు పరిషత్ ప్రెసిడెంట్ శ్రీ సి వి సర్వేశ్వరశర్మ, కళాశాల సైన్సు అధ్యాపకులు శ్రీ గణేశ్వరరావు, ప్రిన్సిపాల్ శ్రీ ఆర్ యస్ యల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ డి వి. వి కృష్ణంరాజులను చిత్రంలో చూడవచ్చు

అవీ-ఇవీ-అన్నీ

రంజని - కుందుర్తి అవార్డు 1988

అభ్యుదయ కవి కీ శే కుందుర్తి ఆంజనేయులు స్మారకంగా గత నాలుగు సంవత్సరాల వలెనే ఈ ఏడాది కూడా యువ కవులను, కవయిత్రులను ప్రోత్సహించేందుకై రంజని, ఏ జి ఆఫీసు తెలుగు సాహితీ సమితి "రంజని - కుందుర్తి అవార్డు 1988' పేరిట జాతీయస్థాయిలో తెలుగు వచన కవితల పోటీని నిర్వహి[illegible]. అత్యుత్తమ కవితకు రు 300, యోగ్[illegible]త్రం; ఉత్తమ కవితకు 200 రూపాయలు[illegible]తాపత్రం, పది మంచి కవితలకి యోగ్యతా ప[illegible] ఇవ్వబడతాయి.

– కవిత ముప్ఫై పంక్తులకు మించనిదై, సామాజికస్పృహ కలిగివుండాలి

– ఇంతవరకు ప్రచురణ, ప్రసారం కానివి, దేనికి అనువాదం, అనుక(స)రణ కాని వచన కవితల్ని మాత్రమే పంపాలి ఇందు[illegible]ంబంధించిన హామీ పత్రాన్ని జతపరచాలి

– ఒకరు ఎన్ని కవితలైనా ప[illegible]ు.

– కవితని కాగితంపై ఒకవైపే రాయాలి.

– కవితలు పంపే కవరుపై 'రంజని - కుందుర్తి అవార్డు – 1988" అని విధిగా రాయాలి. కవిత ఉన్న కాగితంపై తమ పేరు – విలాసం, ఏదీ రాయకూడదు

– పూర్తి పేరు, చిరునామా తదితర వివరాలు హామీ పత్రంలో మాత్రమే పేర్కొనాలి

కవితలను కార్యదర్శి, రంజని తెలుగు సాహితీ సమితి, ఏ. జి ఆఫీసు, హైదరాబాదు – 500463. అనే చిరునామాకు 30-9-1988వ తేదీ లోగా పంపవచ్చు □

నివేశనస్థలాలు, తొమ్మిది పాలరాతి బుద్ధ విగ్రహాలు దొరికాయి ఇప్పుడు ఈ తవ్వకాలు మూడువంతులు పూర్తయ్యాయి ఇక ఒకవంతువుంది. ఈ స్తూపాన్నిబట్టి ఆంధ్రదేశంలో విష్ణుకుండినులు కూడా బౌద్ధమతాన్ని ఆదరించినట్టు ఊహించ వచ్చు. అంతేకాక ఈ ప్రాంతం విష్ణుకుండినుల ఆధీనంలో వున్నట్టు స్పష్టమవుతున్నది ఇక్కడ పాలరాతి విగ్రహాలు విశేషంగా దొరకడంవల్ల, ఇది ఆ కాలంలో పాలరాతి విగ్రహ నిర్మాణకేంద్రంగా గాని, ఇక్ష్వాకుల కాలంలో ఇక్ష్వాకు రాజప్రతినిధి కేంద్రంగా గాని, గొప్ప వాణిజ్య వ్యాపారకేంద్రంగాగాని అయివుంటుందని పురాతత్త్వ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ అపూర్వ మహత్తర స్తూపాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపైవుంది ఎవరో యిద్దరిని కాపలాపెట్టినంతమాత్రాన చాలదు అమరావతీ స్తూపం అమాంతం లండను – పారిస్‌లు చేరింది ఈ స్తూపం కూడా విగ్రహచోర వ్యాపారులవశం కాకుండా ప్రభుత్వం రక్షించాలి తగిన చర్యలు తీసుకొని, స్తూపాన్ని శిధిలావస్థ నుండి వుద్ధరించి జాగ్రతవహించకపోతే ధ్వంసమై పోయే ప్రమాదంవుందని పురాతత్త్వవేత్తలు భయపడుతున్నారు. ఏమైనా దక్షిణభారతంలోనే గొప్ప స్తూపాన్ని కనుగొన్న డాక్టర్ కృష్ణశాస్త్రి, శ్రీ డి. ఎల్. ఎన్. శాస్త్రి, వారి సహచరులు అభినందనీయులు పురాతత్త్వవేత్తల చరిత్రలో వారిపేర్లు శాశ్వతంగా నిలిచిపోతాయి

హైదరాబాద్ నోట్‌బుక్


ఆనాడు:

పూర్వం ఆంధ్రరాజధాని అయిన విజయనగర వీధులలో నవరత్నాలు రాసులుపోసుకొని అమ్మేవారట. ధాన్యపు మండీలలో ధాన్యం రాసులు చూస్తుంటేనే కన్నులవిందుగా వుంటుంది ఇక రత్నాల రాసులు ఎంత ముచ్చటగావుంటాయో చెప్పాలా? కాని నేటి మన ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన భాగ్యనగరంలో వీధివీధికీ పెంటకుప్పల రాసులు, కొత్తగాపెట్టిన అయశ్శకటికలు నిండి, వాటి పరిసరాలు, వీధులలో సగభాగమూ ఆక్రమించి దర్శనమిస్తుంటాయి. ఎక్కడచూడండి ఈ దృశ్యాలే మోజంజాహీ మార్కెట్‌వైపు వెళ్ళండి. ఆహార పదార్థాలు అమ్మే ఆ పరిసరాలు నిరంతరం ఎంతో శుభ్రంగావుండాలి కాని, మురికి! మురికి! మార్కెట్ ఎదుటి నుంచి ఎడమకు మళ్ళి జాంబాగ్‌లో ప్రవేశిస్తామా – పూర్వం పండ్ల దుకాణాలవాళ్ళు ఆ రోడ్డును ఆక్రమించి రాకపోకలు కొనసాగనిచ్చేవారు కారు. ఇప్పుడు కొంతమేలు. దయదలచి జనాన్ని పోనిస్తున్నారు అక్కడ వందల దుకాణాలు, గోదాములు అక్కడకూడా పెంటకుప్పలు! నరకం! పందులు, గేదెలు, కుక్కలు ఆ పెంటను ఏరుకుని తింటూంటాయి. మురిగిన పళ్ళ [illegible]ళ్ళు కంపు కోసులవరకూ వ్యాపిస్తూవుంటుంది. ఎవరూ పట్టించుకోరు. ఆ కుళ్ళుమీదే, ఆ నరకంలోనే వ్యాపారం సాగుతూవుంటుంది. ముందుకు వెళ్ళి ఎడమకు తిరిగి కోఠీ ప్రాంతంలో ప్రవేశిస్తాం అది పెద్దబస్సు కూడలి. అబ్బ! అక్కడ పెంటదిబ్బలు, చిన్నగుట్టలే! అక్కడే పిట్టలవాళ్ళ పూసలవ్యాపారం అక్కడే ఇడ్లీబండ్ల యిడ్లీ వ్యాపారం, అక్కడే ప్లాట్‌ఫారం వ్యాపారుల వివిధ వ్యాపారాలు అహా ఏమి సామరస్యం! ఏమిసమైక్యం! ఏమి సహజీవన సౌందర్యం! ఈ జాతిని – ఒకప్పుడు భారతజాతికే కాక ఆగ్నేయాసియాకే అందాలు, నాగరకతలు దిద్దిన తెలుగుజాతిని, ఇప్పుడు మురికితో, అనైక్యపు లుకలుకలలో కూరుకుపోయిన తెలుగుజాతిని – ఆ భగవంతుడే కాపాడాలి!

ఉపశ్రుతి:


ఎందుకండీ, ప్రతిపక్షాల సమైక్యం కుదరదు, కుదరదు అని పదేపదే వామపక్షాల నాయకులు ప్రకటనలు చేస్తున్నారు తీవ్రంగా? – అనడిగాను ఒక తెలుగుదేశం నాయకుణ్ని. దీనికి పెద్ద ఆలోచన ఎందుకండీ. ప్రతిపక్షాలు ఏకమై వచ్చే ఎన్నికలలో గెలుస్తాయి. తమకు యిప్పుడున్న స్థానాలుకూడా రావేమోనని వారి బాధ. అందుకే యిప్పటినుంచి గోల! –అన్నారు ఆనాయకుడు □

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667.



శరీరం గురించిన ఆత్మవిశ్వాసం వినోద్ కైవసం - సింథాల్‌తో

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మనోహర్ అయూబ్




''పాకెట్ హెర్క్యులస్'' అద్భుత శరీర సౌష్ఠవం

మనోహర్ అయూబ్ గురించి చాలా కొద్ది మందికి తెలుసు అంతర్జాతీయ శరీర సౌష్ఠవ పోటీలలో 'ప్రదర్శన' యివ్వవలసినదిగా ఆహ్వానము అయూబ్‌కు లభించిన తర్వాత మన పత్రికలు అతని గురించి వ్రాసాయి మన వారిలో గల ప్రతిభ బయట ప్రపంచం గుర్తించి, ప్రశంసించిన తర్వాత మనము మేల్కొంటాయి పొగుడుతాము ఇదివరలో 'విశ్వ శరీర సౌష్ఠవ' పోటీలలో పాల్గొని, తన విభాగములో విజయం పొంది 'మిస్టర్ యూనివర్స్' బిరుదు కైవసం చేసుకున్న ఏకైక భారతీయుడు మనోహర్ అయూబ్ పొట్టివాడు, అనగా నాలుగు అడుగుల పది అంగుళాలు మాత్రము ఎత్తు కలిగిన అయూబ్‌నకు 'పాకెట్ హెర్క్యులస్' అని ముద్దుగా అభిమానులు పిలుస్తారు 75 ఏళ్ళు వయసులో కూడా యువకుల కంటే ఎంతో బలముగా, శరీర సౌష్ఠవము కలిగి 30, 40 ఏళ్ళున్నట్లుగా కనిపిస్తాడు సెప్టెంబర్ 24, 25 లలో యు ఎస్ ఎ లో ఎరిజోనా నగరములో జరగబోవు విశ్వ శరీర సౌష్ఠవ పోటీల నిర్వాహకుడు, 'వరల్డ్ ఫిజిక్' ఫెడరేషన్ అధ్యక్షుడు డెన్నిస్ స్టెల్లార్డ్, అయూబ్ ఫోటోలు చూచి, తెలుసుకొని ఆశ్చర్యము పొంది ప్రత్యేక ఆహ్వానము పంపాడు పోటీల సమయంలో ప్రత్యేక శరీర సౌష్ఠవ ప్రదర్శన యివ్వవలసినదిగా, న్యాయ నిర్ణేతగా వ్యవహరించవలసినదిగా కోరాడు

మనోహర్‌లోని పట్టుదలయే అతనిలో వృద్ధాప్యము కనిపించకుండా చేసింది పదుకొండవ ఏడు వృద్ధుల చూచి తాను కూడా అలాగ అవకుండా కాపాడుకోవాలి అని దీక్షతో వ్యాయామము చేసి నిత్య యవ్వనుడుగా యున్నాడు ప్రకృతి రహస్యాలు తెలుసుకున్నాడు ఆరోగ్య సూత్రాలు పాటించాడు తోటి వయసువారు అతనిని చూచి ఈర్ష్యపడేవారు పెద్దలు చూచి ఆశ్చర్యపడేవారు

1952లో, 39వ ఏట ప్రపంచ శరీర సౌష్ఠవ పోటీలలో పాల్గొని 'మిస్టర్ యూనివర్స్' బిరుదు సాధించాడు అప్పుడు మనవారు పొగిడారు ఆ పోటీలలో అనేక మంది, వివిధ దేశాలకు చెందిన యువకులు పాల్గొన్నారు 30 ఏళ్ళు దాటినవారు యిటువంటి పోటీలో పాల్గొనుట అరుదు విజయం సాధించుట అసాధ్యము కాని అయూబ్ అందరిని ఆశ్చర్యపరచి విజయం పొందాడు అసలు మనోహర్‌కు చిన్నతనములో శరీర సౌష్ఠవము గురించి తెలియదు వ్యాయామము బోధించుటకు శిక్షితులు లేరు యవ్వనము విడనాడకూడదు అనే దీక్షతో నిత్యం వ్యాయామము చేసాడు శాస్త్రీయ పద్ధతులతో శిక్షణ పొందలేదు మేధావుల లెక్కలు తారుమారు చేసాడు చాలామందికి శరీర సౌష్ఠవము గురించి తెలియదు స్వయంకృషి, ఆలోచనలతో అయూబ్ తాను అనుకున్నది సాధించగలిగాడు చిన్నప్పుడు అనుకున్నది పట్టుదలతో పొందగలిగాడు తనకు కావలసిన రూపము పొందాడు కాని వ్యాయామము చేయునప్పుడు అనేక కష్టాలు ఎదుర్కొన్నాడు ఎక్కువగా కడుపునొప్పి వచ్చేది ఆహారము జీర్ణము అయ్యేది కాదు కాని వ్యాయామము మానలేదు రోజు ఆరు గంటలు వ్యాయామము చేసేవారు ఆలస్యముగా మనము పుచ్చుకొను ఆహారములో లోపాలు తెలుసుకోకలిగారు ఎక్కువగా మసాలా, కారం మనము వాడుతాము ఇంగ్లాండు పోటీలకు వెళ్ళినప్పుడు పాశ్చాత్య దేశస్థుల ఆహారము చూచి తన ఆహార పద్ధతులలో మార్పు తెచ్చారు

యువకులకు శిక్షణ



భారతదేశం విభజన సమయంలోపాకిస్తాన్‌నుండి కాందిశీకునిగా ఏమి లేకుండా అయూబ్ తల్లి తండ్రి కుటుంబముతో మన దేశానికి వచ్చారు జీవన ఆధారము లేక సంచరించుకున్న అతని కుటుంబం ఏడు ఏళ్ళ కారాగార శిక్ష అనుభవించవలసి వచ్చినది రాయల్ ఎయిర్‌ఫోర్స్‌లో ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేయుచుండగా మనోహర్ అయూబ్ తనపై అధికారితో గొడవపడవలసి వచ్చినది దానిని వారు తిరుగుబాటు అన్నారు అయూబ్‌ను మిలటరీ కోర్టు విచారించి జైలుకు పంపినది జైలు అధికారుల సహకారముతో వ్యాయామము చేసేవాడు ఇది అంతా స్వాతంత్ర్యము రాక ముందు బ్రిటిష్‌వారి కాలములో అనుభవము

75వ ఏట మనోహర్ అయూబ్ జాతీయ పోటీలలో పాల్గొనుటకు వెళ్ళగా జాతీయ సమాఖ్య అధికారులు అనుమతించలేదు అయూబ్ వలన యువకులకు విజయ అవకాశము లభించదని వారి భయము అహమ్మదాబాద్‌లో జరిగిన జాతీయ శరీర సౌష్ఠవ పోటీలలో యిది జరిగినది ఆ పోటీలలో అవకాశము యిచ్చి ఉంటే క్రిందటి ఏడు బ్రిస్బేన్‌లో జరిగిన పోటీలలో పాల్గొని విజయం సాధించి భారత కీర్తి పతాకము ఎగురవేసి అందరిని ఆశ్చర్యపరిచేవాడిని అంటాడు అయూబ్

మనోహర్ అయూబ్ శరీరమును చూచి చాలామంది అతని వద్ద ఏదో మంత్రశక్తి ఉన్నదని భ్రమించుట కలదు ఇంకా అనేక నిందలు వేస్తారు అవి అన్ని అబద్ధము అంటాడు ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ నిర్వాహణ చూచి అసహ్యించుకుంటాడు


యువకుల ఆత్మస్థైర్యం కలిగి, దృఢ నిశ్చయముతో కృషి చేయుట, ఆరోగ్య సూత్రాలు పాటించిన నిత్య యవ్వనులుగా ఉండగలరు అంటాడు మనోహర్ అయూబ్ భారతప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వాల నుండి ఎటువంటి గుర్తింపు, బిరుదులు, ఆర్థిక సహాయాలు అతనికి లభించలేదు కుటుంబ జీవితము సుఖముగ గడుపుటయే గాక యువకులకు శిక్షణ కూడా యిస్తున్నాడు

- ముకరమ్

నా ప్రపంచమే తలక్రిందులై పోయేది...



నేను న్యూ ఇండియాతో పశువుల భీమా చేయించి వుండకపోతే



నా ఎద్దులు చచ్చిపోయాయి, కాని పని మాత్రం ఆగి పోలేదు
ఎందుకంటే, న్యూ ఇండియా సహాయంతో కొత్త ఎద్దులు కొనుక్కోగలిగా.

రైతుకు అతడి ఎద్దులు ఎంత విలువైనవో, అతడికి, అతడి కుటుంబం వారికి బాగా తెలుసు. కాని, ఆ ఎద్దులకు రోగమొస్తే, ప్రమాదంలో దెబ్బ తగిలి పనికి రాకపోతే... లేదా చచ్చిపోతే? అలాంటప్పుడు న్యూ ఇండియా ఎష్యూరెన్స్ ఒక మంచి నేస్తంలా మీకు ఆధారంగా నిలుస్తుంది.

న్యూ ఇండియా ఎష్యూరెన్స్ వారి పశువుల భీమా

ఒక ఏడాదిలో, పశువుల ఖరీదును బట్టి, ప్రతి 100 రూపాయలపై గరిష్ఠం 4 రూపాయలు చెల్లిస్తే చాలు! దేశమంతటా న్యూ ఇండియా ఎష్యూరెన్స్ వారివి దాదాపు 1000 కార్యాలయాలు వున్నాయి ఎక్కువ వివరాల కోసం నేడే మీ ఏజెంట్‌ను కలవండి లేదా మీకు దగ్గరలోని కార్యాలయానికి విచ్చేయండి.

న్యూ ఇండియా ఎష్యూరెన్స్

జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ

పశువుల భీమా–నష్టాలలో మీకు నమ్మకమైన ఆధారం !

R K SWAMY/NIA/3574/TEL